మంగళవారం
1•08•2017
హైదరాబాద్
• వెల.5 రూ.
• సంపుటి 7 • సంచిక 55
• పేజీలు : 18 + 24

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE



PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

క్రమబద్ధీకరణపైనా

ఇది కాంగ్రెస్ మార్క్ కుట్ర!

కంట్లో నిప్పులేనా?

విద్యుత్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు అడ్డుపుల్ల

- ఒకపక్క ఉద్యోగాలు కావాలంటూ ఆందోళనలు • ఉద్యోగాలు ఇస్తుంటే సహించలేక కోర్టుల్లో కేసులు
- 40 రోజుల్లో ఉద్యోగాల భర్తీ, రెగ్యులరైజేషన్‌పై 16 కేసులు • ప్రభుత్వంపై కక్షతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- కార్మికుల నోటికాడి ముద్దలాగేసుకుంటారా? • కాంగ్రెస్ నేతలపై విద్యుత్ సిబ్బంది ఆగ్రహం
- నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

దశాబ్దాల బానిస సంకెళ్లు తెంపుకొన్న తెలంగాణలో మరో కుట్ర ఇది! 'మేం చేయలేదు.. మీరూ చేయొద్దు..' అనే కాంగ్రెస్ పార్టీ దుర్మార్గ వైఖరికి మరో నిదర్శనమిది! ఏండ్లతరబడి ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంటే.. తుచ్ఛమైన రాజకీయ ప్రయోజనాల కోసం దానిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ దుష్టప్రయత్నాలు మొదలుపెట్టింది! సమైక్య పాలకులు చేయని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ చేసి చూపిస్తున్నదనే దుగ్ధతో.. నిరుద్యోగులను అడ్డంపెట్టుకుని, వారి జీవితాలతో చెలగాటమాడుతున్నది! నీళ్లు.. నిధులు.. నియామకాలు.. అనే నినాదం పునాదిగా.. వందల మంది ఆత్మబలిదానాలతో, వేలమంది త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రభుత్వం ప్రగతి బాట పట్టిస్తుంటే.. చూసి ఓర్వలేక.. అన్నింటా అడ్డుపుల్లలు వేస్తున్నది! కుక్క తోక వంకరనే నాటు సామెత.. తమకే సరిగ్గా సరిపోతుందని ఎప్పటికప్పుడు రుజువుచేసుకుంటున్నది! విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను అడ్డుకుంటున్న కాంగ్రెస్‌పై సంబంధిత ఉద్యోగుల ఆగ్రహావేశాలివి! రాష్ట్రం సమైక్యంగా ఉన్నప్పుడు జరిగిన అన్యాయాన్ని.. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత కూడా నిస్సిగ్గుగా కాంగ్రెస్ కొనసాగించాలనుకుంటున్నదని మండిపడుతున్నారు విద్యుత్ రంగ ఉద్యోగులు, కార్మికులు.

సంపాదకీయం

కంత్రీ కాంగ్రెస్

నిరుద్యోగుల నోట్లో మట్టిగొడుతున్న కాంగ్రెస్

ఒకటికాదు.. వందకాదు.. ఏకంగా 21వేల కుటుంబాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్ని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ అబ్సార్షన్ చేయాలని నిర్ణయిస్తే దాన్ని అడ్డుకునేందుకు

మిగతా 2వ పేజీలో

నేరెళ్లపై క్షుద్ర రాజకీయం

- కులాల మధ్య కాంగ్రెస్ చిచ్చు
- దళితులపై దాడుల్లో కాంగ్రెస్సే తొలి ముద్దాయి
- ఢిల్లీ డైరెక్షన్‌తో గల్లీల్లో నేతల యాక్షన్
- విషప్రచారం చేయడమే వారి ఉద్దేశం
- మండిపడిన టీఆర్‌ఎస్ నేతలు

సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనపై కాంగ్రెస్ పార్టీ లేనిపోని రాద్ధాంతం చేస్తున్నదని టీఆర్‌ఎస్ మండిపడింది. దళితుల పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటనపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ నేతలు కావాలని క్షుద్ర రాజకీయాలు చేస్తూ కొత్త నాటకానికి తెరతీశారని టీఆర్‌ఎస్ నేతలు విమర్శించారు. అధికారంలో ఉన్నంతకాలం దళితుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా.. ఇప్పుడు కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితులపై గతంలో చేసిన దాడులకు కాంగ్రెస్ మొదట క్షమాపణ చెప్పాలని అన్నారు. దళితులపై దాడుల విషయంలో చార్జిషీట్ వేస్తే కాంగ్రెస్ మొదటి ముద్దాయిగా ఉంటుందని పేర్కొన్నారు. దళితులపై దండయాత్ర చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని గుర్తుంచుకోవాలని సలహా ఇచ్చారు. తెలంగాణ ప్రజల్లో కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ యత్నిస్తున్నదని అన్నారు. ఢిల్లీ డైరెక్షన్‌తోనే లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ సిరిసిల్లకు వచ్చారని, ఇక్కడ ఏదో జరుగుతున్నదని విషప్రచారం చేయడమే కాంగ్రెస్ ఉద్దేశమని విమర్శించారు.

వివరాలు.. 7వ పేజీలో



డ్రగ్స్ కేసులో విచారణ కోసం సోమవారం నాంపల్లి సిట్ కార్యాలయానికి వస్తున్న సినీనటుడు తనీశ్

డ్రగ్స్‌వాడకంలో పెద్దవాళ్లున్నారు!

- కెరీర్ పోతుంది.. నన్నొదిలేయండి..
- సిట్ అధికారులకు హీరో తనీశ్ మొర
- నాకు సిగరెట్, మద్యం, గంజాయి అలవాటు
- సిట్ విచారణలో వెల్లడించిన యువహీరో
- నేడు సిట్ ముందుకు హీరో నందు

8

మళ్లీ జమాబందీ

28 ఏండ్ల తర్వాత పునరుద్ధరించిన తెలంగాణ ప్రభుత్వం

- నిజాం హయాంలో ఏటా జరిగిన ప్రక్రియ • సమైక్య పాలనలో అప్‌గ్రేడేషన్‌కు నోచని రికార్డులు
- ఫలితంగా తెలంగాణ భూమి రికార్డులన్నీ ఆగమాగం • సమగ్రంగా సరిదిద్దే ప్రయత్నంలో ప్రభుత్వం
- పకడ్బందీ అంశాలతో పట్టాదార్‌పాస్ పుస్తకం • పహణీ, టిప్పన్ కూడా అందులోనే

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

భూములు అనుభవించేది ఒకరు.. రికార్డుల్లో మరొకరు! ఫలితంగా వాటిపై కట్టలకొద్దీ కేసులు! రైతులు, భూమి యజమానులు కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు! సందట్లో సడేమియా అన్నట్టు భూమాఫియా చెలరేగి.. నకిలీ డాక్యుమెంట్లతో భూములు కాజేస్తున్నది! మళ్లీ దానిపై కేసులు! ఇదంతా 28 ఏండ్ల సమైక్య పాలనలో భూమి రికార్డులను అప్‌గ్రేడ్ చేయని దుష్ఫలితం!! నిజాం హయాంలో ఏటా గ్రామస్థాయిలో జమాబందీ నిర్వహించేవారు.. ఫలితంగా ఏయే భూములు ఎవరివన్న విషయంలో పూర్తి స్పష్టత ఉండేది! కానీ.. ఉమ్మడి రాష్ట్రంలో ఆ విధానాన్ని సమైక్య పాలకులు బొందబెట్టారు. దాంతో తెలంగాణలోని భూమి రికార్డులన్నీ ఆగమాగం అయ్యాయి! ఈ పరిస్థితిని సమూలంగా మార్చివేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సంకల్పించారు. రాష్ట్రంలో నకిలీ డాక్యుమెంట్ల సృష్టికి ఎలాంటి ఆస్కారం లేని నూతన విధానాన్ని తీసుకురావాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులను రైతుల వద్దకు పంపించి 'రైతు జమాబందీ' నిర్వహిస్తున్నారు. రైతులకు రెండు మూడు నెలల్లో పకడ్బందీ భద్రతా ప్రమాణాలతో భూ యజమాన్య హక్కుల పత్రంతో కూడిన పట్టాదార్ పాస్‌పుస్తకాలను

మిగతా 8వ పేజీలో

ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తెలంగాణ

రావిర్యాలలో మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌కు గ్రీన్‌సిగ్నల్

- కేంద్రం వాటా రూ.252 కోట్లు.. రాష్ట్ర నిధులు రూ.415 కోట్లు
- ప్రత్యక్షంగా 35 వేలమందికి, పరోక్షంగా 2.10 లక్షల మందికి ఉపాధి
- కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కేటీఆర్

8



ఐటీ రిటర్నుల దాఖలుకు

5 వరకు గడువు

- పాన్‌తో ఆధార్ అనుసంధానానికి ఆగస్టు 31 వరకు సమయం

15

మార్చి తర్వాత వంటగ్యాస్‌పై

సబ్సిడీ ఎత్తివేత



- ప్రతి నెల రూ.4 చొప్పున పెరుగనున్న ఎల్పీజీ గ్యాస్ ధర
- లోక్‌సభకు తెలిపిన కేంద్రప్రభుత్వం

5

గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం

- సత్వరమే దొంగచింత-సోనాపూర్ రహదారి
- అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం
- మొదటి ఏడాది రూ.250 కోట్లతో 432 ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రోడ్లు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని అన్ని గిరిజన ఆవాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మూడేండ్లకోసం రూపొందించిన ప్రణాళికను ఈ ఏడాది నుంచి పక్కాగా అమలుచేయాలని స్పష్టంచేశారు. ఉట్నూరు ప్రాంతంలోని దొంగచింత-సోనాపూర్ రహదారిని వెంటనే నిర్మించాలని సూచించారు. ఈ రహదారిని మొదటి ఏడాది నిర్మించతలపెట్టిన రోడ్ల జాబితాలో చేర్చాలని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు మొదటి విడుతలో సుమారు రూ.89 లక్షల వ్యయంతో దొంగచింత-సోనాపూర్ రహదారిని నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. మిగిలిన గిరిజన ఆవాస ప్రాంతాల రహదారుల పనులు కూడా వెంటనే ప్రారంభించాలని సీఎం చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేక స్థానిక గిరిజనులు పడుతున్న ఇబ్బందులపై సోమవారం పత్రికల్లో వచ్చిన కథనాలపై సీఎం కేసీఆర్ స్పందించారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డితో పాటు ఇతర అధికారులతో మాట్లాడారు. సీఎం ఆదేశాలతో భూపాల్‌రెడ్డి గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి మహేశ్‌దత్ ఎక్కా, కమిషనర్ లక్ష్మణ్‌లతో సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1200 గిరిజన ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించే ప్రణాళికపై చర్చించారు. మొదటి ఏడాది రూ.250 కోట్లతో 432 ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు.

జూన్‌కల్లా కాళేశ్వరం ఎత్తిపోతలు

- గోదావరి నీళ్లు రైతులకు ఇవ్వాలన్న సీఎం కేసీఆర్ ఆకాంక్ష నెరవేర్చాలి
- నాణ్యతలో రాజీ పడొద్దు..
- అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశం



కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సోమవారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న నీరుపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

'కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మూడు పంపుహౌజ్‌ల నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలి. 2018 జూన్‌కల్లా మొత్తం పనులు పూర్తి చేసి, నీటిని ఎత్తిపోసేందుకు సిద్ధంగా ఉండాలి. గోదావరి జలాలను ఎత్తిపోసి వచ్చే వానాకాలంలో రైతులకు సాగునీటిని అందించాలన్న సీఎం కే చంద్రశేఖర్‌రావు ఆకాంక్షను నూటికి నూరు శాతం నెరవేర్చాలి' అని అధికారులను భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. సోమవారం జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన పంపులు, మోటర్లు, ఇతర ఎలక్ట్రో మెకానికల్ పరికరాల ఉత్పత్తి కంపెనీలు, కాంట్రాక్ట్ సంస్థ మెగా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తిచేయడానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని మెగా సంస్థను మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. చారిత్రక కాళేశ్వరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసి, ఆసియాలోనే అత్యంత వేగంగా నిర్మించిన ప్రాజెక్ట్‌గా రికార్డు నెలకొల్పాలని సంబంధిత ఏజెన్సీలను మంత్రి కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం సాగునీటి కోసమే కాదని, ప్రథమ ప్రాధాన్యం కింద హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చనున్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు మిషన్ భగీరథ పథకాన్ని అనుసంధానం చేసి ఈ ఏడాది డిసెంబర్‌నాటికి తాగునీటిని సరఫరా చేయనున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పంపుహౌజ్, బరాజ్ పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేయడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రాజెక్టును సవాల్‌గా తీసుకొని నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు పంపులు, మోటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వీలైనంత త్వరగా సమకూర్చుకోవాలని మెగా సంస్థను కోరారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల పంపుహౌజ్‌ల సివిల్ పనులన్నీ వేగవంతం చేయాలన్నారు. యంత్ర పరికరాలన్నీ సకాలంలో సరఫరా చేయాలని, ఆయా దేశాల ఉత్పత్తిదారులను కోరారు. త్వరగా సామగ్రిని సరఫరా చేయడంతో పాటు నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు.

కార్యాచరణ పక్కాగా అమలుచేయాలి

పంపుహౌజ్‌ల నిర్మాణం పూర్తి చేయడానికి కాల వ్యవధితో కూడిన కార్యాచరణ ఇప్పటికే రూపొందించినందున ఆ ప్రణాళిక ప్రకారమే పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. మూడు పంపింగ్ స్టేషన్లలోనూ పంపులు, మోటర్ల సరఫరా, వాటి బిగింపు షెడ్యూలు, మోటర్ల పరీక్ష, విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్ల ఏర్పాటు, సబ్‌స్టేషన్ల నిర్మాణం తదితర అంశాలపై ఈ సందర్భంగా సమగ్రంగా సమీక్ష చేపట్టారు. డ్రై రన్ చేపట్టేందుకు మొదటి పంపు ఏర్పాటు షెడ్యూల్‌తో పాటు ఇతర పంపుల నిర్మాణానికి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ఆయా కంపెనీల ప్రతినిధులతో సమావేశమై సోమవారమే ఖరారు చేయాలని మెగా ప్రతినిధులను మంత్రి ఆదేశించారు. మూడు పంపుహౌజ్‌ల నిర్మాణాన్ని వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాల్సిన బాధ్యత మెగా కంపెనీదేనన్నారు. సమావేశంలో నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, ఎత్తిపోతల పథకాల సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్‌సీ మురళీధర్‌రావు, సీఈ సీడీవో ఏ నరేందర్‌రెడ్డి, కాళేశ్వరం సీఈ ఎన్ వెంకటేశ్వర్లు, మంత్రి ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, పంపుల ఉత్పత్తి కంపెనీలు యాన్‌డ్రిచ్ (ఆస్ట్రియా), జైలమ్ వాటర్ సొల్యూషన్స్ (అమెరికా), మోటర్ల తయారీదారులు ఏబీబీ ఇండియా లిమిటెడ్ (ఫిన్లాండ్, స్విట్జర్లాండ్), డబ్ల్యూజీ ఇండస్ట్రీస్ (బ్రెజిల్), వాల్వ్స్ తయారీదారులు సెవర్న్ గ్లూకోన్(చైనా), హూబీ హాంగ్‌చెంగ్(చైనా) ప్రతినిధులు పాల్గొన్నారు.



సోమవారం వనపర్తి జిల్లా తిర్మలాయపల్లి సమీపంలో భీమా-2 స్టేజ్-2 ద్వారా నీటిని విడుదల చేసి కాలువలో పూలు జల్లుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ భాస్కర్ తదితరులు

రైతుల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం

మదనాపురం: రైతుల ముఖాల్లో సంతోషం చూడడమే సర్కారు ధ్యేయమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం తిర్మలాయపల్లి సమీపంలోని భీమా-2 స్టేజ్-2 నుంచి ఏనుగుంట, శంకర సముద్రం జలాశయాలకు ఎత్తిపోతలను ప్రారంభించి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ భాస్కర్‌లతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏనుగుంట, శంకరసముద్రం, కృష్ణసముద్రం, రంగసముద్రం జలాశయాలతోపాటు కొల్లాపూర్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను నీటితో నింపి 94వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు.

కంట్లో నిప్పులేనా?

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ నాయకులు బరితెగించారని విద్యుత్ ఉద్యోగులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌ను వ్యతిరేకిస్తూ వారి అనుచరులతో కోర్టుల్లో కేసులు వేయించడం చూస్తే తెలంగాణ నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్నదని తేలిపోతున్నదని మండిపడుతున్నారు. ఇదొక్కటే కాదు.. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ చేపడుతున్న ప్రక్రియలను నాశనం చేసేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకున్నదని స్పష్టంగా కనిపిస్తున్నది. గడిచిన 40 రోజుల వ్యవధిలోనే ఉద్యోగాల భర్తీ, రెగ్యులరైజేషన్లపై ఏకంగా 16 కేసులు వేశారంటే నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ ఎలాంటి వైఖరితో ఉన్నదో అర్థం చేసుకోవచ్చని పలువురు అంటున్నారు. పైగా.. వీటిలో సగం కేసులు రచనారెడ్డి అనే న్యాయవాదితోనే వేయించడం గమనార్హం. ఈ క్రమంలోనే ఉన్నవీలేనివి కల్పించి కట్టుకథలతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను అడ్డుకోవాలని తాజాగా కోర్టును ఆశ్రయించింది. నిరుద్యోగుల విషయంలో ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ ప్రవర్తించని విధంగా కాంగ్రెస్ దుష్టపన్నాగం పన్నిందని విద్యుత్ కార్మికులు మండిపడుతున్నారు. నిలువెల్లా అధికారదాహంతో రగిలిపోతున్న కాంగ్రెస్ నేతలు తెలంగాణ నిరుద్యోగుల భుజాలపై తుపాకి పెట్టి ప్రభుత్వంపై కాల్చే ప్రయత్నం చేస్తున్నారని విద్యుత్ కార్మిక సంఘాల జేఏసీ నేతలు జానయ్య, శివాజీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

నోటికాడి ముద్ద గుంజుకుంటారా?

విద్యుత్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నారని తెలిసి సంబంధిత ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పేరిట కొన్ని దశాబ్దాలుగా సమైక్యపాలకులు తమతో వెట్టిచాకిరి చేయించుకున్నారని, అలాంటిది సొంత రాష్ట్రంలో తమ పర్మినెంట్ ఉద్యోగం కల సాకారమవుతుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడమేంటని కార్మికులు, విద్యుత్ ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. 'మా నోటికాడి ముద్దను గుంజుకుంటారా?' అని నిలదీస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు తమను బానిసలుగా చూశారని, వందలసార్లు ప్రభుత్వం వద్దకు వెళ్లి, తమ కొలువులను క్రమబద్ధీకరించాలని కోరినా పట్టించుకోలేదని గుర్తుచేస్తున్నారు. అలాంటిది ముఖ్యమంత్రి కేసీఆర్ తమ బాధలను తెలుసుకొని అబ్సార్‌ప్షన్ చేయడానికి సంబంధించిన ఫైలుపై సంతకం చేస్తే.. దానిని వ్యతిరేకిస్తూ తెల్లారే న్యాయస్థానాల్లో కేసులు వేయడంలో ఆంతర్యమేంటని నిలదీస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా తక్కువ జీతాలతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పేరుతో నియామకాలు జరిపారని, అటువంటి వారి ఉద్యోగాలను తెలంగాణ ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తుంటే కాంగ్రెస్ నేతలు ఓర్చుకోలేక పోతున్నారని విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉద్యోగాలివ్వాలనేదీ వారే.. అడ్డుకునేదీ వారే

నిరుద్యోగులను కాంగ్రెస్ తన రాజకీయ అవసరాలకే వినియోగించుకుంటున్నదని స్పష్టంగా తేలిపోతున్నదని విద్యుత్ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. 'ఒకవైపు ఉద్యోగాలు ఇవ్వాలంటూ ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ.. ఇప్పుడు ప్రభుత్వం అదే పని చేస్తుంటే.. దానిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నది. వారికి నిరుద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధిలేదు. నిరుద్యోగులను రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం' అని ఒక నాయకుడు మండిపడ్డారు. 'గతంలో కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల విషయంలో కూడా ఇలాగే చేశారు. ఇప్పుడు విద్యుత్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలోనూ అదే కుయుక్తులతో ఉన్నారు. టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లకు సంబంధించి గడిచిన 40 రోజుల్లో 16 కేసులను వేయించారంటే ఎంతటి విషపన్నాగంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారో తెలుస్తున్నది' అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ కుట్రలను నిరసిస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, విద్యుత్ ఉద్యోగులు ఇప్పటికే జేఏసీగా ఏర్పడ్డారు. సోమవారం మింట్ కాంపౌండ్‌లో భారీ సంఖ్యలో సమావేశమైన కార్మికులు, ఉద్యోగులు.. కాంగ్రెస్ ధోరణికి వ్యతిరేకంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయాలని తీర్మానించారు. కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని నిర్ణయించారు.

క్రమబద్ధీకరణపై నేడు హైకోర్టులో విచారణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై మంగళవారం ఉమ్మడి హైకోర్టు విచారణ చేపట్టనున్నది. ఆయా విద్యుత్ సంస్థలు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యంపై తక్షణమే విచారించాలని న్యాయస్థానం నిర్ణయించింది. 21వేల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను సవాల్‌చేస్తూ నగరానికి చెందిన శ్రవణ్‌కుమార్ అనే నిరుద్యోగి దాఖలుచేసిన వ్యాజ్యంపై జూన్ చివరివారంలో హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రాథమిక దశలోనే ఉన్నదని విద్యుత్ సంస్థల తరపు న్యాయవాది వివరణను పరిగణలోనికి తీసుకున్న న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులు జారీచేయలేదు. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేయడమే కాకుండా, ఈలోగా క్రమబద్ధీకరణపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తమ దృష్టికి తీసుకురావాలని జూన్ 29వ తేదీన పిటిషనర్‌కు న్యాయస్థానం తెలిపింది. అయితే క్రమబద్ధీకరణపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో ఈ విషయాన్ని సోమవారం పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. న్యాయవాది అభ్యర్థన మేరకు దీనిపై మంగళవారం విచారణ చేపట్టనున్నట్లు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ ఉమాదేవితో కూడిన ధర్మాసనం పేర్కొన్నది.

పిటిషన్ వెనుకకు తీసుకోకపోతే కాంగ్రెస్‌పై ఉద్యమిస్తాం



విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తుంటే కాంగ్రెస్ అడ్డుకుని కోర్టులో పిటిషన్ వేయించింది. టీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్ణయంతో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు సంబురాలు చేసుకుంటుంటే, మరోవైపు ఉద్యోగుల నోటి కాడి కూడు లాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నది. ప్రాజెక్టులు మొదలుకుని ఉద్యోగాలవరకు ప్రతి విషయంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను కాంగ్రెస్ ఓర్వలేకపోతున్నది. 21 వేలమంది ఉద్యోగుల జీవితాల్లో ప్రభుత్వం వెలుగు నింపుతుంటే సహించలేక పోతున్నది. విద్యుత్‌శాఖలో 25 ఏండ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులున్నారు. మహా అంటే మరో ఐదారేండ్లు వారు ఉద్యోగం చేయగలుగుతారు. ఇలాంటి వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌కు మింగుడుపడటం లేదు. అన్ని సంఘాలతో మాట్లాడి కార్యాచరణకు సిద్ధమవుతున్నాం. కాంగ్రెస్‌ను గట్టిగా నిలదీస్తాం. మా ఉద్యోగాలకు ఎవరు అడ్డుపడినా వారికి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం.

\- శివాజీ,
విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకుడు

కాంగ్రెస్ నేతలను దిగ్బంధిస్తాం

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కోర్టులో పిటిషన్ వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం. కాంగ్రెస్ నేతలను అడ్డుకుని, వారిని దిగ్బంధిస్తాం. గత 15ఏండ్లుగా మేం వెట్టి చాకిరి చేస్తుంటే ఏ ప్రభుత్వాలూ పట్టించుకోలేదు. ఇప్పుడు వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప నిర్ణయం తీసుకుంటే దాన్ని కాంగ్రెస్ అడ్డుకోవడం దారుణం. ఉద్యోగులు, వారి కుటుంబాల ఉసురు కాంగ్రెస్‌కు తగులుతుంది. కాంగ్రెస్ చర్యతో కార్మికులు ఆగ్రహావేశాలకు లోనవుతున్నారు. సీఎం కేసీఆర్ మాకు దేవుడు. మాకు ఆయన అన్నం పెడుతుంటే కాంగ్రెస్ అడ్డుకుంటున్నది. ఇలాంటివారిని ఎదుర్కొనేందుకు ఉద్యోగులందరూ సిద్ధంగా ఉండాలి.

\- కరెంట్‌రావు, టీఎస్‌పీడీసీఎల్ కార్మిక సంఘం కార్యదర్శి

నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అబ్సార్‌ప్షన్‌ను అడ్డుకునేందుకు కాంగ్రెస్ కోర్టులో పిల్ వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల ఎదుట నిరసన దీక్షలు చేపడుతాం. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నేరుగా జీతాలు ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను అడ్డుకోవడానికి కార్మిక సోదరులు సిద్ధంగా ఉన్నారు. కార్మికుల పొట్టకొట్టడానికే కాంగ్రెస్ పార్టీ కోర్టుల్లో కేసులు వేస్తున్నది. వైఖరి మార్చుకోకపోతే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్తాం.

\- మోహన్‌రెడ్డి,
విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేత

దళారీ వ్యవస్థను రద్దు చేస్తుంటే కాంగ్రెస్ కుట్రలు

విద్యుత్ శాఖలో గత 25 ఏండ్లుగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో సుమారు 20 వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో ఈ ఉద్యోగుల కుటుంబాలు ఆనందంలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ కుట్రలు పన్ని, ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ఈ ఉద్యోగులు అర్ధరాత్రి కూడా విధులు నిర్వహిస్తున్నారు. వారిని దళారుల నుంచి కాపాడుతూ, దళారీవ్యవస్థను రద్దుచేస్తూ ప్రభుత్వమే నేరుగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని నిర్ణయిస్తే కాంగ్రెస్ అడ్డుకోవడం ఉద్యోగులు, వారి కుటుంబాల పొట్ట కొట్టడమే. ఇన్నాళ్లుగా సాగించిన కుట్రలను తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగిస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను అడ్డుకుంటాం. కాంగ్రెస్ విషయంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ మంగళవారం సమావేశమవుతున్నది.

\- జానయ్య, విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేత

ముహూర్తం

సూర్యోదయం: 5.59 గంటలకు

సూర్యాస్తమయం: 6.45 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, శ్రావణమాసం, శుక్లపక్షం నవమి ఉదయం 11.55 వరకు. తదుపరి దశమి. నక్షత్రం: విశాఖ మధ్యాహ్నం 12.22 వరకు, తదుపరి: అనురాధ. అమృత ఘడియలు: తె.2.35 నుంచి 4.11 వరకు, రాహుకాలం: మధ్యాహ్నం 3.34 నుంచి 5.10 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 8.32 నుంచి 9.24 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి 3.21 వరకు, వర్జ్యం: సాయంత్రం 4.51 నుంచి 6.27 వరకు.

జూరాలకు కృష్ణమ్మ

- నారాయణపూర్ గేట్లతో కర్ణాటక దాగుడు మూతలు
- ప్రాజెక్టు పరిధిలోని కాలువలకు నీటి విడుదల

జోగులాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి: నారాయణపూర్ నుంచి కృష్ణమ్మ జూరాలకు చేరింది. సరిగ్గా ప్రవాహం జూరాలకు చేరే సమయానికి నారాయణపూర్ గేట్లను కర్ణాటక సర్కారు మూసేసింది. ఆయా ప్రాజెక్టుల నుంచి కాల్వలకు నీరు వదులుతున్న కర్ణాటక ప్రభుత్వం దిగువకు మాత్రం నీటి విడుదల నిలిపివేసింది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో పవర్‌హౌజ్, స్పిల్‌వే గేట్లను మూసివేశారు. దీంతో నారాయణపూర్ నుంచి దిగువకు నీటి రాక నిలిచిపోయింది.





మహబూబ్‌నగర్ జిల్లా మాగనూరు మండలం కృష్ణా గ్రామం వద్ద తెలంగాణ, కర్ణాటక సరిహద్దు బ్రిడ్జి వద్ద ఆదివారం నీళ్లు లేని కృష్ణా నది.. అదే ప్రాంతంలో సోమవారం కృష్ణమ్మ పరవళ్లు

అటు నుంచి అటే..

కృష్ణా నది ఎగువన నుంచి నీటి ప్రవాహం రావడంతో కర్ణాటక ప్రభుత్వం ప్రాజెక్టులను నింపుకొన్నది. ప్రధానంగా కోయినా, ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి ఆయకట్టు కాల్వలకు వేల క్యూసెక్కులు విడుదల చేస్తూ, దిగువకు మాత్రం ఆపేసింది. శుక్రవారం రాత్రి నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి రెండు గేట్లను ఎత్తి 26వేల క్యూసెక్కులను, ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు 10 వేల క్యూసెక్కులను విడిచిపెట్టారు అధికారులు. ఈ క్రమంలో ఎగువ నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో శనివారం అనూహ్యంగా గేట్లను మూసేశారు. పవర్‌హౌజ్‌కు ఇచ్చే 6 వేల క్యూసెక్కులను మాత్రమే దిగువకు వదిలారు. శనివారం రాత్రి మళ్లీ రెండు గేట్లను ఎత్తి 16వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేశారు. ప్రవాహం పెరిగే సమయంలోనే ఆదివారం అర్ధరాత్రి మళ్లీ గేట్లను మూసేయడంతో పాటు పవర్‌హౌజ్‌కు నీటి విడుదలను కూడా ఆపేశారు. దీంతో నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి దిగువకు అవుట్‌ఫ్లో నిలిచిపోయింది. వాస్తవంగా సోమవారం ఉదయం వరకు జూరాల ప్రాజెక్టుకు 139 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.

నారాయణపూర్ కాల్వలకు 11వేల క్యూసెక్కులు..


కృష్ణమ్మకు అడ్డుకట్ట వేస్తున్న కర్ణాటక ప్రభుత్వం... నారాయణపూర్ జలాశయం నిండినప్పటికీ దిగువకు విడుదల చేయకుండా ప్రాజెక్టు పరిధిలోని కాల్వలకు నీటిని వదులుతున్నది. స్పిల్‌వే గేట్లు, పవర్‌హౌజ్‌కు నిలిపివేసి, కెనాళ్లకు 11,346 క్యూసెక్కులను వదులుతున్నారు. దీంతో ఎగువ నుంచి 11,183 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నప్పటికీ, దిగువకు మాత్రం చుక్క నీటిని వదులడం లేదు.

జూరాల నుంచి 3,669 క్యూసెక్కులు విడుదల

జూరాల నుంచి ఎత్తిపోతల పథకాలు, జూరాల ఆయకట్టు కుడి, ఎడమ కాల్వల నుంచి 3,669 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 315, భీమా-1కు 420, ప్యార్‌లాల్ కెనాల్ ద్వారా భీమా లిఫ్ట్-2కు 518 క్యూసెక్కులను వదులుతున్నారు. అదేవిధంగా జూరాల కుడికాల్వకు 656, ఎడమ కాల్వకు 900 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. 110 క్యూసెక్కుల నీరు నీటి ఆవిరి రూపంలో వెళ్తున్నది. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో నమోదు కాకుంటే ఎత్తిపోతల పథకాలకు నీటిని నిలిపివేయనున్నట్టు ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు.



మక్తల్ భీమా ఫేజ్ 1 పంప్‌హౌజ్- 2 వద్ద సంగంబండ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ..



సంగంబండ రిజర్వాయర్‌వైపు పరుగులు పెడుతున్న కృష్ణా జలాలు

సంగంబండ రిజర్వాయర్‌కు నీటి విడుదల

మక్తల్, నమస్తే తెలంగాణ: భీమా పంప్‌హౌజ్ ఫేజ్-2 నుంచి సంగంబండ రిజర్వాయర్‌కు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి నీటిని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్ణాటక ఎగువ ప్రాంతంలో భారీగా కురుస్తున్న వర్షాల వల్ల ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు నీటిమట్టం పూర్తి స్థాయిలో చేరడంతో ప్రాజెక్టుల నుంచి దిగువ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. ఎగువ ప్రాంతం నుంచి కృష్ణమ్మకు వస్తున్న వరదతో జూరాల బ్యాక్‌వాటర్ నుంచి చిన్న గోప్లాపూర్ భీమా ఫేజ్-1 పంప్‌హౌజ్ 1 నుంచి నీటి విడుదల చేసినట్టు చెప్పారు. కెనాల్ ద్వారా భూత్పూర్ రిజర్వాయర్‌కు సోమవారం వరకు 0.041 టీఎంసీల నీళ్లు చేరినట్టు తెలిపారు. మక్తల్ భీమా ఫేజ్ పంప్‌హౌజ్ -2కు 0.006 టీఎంసీల నీళ్లు రావడంతో సంగంబండ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసినట్టు పేర్కొన్నారు. సంగంబండ రిజర్వాయర్ కింద 64,200 ఎకరాలకు సాగునీరందిస్తున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ కాకతీయ ద్వారా అభివృద్ధి చెందిన చెరువులన్నింటికీ భీమా కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్టు చెప్పారు.

ప్రాజెక్టుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, నీటి నిల్వ వివరాలు

కృష్ణా బేసిన్

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
ఆల్మట్టి	48906	11681	1705	1704.46	129.72	126.74
నారాయణపూర్	11183	11,346	1615	1613.85	37.646	36.35
జూరాల	139	3669	1045	1038.26	9.66	5.882
తుంగభద్ర	8372	1117	1633	1611.55	100.86	38.30
శ్రీశైలం	37	37	885	777.80	215.807	19.56
నాగార్జునసాగర్	0	400	590	500.70	312.045	116.43
పులిచింతల	0	0	175	117.32	45.77	3.21
ప్రకాశం బ్యారేజీ	8124	8124	57.05	54.95	3.070	2.52



(జూన్1 నుంచి ఇప్పటివరకు 296.498 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిశాయి)

గోదావరి బేసిన్

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
జైక్వాడ్	25933	2803	1522	1510.93	102.732	62.80
కడెం	0	866	700	688.85	7.6	5.03
ఎస్సారెస్పీ	0	182	1091	1055.50	90.313	9.66
సింగూరు	0	442	1717.93	1709.10	29.91	17.99
నిజాంసాగర్	0	50	1405	1380.30	17.803	1.35
ఎల్లంపల్లి	184	418	485	472.15	20.175	10.52
లోయర్‌మానేరు	0	129	920	893.65	24.07	7.394
ధవళేశ్వరం	68992	68992	45	45	2.93	2.93

నిరుద్యోగులకు దిక్సూచి జాగృతి

15 కేంద్రాల్లో నైపుణ్య శిక్షణ.. జాబ్‌మేళాతో ఉద్యోగాల కల్పన

7,822 మందికి శిక్షణ.. 3,034 మందికి ఉపాధి

పైసా ఖర్చు లేకుండా ఉన్నతమైన తర్ఫీదు... త్వరలో మరో 15 కేంద్రాలు ప్రారంభం

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటై నేటికి రెండేండ్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

చేతిలో ఎన్నో పట్టాలున్నా నైపుణ్యం లేక ఉద్యోగాలు సాధించలేకపోతున్న నిరుద్యోగుల పాలిట తెలంగాణ జాగృతి వరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛందంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలు(స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్) ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా నిరుద్యోగులను సానబెడుతున్నది. అంతటితోనే వదిలేయకుండా ప్రైవేటు, బహుళజాతి సంస్థలతో జాబ్‌మేళాలు సైతం నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాల్లో స్థిరపడేందుకు దారి చూపుతున్నది. నిరుద్యోగ సమస్యకు ప్రభుత్వ ఉద్యోగాలు ఒక్కటే పరిష్కారం కాదు.. ప్రైవేటు సంస్థల్లో సైతం భవిష్యత్ ఉంటుందని భరోసా కల్పిస్తున్నది. నిరుద్యోగుల పాలిట వరంగా మారిన తెలంగాణ జాగృతి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ప్రారంభమై మంగళవారంతో రెండేండ్లు పూర్తికానున్నది.

మెరుగైన నైపుణ్య శిక్షణ

ప్రైవేటు, బహుళ జాతి సంస్థలు ఉద్యోగుల ఎంపికలో విద్యార్హత ప్రామాణికంగా తీసుకోకుండా స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాయి. బీటెక్, ఫార్మసీ, డిగ్రీ, పీజీలు పూర్తిచేసి, నైపుణ్యం లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నవారికి భరోసానివ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ముందుకొచ్చారు. రెండేండ్ల కిందట రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లకు 2015 ఆగస్టు 1న అంకురార్పణ చేశారు. తొలుత రాష్ట్ర వ్యాప్తంగా 15 శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై)తో కలిసి నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇస్తున్నారు. త్వరలో మరో 15 శిక్షణా కేంద్రాలను ప్రారంభించనున్నారు. నిరుద్యోగుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. మారుమూల ప్రాంతాలు, పట్టణాల్లోని ఏరియాల్లోకి వెళ్లి మరీ చదువుమానేసిన వారిని తీసుకొచ్చి శిక్షణ ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉత్తీర్ణులకు సర్టిఫికెట్ ఇచ్చిపంపిచి బాటలు వేస్తున్నారు. ఇప్పటి వరకు 7,822 మంది శిక్షణ పూర్తి చేసుకోగా, 3034 మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. 2298 మందికి శిక్షణ కొనసాగుతున్నది.



హైదరాబాద్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందుతున్న మహిళలు

విద్యార్హతకు అనుగుణంగా కోర్సులు

పదోతరగతి ఫెయిలైనవారి నుంచి పీజీ వరకు విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను రూపొందించారు. నైపుణ్య శిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లిష్, కంప్యూటర్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణ పొందడానికి 18 నుంచి 35 ఏండ్ల మధ్య వయసు ఉన్నవారే అర్హులు. హైదరాబాద్ అశోక్‌నగర్ సెంటర్‌లో ఐదోతరగతి పాసైనవారికి బ్యూటీషియన్, పదో తరగతి పాసైనవారికి రిటైల్ రంగాల్లో, ఇంటర్మీడియట్ పాసైన వారికి లాజిస్టిక్స్ తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ప్రతి కోర్సుకు 90 రోజుల నుంచి 110 వరకు థియరీ, ప్రాక్టికల్స్, ఇండస్ట్రీ విజిట్ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎలక్ట్రానిక్స్, డిజిటల్ లిటరసీ, అపరెల్, టూరిజం హాస్పిటాలిటీ, ఆటోమోటివ్, కన్‌స్ట్రక్షన్, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్, అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. త్వరలో ఫార్మసీ, సెక్యూరిటీ కోర్సులను ప్రవేశపెట్టేందుకు కసరత్తు జరుగుతున్నది. శిక్షణ సమయాల్లో ఎన్‌ఎస్‌డీసీ సంస్థ ప్రతినిధులు తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. పారిశ్రామికవేత్తల సమాఖ్య(టీఐఎఫ్), ఆస్ట్రేలియాకు చెందిన సెరో(ఎస్ఈఆర్‌వో) సంస్థలు శిక్షణ ఇచ్చేలా జాగృతి ఒప్పందం కుదుర్చుకున్నది.

జాబ్ మేళాల నిర్వహణ

తెలంగాణ జాగృతి స్కిల్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలను కూడా నిర్వహిస్తున్నారు. గత నెల 22న నిజామాబాద్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు 5,623 మంది అభ్యర్థులు హాజరవగా, 43 కంపెనీలు పాల్గొన్నాయి. 664 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. జూలై 4న మంచిర్యాలలో జాబ్ మేళాకు 779 మంది హాజరవగా 17 కంపెనీలు పాల్గొన్నాయి. 333 మంది ఎంపికయ్యారు. జూలై 7న వనపర్తిలో జాబ్‌మేళాకు 970 మంది హాజరవగా, 20 కంపెనీలు పాల్గొన్నాయి. 269 మంది ఎంపికయ్యారు. జూలై 15న నిర్మల్‌లో జాబ్‌మేళాకు 962 మంది రాగా, 19 కంపెనీలు పాల్గొన్నాయి. 390 మంది ఎంపికయ్యారు. ఉద్యోగాలు కల్పించడానికి దాదాపుగా 40 కంపెనీలు ముందుకొస్తున్నాయి.

బయోమెట్రిక్ హాజరు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శిక్షణా కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేశారు. శిక్షణ పొందేవారితో పాటుగా, బోధనా సిబ్బంది, ఇతర కార్యాలయ సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ ఉండాల్సిందే. శిక్షణపొందేవారికి కనీసం 80 శాతం హాజరు ఉండాలి. సీసీ కెమెరాలను సైతం అమర్చారు. ఆయా రంగాల్లో, పరిశ్రమల్లో, సంస్థల్లో అనుభవం ఉన్నవారిని బోధనా సిబ్బందిగా నియమించారు.

ఆత్మవిశ్వాసంతో బతికేలా భరోసా కల్పిస్తున్నాం



బంగారు తెలంగాణ నిర్మాణంలో యువత పాత్ర కీలకం. మానవ వనరుల అభివృద్ధే తెలంగాణ అభివృద్ధి అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు విశ్వసిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారు. వారికి సరియైన శిక్షణ ఇస్తే మానవ వనరుల వినియోగంలో రాష్ట్రం దూసుకెళ్తుంది. దేశంలో 41 శాతం జనాభా 25 ఏండ్లలోపు వారే. యువత జాతి నిర్మాణంలో, బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 15 కేంద్రాలు ప్రారంభించి నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. మరో 15 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నాం. నిరుద్యోగులకు పైసా ఖర్చులేకుండా ఉపాధి అవకాశం కల్పించే ఏర్పాట్లుచేశాం. శిక్షణ పూర్తయ్యాక కేంద్రం ఇచ్చే సర్టిఫికెట్లు అవకాశాలను కల్పిస్తాయి.శిక్షణ పొందినవారు జీవితంపై ఆత్మవిశ్వాసంతో బతికేలా తీర్చిదిద్దుతున్నాం.

– కల్వకుంట్ల కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ

మంచి ఫలితాలు వస్తున్నాయి



నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. పరిశ్రమలకు ఎలాంటి నైపుణ్యం ఉన్న యువత కావాలో పారిశ్రామికవేత్తలకే తెలుసు. జాగృతి ఎంపిక చేసిన నిరుద్యోగులకు మా సంస్థల్లో శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు అవసరమైన విధంగా తీర్చిదిద్దుతున్నాం. మంచి ఫలితాలు వస్తున్నాయి. శిక్షణ పూర్తయ్యాక ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

- సుధీర్ రెడ్డి,
తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య అధ్యక్షుడు

జీవితంలో స్థిరపడేలా శిక్షణ



సరైన నైపుణ్యం లేకపోవడమే నిరుద్యోగానికి కారణమని ఎంపీ కవిత గుర్తించి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో విద్యావంతులు ఉన్నా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం లేదు. వారికి శిక్షణ ఇచ్చి జీవితంలో స్థిరపడేలా తీర్చిదిద్దుతున్నాం. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లేవారికి కేంద్రం ఇచ్చే సర్టిఫికెట్ ఉపయోగపడుతున్నది.

- నవీన్ ఆచారి,
తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఉపాధి కల్పిస్తున్నామనే సంతృప్తి



దాదాపుగా 40 కంపెనీలతో ఒప్పందం చేసుకొని శిక్షణ ఇస్తున్నాం. నాలుగైదు రాష్ట్రాల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు శిక్షణ కోసం వస్తున్నారు. శిక్షణ పూర్తయ్యాక జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నాం. స్వయంఉపాధికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తున్నాం. ఒక్క పైసా ఫీజు చెల్లించకుండానే ఇక్కడ శిక్షణ పొందవచ్చు. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నామనే సంతృప్తి కలుగుతున్నది.

- అబ్దుల్ బాసిత్,
తెలంగాణ జాగృతి స్కిల్ సెంటర్స్ సీఈవో

16 బ్యాచ్‌లు పూర్తయ్యాయి



చదువుమానేసిన వారికి శిక్షణ ఇచ్చి జీవితంలో స్థిరపడేలా చేయడమే మా లక్ష్యం. అశోక్‌నగర్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు 16 బ్యాచ్‌ల్లో 1,400 మందికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చాం. చాలా మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. నెలకు రూ.8వేల నుంచి రూ.12వేల వేతనం సంపాదిస్తున్నారు.

- ఎస్‌కే మౌలానా,
సెంటర్ కో ఆర్డినేటర్, అశోక్‌నగర్

నెలకు 8,500 సంపాదిస్తున్నా



జాగృతి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో శిక్షణ పొందాను. లాజిస్టిక్స్ రంగంపై ఆసక్తితో శిక్షణ తీసుకున్నాను. ఉద్యోగ అవకాశం కూడా వారే కల్పించారు. ప్రస్తుతం వీఎస్ఎల్ కంపెనీలో నెలకు రూ.8,500 వేతనానికి పనిచేస్తున్నా.

- భూపతి సృజన్ కుమార్,
నిజామాబాద్

బయట 50 వేలు అడుగుతున్నారు



ఆర్థిక ఇబ్బందులతో ఇంటర్మీడియట్‌తో చదువు ఆపేయగానే పెండ్లి చేశారు. మావారు ప్రైవేటు ఉద్యోగం చేస్తారు. ఒక్కరు ఉద్యోగం చేస్తే ఇంట్లో అవసరాలు తీరే పరిస్థితి లేదు. తెలంగాణ జాగృతి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో బ్యూటీషియన్ కోర్సులో చేరా. దీనికి మంచి డిమాండ్ ఉంది. ఇదే కోర్సు బయట నేర్చుకోవాలంటే ఫీజు రూ.50 వేలు అడుగుతున్నారు.

- టీ మౌనిక, తార్నాక(హైదరాబాద్)

ప్రభుత్వ డిగ్రీకి పట్టాభిషేకం

- కాలేజీల్లో భారీగా పెరుగుతున్న అడ్మిషన్లు
- గత విద్యాసంవత్సరంలో 29 వేల సీట్ల భర్తీ
- ఈ ఏడాదిలో 39 వేలకుపైగా సీట్లు నిండే పరిస్థితి
- తగ్గుతున్న ప్రైవేటు ప్రభ.. కార్పొరేట్ కాలేజీలపై ప్రభావం
- ఆన్‌లైన్ అడ్మిషన్ల విధానంతో బోగస్ ప్రవేశాలకు చెక్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ఒకప్పుడు సర్కారు బడులే ఉండేవి. మాధ్యమిక స్థాయి నుంచి ఉన్నతస్థాయి చదువుల వరకు ప్రభుత్వ విద్యాసంస్థలే ఆలవాలంగా, ఆలయాలుగా ఉండేవి.. వాటిలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య లభించేది. నాడు సర్కారు బడుల్లో చదివిన వారు ఉన్నతోద్యోగాలు, ఉన్నత పదవులు పొందారు.. ఉమ్మడి పాలనలో అటువంటి ప్రతిష్ఠకు భ్రష్టు పట్టింది.. ముఖ్యంగా గత మూడు నాలుగు దశాబ్దాలలో పాలకులు ప్రైవేటుకు పట్టం కట్టి కార్పొ'రేటు'కు ర్యాంకు చదువులను అప్పగించడంతో ఒకనాటి వైభవం తెరమరుగైంది.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పరిస్థితి మారింది. సీఎం కేసీఆర్ సర్కార్ ఈ సమస్యపై దృష్టి సారించింది. కృతనిశ్చయంతో పలు చర్యలు తీసుకోవడంతో క్రమంగా రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు పూర్వ వైభవం వస్తున్నది.. స్కూళ్లేకాదు డిగ్రీ కాలేజీలు కూడా ప్రైవేటుకాలేజీలకు దీటుగా, ఇంకా మెరుగుగా ఫలితాలు సాధిస్తున్నాయి. పైగా కార్పొ'రేటు'తో పోల్చితే ఫీజులు చాలా తక్కువ కావడంతో విద్యార్థులు సర్కారు చదువులకు మళ్లుతున్నారు. నాణ్యమైన విద్య పొందుతున్నారు. ప్రైవేటు విద్యారంగంపై ఇప్పుడు మోజు తగ్గింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితిని మరింత స్పష్టంగా చూడవచ్చు. చాలా మంది విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇందుకు వాటిలో చేరుతున్న విద్యార్థుల సంఖ్యే నిదర్శనం. ఒకప్పుడు స్వల్పంగా ఉండే అడ్మిషన్ల సంఖ్య ప్రభుత్వం తీసుకుంటున్న ప్రోత్సాహక చర్యల కారణంగా గత రెండేండ్లగా గణనీయంగా పెరుగుతున్నది. రాష్ట్రంలోని 130 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో 2016-17 విద్యాసంవత్సరంలో 53,524 సీట్లు మాత్రమే అందుబాటులో ఉండగా వాటిలో 29,404 సీట్లు నిండాయి. అటువంటిది 2017-18లో 58,859 సీట్లు అందుబాటులో ఉండగా జూలై నాటికే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ ఆఫ్ తెలంగాణ (దోస్త్)-2017 రెండో విడుత వరకు 38 వేలకు పైగా సీట్లు నిండాయి. మూడో విడుత సీట్ల కేటాయింపు ఆగస్టు 3న జరుగనున్నది. గత ఏడాది కంటే అదనంగా 10 వేలకు పైగా సీట్లు నిండుతాయని అధికారులు ధీమాగా చెప్తున్నారు. అన్ని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో ఇప్పుడు మౌలిక వసతులు కూడా మెరుగయ్యాయి. ఆర్వో ప్లాంట్ల ద్వారా రక్షిత మంచినీటి సదుపాయం కల్పిస్తున్నారు. విద్యార్థినుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మించారు. ప్రభుత్వ కాలేజీల భవన నిర్మాణాలకు, మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.200 కోట్లకు పైగా నిధులు కేటాయించింది. ఆర్ఐడీఎఫ్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ (రూసా) ద్వారా మరికొన్ని నిధులను సమీకరిస్తున్నది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలను భారీగా పెంచింది. దీంతో ఫలితాలు పెరుగుతున్నాయి.

రాష్ట్రంలోని 10 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో రెండో విడుత సీట్ల భర్తీ వివరాలు

నోట్: (2017-18లో మూడో విడుత దోస్త్ సీట్ల కేటాయింపు ద్వారా మరికొన్ని సీట్లు పెరిగే అవకాశం ఉంది)

సం.	కాలేజీ	సీట్లు భర్తీ 2016-17	సీట్లు భర్తీ 2017-18
1.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కోరుట్ల	40	144
2.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (ఉమెన్) సిద్దిపేట	87	200
3.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మణుగూరు	107	150
4.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, దుబ్బాక	49	129
5.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, చేర్యాల	47	140
6.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, జగిత్యాల	143	160
7.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, మెట్‌పల్లి	86	100
8.	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, హుస్నాబాద్	11	90
9.	ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఖమ్మం	772	850
10	ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, షాద్‌నగర్	144	170

తగ్గుతున్న ప్రైవేటు ప్రభ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మక కార్యక్రమం తీసుకుని ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేయడం వల్ల ఆ ప్రభావం ప్రైవేటు డిగ్రీ కాలేజీలపై పడింది. గతంలో ఆఫ్‌లైన్ విధానంలో డిగ్రీ కాలేజీలలో ప్రవేశాలు నిర్వహించడం వల్ల ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఆడింది ఆట పాడింది పాట అన్నట్లుండేది. ప్రైవేటు కాలేజీలు విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు కాజేయడానికి, ఇతర ప్రయోజనాల కోసం లేని విద్యార్థులున్నట్లు చూపేవి. ఆన్‌లైన్ విధానంతో ఇప్పుడు బోగస్ ప్రవేశాలకు బ్రేక్ పడిందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తుమ్మల పాపిరెడ్డి వివరించారు.

రాష్ట్రంలోని యూనివర్సిటీల వారీగా భర్తీ అవుతున్న సీట్ల వివరాలు

యాజమాన్యం	కాలేజీలు	దోస్త్ రెండో విడుత సీట్ల భర్తీ
ప్రభుత్వ కాలేజీ	122	17,427
ప్రభుత్వ అటానమస్	9	5,732
యూనివర్సిటీ కాలేజీ	2	343
ప్రైవేటు అటానమస్	3	2,029
ప్రైవేటు ఎయిడెడ్	44	6,805

గిరిజన యువతకు సింగరేణి కొలువులు

665 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో నిరుద్యోగ గిరిజన యువతకు అధిక సంఖ్యలో ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. సింగరేణి పరిధిలో 665 బదిలీ వర్కర్ (బొగ్గుగనిలో పనిచేసే తొలిదశ ఉద్యోగులు) పోస్టులను రాష్ట్రంలోని గిరిజన అభ్యర్థులతో భర్తీ చేసేందుకు సంస్థ యాజమాన్యం సోమవారం నోటిఫికేషన్ జారీచేసింది. 2017 జనవరి 1నాటికి 18 ఏండ్లు నిండి 45 ఏండ్లు దాటని తెలంగాణకు చెందిన ఎస్టీ అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నది. పదోతరగతి లేదా తత్సమానమైన విద్యార్హత కలిగి ఉండాలి. తెలుగు మాధ్యమంలో రాత పరీక్ష ఉంటుందని, వివరాలకు www.scclmines.com వెబ్‌సైట్‌లోని కెరీర్స్ పేజీని పరిశీలించాలని అధికారులు సూచించారు. ఆగస్టు 7 నుంచి సెప్టెంబర్ 2 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. నియామక ప్రక్రియను పారదర్శకంగా త్వరితగతిన పూర్తిచేయాలని సంస్థ పర్సనల్ జీఎం, ఆర్సీఐఆర్ విభాగాలకు ఆదేశాలు జారీ చేశామని అని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు.



జేడీయూ బీహార్ ప్రజల కోసమే పుట్టింది. ఇతర రాష్ట్రాల ప్రజల ఆకాంక్షలు దాని పరిధిలోకి రావు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి సాటి రాగల మరో నేత ఎవ్వరూ లేరు. ఆయనను ఓడించే శక్తి ఎవరికీ లేదు. నాకు కూడా ఆ శక్తి లేదు.

నితీశ్ కుమార్, బీహార్ ముఖ్యమంత్రి

ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మా ప్రభుత్వాన్ని నిందించటమే పనిగా పెట్టుకున్నాయి. కొన్నాళ్లు అసహనమన్నారు. చర్చిలపై దాడులన్నారు. ఇప్పుడు గో సంరక్షణ పేర దాడులంటున్నారు. విమర్శ తప్ప మరో పనిలేదా? ప్రధానిపై నిందలేస్తే దేశ ప్రతిష్ఠనే దెబ్బతింటుందన్నది మరువరాదు.

కిరణ్ రిజిజు, కేంద్రమంత్రి



చరిత్రలో నేడు




1498

వెనిజులాలోని 'ఇలా సాంటా'కు చేరుకున్న క్రిస్టఫర్ కొలంబస్.

1774

ఆక్సిజన్‌ను కనుగొన్న బ్రిటిష్ శాస్త్రవేత్త జోసఫ్ ప్రిస్టలీ.





1936

పదకొండవ ఒలింపిక్ గేమ్స్‌ను బెర్లిన్‌లో ప్రారంభించిన అడాల్ఫ్ హిట్లర్.

నవాజ్ షరీఫ్ పాకిస్థాన్ ప్రధాని పదవి నుంచి వైదొలుగటంతో పెద్ద రాజకీయ శూన్యం ఏర్పడింది. గతంలోనూ రెండుసార్లు పాక్ సైన్యం బలవంతంగా నవాజ్‌చేత రాజీనామా చేయించింది. ఇప్పుడు పాక్ సుప్రీంకోర్టు అవినీతి ఆరోపణలతో పదవికి అనర్హుడిగా తీర్పు చెప్పింది. ఆది నుంచి పాక్ లో రాజకీయ కూటమికి, పాక్‌సైన్యానికీ మధ్య ఆధిపత్య పోరు సాగుతున్నది. ప్రజాస్వామ్య రాజకీయ సంస్కృతి బలోపేతం కావటం ఇష్టంలేని సైన్యం దీనికంతటికీ కారణంగా చెప్పకోవచ్చు. ఈ నేపథ్యంలో నవాజ్ తమ్ముడు షాబాజ్ షరీఫ్ పాక్ ప్రధాని పదవి చేపట్టినా అనేక సవాళ్లు, ఒత్తిళ్ల మధ్య నెగ్గుకురావటం కత్తిమీద సాము లాంటిదే.

ది హిందూ

దేశంలో ప్రతి ఇంట్లోని వంటగదిలో తప్పక ఉండే టమాటా, ఉల్లి ధరలు చుక్కలంటుతున్నాయి. టమాటా అయితే కిలో తొంభై రూపాయలకు చేరుకున్నది. ఇలా ధరలు అమాంతం ఎందుకు పెరుగుతున్నాయో అర్థం కావటం లేదు. కారణాలు కనిపించటం లేదు. సాధారణ వర్షపాతంతో సాగు విస్తీర్ణం కూడా ఏమీ తగ్గలేదు. పంటల ఉత్పత్తిలో మార్పేమీ లేదు. అయినా ధరలు పెరుగటానికి మార్కెట్‌లోనే లోపం ఉన్నది. ఉత్పత్తి, పంపిణీని శాస్త్రీయంగా చేపట్టి ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

కంత్రీ కాంగ్రెస్

అమ్మ పెట్టదు, పెట్టనివ్వదు అన్నది సామెత. ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వం చేస్తున్నది అదే. ఆరు దశాబ్దాల్లో ఏమీ చేయలేదు. మూడు సంవత్సరాల్లో ఏమీ చేయనివ్వడం లేదు. ఎన్ని కేసులు? ఎన్ని అడ్డంకులు? ఎన్ని కుట్రలు? రాజకీయాల కోసం జనానికి ఇంత ద్రోహం చేయాలా? ఎన్నో ఏళ్లుగా అర్ధాకలితో అలమటిస్తున్న కార్మికులకు న్యాయం చేయడం తప్పా? ఎంతో కాలంగా కొండకు ఎదురు చూస్తున్నట్టు ఎదురు చూస్తున్న కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించడం నేరమా? ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణ మాగాణాలకు నీరు మళ్లించాలనుకోవడం పాపమా? వీలైనంత వేగంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని ఉరుకులు పరుగుల మీద పరీక్షలు నిర్వహిస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్లపై పదిహేను కేసులా? కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని ఏమి చేయదల్చుకున్నది? ఆరు దశాబ్దాలపాటు సమైక్య పాలకులు తెలంగాణను విఫలం చేశారు. అందులో ప్రధాన ముద్దాయి కాంగ్రెస్సే. స్వరాష్ట్ర సాధనోద్యమంలో కూడా తెలంగాణను అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీయే. తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఇండ్లకు ఫైళ్లు తెప్పించుకొని సంతకాలు చేస్తూ రాజభోగాలు అనుభవించింది కాంగ్రెస్ నాయకత్వమే. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా స్వపరిపాలనను విఫలం చేయాలని సమైక్య ఆంధ్ర నాయకత్వం కుట్రలు పన్ని దారుణంగా దెబ్బతిన్నది. సమైక్య పాలకుల తర్వాత తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఇప్పుడు ఆ బాధ్యతను తీసుకున్నట్టు కనిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రయత్నాలన్నీ ఆ దిశగానే నడుస్తున్నాయి. ప్రజలకు పనులేవీ జరుగొద్దు. ప్రయోజనాలేవీ అందొద్దు. ప్రాజెక్టులు పూర్తి కావద్దు. పొలాలకు నీరు పారొద్దు. ఉద్యోగాల భర్తీ జరుగొద్దు. అరకొర జీతాలతో అలమటిస్తున్న కార్మికులు చిరుద్యోగులు ఎప్పటికీ అలాగే ఉండిపోవాలి. తెలంగాణకు మంచి పేరేదీ రావద్దు. మొత్తంగా తెలంగాణను విఫలం కావాలి. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం బద్నాం కావాలె. గోతికాడి నక్కల ఆశలు నెరవేరడం ఎప్పుడైనా జరిగిందా? అధికారం కోసం ఎంతటికైనా తెగించే రాజకీయాలు ఎప్పుడైనా జయించాయా?

భూస్వామ్యానికి, కుల దురహంకారానికి మారుపేరుగా మారిన పార్టీలు ఇప్పుడు ఉన్నట్టుండి దళిత తోలు కప్పుకుంటే జనం నమ్ముతారా? అభివృద్ధి నిరోధక, ప్రతిబంధక రాజకీయాలతో ఏ పార్టీ బాగుపడిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఏనాడూ వ్యవహరించలేదు. వారికి అసలు జనం యాదీ లేదు, జనం బాధా లేదు. అంతా తెచ్చిపెట్టుకున్న ఆవేశం. అధికారం పోయిందన్న అక్కసుతో పెంచుకున్న విద్వేషం. అందుకే అడ్డగోలు రాజకీయాలకు పాల్పడుతున్నది.

దేశమంతా తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధిని చూసి అభినందిస్తున్నది. తెలంగాణ చేపట్టిన పథకాలను ఆదర్శంగా తీసుకుని అన్ని రాష్ట్రాలు అమలు చేసేందుకు ముందుకు వస్తున్నాయి. డజనుకు పైగా రాష్ట్రాల అధికారులు, ప్రజా ప్రతినిధులు తెలంగాణకు వచ్చి వివిధ పథకాలను అధ్యయనం చేసి వెళ్లారు. సంక్షేమంలో దేశానికే కొత్త ఒరవడిని సృష్టించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. సంక్షేమంపై అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణే. సుమారు 36 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నది ఈ ప్రభుత్వం. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలను కాంగ్రెస్ నాయకత్వం నుంచి ఆశించగలమా? ఏ పని చేసేవారికి ఆ పని, ఏ నైపుణ్యం ఉన్నవారికి ఆ వనరులు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకత్వం కలలోనైనా ఊహించిందా? పల్లెల్లో వృత్తులు కోల్పోయి దిక్కు తోచక చెట్టుకొకరు పుట్టకొకరు వెళ్లిపోతుంటే చేష్టలుడిగి చూశారు తప్ప వారికి ఒక ఆసరా కల్పిద్దామని ఎప్పుడైనా చూశారా? యాదవులకు గొర్రెల పెంపకం, మత్స్యకారులకు చేపల పెంపకం, నాయీబ్రాహ్మణులకు ఆధునిక వసతులతో కూడిన సెలూన్లు, రజకులకు ఆధునిక ధోబీ యంత్రాలు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకత్వం కలలోనైనా ఊహించిందా? ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం ఆ వృత్తులకు జీవం పోస్తుంటే ఎందుకు నిప్పులు పోసుకుంటున్నారు?

కాంగ్రెస్ దళితులపై దాడులను గురించి మాట్లాడటం విడ్డూరం. మీరాకుమార్ జన్మభూమి బీహార్‌లో జరిగిన బెల్చీ దారుణకాండను చరిత్ర మర్చిపోతుందా? భాగల్పూర్ దుర్మార్గాలు దాచేస్తే దాగుతాయా? ఇప్పటికీ బీహార్‌లో దళితులపై జరుగుతున్న ఊచకోతలపై మీరాకుమార్ ఎప్పుడైనా నోరు మెదిపారా? ఆంధ్రప్రదేశ్‌లో కూడా దళితులపై జరిగిన దాడులన్నీ కాంగ్రెస్, టీడీపీల పాలనలో జరిగినవే. కారంచేడు, పదిరికుప్పం, చుండూరు, నీరుకొండ, చీరాల, టంగుటూరు, పిప్పర, లక్షింపేట...ఎన్ని దారుణాలు? ఎన్ని ఊచకోతలు? అప్పుడంతా అధికార పీఠాలపై కులికింది ఎవరు? నేరస్థులను రక్షించిందెవరు? లక్షింపేట దారుణం మొన్నమొన్ననే ఇప్పటి పీసీసీ అధ్యక్షుడు అప్పుడు మంత్రిగా ఉండగా జరిగిన హీనమైన మారణకాండ. అప్పుడెప్పుడూ కన్నీరొలుకలేదెందుకో? ఇప్పుడు కులాలతో నిమిత్తం లేకుండా జరిగిన ఒక నేర ఘటనకు కులం రంగు పులిమి దళితోద్ధారకులు కావాలనుకుంటారా? భూస్వామ్యానికి, కుల దురహంకారానికి మారుపేరుగా మారిన పార్టీలు ఇప్పుడు ఉన్నట్టుండి దళిత తోలు కప్పుకుంటే జనం నమ్ముతారా? అభివృద్ధి నిరోధక, ప్రతిబంధక రాజకీయాలతో ఏ పార్టీ బాగుపడిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఏనాడూ వ్యవహరించలేదు. వారికి అసలు జనం యాదీ లేదు, జనం బాధా లేదు. అంతా తెచ్చిపెట్టుకున్న ఆవేశం. అధికారం పోయిందన్న అక్కసుతో పెంచుకున్న విద్వేషం. అందుకే అడ్డగోలు రాజకీయాలకు పాల్పడుతున్నది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరు ఏమి చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఫలాలను ప్రజలు అనుభవిస్తున్నారు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాతనే ఇక్కడి నీళ్లు, నిధులు, ఉద్యోగాలు మనకు దక్కుతున్నాయన్న నమ్మకం ప్రజలకు కలుగుతున్నది. కాంగ్రెస్ కుప్పిగంతులు ఆ నమ్మకాన్ని వమ్ము చేయలేవు.

జనగళం

విస్తృత ప్రచారం కల్పించాలె

రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తులను కాపాడుకోవడంలో భాగంగా పలు సంక్షేమ పథకాలను చేపడుతున్నది. వడ్రంగి, కంసాలి తదితరులకు తమ వృత్తిని అభివృద్ధి చేసుకోవడానికి రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం సంతోషకరం. అయితే విశ్వకర్మల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను రుణాల రూపంలో పొందడానికి ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి, ఏ విధంగా పొందాలనే విషయాలపై విస్తృత ప్రచారం కల్పించాలి. తద్వారా చేతివృత్తుల వారికి మేలు చేసిన వారవుతారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

- తోట యోగేందర్, రెడ్డీ కాలనీ, మిర్యాలగూడ

ఓటు రాజకీయం

దళితులపై ప్రభుత్వ దాడి అంటూ పనిగట్టుకని కాంగ్రెస్ పార్టీ నేరెళ్ల ఘటనను రాద్ధాంతం చేస్తున్నది. దీనికి బీజేపీ, టీడీపీ, వామపక్షాలు వంతపాడటం గర్హనీయం. కాంగ్రెస్ పార్టీ ముందుగా తన హయాంలో జరిగిన కారంచేడు, ముదిగొండ ఘటనలకు సమాధానం చెప్పాలి. దళితుల పట్ల ప్రేమ చూపడం ముమ్మాటికీ ఓట్ల కోసమే.

- నందగిరి కమలాకర్, బీబీనగర్, యాదాద్రి భువనగిరి జిల్లా

కృతజ్ఞతలు

ప్రభుత్వం ఇచ్చిన మాట విద్యుత్ విభాగంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఈ నిర్ణయంతో విద్యుత్ శాఖ ఉద్యోగుల కుటుంబాలు సంబురాలు చేసుకుంటున్నాయి. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల పక్షమేనని సీఎం మరోసారి నిరూపించారు.

- బొంగోని శివరామకృష్ణ, చెంజర్ల, కరీంనగర్

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

విశ్లేషణ



కర్నె ప్రభాకర్

దళితుల ఆత్మగౌరవం తాకట్టు

ఆరు దశాబ్దాల స్వాతంత్ర భారతంలో మరోసారి తెలంగాణ రాష్ట్రంలోని సిరిసిల్ల జిల్లా నేరెళ్ల వేదికగా కాంగ్రెస్ పార్టీ దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నది. దళితులను అస్త్రంగా చేసుకొని క్షుద్ర రాజకీయాలు చేసే కుట్రలకు తెరతీసింది. దురదృష్టకరం ఏమంటే కాంగ్రెస్ కేవలం స్వార్థ రాజకీయాల కోసం ఆడుతున్న ఆటలో సెక్యులరిస్టులమని చెప్పుకునేవారు, కేవలం మతాన్ని మాత్రమే నమ్ముకొని రాజకీయం చేస్తున్న వారూ, మేధావులమని చెప్పుకునే కొందరూ పాత్రధారులు, సూత్రధారులు కావడం!

అసలు నేరెళ్లలో ఏం జరిగిందోనని ప్రజలు గందరగోళంలో పడేవిధంగా దురదృష్టకర వాతావరణాన్ని సృష్టించింది రాష్ట్ర కాంగ్రెస్. అధికారం లేకపోతే బతుకలేమనే భావనతో ఆ పార్టీ ఉన్నది. నిజానికి సిరిసిల్లలో ఏం జరిగింది? ఎందుకు కాంగ్రెస్ పార్టీ ఆ సంఘటనను రాజకీయం చేయాలనుకుంటున్నది?. తప్పకుండా చర్చించాల్సిన అంశమే.

సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లె మండలం నేరెళ్ల గ్రామం, మిడ్‌మానేరుకు సంబంధించిన ప్రాజెక్టు పనులు చురుకుగా సాగుతున్నాయి. ఆ ప్రాజెక్టు పరిధిలోని ఇసుకను వేరుచేసి ప్రాజెక్టును కట్టాల్సిన అవసరం ఉన్నది. అందుకోసం రోజూ వందలాది లారీలు నేరెళ్ల, జిల్లెల మొదలగు గ్రామాల నుంచి పయనిస్తున్నాయి. గత నెల మూడో తేదీన నేరెళ్లలో ఇసుక లోడుతో వెడుతున్న లారీ ప్రమాదంలో దురదృష్టవశాత్తూ ఒక యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనపై ఆగ్రహించిన ఆ గ్రామస్తులు ఆ దారిలో వచ్చిపోయే లారీలను తగులబెట్టడం మొదలుపెట్టారు. ఆ క్రమంలో శాంతిభద్రతలకు భంగం కలుగకుండా వెంటనే రంగంలోకి దిగిన జిలాల్లా ఎస్పీ విశ్వజిత్ ఆధ్వర్యంలో పోలీసు బృందం ఆ గ్రామానికి చేరుకొని అల్లర్లను అదుపుచేసే ప్రయత్నం చేసింది. దాడిలో ఇరుపక్షాలతో పాటు పోలీసులు, చివరికి ఎస్పీపై కూడా దాడి జరిగింది. అల్లర్లలో లారీల దగ్ధానికి కారణమైన 12 మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు విచారిస్తుండగా కొంత మందికి గాయాలైనట్లు పత్రికలు, టీవీలో చూశాం. ఏ ఘటనలోనైనా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు దళితులా? బీసీలా?, అగ్రవర్ణాలా? అన్న కోణంలో విచారణ చేయరు. విచారణలో పోలీసుల కారణంగా ఒకరిద్దరు గాయపడటం బాధాకరమే. చట్టాన్ని ఎవరి చేతుల్లోకి తీసుకున్నా అది నేరమే. అటు పోలీసులైనా, ఇటు సాధారణ పౌరులైనా చట్టానికి ఎవరూ చుట్టం కాదు. కానీ ఇక్కడ జరిగిందేమిటి?. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు ఏమిటి?. కథలు కథలుగా వల్లె వేస్తున్న అవాస్తవాలు వింటే ఆశ్చర్యం కలుగుతున్నది.

కాంగ్రెస్ పార్టీ ఎందుకు కనీస నైతికత కోల్పోయి ప్రవర్తిస్తున్నదో అర్థం చేసుకునే ప్రతి ఒక్కరికీ అర్థమవుతుంది. కేవలం ఆ ఒక్క సంఘటనతో రాజకీయ లబ్ధి పొందాలనే తపనతో ఉన్నవారికి తప్ప. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అభివృద్ధి జరుగాలన్న తలంపుతో అనేక అభివృద్ధి పథకాలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నించి తప్పుడు కోర్టు కేసులు వేయడం, వాటిపై కోర్టు తీర్పులు ప్రతికూలంగా వస్తే గ్రీన్ ట్రిబ్యునల్ లాంటి న్యాయస్థానాలను ఆశ్రయించడం, అన్నింటా అపహాస్యపాలవడం వెరసి ప్రజాక్షేత్రంలో సరైన సహకారం అందకపోవడంతో దిక్కుతోచని స్థితి లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నేరెళ్ల సంఘటన ఒక 'పని చేయని అస్త్రం' మాత్రమే. ఆ సంఘటనలో ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఉంటే వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేయడానికి బదులు స్థానిక శాసన సభ్యుడిగా ఉన్న మంత్రి కేటీఆర్‌పై తమ ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం వారి సంకుచిత ధోరణికి నిదర్శనం. సంఘటన అనుకోకుం డా జరిగితే దాన్ని కేటీఆర్‌కు ఆపాదించి దానికి ఇసుక మాఫియా అని ఒక టైటిల్ తగిలించి జరుగుతున్న అనైతిక చర్యల్లో దళితులను ఉపయోగించుకొని వారి పేరుతో రాజకీయ లబ్ధి పొందాలన్న స్వార్థంతో కాంగ్రెస్ ఆడుతున్న నాటకమనే విషయం ప్రజలకు తెలిసిన సత్యం.

నేరెళ్ల సంఘటనలో అరెస్టు కాబడ్డ 14 మంది గ్రామస్థుల్లో కేవలం నలుగురు మాత్రమే దళితులన్న విషయాన్ని దాచిపెట్టి ఈ సంఘటన మొత్తాన్ని దళితుల చుట్టూ తిప్పడంలో భాగంగా సిరిసిల్లలో కాంగ్రెస్ సభ పెట్టుకోవడం, దానికి ఏకంగా దళితుల ఆత్మగౌరవంగా నిలబడ్డ లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను ఆహ్వానించడం కాంగ్రెస్ అనైతిక రాజకీయాలకు అద్దం పడుతున్నది. తాము మళ్లీ అధికారంలోకి రావడానికి ఎంతటి అనైతిక చర్యలకైనా పాల్పడుతామనడానికి ఇదో మచ్చుతునక. అవకాశం దొరికినప్పుడల్లా దళితులపై మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఈ మధ్య జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి కూడా మీరాకుమార్‌ను నిలబెట్టి బాబూ జగ్జీవన్‌రామ్ ఆత్మను, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. అయితే దళితుల పట్ల వల్లమాలిన ప్రేమ కురిపిస్తున్న కాంగ్రెస్ చరిత్ర తెలుగు ప్రజలకు తెలియంది కాదు. కారంచేడు నుంచి ఖర్లాంజీ వరకూ దళితులపై సాగించిన దాష్టీకాలు ఇంకా ప్రజల కండ్ల ముందు కదలాడుతూనే ఉన్నాయి. 1983లో దళితుల ఊచకోతకు వేదిక అయిన పదిరికుప్పం, 1991లో జరిగిన చుండూరు సంఘటనలో దాదాపు 13 మంది దళితుల రక్తాన్ని పారించి వారి శవాలను నదిలో విసిరికొట్టించిన మారణకాండకు సంబంధించిన నెత్తుటి మరకల 'రక్తక్షేత్రం' సాక్షిగా ప్రజల మనసు నుంచి ఇంకా చెరిగిపోలేదు. వాస్తవానికి పైన పేర్కొన్న ఘటనలకు, ఇప్పుడు జరిగిన నేరెళ్ల ఘటనకు మధ్య వ్యత్యాసం ఉన్నది. నేరెళ్ల ఘటనకు అక్కడ జరిగిన ఒక రోడ్డు ప్రమాదం కారణం కాగా ఆ ఘటనలు కుల వివక్షతో ఒక పథకం ప్రకారం జరిపించిన నేరపూరిత ఘోరాలు. అనుకోకుండా జరిగిన నేరెళ్ల ఘటనను ప్రభుత్వానికి ఆపాదించడం, ప్రభుత్వ పెద్దలకు ముడిపెట్టడం కాంగ్రెస్ దివాలాకోరు రాజకీయాలకు నిదర్శనంగా ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కాగా నేరెళ్లలో ఒక వ్యక్తికి గాయమైతేనే ఇంత గగ్గోలు పెడుతున్నవారు కాంగ్రెస్ హయాంలో జరిగిన ముదిగొండ మారణకాండను గుర్తుకుతెచ్చుకోవాలి. ముదిగొండ ఘటనలోనూ పోలీసులే ఉన్న సంగతి కాంగ్రెస్ నాయకులు మర్చిపోవద్దు. ఇక ఇసుక గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. కాంగ్రెస్‌దంతా ఇసుకాసుర పాలన అని బకాసురుల మాదిరిగా ప్రజాధనాన్ని దిగమింగారని చెప్పడానికి ఎన్నో సజీవ సాక్ష్యాలున్నాయి.

అసలు కాంగ్రెస్ హయాంలో ఏం జరిగింది?. కాంగ్రెస్ దిక్కుమాలిన పాలన పుణ్యమాని 2007-08లో ఇసుకమీద సాధించిన ఆదాయం రూ.కేవలం 96 లక్షలు. 2008-09లో రూ. 8కోట్ల 41లక్షలు, 2009-10లో రూ.9కోట్ల 57లక్షలు, 2010-11లో రూ.కోటి 95లక్షలు, 2011-12లో రూ.7కోట్ల 92 లక్షలు, 2012-13లో రూ.10కోట్ల 88 లక్షలు, 2013-14లో జీరో, 2014-15లో రూ.10 కోట్ల 88 లక్షలు మాత్రమే ఆదాయం వచ్చింది. అదే టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2015-16లో రూ.374కోట్ల 84 లక్షలు, 2016-17లో రూ.435 కోట్లు, ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే రూ.200 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ గణాంకాలను బట్టి ఇసుకదందా జరిగింది కాంగ్రెస్ హయాంలోనా?. టీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనా?. వారి హయాంలో ఇసుక రాబడి అంతా ఏ కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళ్లాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇసుక అక్రమాలకు సంబంధించి ఒక్క సిరిసిల్లలో 200 కేసులు పెట్టారు. వాస్తవాలు ఇలా ఉండగా, ఇసుక దందాతో కేసీఆర్ కుటుంబానికి సంబంధం ఉందంటూ బట్ట కాల్చి మీద వేయడం నిజంగా దురదృష్టకరం. ఇక అధికార దాహంతో రగిలిపోతూ నిత్యం కుతంత్రాల పరంపరలో భాగంగా నేరెళ్ల ఘటనకు రంగు పులిమి కాంగ్రెస్ ఎత్తుకున్న ఈ అనైతిక కార్యక్రమంలో తగుదునమ్మా అంటూ వామపక్షాలతో పాటు ఢిల్లీలో అధికారం ఉండి నిత్యం గాంధీల కుటుంబాన్ని విమర్శించే భారతీయ జనతా పార్టీ కూడా కాంగ్రెస్‌తో గొంతు కలుపడం దురదృష్టకరం.

డాక్టర్ అంబేద్కర్ లిఖించిన రాజ్యాంగం ద్వారా దళితులకు సంక్రమించిన హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాల్సిందే. కానీ దళితుల పేరుతో రాజకీ యాలు చేసి తద్వారా ఓట్లు దండుకొని రాజ్యాధికారానికి వస్తామని కలలుగంటున్న కుహనా రాజకీయ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సిద్ధాంత పరమైన సంప్రదాయక పార్టీ అని చెప్పుకునే బీజేపీ కూడా వాటికి తిలోదకాలిచ్చి కాంగ్రెస్ తరహా రాజకీయాల్లో మునిగి తేలుతున్నది. 'రాజకీయం అంటే సేవ కాదు. రాజకీయం అంటే అధికారాన్ని చేజిక్కించుకోవడం'.. అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. డాక్టర్ అంబేద్కర్ లిఖించిన రాజ్యాంగం ద్వారా దళితులకు సంక్రమించిన హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాల్సిందే. కానీ దళితుల పేరుతో రాజకీయాలు చేసి తద్వారా ఓట్లు దండుకొని రాజ్యాధికారానికి వస్తామని కలలుగంటున్న కుహనా రాజకీయ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

(వ్యాసకర్త: శాసనమండలి సభ్యులు)

న్యాయస్థానాల్లో సత్వర న్యాయమేది!

న్యాయం



డాక్టర్ సిలువేరు హరినాథ్

మారుతున్న కాలానికి అనుగుణంగా పరిస్థితులు మారిపోతున్నాయి. కానీ ఉన్నత న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఏండ్ల తరబడి సమస్యలకు పరిష్కారమార్గం లేకపోవడంతో కోట్లాది కేసులు కాగితాలకే పరిమితమవుతున్నాయి. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కుతున్న బాధితులు తమకు న్యాయం జరుగకపోవడం వల్ల న్యాయస్థానాలపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉన్నది. దేశ రాజధానిలో 2012, డిసెంబర్ 16న నిర్భయపై కొందరు దుండగులు అత్యాచారం లైంగిక దాడి శమంతా ఒకటై దోషులను శిక్షించాలని నినదించాయి. కొన్నిరోజుల తర్వాత నిర్భయ మరణించింది. కానీ తనకు న్యాయం జరుగడానికి ఐదేళ్ల కాలం పట్టింది.

నేటి సమాజంలో మానవ విలువలు మంటకలిసిపోతున్న కారణంగా అనేక అఘాయిత్యాలు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి సంఘటనల్లో యువతే ప్రధాన నిందితులుగా ఉంటున్నారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదవుతున్నాయి. దేశంలో వివిధ న్యాయస్థానాల్లో దాదాపు 77,50,856 క్రిమినల్ కేసులు ట్రయల్స్‌లో ఉన్నాయి. క్రిమినల్ కేసులు సంగతి ఇలా ఉంటే సివిల్ కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం భూముల విలువలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల పాడుబడిన భూములకు కూడా రెక్కలొచ్చాయి. ఇంటికో సమస్య ఉంటుందన్న చందంగా దేశంలో ప్రతి గుంటకొక భూ సమస్య ఉన్నది. దీనిద్వారా కక్షలు పెరిగిపోతూ రక్త సంబంధీకులనే బలి తీసుకుంటున్నారు. అయితే ఈ సివిల్ కేసులు దేశంలో వివిధ న్యాయస్థానాల్లో 2,41,47,468 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏళ్ళ తరబడి పరిష్కారం నోచుకోని కేసుల వివరాలు చూసినట్లయితే దేశంలో పదేళ్ళ నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులు 22.63 లక్షలు. దేశంలో అత్యధికంగా యూపీలో 53,63,613 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో 3,38,780 కేసులు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి.

అయితే ఈ పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం కాకుండా ఉండటానికి అనేక కారణాలున్నాయి. ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న న్యాయస్థానాల్లో న్యాయమూర్తులను నియమించకపోవడం ఒక ఎత్తయితే దేశ జనాభాకు అనుగుణంగా న్యాయవిశ్వవిద్యాలయాలు అందుబాటులో లేకపోవడం శోచనీయం. దీంతో న్యాయవాద వృత్తిని చదువాలనే యువతకు నిరాశనే ఎదురవుతున్నది. ప్రస్తుతం దేశంలో 20 జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలున్నాయి. వీటిలో కామన్ ఎంట్రన్స్ ద్వారా ఎంపికయ్యే విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు దొరుకుతున్నాయి. వీటిలో పరిమితమైన సీట్లు ఉండటమే గాక వీరికి అత్యుత్తమ విద్యావిధానం అందుబాటులో ఉంటుంది. అయితే ఇందులో చదువుకునే వారు చాలావరకు కార్పొరేట్ సంస్థల్లో లీగల్ అడ్వయిజర్లుగా చేరుతుంటారు. ఇక మిగిలినవారు న్యాయవాద వృత్తిలోకి వస్తుంటారు. ఇక రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి న్యాయవిశ్వవిద్యాలయాల్లో కానీ అనుబంధ న్యాయ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు లేకపోవడంతో కళాశాలల్లో చేరేటువంటి విద్యార్థులు ఆడుతూపాడుతూ కోర్సులు పూర్తి చేస్తున్నారు. న్యాయవృత్తిలో స్థిర పడాలనుకునేవారు మాత్రం కొంత సీరియస్‌గానే శ్రమించినప్పటికీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. దీంతో జూనియర్ జడ్జీల కోసం హాజరయ్యే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది.

ప్రస్తుతం దేశంలో సుప్రీంకోర్టులో ఐదు ప్రధాన న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉండగా వివిధ హైకోర్టుల్లో 43 శాతం న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే జిల్లా కోర్టుల్లో 21,017 న్యాయమూర్తులకు గాను 19.82 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పది లక్షల మంది జనాభాకు 50 మంది న్యాయమూర్తులు ఉండాలని 1987లో లా కమిషన్ సిఫార్సు చేసిది. అయితే ప్రస్తుత జనాభాకు తగ్గట్లు సరిపడా న్యాయమూర్తులు లేరు.

మనదేశంలో న్యాయవ్యవస్థను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కొన్ని కేసుల పరిష్కారంలో వివిధ రకాలైన రాజ్యాంగపరమైన హక్కులు, మానవహక్కులు తదితర అంశాలు తెరమీదికి రావడం వల్ల త్వరితగతిన న్యాయం జరిగే పరిస్థితి లేదు. అయితే ఇతర దేశాలతో పోలిస్తే చూసినప్పుడు మనదేశంలోనే కేసులు వేగంగా పరిష్కారమార్గం చూపుతున్నాయి. అమెరికాలో 9 మంది న్యాయమూర్తులు ఒక ఏడాదిలో 81 కేసులు పరిష్కారం చేస్తే మనదేశంలో మాత్రం ఒక మున్సిఫ్ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి 2600 కేసులు పరిష్కారం చేస్తారు. ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో మరింత వేగంగా సమస్యకు పరిష్కారమార్గం చూపాలి. ఎంతోమంది నిరుపేదవర్గాలకు చెందినవారు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా, మానసికంగా ఎంతో నష్టపోతున్నారు. భూ వివాదాల విషయంలో అయితే కుబేరులను తట్టుకోలేక, కోర్టు వాయిదాలను కాదనలేక కోర్టు ఫీజులు కట్టలేక, తమ లాయర్లకు నిర్ణీత సమయాలల్లో డబ్బులు ముట్టచెప్పలేక తమకున్నటువంటి భూములనే ఆయా లాయర్లకు ధారాదత్తం చేస్తున్నటువంటి సందర్భాలున్నాయి. పేద ప్రజల పక్షాన వాదించే ప్రభుత్వ ప్రాసిక్యూటర్లు తగిన స్థాయిలో అందుబాటులో లేకపోవడం వల్ల ఇతర న్యాయవాదులపై ఆధారపడుతున్నారు.

ప్రజలకు న్యాయం చేయాలంటే భూవివాదంలో ఉన్న కేసులు, క్రిమినల్ కేసులపై తక్షణమే వేగవంతంగా న్యాయమూర్తులు నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జిల్లాస్థాయిలో కోర్టుల సంఖ్య పెంచాలి. తెలుగు రాష్ట్రాలు విడిపోయి మూడేండ్లు దాటినా తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయకపోవడం కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యమే అని చెప్పాలి.

ప్రజలకు న్యాయం చేయాలంటే భూవివాదంలో ఉన్న కేసులు, క్రిమినల్ కేసులపై తక్షణమే వేగవంతంగా న్యాయమూర్తులు నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జిల్లాస్థాయిలో కోర్టుల సంఖ్య పెంచాలి.

కిందిస్థాయి కేసుల పరిష్కారం కోసం కేంద్ర గ్రామీణ న్యాయాలయాల చట్టాన్ని తీసుకువచ్చారు. కాని అవి పూర్తిస్థాయిలో అన్ని రాష్ట్రాల్లో అమలుకు నోచుకోలేదు. దేశంలో 11 రాష్ట్రాల్లో 320 గ్రామీణ న్యాయాలయాలను నోటిపై చేయగా ప్రస్తుతం 8 రాష్ట్రాల్లో 240 మాత్రమే ఏర్పాటై ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఏర్పాటు చేయలేకపోయారు. వీటిని తక్షణమే విస్తరించాలి. కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని సుప్రీంకోర్టు నుంచి జిల్లాస్థాయి కోర్టుల్లో ఉన్న న్యాయవాద ఖాళీలను భర్తీ చేయాలి. దీనివల్ల పెండింగ్ కేసుల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుంది. లేదంటే కోర్టులు వేసేటువంటి నిరవధిక వాయిదాల వల్ల పేదవర్గాల ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078,
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

మార్చి తర్వాత వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేత

■ ప్రతి నెల రూ.4 పెరుగనున్న ఎల్పీజీ గ్యాస్ ధర
■ లోక్‌సభకు తెలిపిన కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ: వంటగ్యాస్ (ఎల్పీజీ)పై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వచ్చే మార్చి నాటికి పూర్తిగా ఎత్తివేయనున్నది. 2016 జూలైలో ప్రారంభమైన సబ్సిడీ ఎత్తివేత ప్రక్రియ 2018 మార్చి నాటికి పూర్తి కానుంది. సబ్సిడీ ఎత్తివేత ప్రక్రియలో భాగంగా వంటగ్యాస్ సిలిండర్ ధరను ఇకపై ప్రతి నెల రూ.4 పెంచాలని ప్రభుత్వం చమురు కంపెనీలను ఆదేశించింది. ఈ పెరుగుదల వచ్చే ఏడాది మార్చి నాటికి గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీ పూర్తిగా తొలిగిపోయేలా ఉండాలని తెలిపింది. ఈ మేరకు చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోమవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రభుత్వం ఇదివరకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) సంస్థలను గ్యాస్ సిలిండర్‌పై ప్రతి నెల రూ.2 పెంచాలని ఆదేశించింది. ఇప్పుడు దానిని రూ.4కు పెంచాలని సూచించినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక కుటుంబం ఏడాదికి సబ్సిడీపై 14.2 కిలోల బరువుగల 12 సిలిండర్లను పొందుతున్నది. అంతకుమించి అవసరమైతే మార్కెట్ ధర చెల్లించి సిలిండర్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గత ఏడాది జూలై ఒకటి నుంచి చమురు కంపెనీలు రూ.2 చొప్పున ఇప్పటికి పదిసార్లు వంటగ్యాస్ ధరలు పెంచాయి. ప్రభుత్వం తిరిగి ఈ ఏడాది మే 30న జారీ చేసిన ఉత్తర్వుల్లో సబ్సిడీ ఎల్పీజీ ధరను సిలిండర్‌కు రూ.4 చొప్పున పెంచవచ్చని సూచించింది. మార్చి, 2018 నాటికి గ్యాస్‌పై ఇక ఎటువంటి సబ్సిడీ ఉండరాదని తెలిపింది. ఈ ఉత్తర్వులు వెలువడిన అనంతరం గ్యాస్ కంపెనీలు రెండుసార్లు ధరలు పెంచాయి. క్రితంసారి జూలై ఒకటిన ఏకంగా సిలిండర్‌పై రూ.32 చొప్పున పెంచేశాయి. గత ఆరేండ్లలో ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఢిల్లీలో 14.2కిలోల గ్యాస్ సిలిండర్ ధర సబ్సిడీపై గత ఏడాది రూ.419.18 ఉండగా ఇప్పుడు రూ.477.46కు చేరింది. సబ్సిడీయేతర సిలిండర్ ప్రస్తుతం రూ.564కు లభిస్తున్నది. జూలై నెలలో సిలిండర్‌కు రూ.86.54 చొప్పున సబ్సిడీనిస్తున్నామని మంత్రి తెలిపారు. దేశంలో 18.11 కోట్ల మంది సబ్సిడీ గ్యాస్ వినియోగదారులున్నారని, వీరిలో గత ఏడాది ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పొందిన మహిళలు 2.5 కోట్ల మంది ఉన్నారని చెప్పారు. సబ్సిడీయేతర వంటగ్యాస్‌ను వినియోగించే వారు 2.66 కోట్ల మంది ఉన్నారని తెలిపారు.

దేశంలోనే అతిపెద్ద నేత మోదీ

ఆయనను ఎవరూ ఓడించలేరు: బీహార్ సీఎం నితీశ్‌కుమార్



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ దేశంలోనే అతి పెద్ద నాయకుడని, ఆయనను ఎవరూ ఓడించలేరని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ అన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో కూడిన మహాకూటమి నుంచి విడిపోయిన తర్వాత సోమవారం తొలిసారిగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వీయాదవ్‌కు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలు, సీబీఐ దాడులపై తేజస్వీని వివరణ అడిగానన్నారు. ఆయన నుంచి ఏ సమాధానం రాకపోవడంతో కూటమి నుంచి వైదొలగాలనే నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. రాజీనామాకు కొద్దినిమిషాల ముందు లాలూతో మాట్లాడానని చెప్పారు. తాను ఎవరినీ రాజీనామా చేయమని అడుగలేదని, ప్రజలకు సమాధానం చెప్పాలని మాత్రమే కోరానన్నారు. బీజేపీతో పొత్తును వ్యతిరేకిస్తూ పార్టీ సీనియర్ నేత శరద్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ 'మా పార్టీ బీహార్‌కే పరిమితం. ఇతర రాష్ట్రాలతో నాకు సంబంధంలేదు' అన్నారు. జాతీయ రాజకీయాలలో పాత్రపై ప్రశ్నించి నప్పుడు తమది చిన్న పార్టీ అని, పెద్ద కోరికలు లేవని చెప్పారు. ఏడాది కిందట ఆర్జేడీ నాయకుడు, మాఫియా డాన్ మహమ్మద్ షహాబుద్దీన్‌ను రక్షించే ప్రయత్నాలు జరిగినప్పుడు .. తమ ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆయన జైలు నుంచి విడుదలకాకుండా చర్యలు తీసుకున్నదని నితీశ్ చెప్పారు. సెక్యులరిజం గురించి సీఎం స్పందిస్తూ తనకు ఎవరూ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. 'కూటమిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు నా నియమాలకు వ్యతిరేకంగా నేనే ఎలా వెళ్లగలనని అంతరాత్మను ప్రశ్నించుకున్నా' అని నితీశ్ తెలిపారు. తనను సీఎంను చేశానని లాలూ ప్రసాద్ అహంకారంతో మాట్లాడుతున్నారని, బీహార్ ప్రజలు ఆయనకున్న విలువ ఎంతో 2010లోచూపించారని మండిపడ్డారు.



మళ్లీ చొరబడిన చైనా

■ ఉత్తరాఖండ్‌లో కి.మీ మేర చొచ్చుకొచ్చిన చైనా సైనికులు
■ రెండు గంటల తర్వాత వెనుకకు

న్యూఢిల్లీ, జూలై 31: చైనా మరోసారి తన దురహంకారాన్ని ప్రదర్శించింది. ఓవైపు సిక్కిం సరిహద్దులోని డోక్లామ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండగా, మరోవైపు కొందరు చైనా సైనికులు ఉత్తరాఖండ్‌లో సరిహద్దు దాటి అక్రమంగా భారత భూభాగంలోకి ప్రవేశించారు. జూలై 25 ఉదయం 9 గంటల ప్రాంతంలో ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా బారహోతి ప్రాంతంలో చైనా సైనికులు దాదాపు కిలోమీటర్ మేర భారత భూభాగంలోకి చొచ్చుకొచ్చారు. వారు గొర్రెలు, పశువుల కాపరులను భయపెట్టారని, వెంటనే స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లిపోవాల్సిందిగా వారిని ఆదేశించారని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. దాదాపు రెండు గంటల తర్వాత చైనా సైనికులు తిరిగి వెళ్లిపోయారని పేర్కొన్నాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ చైనా పర్యటనకు రెండు రోజుల ముందే ఈ చొరబాటు జరుగడం గమనార్హం. గత ఏడాది సైతం ఇదే సమయానికి చైనా సైనికులు అనుమతి లేకుండా ఆయుధాలతో ఉత్తరాఖండ్‌లోని బారహోతి ప్రాంతంలోకి చొచ్చుకొచ్చినట్టు అధికార వర్గాలు గుర్తుచేశాయి. చర్చల అనంతరం ఈ సమస్య పరిష్కారమైంది. చైనా బలగాలు పదే పదే భారత భూభాగంలోకి అక్రమంగా చొచ్చుకురావడం చైనా ప్రభుత్వం మైండ్ గేమ్‌లో భాగమని భారత విదేశాంగ మాజీ కార్యదర్శి శ్యామ్ శరణ్ పేర్కొన్నారు.

60 ఏండ్లుగా నలుగుతున్న వివాదం

బారహోతి ప్రాంతంపై భారత్-చైనా మధ్య దాదాపు 60 ఏండ్లుగా వివాదం నెలకొన్నది. రెండు దేశాల మధ్య కశ్మీర్‌లోని లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు దాదాపు 3,500 కి.మీల మేర సరిహద్దు ఉన్నది. లడఖ్, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో దాదాపు 350 కి.మీ మేర ఇండో-చైనా సరిహద్దు ఉండగా, బారహోతి ప్రాంతంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. దీనిని మిడిల్ సెక్టార్ అంటారు. అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్న చెక్‌పోస్ట్‌ను ఈస్టన్ చెక్‌పోస్ట్ అని, లడఖ్‌లో ఉన్న చెక్‌పోస్ట్‌ను వెస్టన్ చెక్‌పోస్ట్ అని పిలుస్తారు. 1958లో బారహోతి ప్రాంతాన్ని తమ భూభాగంగా చైనా ప్రకటించడంతో రెండు దేశాల మధ్య వివాదం ప్రారంభమైంది. దీంతో ఇరువర్గాలు తమ బలగాలను మోహరించాయి. 1962 యుద్ధం తర్వాత ఈ చెక్‌పోస్ట్‌లో భారత్ సాయుధులైన ఐటీబీపీ బలగాలతో రక్షణ కల్పించింది. వివాదాన్ని సద్దుమణిగించే చర్యల్లో భాగంగా చైనా సరిహద్దు వెంట ఉన్న మూడు చెక్‌పోస్టుల్లో ఐటీబీపీ సిబ్బంది యూనిఫారం లేకుండా నిరాయుధులుగా కాపలా కాయాలని 2000లో భారత ప్రభుత్వం స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నది. దీంతో ఈ చెక్‌పోస్ట్ వద్ద ఐటీబీపీ సిబ్బంది సివిల్ డ్రెస్‌లో కాపలా కాస్తుంటారు. దీనిని అలుసుగా తీసుకొని చైనా సైనికులు తరుచూ భారత భూభాగంలోకి చొచ్చుకొస్తుంటారు.

హిందుస్థాన్‌ను 'లించిస్థాన్' కానివ్వొద్దు

న్యూఢిల్లీ, జూలై 31:





లోక్‌సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే, బీజేపీ సభ్యుడు హుకుందేవ్ నారాయణ్ యాదవ్

■ బీజేపీ అధికారానికి వచ్చాకే కొట్టిచంపే ఘటనలు పెరిగాయి
■ మైనారిటీలు, దళితులు, మహిళలే బాధితులు
■ ప్రధాని మాటలకు, ఆచరణకు పొంతన లేదు
■ గోరక్షకుల దాడులపై విరుచుకుపడిన కాంగ్రెస్
■ ఆ దాడులు ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలుచేసే కుట్ర : బీజేపీ సభ్యుడు హుకుందేవ్

గోరక్షణ పేరుతో దేశంలో పలుచోట్ల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై లోక్‌సభ దద్దరిల్లింది. మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చాకే ఇటువంటి హింస పెచ్చరిల్లిందని ప్రతిపక్షం ధ్వజమెత్తగా, అటువంటి నేరాలను అరికట్టే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని అధికార పక్షం పేర్కొంది. కొట్టిచంపే (లించింగ్) ఘటనలపై లోక్‌సభలో సోమవారం చర్చలో పపపపపాల్గొన్న అన్నిపార్టీల సభ్యులు గోరక్షణ పేరిట జరిగే హత్యలను ఖండించారు. గోరక్షకుల హింస వెనుకనున్న సంస్థలను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని కాంగ్రెస్, తృణమూల్ ఆరోపించాయి. కాగా 'కొంతమంది రాక్షసులు' ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసేందుకు 'పవిత్ర ముసుగు' ధరించి కొట్టిచంపే ఘటనలకు పాల్పడుతున్నారని అధికార పక్షం పేర్కొన్నది. కాంగ్రెస్ పక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే చర్చను ప్రారంభిస్తూ 'హిందుస్థాన్‌ను లించిస్థాన్ (కొట్టి చంపే దేశంగా) మారనివ్వరాదు' అని అన్నారు. మైనారిటీలు, దళితులు, మహిళలపైనే గరిష్ఠంగా దాడులు జరిగాయని, ఈ ప్రభుత్వం మైనారిటీ, దళిత, మహిళా వ్యతిరేకి అని దుయ్యబట్టారు. 'దాడులకు వ్యతిరేకమని ప్రధాని చెప్తారు.. కానీ ఏం చర్య తీసుకున్నారు?' అని నిలదీశారు. ప్రధాని చెప్పేదానికి, చేసే దానికి పొంతన లేదన్నారు. కొట్టిచంపిన ఘటనల్లో నిందితులుగా ఉన్నవారిపై ఎటువంటి చర్య తీసుకున్నారో సభకు తెలుపాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఈ ఏడాది అత్యధికంగా ఇటువంటి ఘటనలు జరిగాయని ఖర్గే చెప్పారు. మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలు కొట్టి చంపే ఘటనలకు కేంద్రాలుగా మారాయన్నారు. దేశమంతా భయాందోళనలతో కూడిన వాతావరణం నెలకొన్నదని, ఈ ఘటనలతో భారత ప్రతిష్ఠ దిగజారుతున్నదని చెప్పారు. హింస వెనుక వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ వంటి హిందూత్వ సంస్థలున్నాయని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు. 'ఇదంతా దేశంలో మీ సిద్ధాంతాలను, భావజాలాన్ని స్థాపించే ప్రయత్నమే' నంటూ ఖర్గే ధ్వజమెత్తారు. కేరళలో ఓ బీజేపీ కార్యకర్త హత్యకు గురైతే వెంటనే ఆ రాష్ట్ర గవర్నర్ డీజీపీని పిలిపించి మాట్లాడారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇంతమందిని కొట్టి చంపిన ఘటనలు నమోదైనా అటువంటి చర్యను చూడలేకపోయామని అన్నారు. ప్రధాని మోదీ సభకు వచ్చి సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సభ్యులు ఖర్గేను అడ్డుకొనేందుకు ప్రయత్నించారు. కోర్టు విచారణలో ఉన్న కేసులను సభలో ప్రస్తావించరాదని వారు పేర్కొన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్‌కుమార్ మాట్లాడుతూ, గోరక్షణ పేరిట గూండాయిజానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. తృణమూల్ సభ్యుడు సౌగతారాయ్ మాట్లాడుతూ, గత ఏడేండ్లలో గోరక్షణ పేరిట కొట్టిచంపిన ఘటనలు 63 నమోదయ్యాయని చెప్పారు. ఇలాంటి కొట్టి చంపే ఘటనలను అరికట్టేందుకు 'మానవ సురక్షా ఖానూన్' పేరిట ప్రత్యేక చట్టం తీసుకురావాలని సూచించారు. బీజేడీ సభ్యుడు తథాగత సత్పతి మాట్లాడుతూ ఈ 'కొట్టిచంపే ఉద్యమం' చివరకు హిందూరైతుల హత్యలకు దారితీయగలదని అన్నారు. వ్యవసాయానికి పనికిరాని ఆవులు, ఎద్దులను రైతులు అమ్మివేస్తారని, కానీ గత కొద్దిరోజులుగా కొనుగోలు దారులెవరూ గ్రామాలవైపు రావడం లేదని చెప్పారు.


భారతీయ ముస్లింలు హిందువుల వారసులు: బీజేపీ ఎంపీ

బీజేపీ ఎంపీ హుకుందేవ్ నారాయణ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేసేందుకే గోరక్షణ పేరిట హింసకు పాల్పడుతున్నారని చెప్పారు. భారతదేశంలోని ముస్లింలు హిందువుల వారసులేనని.. హిందూముస్లింలు మనోభావాలను పరస్పరం గౌరవించాలని సూచించారు.

పార్లమెంట్‌కో బాక్

అసంఘటిత రంగంలో 43 శాతం కార్మికులు

కార్మికమంత్రి బండారు దత్తాత్రేయ



న్యూఢిల్లీ, జూలై 31: దేశంలో అసంఘటిత రంగంలో 43 శాతం మంది ఉద్యోగులు, కార్మికులు ఉన్నారని ప్రభుత్వం తెలిపింది. వారికి పీఎఫ్, ఈఎస్‌ఐ సదుపాయం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని కార్మికమంత్రి బండారు దత్తాత్రేయ చెప్పారు. అసంఘటిత రంగంలోని కార్మికుల్లో 4.7 కోట్ల మంది కేవలం నిర్మాణ రంగంలోనే ఉన్నారని తెలిపారు. వారి కనీస వేతనాలు పెంచే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2016-17లో 5.69 కోట్ల మంది ఉపాధి కోరారని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ రాజ్యసభకు చెప్పారు. వారిలో 5.12 కోట్ల మందికి ఉపాధి పనులను ఇచ్చామని తెలిపారు. కాగా గడువు పూర్తయినా ఇండ్లు ఖాళీ చేయని ఎంపీలు, అధికారులను తమ అధికారిక నివాసాల నుంచి తరలించేందుకు ఉద్దేశించిన బిల్లును ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ప్రభుత్వ ప్రాంగణాల (అనధికార ఆక్రమణదారుల తొలిగింపు) సవరణ చట్టం, 2017ను మంత్రి రావు ఇందర్‌జిత్‌సింగ్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం గడువు పూర్తయిన మూడు రోజులకే సదరు ఆక్రమణదారులను ఖాళీచేయించే అధికారం ఎస్టేట్ అధికారులకు లభిస్తుంది. చైనాలో అమలవుతున్న అపారదర్శక సబ్సిడీ విధానం కారణంగానే భారతీయ వస్తువుల కన్నా ఆ దేశ ఉత్పత్తుల ధరలు ఇక్కడ తక్కువగా ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. ఇక భీం యాప్ ద్వారా ఇంతవరకు రూ.1,500 కోట్ల మేరకు లావాదేవీలు జరిగాయని ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. భీం యాప్‌ను దాదాపు రెండు కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. వీరందరూ రూ.1,500 కోట్ల విలువైన 50 లక్షల లావాదేవీలు జరిపారని చెప్పారు. నమామి గంగే కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.20వేల కోట్లు కేటాయించిందని జల వనరుల శాఖ మంత్రి ఉమా భారతి చెప్పారు.

'లించింగ్' పేరుతో హింస దురదృష్టకరం

గంగా-జమునా తెహజీబ్ తెలంగాణ ప్రత్యేకత

లోక్‌సభలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: దేశంలోని వివిధ ప్రాంతాల్లో కొన్ని మూకలు హింసాత్మక చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. లోక్‌సభలో సోమవారం 'లించింగ్'పై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగాజమునా తెహజీబ్ తెలంగాణ ప్రత్యేకత అని, ఇక్కడ హిందూముస్లింలు సోదరభావంతో మెదలుతారని తెలిపారు. కొత్త రాష్ట్రమైనా మతసామరస్యం, పరమత సహనం, శాంతిభద్రతల్లో తెలంగాణకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్నదన్నారు. చిన్నవాళ్ల నుంచి నేర్చుకోవటానికి పెద్దవాళ్లు సంకోచించవద్దని, అలాగే, తెలంగాణ నుంచి దేశం కూడా నేర్చుకోవాలని సూచించారు. తెలంగాణలో మొత్తం 17 మంది ఎంపీలు ఉంటే, అందులో ఐదుగురి మాతృభాష తెలుగు కాదని గుర్తుచేశారు. భిన్న సంస్కృతులు, భిన్న భాషలు ఉన్న తెలంగాణ రాష్ట్రం ఒక మినీ భారతదేశం అని విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. విభిన్న సంస్కృతులు కలిగిన మన దేశంలో ఇప్పుడు గోరక్షణ పేరుతో జరుగుతున్న దాడులు ప్రజలకు కలవరం కలిగిస్తున్నాయని అన్నారు. నిజాం కాలంలో మూసీ నదికి వరదలు వచ్చినప్పుడు హిందువులు, ముస్లింలు ఒకరినొకరు ఎలా అదరించుకున్నారో సీఎం కేసీఆర్ పలు సందర్భాల్లో వివరిస్తుంటారని గుర్తుచేశారు. తెలంగాణలోని జైళ్లలో ఖైదీల సంఖ్య కూడా తక్కువగా ఉన్నదని, అందువల్ల ఇతర రాష్ట్రాలు కోరితే అద్దెకు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తూ ఉన్నదంటే శాంతిభద్రతలు ఎంత మెరుగ్గా ఉన్నాయో తెలిసిపోతుందని ఎంపీ పేర్కొన్నారు.

గుజరాత్ పోలీసులు మా ఎమ్మెల్యేలను అపహరిస్తున్నారు

పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆరోపణ

న్యూఢిల్లీ, జూలై 31: గుజరాత్‌లో పోలీసులు తమ పార్టీ ఎమ్మెల్యేలను కిడ్నాప్ చేస్తూ, బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ సభ్యులు సోమవారం రాజ్యసభలో ఆందోళనకు దిగారు. సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. అధికార పక్ష సభ్యులు కూడా పోటాపోటీగా నినాదాలు చేయడం ప్రారంభించారు. దీంతో సభ కొద్దిసేపు వాయిదా పడింది. కాంగ్రెస్ సభ్యుడు మధుసూదన్ మిస్త్రీ ఈ అంశాన్ని లేవనెత్తుతూ, పోలీసులు తమ పార్టీ ఎమ్మెల్యేలను కిడ్నాప్ చేసి, వచ్చే రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని ఒక్కొక్కరికి రూ.15 కోట్ల చొప్పున ఇస్తామని ప్రలోభపెట్టారని ఆరోపించారు. ఈ ఆరోపణలను పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ తిప్పి కొట్టారు. కాంగ్రెస్ వారు తమ సొంత ఎమ్మెల్యేలనే కిడ్నాప్ చేసి కర్ణాటలో దాచిపెట్టారని ఎద్దేవా చేశారు. ఇదే అంశాన్ని లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున ఖర్గే లేవనెత్తారు.

ముదిమి వయసు శాపమవుతున్నది!

పట్టించుకునేవారు లేక బాధలు ■ 43శాతం వృద్ధులలో మానసిక సమస్యలు ■ ఏజ్‌వెల్ ఫౌండేషన్ సర్వేలో వెల్లడి ■ సర్కారు ఆదరించాలని సూచన

న్యూఢిల్లీ, జూలై 31:



పెద్ద వయసువారిలో 43శాతం మంది మానసిక సమస్యలతో సతమతమవుతున్నారు.. చాలా ఇబ్బందులు పడుతూ వారు దీనంగా బతుకుతున్నారు.. దీర్ఘకాలిక ఒంటరితనం, కుటుంబీకులకు దూరం కావడం, ఇతరులతో సంబంధాలు తగ్గిపోవడం వల్ల మానసికంగా కుంగిపోతున్నారు..ఏజ్‌వెల్ ఫౌండేషన్ నిర్వహించిన సర్వే ఈ విషయాలను వెల్లడించింది. ఇటువంటి వారి సంక్షేమాన్ని కూడా పట్టించుకోవాలని ఈ సంస్థ ప్రభుత్వానికి, సమాజంలోని వివిధ వర్గాలకు విజ్ఞప్తి చేసింది. వృద్ధులకు సాధికారత కల్పించడానికి తగిన పథకాలను రూపొందించాలని సర్కార్‌ను కోరింది. ఈ సర్వే కోసం ఫౌండేషన్ ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో దేశవ్యాప్తంగా 50,000 మంది వృద్ధుల నుంచి సమాచారం సేకరించింది. కుటుంబ సభ్యులు పట్టించుకోకుండా తమను దూరంగా ఉంచుతున్నారని 45శాతం మంది వృద్ధులు తెలిపినట్లు ఈ సంస్థ తెలిపింది. ఇల్లా మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధుల సంఖ్య దేశంలో వేగంగా పెరుగుతున్నదని పేర్కొన్నది. ఒక పక్క వారి జీవిత కాలం తగ్గిపోతున్నది. కాబట్టి వారి సమస్యలను సత్వరం తీర్చవలసి ఉన్నదని అభిప్రాయపడింది. ఇందుకు ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. అన్ని పథకాలలో పెద్దల సమస్యలు తీర్చేందుకు, వారికి అండగా నిలిచేందుకు అనువైన నిబంధనలను అత్యవసరంగా చేర్చాలని ఫౌండేషన్ పేర్కొన్నది. సమాజంలో నిరాదరణకు గురవుతున్న వృద్ధుల అవసరాలు తీర్చాలి.. వారికీ హక్కులున్నాయి, వాటిని గౌరవించాలి.. అంతేతప్ప వారి కర్మకు వారిని వదిలేద్దామని అనుకొంటే మాత్రం అది మన సామాజిక అభివద్ధి అజెండాకు తీవ్రముప్పుగా పరిణమించే అవకాశం ఉన్నదని సర్వే హెచ్చరించింది.

ఆర్థిక స్వతంత్రతను కల్పించాలి



'వారి కష్టాలేమిటో తెలుసుకొని పరిష్కరించి, వారిని సామాజిక ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలి. ఆ విధంగా వారు సమాజంలో చురుకైన పాత్ర పోషించేట్లు చేయాలి' అని ఏజ్‌వెల్ సంస్థ చైర్మన్ హిమాంశు రథ్ అన్నారు. 'సామాజిక ఆర్థిక పరిస్థితులు వేగంగా మారిపోవడం పెద్ద వయసు వారిపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. వేగంగా మారుతున్న జీవనశైలికి అనుగుణంగా మారిపోవడం పెద్ద వయసు వారికి కష్టంగా మారుతున్నది' అని ఆయన విశ్లేషించారు. 'అందుకే 60 ఏండ్ల వయసు దాటిన ప్రతి వ్యక్తి ఆర్థికంగా స్వతంత్రుడుగా ఉండే పరిస్థితిని కల్పించడం ఎంతో ముఖ్యం' అని ఆయన చెప్పారు. 'ఒంటరిగా ఉండే వృద్ధులకు ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలి. వయసు పెరుగడం వల్ల వచ్చే వ్యాధులు, వారి ఇతరత్రా సమస్యలపై పరిశోధనకు, చికిత్సకు ఎయిమ్స్ తరహాలో జాతీయస్థాయిలో ప్రత్యేక సంస్థను నెలకొల్పాలి. గ్రామీణాభివృద్ధి నిధి మాదిరిగా వృద్ధుల కోసం జాతీయస్థాయిలో ఒక నిధిని ఏర్పాటు చేయాలి' అని సలహా ఇచ్చారు. అంతేకాదు వృద్ధుల కోసం ఒక జాతీయ కమిషన్‌ను , ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకాన్ని ఏర్పాటు చేయాలని రథ్ ప్రభుత్వాన్ని కోరారు.

వెనిజులాలో ఎన్నికలకు వ్యతిరేకంగా తీవ్ర నిరసనలు

■ జాతీయ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలను బహిష్కరించిన విపక్షాలు
■ ఘనవిజయం సాధించినట్లు ప్రకటించుకున్న అధ్యక్షుడు మదురో



కారకస్‌లో ఆందోళనకారులు దగ్ధం చేసిన వాహనాలు

కారకస్, జూలై 31: ప్రతిపక్షాలకు మెజారిటీ ఉండే జాతీయ అసెంబ్లీలోని కాంగ్రెస్ సభను రద్దుచేయాలనే ఉద్దేశంతో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో నిర్వహించిన ఎన్నికలను విపక్షాలు బహిష్కరించాయి. ఆదివారం ఎన్నికలు నిర్వహించగా వెనిజులా అంతటా తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా భద్రతాదళాల కాల్పుల్లో పది మంది మృతి చెందారు. తీవ్రమైన అణచివేత కారణంగా గతనాలుగు నెలల్లో 120మంది నిరసనకారులు మృతిచెందారు. ఎన్నికల్లో 41.5శాతం ఓట్లతో విజయం సాధించినట్లు మదురో ప్రకటించుకున్నారు. కారకస్‌లో నిరసనకారులు ఆదివారం పోలింగ్ కేంద్రాలపై దాడులు చేశారు. వీధుల్లో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుంటూ నిరసన ప్రదర్శనలు, మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. పోలీసులు రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. రహదారులను మూసివేశారు. నిరసనకారులపై భద్రతాదళాలు కాల్పులు జరిపాయి. ఒక అభ్యర్థితోపాటు ఇద్దరు యువకులు మృతి చెందారు. ఏడుగురు పోలీసులు గాయపడ్డారు. ఎనిమిది లక్షలమంది ఓటర్లు ఎన్నికల్లో పాల్గొన్నారని జాతీయ ఎన్నికల సంఘం ప్రకటించింది. సోమవారం ఉదయం వేలమంది మద్దతుదారులతో నిర్వహించిన విజయోత్సవసభలో మదురో ప్రసంగించారు. తన 18ఏళ్ల రాజకీయ జీవితంలో ఇది అతిపెద్ద ఓటింగ్ విప్లవం అని ఆయన అభివర్ణించారు. కొత్త అసెంబ్లీ సభ్యుల్లో అధ్యక్షుడి భార్య సిలియా ఫ్లోర్స్, అనుచరుడు డయోస్డాడో కేబెల్లోతో పాటు మిత్రపక్షాలు విజయం సాధించాయి. అమెరికా, ఈయూతోపాటు దక్షిణ అమెరికా దేశాలైన బ్రెజిల్, కొలంబియా, అర్జెంటినా, మెక్సికో ఎన్నికలను ఖండించాయి. వెనిజులా ప్రతిపక్ష నేత హెన్రిక్ క్యాప్రిల్ ఎన్నికలను గుర్తించడంలేదని ప్రకటించారు. సోమవారం, బుధవారాల్లో నిరసనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బుధవారం కొత్త సభ ఉనికిలోకి రానున్న నేపథ్యంలో మదురో నిరసనలను నిషేధించారు. ఎవరైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహిస్తే పదేళ్ల జైలు శిక్ష విధిస్తామని ఉత్తర్వులు జారీచేశారు. వెనిజులాతో పాటు దక్షిణ అమెరికాలోని పలు నగరాల్లో నిరసనలు కొనసాగాయి. గతకొంతకాలంగా ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, తిరుగుబాట్లు, దోపిడీలతో వెనిజులా కొట్టుమిట్టాడుతున్నది.

కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ!

ఆగస్టు రెండోవారంలో జరిగే అవకాశం

ఎన్డీయేలోకి జేడీయూ, అన్నాడీఎంకే పార్టీలు?

న్యూఢిల్లీ, జూలై 31: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు రెండోవారంలో తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశాలున్నాయి. కొందరు మంత్రులను తొలిగించి, కొత్తవారిని క్యాబినెట్‌లోకి చేర్చుకోవచ్చునని రాజకీయవర్గాలు తెలిపాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా, మోదీ ఈ విషయమై చర్చించినట్లు సమాచారం. క్యాబినెట్‌లో ప్రస్తుతం నాలుగు కీలకశాఖలకు పూర్తి కాలపు మంత్రులు లేరు. కొన్ని నెలల క్రితం రక్షణశాఖను నిర్వహించే మనోహర్ పారికర్ గోవాకు సీఎంగా వెళ్లాక ఆ శాఖను ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీకి అదనంగా అప్పగించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి హర్షవర్ధన్‌కు పర్యావరణశాఖను అదనంగా ఇచ్చారు. ఏడాది క్రితం మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించినపుడు స్మృతి ఇరానీని, మానవ వనరుల శాఖనుంచి టెక్స్‌టైల్స్ శాఖకు మార్చారు. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచినందు వల్ల ఆయన నిర్వహించిన సమాచార, ప్రసారశాఖ బాధ్యతలను ఇప్పుడు ఆమెకు అప్పగించారు. సదానంద గౌడను న్యాయశాఖ నుంచి తప్పించి గణాంకాలశాఖను ఇచ్చారు. ఈ నాలుగు శాఖలను మోదీ భర్తీ చేయవలసి ఉంది. జేడీయూ, అన్నాడీఎంకే పార్టీలను ఎన్డీయేలో చేర్చుకుని ఆ పార్టీలకు చెందిన వారికి కూడా కొన్ని మంత్రిపదవులిస్తారని రాజకీయవర్గాలంటున్నాయి.

ఓబీసీ కమిషన్ బిల్లుకు ఆమోదం

రాజ్యసభలో హైడ్రామా

న్యూఢిల్లీ, జూలై 31: ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించే బిల్లుకు రాజ్యసభ సోమవారం ఆమోదం తెలిపింది. క్లాజ్-3పై సవరణల విషయంలో అధికార, విపక్షాల మధ్య హైడ్రామా కొనసాగింది. ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా, అధికారాలు కల్పించే కొత్త ఆర్టికల్ 338(బీ)కి సంబంధించిన క్లాజ్-3పై కాంగ్రెస్ నాలుగు సవరణలను ప్రతిపాదించింది. సభలో అధికారపక్ష ఎంపీల సంఖ్య తక్కువగా ఉండడంతో ఈ ప్రతిపాదనలన్నీ ఆమోదం పొందాయి. 245మంది సభ్యులు ఉండాల్సిన రాజ్యసభలో ఆ సమయంలో కేవలం 126మంది మాత్రమే ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్ ప్రతిపాదించిన సవరణలకు అనుకూలంగా 74 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 52 ఓట్లు వచ్చాయి. దీంతో సవరణ నెగ్గిందని డిప్యూటీ చైర్మన్ పీజే కురియన్ ప్రకటించారు. 90నిమిషాల హైడ్రామా అనంతరం క్లాజ్-3ని తొలగిస్తూ 124-0 ఓట్ల తేడాతో ఓబీసీ కమిషన్ బిల్లు రాజ్యసభ ఆమోదాన్ని పొందింది. ఈ బిల్లుకు లోక్‌సభ ఏప్రిల్‌లోనే ఆమోదం తెలిపింది. బీజేపీ సభ్యుల హాజరు తీరును బట్టే ఈ బిల్లుపై అధికారపక్షం ఎంత సీరియస్‌గా ఉన్నదో అర్థమవుతున్నదని కాంగ్రెస్ నేతలు వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 30మంది బీజేపీ ఎంపీలు, ఐదుగురు మంత్రులు సభకు హాజరుకాకపోవడాన్ని ప్రస్తావిస్తూ,బిల్లు పాసయ్యేలా చూడాల్సిన సభాపక్ష నేత అరుణ్‌జైట్లీ ఘోరంగా విఫలమయ్యారని కాంగ్రెస్ నేత దిగ్విజయ్‌సింగ్ ట్విట్టర్‌లో తెలిపారు.



తిరుమల శ్రీవారిని దర్శించుకుని బయటకు వస్తున్న రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, కుటుంబ సభ్యులు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి నాయిని

తిరుమల, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి తన కుటుంబసభ్యులతో సోమవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు దగ్గరుండి ఆయనకు దర్శన ఏర్పాట్లుచేశారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు, పట్టువస్త్రాలను ఆయనకు అందజేశారు. తన మనువడి పుట్టువెంట్రుకలు తీయడానికి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చానని ఆయన మీడియాకు తెలిపారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ఇలాగే ముందుకు వెళ్లాలని దేవదేవున్ని కోరుకున్నానని అన్నారు.

రాష్ట్రంలో అమలులోకి రెరా!

- రెరా నిబంధనలకు సీఎం కేసీఆర్ అంగీకారం
- 2016లో మొదలైన వాటికి మినహాయింపు
- ఇకపై రెరా అనుమతి ఉంటేనే పనులు ప్రారంభించాలి
- అక్రమంగా నిర్మించే రియల్ సంస్థలకు జరిమానాలు
- కొనుగోలుదారుల సొమ్ములో 70% ఎస్క్రో ఖాతాకు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (రెరా) చట్టం నిబంధనలపై సీఎం కేసీఆర్ సోమవారం అంగీకారం తెలిపారని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నగరాలు, పట్టణాల్లో 2016 డిసెంబరు 31 కంటే ముందు అనుమతులు తీసుకున్న గృహ నిర్మాణ ప్రాజెక్టులకు 'రెరా' చట్టం నుంచి మినహాయింపు లభించింది. అంటే 2017 జనవరి ఒకటి నుంచి కొత్తగా రాష్ట్రంలో ప్రారంభమైన నిర్మాణాలు మాత్రమే 'రెరా' చట్టం పరిధిలోకి వస్తాయి. ఇక నుంచి నిర్మాణాలు చేపట్టే డెవలపర్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటే కుదురదు. 'రెరా' నుంచి అనుమతి తీసుకున్నాకే కొత్త ప్రాజెక్టులు ప్రకటించాలి. లేనిపక్షంలో ఆ సంస్థపై జరిమానా విధిస్తారు. పైగా ఫ్లాట్ల కొనుగోలుదారుల నుంచి తీసుకునే సొమ్ములో దాదాపు 70 శాతాన్ని డెవలపర్లు ప్రత్యేకంగా 'ఎస్క్రో' ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. చెప్పిన తేదీకే ఇండ్లను కూడా కొనుగోలుదారులకు అందజేయాలి.

'రెరా' నిబంధనల నోటిఫైకి పూర్తయిన ప్రభుత్వ కసరత్తు

'రెరా' నిబంధనలను నోటిఫై చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర కసరత్తే జరిపింది. రిటైర్డ్ ఐఏఎస్ ఎంజీ గోపాల్ గతంలో పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడు నిర్మాణ సంఘాలతో 'రెరా' చట్టంపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఆ తర్వాత, ప్రస్తుత మున్సిపల్ కార్యదర్శి నవీన్‌మిట్టల్ ప్రత్యేకంగా ఓ కమిటీ ఏర్పాటుచేశారు. ఈ కమిటీలో జీహెచ్‌ఎంసీ కమిషనర్, హెచ్‌ఎండీఏ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ), జీహెచ్‌ఎంసీ చీఫ్ సిటీప్లానర్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. వీరు రాష్ట్రంలోని నిర్మాణ సంఘాల ప్రతినిధులు, ఆర్కిటెక్టులు, టౌన్‌ప్లానర్లతో పలుసార్లు 'రెరా'పై చర్చించారు. ఆ సందర్భంగా పెద్దనోట్ల రద్దు వల్ల నిర్మాణరంగంలో ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర నిర్మాణ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను 'రెరా' చట్టం పరిధిలోకి తెస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. ఇప్పటికే ఇండ్లను కొన్నవారు, కొత్త కొనుగోలుదారులతో సరికొత్త సమస్యలు పుట్టుకొచ్చే ప్రమాదముందని తెలియజేశారు. ఈ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన రాష్ట్రప్రభుత్వం 2016 డిసెంబరు 31 కంటే ముందు అనుమతుల్ని తీసుకున్న ప్రాజెక్టులను 'రెరా' చట్టం నుంచి మినహాయింపు ఇచ్చిందని సమాచారం. దీనిపై రాష్ట్ర నిర్మాణ సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి.

నాన్ అక్రెడిటేటెడ్ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు

- ఆగస్టు 16 వరకు దరఖాస్తులకు గడువు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వివిధ పత్రికలు, న్యూస్ చానళ్లలో పనిచేస్తున్న నాన్ అక్రెడిటేటెడ్ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆగస్టు 16లోగా సమాచారశాఖ కార్యాలయం లేదా జిల్లా పౌరసంబంధాల అధికారి(డీపీఆర్వో) కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని జర్నలిస్టుల హెల్త్‌కార్డుల రివ్యూ కమిటీ తెలిపింది. ప్రెస్ అకాడమీ, జర్నలిస్టుల హెల్త్‌కార్డుల రివ్యూ కమిటీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన సమాచారశాఖ కార్యాలయంలో సోమవారం కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న నాన్ అక్రెడిటేటెడ్ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు జారీచేసేందుకు విధివిధానాలు రూపొందించారు. www.ipr.tg.nic.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డీపీఆర్వోల వద్ద కూడా అందుబాటులో ఉంటాయి. దరఖాస్తును నింపిన తర్వాత ఎడిటర్, బ్యూరోచీఫ్, ఎడిషన్ ఇన్‌చార్జి, జిల్లా స్టాఫ్‌రిపోర్టర్లలో ఒకరి సంతకంతో నిర్ణీత గడువులోగా సమర్పించాలని కమిటీ తెలిపింది. దరఖాస్తుతో పాటు గుర్తింపుకార్డు, అపాయింట్‌మెంట్ లెటర్ తదితర ఆధారాలు జత చేయాలన్నారు. రిటైర్డ్ జర్నలిస్టులు తమ పాత అక్రెడిటేషన్ కార్డు లేదా పదవీవిరమణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని కమిటీ చైర్మన్ చెప్పారు. ఈ సమావేశంలో సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశం, అసిస్టెంట్ డైరెక్టర్ హష్మి, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ సీఈవో డాక్టర్ కే పద్మ, జనరల్ మేనేజర్ సోమశేఖర్, విరాహత్‌అలీ, పల్లె రవికుమార్, క్రాంతికిరణ్, బసవ పున్నయ్య, ఉద్యోగులు తదితరులు పాలొన్నారు.

ఆర్మూర్‌లో లెదర్ పార్కు

- 500 మందికి ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2.61 కోట్లు విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గ కేంద్రంలో లెదర్ పార్కు ఏర్పాటుకు అనుమతులు మంజూరయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ఎస్సీ అభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రూ.10 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.7.40 కోట్లు విడుదల చేయనున్నది. మిగిలిన రూ.2.61 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి సంబంధించిన జీవోను అజయ్‌మిశ్రా విడుదల చేశారు. ఈ లెదర్‌పార్కు ద్వారా 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నదని, లెదర్ పార్కు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు, నిజామాబాద్ ఎంపీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. 2014లో లెదర్ పార్కు ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లాయి. అదే ఏడాది జనవరి 15న జరిగిన ఎమ్మెస్‌ఎంఈ స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనను తిరస్కరించారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం నియోజకవర్గంలో లెదర్ పార్కు ఏర్పాటు కావాలనే ఉద్దేశంతో మంత్రి కేటీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తమ ప్రయత్నాలను తీవ్రతరం చేసి కేంద్రం నుంచి నిధులను సాధించారు.

కృష్ణా జలాల పంపిణీ బాధ్యత ట్రిబ్యునల్‌దే

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల పంపిణీ బాధ్యతను జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్ర ప్రభుత్వం అప్పజెప్పిందని, ప్రస్తుతం దానిపై కసరత్తు జరుగుతున్నదని కేంద్ర మంత్రి సంజీవ్‌బాల్యాన్ పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడు డీ శ్రీనివాస్ అడిగిన ఒక ప్రశ్నకు జలవనరులశాఖ సహాయ మంత్రి సంజీవ్‌బాల్యాన్ సోమవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతానికి కృష్ణా బోర్డును, అందులోని సభ్యులను పునర్ వ్యవస్థీకరించాలన్న ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా జలాల పంపిణీ అంశంపై విచారణ జరుగుతున్నదని, కోర్టు పరిధిలో ఉన్న అంశంపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోడానికి వీలు లేదని వివరించారు.

జాతీయ రహదారులపై నిరంతర సమీక్ష

దేశవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పురోగతిపై కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నదని కేంద్ర రోడ్డు రవాణాశాఖ సహాయ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. రాజ్యసభ సభ్యుడు డీ శ్రీనివాస్ అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశం మొత్తంమీద 127 జాతీయ రహదారుల పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, ఇందులో తెలంగాణలోని ఎనిమిది జాతీయ రహదారులు కూడా ఉన్నాయని తెలిపారు. ఆలస్యాన్ని నివారించేందుకు వివిధ శాఖలతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

ఉద్దానం కిడ్నీ సమస్యను పరిష్కరిస్తాం

- సమస్య అధ్యయనానికి రూ.15 కోట్లతో పరిశోధనా సంస్థ
- హార్వర్డ్, పవన్‌కల్యాణ్ బృందం భేటీలో ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్/అమరావతి, నమస్తే తెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. ఈ సమస్యపై అధ్యయనం కోసం రూ.15 కోట్లతో పరిశోధనా సంస్థను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై అమరావతిలో సీఎం చంద్రబాబు సోమవారం సినీ నటుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, హార్వర్డ్ వైద్య బృందంతో కలిసి భేటీ అయ్యారు. సమావేశంలో ఉద్దానం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీ వ్యాధి సమస్యలపై చర్చించారు. ఉద్దానం బాధితుల్ని ఆదుకోవాలని సీఎం చంద్రబాబును కోరానని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని పవన్ మీడియాకు తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబుతో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఏకాంతంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో పోలవరం, రాజధాని నిర్మాణం, మంజునాథ కమిషన్ నివేదిక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై వీరిద్దరూ చర్చించినట్లు సమాచారం.

అక్టోబర్‌లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి : పవన్‌కల్యాణ్

అక్టోబర్‌లో తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. ప్రస్తుతానికి సినిమా షూటింగుల్లో బిజీగా ఉన్నానని, వచ్చే, రెండు మూడు నెలల్లో పార్టీ శిక్షణా తరగతులు పూర్తవుతాయని చెప్పారు.

హమాలీ సమస్యల పరిష్కారానికి కృషి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హమాలీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని, వెంటనే సమ్మెను విరమించాలని పౌరసరఫరాల కమిషనర్ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో చర్చించి వీలైనంత త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పలు డిమాండ్లతో జూలై 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న తెలంగాణ పౌరసరఫరాలశాఖ హమాలీ యూనియన్ ప్రతినిధులతో సోమవారం సీవీ ఆనంద్ చర్చలు జరిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, ఉపాధ్యక్షుడు ఎస్‌కే బాబుమియా పాల్గొన్నారు.

విద్యుత్ లభ్యత ఇక సులువు!

- క్రయవిక్రయాలపై పరస్పర ఒప్పందాలు
- దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ సమావేశంలో నిర్ణయం
- విధివిధానాల రూపకల్పనకు ఉన్నతస్థాయి కమిటీ



సోమవారం విద్యుత్‌సౌధలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ డీ ప్రభాకర్‌రావు. చిత్రంలో కమిటీ సభ్య కార్యదర్శి ఎస్‌ఆర్ భట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నా దానిని అవసరమైన రాష్ట్రం తక్షణం ఉపయోగించుకునేలా పరస్పర ఒప్పందాలు కుదుర్చుకోవాలని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలు నిర్ణయించాయి. మిగులు, లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రాలు రెండింటికీ ప్రయోజనం కలిగే విధంగా ఒప్పందాలు ఉండాలని పేర్కొన్నాయి. అవసరమైన విధివిధానాలను రూపొందించడానికి ఉన్నతస్థాయి కమిటీని నియమించాయి. ఉత్పత్తి, పంపిణీ, సరఫరా విషయాల్లో పరస్పర సహకారం అందించుకోవాలని కూడా నిర్ణయించాయి. దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ (ఎస్‌ఆర్‌పీసీ) సమావేశం సోమవారం విద్యుత్‌సౌధలో జరిగింది. ఈ సమావేశానికి ఎస్‌ఆర్‌పీసీ చైర్మన్ డీ ప్రభాకర్‌రావు అధ్యక్షత వహించగా.. కమిటీ సభ్యకార్యదర్శి ఎస్‌ఆర్ భట్, కర్ణాటక ట్రాన్స్‌కో ఎండీ జావెద్ అక్తర్, కేరళ విద్యుత్ బోర్డు సీఎండీ ఇళంగోవన్, తమిళనాడు ట్రాన్స్‌కో ఎండీ షణ్ముగం, ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్ నాగరాజు స్వామి, కర్ణాటక పవర్ కంపెనీ ఎండీ టీఏహెచ్‌ఎం కుమార్, సదరన్ రీజియన్ లోడ్ డిస్పాచ్ సెంటర్ జీఎం అంబునెసన్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు, ఐదు రాష్ట్రాలకు చెందిన విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ పంపిణీకి చేసుకోవాల్సిన ఒప్పందం అవసరాన్ని, దాని వల్ల కలిగే ప్రయోజనాలను ప్రభాకర్‌రావు వివరించారు. ప్రస్తుతం మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాలు దానిని ఇతర రాష్ట్రాలకు అమ్మాలన్నా.. విద్యుత్ కొరత ఉన్న రాష్ట్రాలు ఇతర రాష్ట్రం నుంచి కొనాలన్నా పవర్ ఎక్స్ఛేంజ్ ద్వారా లావాదేవీలు నడుపాల్సి ఉంటుంది. ఒకరోజు ముందుగా సమాచారం అందించాలి. మిగులు ఏర్పడిన వెంటనే ఆ విద్యుత్‌ను బహిరంగ మార్కెట్లో విక్రయించడం కుదురదు. లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రంకూడా వెంటనే కావాల్సిన విద్యుత్‌ను పొందలేదు. ఒకరోజు ముందుగానే డిమాండ్‌ను అంచనావేసి కొనాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల ఇబ్బందులు, విద్యుత్ సంస్థలకు నష్టాలుకూడా వస్తున్నాయి. ముందస్తు అంచనాలు కొన్నిసార్లు వాస్తవరూపం దాల్చడం లేదు. సమయానికి మిగులు విద్యుత్ కొనేవారు లేకపోవడంతో ఉత్పత్తి కేంద్రాలను బ్యాక్‌డౌన్ చేసుకోవాల్సి వస్తున్నది. అయినా పీపీఏ ప్రకారం ఫిక్స్‌డ్ చార్జీలు చెల్లించాల్సి వస్తున్నది. ఈ ఇబ్బందులు, నష్టాల నివారణకు దక్షిణాది రాష్ట్రాలు ఇకపై పరస్పర ఒప్పందానికి వస్తాయి. దక్షిణాదిలోని ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నా.. లోటు ఉన్నా దక్షిణాది లోడ్ డిస్పాచింగ్ సెంటర్ (ఎస్‌ఆర్‌ఎల్‌డీసీ)కు సమాచారం ఇవ్వాలి. మిగులు, లోటు ఉన్న రెండు రాష్ట్రాలు ఎస్‌ఆర్‌ఎల్‌డీసీకి దరఖాస్తు చేసుకోవాలి. ఎస్‌ఆర్‌ఎల్‌డీసీ విద్యుత్‌లోటు ఉన్న రాష్ట్రానికి, మిగులు ఉన్న రాష్ట్రం నుంచి విద్యుత్‌ను అందిస్తుంది. ఈ ప్రక్రియ అంతా కేవలం ఒక్క గంటలోనే ఆన్‌లైన్‌లో జరుగుతుంది. కేవలం అవసరమైనపుడే ఆరాట పడటం కాకుండా ఈ విషయమై ముందస్తుగా దక్షిణాది రాష్ట్రాలన్నీ ఒకేసారి పరస్పర ఒప్పందం చేసుకుంటాయి. ఈ రాష్ట్రాలు మిగులు, లోటుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరస్పరం అందించుకోవడానికి వాట్సప్ గ్రూప్‌ను, ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేస్తారు. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ నిర్ణయించే రేట్లు ఈ క్రయ విక్రయాలకు వర్తిస్తాయి. ఈ ఒప్పందం పట్ల ఎస్‌ఆర్‌పీసీ సభ్య రాష్ట్రాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ప్రాథమిక ముసాయిదా ఒప్పందాన్ని అంగీకరించాయి. ఒప్పందం తుది ముసాయిదాను తయారు చేయడానికి, విధి విధానాల రూపకల్పనకు సభ్యకార్యదర్శి భట్ నాయకత్వంలో ఒక కమిటీని నియమించాయి. ఈ కమిటీలో సభ్యరాష్ట్రాల ప్రతినిధులు కూడా ఉంటారు. వచ్చేనెల 20 తారీఖున కేరళలో మరోసారి సమావేశంపై తుది ముసాయిదాపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

సీఎం కేసీఆర్ విజన్ ఫలితం ఇది: ఎస్‌ఆర్‌పీసీ చైర్మన్ ప్రభాకర్‌రావు

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చొరవతోనే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగం ప్రగతి సాధ్యమైంది. ఒకనాడు తీవ్ర విద్యుత్‌కొరతతో ఉన్న రాష్ట్రం ఇప్పుడు మిగులు విద్యుత్ దిశగా అడుగులు వేస్తున్నది. ఒప్పందం అన్ని రాష్ట్రాలకు మేలు చేస్తుంది. దక్షిణాది రాష్ట్రాలు తక్షణం క్రయ, విక్రయాలు జరుపుకోగలుగుతాయి. ఒప్పందం యావత్ దేశానికి ఆదర్శమవుతుంది.

తెలంగాణ అద్భుతం చేసింది: ఎస్‌ఆర్‌పీసీ సభ్య కార్యదర్శి భట్

మూడేండ్ల సమయంలోనే తెలంగాణ విద్యుత్ విషయంలో అద్భుతం చేసింది. వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్ అందించడం అసాధారణ విషయం. ఉత్పత్తి, పంపిణీ, సరఫరా రంగాల్లో తెలంగాణ ఎంతో ప్రగతి సాధించింది. పైగా ఈ ఒప్పందంపై చొరవ చూపడం ప్రశంసనీయం.

డబుల్ ఇండ్ల కోసం రైల్వే స్థలాలివ్వండి

కేంద్రమంత్రి దత్తాత్రేయను కోరిన మంత్రి పద్మారావు



డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి రైల్వే స్థలాలను ఇప్పించాలని కేంద్ర కార్మికశాఖ మంత్రి దత్తాత్రేయకు విజ్ఞప్తి చేస్తున్న రాష్ట్ర మంత్రి పద్మారావు

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి రైల్వే స్థలాలను ఇప్పించాలని కేంద్ర కార్మికశాఖ మంత్రి దత్తాత్రేయకు రాష్ట్ర మంత్రి పద్మారావు గౌడ్ విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని లాలాపేటలో రైల్వేశాఖకు చెందిన పది ఎకరాల్లో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని, రైల్వే మంత్రితో మాట్లాడి ఆ స్థలాలను ఇప్పించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. సోమవారం ఢిల్లీలో దత్తాత్రేయను కలిసి ఈ మేరకు ఆయనకు మెమొరాండం సమర్పించారు. సీఎం కేసీఆర్ గతంలోనే రైల్వే మంత్రికి ఈ విషయమై విజ్ఞప్తి చేశారని, ఆ భూములిస్తే రైల్వేలకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామని తెలిపారని పద్మారావు మీడియాతో చెప్పారు. ఇచ్చిన భూములకు ఒకవేళ రైల్వేశాఖ డబ్బులు కోరినా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. వచ్చే నెల 11వ తేదీన తాను, మంత్రి కేటీఆర్ ఢిల్లీలో రైల్వే మంత్రి సురేశ్ ప్రభును కలిసి మరోసారి కోరుతామన్నారు. కేంద్ర మంత్రి దత్తాత్రేయ మాట్లాడుతూ రైల్వేశాఖకు మౌలాలి, తార్నాక దగ్గర 11 ఎకరాల భూమి ఉన్నదని, అయితే ఈ భూమిని రైల్వే లాండ్ డెవలప్‌మెంట్ అథారిటీకి ఇచ్చినట్లు రైల్వే బోర్డు అధికారులు ఇటీవల తనకు చెప్పారని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ మాత్రం ప్రత్యామ్నాయ భూములిస్తే రైల్వే స్థలాలివ్వడానికి ఇబ్బంది లేదని చెప్పారన్నారు. కంటోన్మెంట్ బోర్డు సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై కూడా రక్షణమంత్రితో మాట్లాడుతానన్నారు.

ఎస్సీ వర్గీకరణపై బీజేపీ శవ రాజకీయం

తెలంగాణ ఎమ్మార్పీఎస్



సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో హామీ ఇచ్చిన బీజేపీ మాదిగలతో శవ రాజకీయం చేస్తున్నదని తెలంగాణ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ విమర్శించారు. వర్గీకరణ చేయకుంటే బీజేపీపై తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. గత ఐదురోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ సోమవారం మధ్యాహ్నం మహాధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బీజేపీపై తెలంగాణ ఎమ్మార్పీఎస్ నేతలు నిప్పులు చెరిగారు. ఎన్నికల ముందు ఒకమాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరోమాట మాట్లాడుతూ బీజేపీ శవ రాజకీయం చేస్తున్నదని వంగపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. మహాధర్నాలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు భాస్కర్ మాదిగ, చిలుకమర్రి గణేశ్, కొక్కెర భూమన్న, జీడీ నర్సింహ, మాదిగ విద్యార్థి సంఘం నాయకులు కొంగరి శంకర్, వరిగట్టి చందు, తప్పెట్ల, ప్రవీణ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె ఆలోచన విరమించిన రేషన్ డీలర్లు

- మంత్రి ఈటల హామీతో సంతృప్తి
- సీఎంపై నమ్మకం ఉందన్న రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం



సోమవారం హైదరాబాద్‌లో సమ్మె ఆలోచన విరమిస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌కు లేఖ అందజేస్తున్న రేషన్‌డీలర్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మంగళవారం నుంచి సమ్మెకు వెళ్లాలని తీసుకున్న నిర్ణయాన్ని రేషన్ డీలర్లు విరమించుకున్నారు. పలు దఫాలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపిన అనంతరం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తన నిర్ణయాన్ని వెల్లడించింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు, ఇతర నేతలతో కలిసి సమ్మె ఆలోచన విరమిస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌కు లేఖ అందజేశారు. గౌరవ వేతనం అందజేయాలనే ప్రధాన డిమాండ్‌తో రాష్ట్రంలోని రేషన్ డీలర్లు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చారు. దీంతో సంబంధిత సంఘాల నేతలతో పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్, కమిషనర్ సీవీ ఆనంద్ పలుమార్లు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా డీలర్లు తమ సమస్యలకు పరిష్కారం చూపాలని, డిమాండ్లు నెరవేర్చాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఈటల.. ఓపిక పట్టాలని, సీఎం కేసీఆర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన నేతలు సమ్మె విరమించారు. సీఎం కేసీఆర్‌పై తమకు నమ్మకం ఉన్నదని, న్యాయం చేస్తారనే ఆశతో సమ్మె విరమిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు తెలిపారు.

దోస్త్ కౌన్సెలింగ్ గడువు పొడగింపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకోసం నిర్వహిస్తున్న దోస్త్ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియను గురువారం వరకు పొడిగించారు. విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాల విజ్ఞప్తి మేరకే గడువు పొడిగించామని కన్వీనర్ ప్రొఫెసర్ వెంకటాచలం తెలిపారు. మూడో తేదీనే సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. మిగిలిన సీట్ల భర్తీకోసం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామన్నారు.

యూనివర్సిటీల అభివృద్ధికి కౌన్సిల్ సమావేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని యూనివర్సిటీల అభివృద్ధిపై రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టుల భర్తీపై చర్చించారు. ముగ్గురు వీసీలతో ఒక కమిటీ ఏర్పాటు, విధివిధానాల రూపకల్పనపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుపై ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని అంశాలను పరిశీలించారు.

ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపండి

- కలెక్టర్లు, డీఈవోలకు విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలలను జీరో ఎన్‌రోల్‌మెంట్ పేరుతో మూసివేయవద్దని కలెక్టర్లు, డీఈవోలను విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య సోమవారం ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలులేకుండా క్షేత్రస్థాయిలో బడుల మూసివేతకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ఈ విషయంపై పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు.

ఏపీ సదావర్తి భూములపై హైకోర్టు కీలకవ్యాఖ్యలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తమిళనాడులోని 83ఎకరాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన సదావర్తి భూములపై ఉమ్మడి హైకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ భూములకు అధిక ధర వస్తే మరోసారి వేలానికి ఆహ్వానించవచ్చని పేర్కొన్నది. ఎక్కువ ధరకు బిడ్డర్లు వస్తే రాష్ట్రానికి అధిక ఆదాయం సమకూరుతున్నదని తెలిపింది. తమిళనాడులోని ప్రధాన ప్రాంతంలో వందల కోట్ల విలువచేసే భూములను కాపాడటం కష్టమని, తమకు తెలిసినవారికి ఏపీ ప్రభుత్వం వేలంపాటలో తక్కువ ధరకు అప్పగించిందని వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. రూ.22.74 కోట్లకు టెండర్లు ఖరారు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన వ్యాజ్యం దాఖలుచేశారు. కోర్టు ఆదేశాల మేరకు వేలంపాటులో భూములు దక్కించుకున్న వ్యక్తి కంటే అదనంగా రూ.ఐదు కోట్లను కలిపి రూ.27.74 కోట్లు బ్యాంక్‌లో డిపాజిట్ చేసినట్లు రామకృష్ణారెడ్డి హైకోర్టుకు నివేదించారు. దీంతో ఆ భూములకు అధికధర వస్తుందేమోనని హైకోర్టు వ్యాఖ్యానించింది. వేలంపాటలో భూములు దక్కించుకున్న వ్యక్తి తన వివరణకు అవకాశం ఇవ్వాలని చేసిన అభ్యర్థన మేరకు విచారణను వచ్చే వారానికి వాయిదావేసింది.

ఏకీకృత సర్వీస్‌రూల్స్ పదోన్నతులపై రెండువారాల స్టేటస్ కో

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు జరుగుతున్న ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ పదోన్నతుల ప్రక్రియపై ఉమ్మడి హైకోర్టు రెండు వారాలపాటు యథాతథస్థితి (స్టేటస్ కో)ను విధించింది. పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదావేసింది. పదోన్నతుల్లో పంచాయతీరాజ్, ప్రభుత్వ టీచర్లను ఒకేరీతిగా పరిగణించే ఏకీకృత రూల్స్‌ను సమర్థిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. అయితే ఇందులోని 2ఏ నిబంధనను సవాల్ చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేసింది. దీనిపై ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఐఎస్‌డబ్ల్యూ ఐజీ ఎంకే సింగ్ పదవీ విరమణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) ఐజీ ఎంకే సింగ్ సోమవారం పదవీ విరమణ చేశారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం అక్కడే ఓఎస్డీగా నియమించి, రెండేండ్ల కాలాన్ని పొడిగిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఓఎస్డీ హోదాలో ఐఎస్‌డబ్ల్యూ చీఫ్‌గా ప్రభుత్వం నియమించడంతో ఎంకే సింగ్ సోమవారం డీజీపీ అనురాగ్‌శర్మను కలిశారు. డీజీపీ ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

కులవృత్తులకు ఆధునిక పరికరాలు

త్వరలో ప్రత్యేక పథకం ప్రకటన
బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు
ఆధునిక వాషింగ్‌మిషన్ల ప్రదర్శనలో మంత్రి ఈటల



సోమవారం రవీంద్రభారతిలో ఆధునాతన వాషింగ్ మిషన్ల ప్రదర్శన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో మంత్రి జోగు రామన్న, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఈడిగ ఆంజనేయగౌడ్ తదితరులు



రజకుల కోసం రవీంద్రభారతి ప్రాంగణంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆధునాతన వాషింగ్ మిషన్ల ప్రదర్శనను ప్రారంభిస్తున్న బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న

హైదరాబాద్/రవీంద్రభారతి నమస్తే తెలంగాణ: తెలంగాణ సంప్రదాయాన్ని ఇనుమడింపజేసిన కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పాత పద్ధతుల్లోనే కుల వృత్తులను కొనసాగిస్తున్న వారికి అధునాతన పరికరాలు అందజేసి, తద్వారా వృత్తిదారులు అధిక ఆదాయం పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆగస్టులో ప్రత్యేక పథకాన్ని ప్రారంభించనున్నదని చెప్పారు. కులవృత్తులు కొనసాగించేందుకు బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రుణాలను, పరికరాలను అందజేయనున్నట్టు మంత్రి తెలిపారు. రజకులకోసం రవీంద్రభారతి ప్రాంగణంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆధునాతన వాషింగ్ మిషన్ల ప్రదర్శనను బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న ప్రారంభించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఈటల మాట్లాడుతూ రజక సోదరులు ఆధునిక వాషింగ్‌మిషన్ల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు.

బీసీలు బాగుపడాలనేదే సీఎం ఆశయం: మంత్రి జోగు రామన్న

బీసీలు బాగుపడాలన్నదే సీఎం కేసీఆర్ ఆశయమని మంత్రి జోగు రామన్న అన్నారు. రజకులు అధునాతన మెకనైజ్డ్ లాండ్రీ ద్వారా దుస్తులను శుభ్రపరిచేందుకు వాషింగ్ మిషన్లను అందజేయనున్నట్టు చెప్పారు. దీనికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 250 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు మాట్లాడుతూ బీసీలు ఆయారంగాల్లో ఎదిగేందుకు బీసీ కమిషన్, బీసీ అభివృద్ధిశాఖ, ఎంబీసీ కార్పొరేషన్లు తోడ్పాటు అందిస్తున్నాయని చెప్పారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కులవృత్తుల్లో బహుళ జాతి సంస్థలు చొరబడి ఆయా కులాల ఉపాధికి ఆటంకం కలిగించకుండా రాష్ట్ర ప్రభుత్వం అధునాతన మిషన్ల పంపిణీ చేపట్టిందన్నారు. బీసీ అభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి అశోక్‌కుమార్ మాట్లాడుతూ రజక సొసైటీలు తమ బ్యాంకు ఖాతాను 2017 మార్చి 31 వరకు ఆడిటింగ్ చేసి నివేదికను ఆగస్టు 15లోపు పంపాలని సూచించారు. ఐఎఫ్‌బీ, స్టాట్ వెయిట్ కంపెనీల ప్రతినిధులు వాషింగ్ మిషన్ల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇతర పలు కంపెనీలు వివిధ రకాల అధునాతన వాషింగ్ మిషన్లను ప్రదర్శించాయి. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రామ లక్ష్మణ్, బీసీ కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఈడిగ ఆంజనేయగౌడ్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్యభట్టు, రజకుల కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఎండీ చంద్రశేఖర్, రాష్ట్ర రజక సంఘాల ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, ఉప్పు భిక్షపతి, రాజేశ్వరి, కోట్ల శ్రీనివాస్, ఎంబీసీ కార్పొరేషన్ సీఈవో అలోక్‌కుమార్, ఆయా జిల్లాలకు చెందిన రజక సొసైటీల సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సోమవారం సచివాలయంలో ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షలో పాల్గొన్న మంత్రులు హరీశ్‌రావు, తుమ్మల. చిత్రంలో ఎంపీ పొంగులేటి తదితరులు

ప్రత్యామ్నాయ అడవుల కోసం 2709 ఎకరాలు

- ప్రాజెక్టుల సమీక్షా సమావేశంలో మంత్రులు తుమ్మల, హరీశ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సేకరించిన అటవీ భూములకుగాను ప్రత్యామ్నాయంగా అడవుల పెంపకం కోసం 2,709 ఎకరాలను యుద్ధప్రాతిపదికన సేకరించాలని అధికారులను మంత్రులు హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదేశించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ల్యాండ్‌బ్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రాజెక్టులకు భూసేకరణ, ప్రత్యామ్నాయ అడవుల పెంపకంపై సోమవారం సచివాలయంలో మంత్రులు సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు, రాళ్లవాగు, పాలెంవాగు మీడియం ప్రాజెక్టులు, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, దేవాదుల, కల్వకుర్తి, డిండి తదితర ప్రాజెక్టులతోపాటు పలు ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు అటవీ అనుమతుల సమస్యలపై మంత్రులు చర్చించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, కార్యదర్శి వికాస్‌రాజ్, ఈఎన్సీ మురళీధర్‌రావు, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఝా, అదనపు పీసీసీఎఫ్ శోభ, వివిధ ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

కనీస నీటిమట్టాలు నిర్వహించాలి

- భగీరథలో ఎల్లంపల్లి, మధ్యమానేరు కీలకం: మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జాతీయ జల విధానంలో తాగునీటి పథకాల నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఉన్నదని భారీనీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. ఈ నేపథ్యంలో జలాశయాల్లో కనీస నీటిమట్టాలను నిర్ధారించాలని సాగునీటి అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాక్రమంలో నిధులిచ్చి వేగంగా పనులు పూర్తి చేయిస్తున్నదన్నారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి తాగునీటి సరఫరా ప్రారంభం కావాల్సి ఉన్నందున జలాశయాల్లో కనీస నీటిమట్టాలను నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి పథకాలను అమలుచేస్తున్న వివిధసంస్థల అధికారులతో మంత్రి హరీశ్‌రావు సోమవారం జలసౌధలో సమీక్షించారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, మిషన్ భగీరథ, పట్టణ తాగునీటి సరఫరా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలు కీలకమైనవని, మిషన్ భగీరథ కింద వీటి ద్వారానే వేల గ్రామాలు, పట్టణాలకు తాగునీటిని శాశ్వత ప్రాతిపదికన సరఫరా చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. సమావేశంలో నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, ఈఎన్సీ మురళీధర్, కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ హరిరాం, ఎన్ వెంకటేశ్వర్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఈడీ, మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నీటిపారుదల శాఖ ఈఎన్సీగా పదవీ విరమణ చేసిన విజయప్రకాశ్ దంపతులను సన్మానిస్తున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో టీఎస్ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జలవనరుల సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్ తదితరులు

ఇరిగేషన్‌లో పనిచేయడం అదృష్టం

విజయప్రకాశ్ వీడ్కోలు సభలో మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదలశాఖ ఇంజినీర్లు రేయింబవళ్లు పనిచేస్తున్నారని భారీనీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు. నీటిపారుదల శాఖ ఈఎన్సీ (పరిపాలన) విజయప్రకాశ్ పదవీవిరమణ సందర్భంగా సోమవారం సాయంత్రం జలసౌధలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మంత్రి మాట్లాడారు. విజయప్రకాశ్ చాలా సౌమ్యుడని, అందరికీ తలలో నాలుకలా మెదిలారని చెప్పారు. పదవీవిరమణ పొందినా ఆయన సేవలను మరోరూపంలో వినియోగించుకుంటామన్నారు. సమావేశంలో జలవనరుల సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, ఎత్తిపోతల పథకాల సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్సీ మురళీధర్‌రావు, ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

బసవశక్తి ఫుడ్‌పార్కుకు కౌలాస్‌నాలా నీళ్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మెదక్ జిల్లా కంగ్టి మండలంలోని బసవశక్తి మెగా ఫుడ్‌పార్కు ప్రైవేటు లిమిటెడ్‌కు కౌలాస్‌నాలా ప్రాజెక్టు నుంచి నీటిని కేటాయిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. రోజుకు 10,25,000 లీటర్ల చొప్పున ఏడాదికి 13.21 ఎంసీఎఫ్‌టీ నీటిని సొంత ఖర్చులతో పైప్‌లైన్ ద్వారా తరలించుకునేందుకు అనుమతినిస్తున్నట్లు నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ కే జోషి ఉత్తర్వుల్లో తెలిపారు.

6.18 లక్షల సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెల్లకాగితాలపై జరిగిన లావాదేవీలకు సాదాబైనామా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. ఈ మేరకు 6,18,153 దరఖాస్తులకు సర్వేనంబర్లవారీగా యాజమాన్య హక్కులు ఇచ్చింది. సాదాబైనామాకు చట్టబద్ధత కల్పించడానికి దరఖాస్తులను ఆహ్వానించగా రాష్ట్రవ్యాప్తంగా 11,19,112 వచ్చాయి. రెవెన్యూ యంత్రాంగం పరిశీలించి 6,18,153 దరఖాస్తులకు అంగీకరించి, యాజమాన్య హక్కులు కల్పించింది.

పదిమంది డీఎస్‌లకు పదోన్నతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సచివాలయంలో అర్హత గల పదిమంది డిప్యూటీ సెక్రటరీలకు జాయింట్ సెక్రటరీలుగా సోమవారం పదోన్నతిని కల్పించింది. వీరిలో పురపాలకశాఖలో డీఎస్‌గా విధులు నిర్వర్తిస్తున్న టీ రామస్వామి,ఎం లక్ష్మీదేవి, కేఎస్ ప్రసాద్, ఎన్ రాజారెడ్డి, ఎస్ అప్పారావు, ఎం నరేందర్‌రావు, ఎస్ లక్ష్మీబాయి, వీ వెంకటేశ్వర్లు, ఏ మల్లారెడ్డి, రాంసింగ్ ఉన్నారు.

చీఫ్ ఇంజినీర్లకు ఈఎన్సీలుగా పదోన్నతి

నీటిపారుదలశాఖకు చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లకు ఈఎన్సీలుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈఎన్సీలుగా పనిచేసిన విజయప్రకాశ్, ఎల్ నారాయణరెడ్డి సోమవారం పదవీవిరమణ పొందారు. విజయప్రకాశ్ స్థానంలో ఇన్‌చార్జి ఈఎన్సీగా (పరిపాలన) చీఫ్ ఇంజినీర్ బీ నాగేంద్రరావుకు బాధ్యతలు అప్పగించారు. కంతనపల్లి ప్రాజెక్టు ఇన్‌చార్జి చీఫ్ ఇంజినీర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. నారాయణరెడ్డి స్థానంలో కరీంనగర్ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న జీ అనిల్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.

అటవీశాఖలో ముగ్గురు అధికారులకు పదోన్నతులు

అటవీశాఖలో ముగ్గురు ఉన్నతాధికారులకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది.అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్లు డాక్టర్ మనోరంజన్ బాంజా, డాక్టర్ చంద్ర బీ మలాసీ, పీ రఘువీర్‌కు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్లుగా పదోన్నతులు లభించాయి. చంద్ర బీ మలాసీకి పదోన్నతి కల్పించి వైల్డ్ లైఫ్ చీఫ్ (వన్యప్రాణి ప్రధాన సంరక్షణాధికారి)గా సోమవారం ఉదయం బాధ్యతలను అప్పగించారు. కానీ మధ్యాహ్నానికే పదవీ విరమణ చేయడంతో ఆ బాధ్యతను పీసీసీఎఫ్ మనోరంజన్ బాంజాకు అప్పగించారు. ఐటీ, పబ్లిసిటీ విభాగం అడిషనల్ పీసీసీఎఫ్‌గా ఉన్న రఘువీర్‌కు పీసీసీఎఫ్‌గా పదోన్నతి కల్పించినా ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు. ప్రస్తుత పీసీసీఎఫ్‌ప్రశాంత్‌కుమార్ ఝా హెడ్ ఆఫ్ ది ఫారెస్ట్ ఫోర్స్(హెచ్‌వోఎఫ్ఎఫ్)గా వ్యవహరిస్తారు.

ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్ గడువు 10

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇంటర్మీడియట్ అడ్మిషన్ల షెడ్యూల్ గడువును ఆగస్టు 10 వరకు పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాలల యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

కాంగ్రెస్‌వి చిల్లర రాజకీయాలు

- స్వప్రయోజనాల కోసమే నేరెళ్లపై రచ్చ
- దళితుల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సవాల్



సోమవారం సచివాయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 'కాంగ్రెస్ నేతలు స్వప్రయోజనాల కోసమే చిల్లర రాజకీయాలకు దిగజారుతున్నారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనపై ఇప్పటికే ప్రభుత్వం స్పష్టత ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ నేతలు కావాలని క్షుద్ర రాజకీయాలు చేస్తూ కొత్త నాటకానికి తెరతీశారు. అధికారంలో ఉన్నంత కాలం దళితులు, బీసీ, అణగారినవర్గాల సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా.. ఇప్పుడు దళితులపై కపట ప్రేమ ప్రదర్శించడం కాంగ్రెస్‌కే చెల్లింది. దళితుల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు' అని పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు వారి పార్టీలోని దళిత నాయకుల అభివృద్ధిని జీర్ణించుకునే స్థితిలో లేరని విమర్శించారు. ముందుగా వారి ఎదుగుదలకు అడ్డుపడటం మానేయాలని హితవు పలికారు. 40 ఏండ్ల పాలనలో అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఏం చేసిందో, మూడేండ్లలో తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు సిద్ధమా? అని కాంగ్రెస్ నాయకులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సవాల్ విసిరారు. నేరెళ్లలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసుశాఖ 144 సెక్షన్ అమలు చేస్తున్నదని వివరించారు. అక్కడ ఇసుక మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని, అందులో భాగంగానే ఇప్పటివరకూ 200 కేసులు నమోదు అయ్యాయని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వాలు కూడా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 144 సెక్షన్‌ను అమలుచేశాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తున్నదని, ధర్నాలను అడ్డుకోదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్‌లో ఆదివారం జేఏసీ చైర్మన్ కోదండరాం నిర్వహించిన సభను ప్రభుత్వం అడ్డుకున్నదా? అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు మంత్రి పైవిధంగా జవాబు ఇచ్చారు.



సోమవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. చిత్రంలో జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, టీఎస్ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంకి రవిశంకర్

దళితులపై దాడుల్లో కాంగ్రెస్సే తొలి ముద్దాయి

- గాంధీభవన్‌ను అబద్ధాల భవన్‌గా మార్చండి: ఎమ్మెల్సీ కర్నె
- దళితులకు కాంగ్రెస్ ఏం చేసింది: టీఎస్ఐడీసీ చైర్మన్ ఈద
- మంత్రి కేటీఆర్ లక్ష్యంగా కుట్రలు: సుంకే రవిశంకర్
- మ్యూజియంగా గాంధీభవన్: గెల్లు శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 'దళితులపై గతంలో చేసిన దాడులకు కాంగ్రెస్ మొదట క్షమాపణ చెప్పాలి. దళితులపై దాడుల విషయంలో చార్జిషీట్ వేస్తే కాంగ్రెస్ మొదటి ముద్దాయిగా ఉంటుంది. నేరెళ్ల ఘటనలో నలుగురు దళితులు ఉంటే మొత్తం దళిత సమస్యగా మార్చారు. ఏదైనా కేసు విచారణలో కులాలను చూడరనే విషయం తెలిసీ రాజకీయం చేస్తున్నారు. ప్రాజెక్టులను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు, హైకోర్టు, గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ చుక్కెదురు కావడంతో సర్కారును అభాసుపాలు చేసేపనిలో పడ్డారు. నేరెళ్ల ఘటనను ముందుపెట్టి దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు' అని కాంగ్రెస్ నాయకులపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం తెలంగాణభవన్‌లో జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, టీఎస్ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంకి రవిశంకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ మాజీ స్పీకర్‌గా మీరాకుమార్‌పై తెలంగాణ ప్రజలకు, టీఆర్ఎస్‌కు గౌరవం ఉందని చెప్పారు. ఆమెతో గాంధీభవన్ గ్యాంగ్ అబద్ధాలు మాట్లాడించిందని, గాంధీభవన్‌ను అబద్ధాల భవన్‌గా పేరు మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి ఇసుక మాఫియాతో సంబంధం ఉంటే ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు.

బినామీల ముసుగులో దోపిడీ

కాంగ్రెస్ హయాంలో దళితులకు ఏం చేశారో చెప్పాలని టీఎస్ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి నిలదీశారు. బినామీల పేరిట ఇసుక ఆదాయాన్ని దోచుకున్న చరిత్ర కాంగ్రెస్‌దేనన్నారు. 2008 నుంచి 2014 వరకు ఇసుకపై రూ.39.69 కోట్లు ఆదాయం వస్తే, టీఆర్ఎస్ హయాంలో రూ.1,024కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. నేరెళ్లలో యాధృచ్ఛికంగా జరిగిన ఘటనను కాంగ్రెస్ రాజకీయం చేస్తున్నదని టీఆర్ఎస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకే రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ లక్ష్యంగా కాంగ్రెస్ వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ శవరాజకీయాలు చేస్తున్నదని టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. గతంలో ఓయూలో విద్యార్థి గద్దం రామ్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేస్తే, కిడ్నాప్ చేసి పోలీసులతో థర్డ్ డిగ్రీ ప్రయోగింపచేశారని ఆరోపించారు. దీని వెనుక అప్పటి మంత్రి శ్రీధర్‌బాబు హస్తం ఉన్నదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ ప్రచార బాధ్యతలు తీసుకొంటే చిరునామా గల్లంతువుతుందనే ఉద్దేశంతో, ఆయనను లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. గబ్బిలాలకు, పనికిరాని నాయకులకు కూర్చుకోవడానికి భవిష్యత్‌లో మ్యూజియంగా గాంధీభవన్ పనికొస్తుందన్నారు.



టీఆర్ఎస్ఎల్పీలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్. చిత్రంలో ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు

ఢిల్లీలో డైరెక్షన్.. గల్లీలో యాక్షన్

కులాల మధ్య చిచ్చు పెడుతున్న కాంగ్రెస్
సిరిసిల్ల ఘటనపై అడ్డగోలు ఆరోపణలు
కేటీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం: ఎంపీ సుమన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 'తెలంగాణ ప్రజల్లో కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ యత్నిస్తున్నది. పక్కా ప్రణాళికతోనే నేరెళ్ల ఘటనను వివాదాస్పదం చేస్తున్నది. ఢిల్లీ డైరెక్షతోనే లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ సిరిసిల్లకు వచ్చారు. ఇక్కడ ఏదో జరుగుతున్నదని విషప్రచారం చేయడమే కాంగ్రెస్ ఉద్దేశం'అని టీఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలోఎమ్మెల్యే ఆరూరి రమేశ్, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. సిరిసిల్ల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారన్న ఒకే కారణంతో నేరెళ్ల ఘటనను సాకుగా చూపి కాంగ్రెస్ నేతలు మంత్రి కేటీఆర్‌పై నోరు పారేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇకపై అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. అంబేద్కర్‌ను ఓడించి నిండుసభ నుంచి కన్నీళ్లతో వెళ్లేలా చేసిన చరిత్ర కాంగ్రెస్ సొంతమని.. ఆ పార్టీ దళితుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టున్నదని ఎద్దేవాచేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా దళితుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని చెప్పారు. దొరల ప్రభుత్వమని కాంగ్రెస్ చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు కౌంటర్ వేశారు. టీఆర్ఎస్‌ను దొరగా, కాంగ్రెస్‌ను దొంగగా గుర్తించి అధికారం ఇచ్చారని వివరించారు.

దళితులపై దండయాత్ర చేసింది కాంగ్రెస్సే

- ఎంపీ పసునూరి దయాకర్



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య. చిత్రంలో ఎంపీ దయాకర్ తదితరులు

నయీంనగర్(వరంగల్): దళితులపై దండయాత్ర చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ గుర్తు చేశారు. హన్మకొండ రాంనగర్‌లోని టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారంఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. దళితులను అగ్రస్థానంలో నిలబెట్టాలని సీఎం కేసీఆర్ ప్రతి నిరుపేద దళితుడికి మూడెకరాల భూమి, విదేశీ విద్య కోసం దాదాపుగా 40 లక్షలు ఖర్చు పెట్టడానికి ఏర్పాట్లు చేశారన్నారు. కారంచేడు, చుండూరులలో దళితులను ఊచకోత కోసింది కాంగ్రెస్, టీడీపీలేనని అన్నారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడతూ ప్రతి పక్షాల పాత్ర ముల్లుకట్టెలా ఉండాలి తప్ప కుల రాజకీయాలు చేయొద్దని హితువు పలికారు. సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్లపై రాద్ధాంతమెందుకు?: వేణుగోపాలాచారి



లోకేశ్వరం: సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులకు ఏదో జరిగినట్టు కాంగ్రెస్ నేతలు చిత్రీకరించడం సరికాదని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి అన్నారు. ఈ ఘటనలో 12 మందిని అరెస్టు చేయగా, అందులో నలుగురు మాత్రమే దళితులని సోమవారం నిర్మల్ జిల్లా లోకేశ్వరంలో మీడియాతో చెప్పారు.

ప్రకృతి చికిత్సాలయం ఆధునీకరణ

- దేశీవైద్యం అభివృద్ధికి సీఎం ఆదేశించారు: మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రకృతి చికిత్సాలయం వైద్యసేవలను మరింత విస్తృతం చేయాలని, ఇందుకోసం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సీ లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. దేశీ వైద్యాన్ని అభివృద్ధి పరుచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదేశించారని, ప్రకృతి చికిత్సాలయాన్ని అప్‌గ్రేడ్ చేయాలని, మరిన్ని సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సోమవారం అమీర్‌పేట ప్రకృతి చికిత్సాలయాన్ని సందర్శించరు. మంత్రి వెంట ఆయుష్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, యోగా అధ్యయన పరిషత్ ఇన్‌చార్జి, గాంధీ ప్రకృతి వైద్యశాల ప్రిన్సిపాల్ నీరజ, ప్రకృతి చికిత్సాలయం సూపరింటెండెంట్ మల్లికార్జున్ ఉన్నారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణిని పరామర్శించిన మంత్రి

ఇక్కడ చికిత్స పొందుతున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమను మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించారు. అందుతున్న వైద్య చికిత్సపై అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రంలో మరిన్ని మాతాశిశు వైద్యశాలలు

సర్కారు దవాఖానాల్లో ప్రసూతి కోసం వచ్చేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని, ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో మాతా శిశు వైద్యశాలల సంఖ్యను పెంచాలని నిర్ణయించామని మంత్రి సీ లక్ష్మారెడ్డి చెప్పారు. సోమవారం సచివాలయంలో మాతా శిశు వైద్యశాలల ఏర్పాటు, కేసీఆర్ కిట్ల పథకం, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. కొత్తగా తలపెట్టిన వైద్యశాలలకు అదనంగా మరో ఐదు మాతా శిశు వైద్యశాల (ఎంసీహెచ్)లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించామన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌తివారి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై సోమవారం సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

ప్రమాదరహిత తెలంగాణను నిర్మిద్దాం

- రవాణాశాఖమంత్రి మహేందర్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రమాదరహిత తెలంగాణతో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పెంచుదామని రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. సచివాలయంలోని సీ బ్లాకులో సోమవారం రోడ్డు భద్రతపై అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించటానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాథమిక, ఉన్నతవిద్య సిలబస్‌లో రోడ్డుభద్రతపై ప్రత్యేక పాఠాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వర్క్‌షాపును కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు.

50 కిలోమీటర్లకు ఒక 108 వాహనం


రోడ్డుప్రమాద బాధితులను ఆదుకునేందుకు జిల్లాల్లోని ట్రామా కేంద్రాల్లో 20 ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను (ఐసీయూ) ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా 44, 163, 65 నంబరు హైవేలపై జరుగుతున్నాయని, అందుకే ఎన్‌హెచ్‌ల మీద ప్రతి 50 కిలోమీటర్లకు ఒక 108 వాహనాన్ని అనుసంధానం చేస్తామన్నారు. కొత్తగా 200ల '108' వాహనాలను వినియోగిస్తామని, ఇందులో జాతీయ, రాష్ట్ర రహదారులపై 20 వాహనాలను వినియోగిస్తామని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని.. శాశ్వత ప్రాతిపదికన పనిచేసే లీడ్ ఏజెన్సీ ఏర్పాటుపై సీఎం కేసీఆర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ, రోడ్డు భద్రత అథారిటీ డీజీపీ కృష్ణప్రసాద్, ఫైనాన్స్ కార్యదర్శి శివశంకర్, హోం ప్రిన్సిపల్ కార్యదర్శి త్రివేదీ తదితరులు పాల్గొన్నారు.

కావాలనే కేటీఆర్‌పై దుష్ప్రచారం

నేరెళ్ల ఘటనతో
మంత్రికి సంబంధం లేదు: పిడమర్తి రవి



తార్నాక: 'నేరెళ్ల ఘటనతో మంత్రి కేటీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదు. ఉద్దేశపూర్వకంగానే కేటీఆర్‌పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నది. నేరెళ్ల ఘటన జరిగిన మరుక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ హయాంలో ఇసుక మాఫియా ఆగడాలకు అంతులేదు. మీకు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు' అని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్‌లోని తార్నాకలో ఆయన మీడియాతో మాట్లాడారు. టీఆర్ఎస్ ఎల్లప్పుడూ దళితులకు అండగా ఉంటూ పాలన కొనసాగిస్తున్నదన్నారు. సమావేశంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాచర్ల శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బండారు వీరబాబు, మాదిగ జేఏసీ గ్రేటర్ ఇన్‌చార్జి మంద సురేశ్, కందుల మధు తదితరులు పాల్గొన్నారు.



రాఖీ పండుగరోజు చేనేత వస్త్రాలు ధరించండి

■ మంత్రి కేటీఆర్ సూచన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాఖీ పండుగ, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాలు ధరించి నేతన్నలకు భరోసాగా నిలువాలని రాష్ట్ర ఐటీ, చేనేత శాఖల మంత్రి కే తారక రామారావు సోమవారం ట్విట్టర్‌లో కోరారు. ఆగస్టు ఏడున అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాలను ధరించి ఆ ఫొటోలను ట్వీట్ చేయాలని సూచించారు.



ఎల్‌బ్రస్ శిఖరాన్ని అధిరోహించి హైదరాబాద్‌కు వచ్చిన పూర్ణ, శ్రీవిద్యను ఎస్సీ గురుకులాల సొసైటీ కార్యాలయం వద్ద సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది



శ్రీవిద్య, పూర్ణను అభినందిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఎల్‌బ్రస్ అధిరోహకులకు ఘనస్వాగతం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రష్యాలో ఎత్తయిన ఎల్‌బ్రస్ పర్వత శిఖరాన్ని ఇటీవల అధిరోహించి, తిరిగి హైదరాబాద్ చేరుకున్న ఎస్సీ గురుకుల విద్యార్థినులు మాలావత్ పూర్ణ, శ్రీవిద్యను రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి సోమవారం సచివాలయంలో అభినందించారు. విద్యార్థినులు చేసిన సాహసాన్ని మంత్రి ప్రశంసించారు. ప్రపంచంలో ఏడో ఎత్తైన పర్వతం ఎల్‌బ్రస్‌ను అధిరోహించి రాష్ట్రానికి గౌరవాన్ని తెచ్చిపెట్టారన్నారు. విద్యార్థినులను ఎస్సీ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

ట్రేడ్ లైసెన్సు నిబంధనలు సరళతరం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సులభతర వాణిజ్య విధానంలో పురపాలకశాఖ మరో ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వారు ట్రేడ్ లైసెన్సుకోసం కేవలం రెండు పత్రాల్ని జతచేస్తే సరిపోయేలా నిబంధనల్ని సరళతరం చేశారు. గతంలో పద్నాలుగు పత్రాలను సమర్పించాల్సి వచ్చేది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా సరళమైన విధానాన్ని అమలుచేయాలని హైదరాబాద్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల్లో మార్పు చేసింది. ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, లీజ్ డీడ్ లేదా లీగల్ ఆక్యుపెన్సీ ఉంటే ట్రేడ్ లైసెన్సులకు అనుమతిస్తారు. ఇందుకు సంబంధించిన జీవోను ఇటీవల పురపాలకశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్ విడుదల చేశారు.

'ఉపాధిహామీ' అంబుడ్స్‌మన్ల నియామకానికి స్టేట్ కమిటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉపాధిహామీ పనుల ఫిర్యాదులు, ఆడిట్ల పరిశీలన కోసం 30 జిల్లాల్లో అంబుడ్స్‌మన్ల నియామకానికి రాష్ట్రస్థాయి సెలక్షన్ కమిటీని రాష్ట్రప్రభుత్వం నియమించింది. అదనపు ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా.. గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సభ్య కన్వీనర్‌గా, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతినిధి, కేంద్రప్రభుత్వంచే ఎంపికచేసిన సామాజిక కార్యకర్త సభ్యులుగా ఈ కమిటీలో ఉంటారు. ఈ మేరకు సోమవారం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీచేశారు.



విద్యుత్‌సంస్థలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడంతో సోమవారం మింట్‌కంపౌండ్‌లో సీఎం కేసీఆర్, ఎంపీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం, గ్రేటర్ హైదరాబాద్ టీఎస్ఎస్పీడీసీఎల్ ఉద్యోగులు

సీఎంకు ఉద్యోగుల సమాఖ్య కృతజ్ఞతలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యుత్ సంస్థలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు శ్రీకారం చుట్టి, 20,900 మంది కుటుంబాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల సమాఖ్య ధన్యవాదాలు తెలిపింది. సమాఖ్య చైర్మన్ సింగం విజయ్ మోహన్ అధ్యక్షతన సోమవారం హైదరాబాద్‌లో కార్యవర్గ సమావేశం జరిగింది. వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లో ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సర్వీసులను కూడా క్రమబద్ధీకరించాల్సిందిగా సమాఖ్య కార్యవర్గం సీఎం కేసీఆర్‌ను కోరింది. ఈ సమావేశంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు రాచూరి సుధీర్ బాబు, సెక్రటరీ జనరల్ రాజేశం బాసబత్తి, కో చైర్మన్ ఏ రాందాస్, ప్రతినిధులు బీ స్వర్ణలత, విజయ్‌కుమార్, సతీశ్, మంగ్యా పాల్గొన్నారు.

మళ్లీ జమాబంది

మొదటిపేజీ తరువాయి...

ఇవ్వాలని నిర్ణయించారు.

గతంలో ఏటా జమాబంది

తెలంగాణలో నిజాం కాలం నుంచే భూమి రికార్డులు స్పష్టంగా ఉన్నాయి. నిజాం సంస్థానం భారత్‌లో విలీనమైన తరువాత ఏర్పడిన హైదరాబాద్ రాష్ట్రంలో కాస్ర పహాణీ ఉన్నది. 1955 నాటి కాస్ర పహాణీయే నేటికీ భూమి రికార్డుల పరిశీలనకు మూలాధారంగా నిలిచింది. తెలంగాణకు ఉన్న ప్రత్యేక చట్టాల కారణంగా ప్రతి ఏటా 'జమాబంది' జరిగేది. నిజాం కాలంలో ప్రతి ఏడాది ప్రజల మధ్య జరిగిన భూముల క్రయవిక్రయాలను రెవెన్యూ అధికారులైన పట్వారీ, గిర్దావర్లు పరిశీలించి, తహసీల్దార్‌కు నివేదించేవారు. తహసీల్దార్ గ్రామాలకు వెళ్లి, ప్రజల మధ్య పంచనామా చేసి, నిర్ధారించుకున్న తరువాత రికార్డుల్లోకి ఎక్కించేవారు. దీంతో గ్రామస్థాయిలోని పేద రైతులకు నోటి మాట ద్వారా గ్రామపెద్దల సమక్షంలో జరిగిన లావాదేవీలకు చట్టబద్ధత వచ్చేది. ఈ పద్ధతి 1989 వరకు కొనసాగింది. 1971లో రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్) చట్టం తెచ్చినప్పటికీ.. దానిని 1989 నుంచి అమలుచేశారు. ఆర్వోఆర్ చట్టం తెలంగాణకు అనుకూలంగా లేకపోవడంతో దాదాపు 28 ఏండ్లుగా రికార్డులను అప్‌గ్రేడ్ చేయలేదు. పైగా అప్పటివరకు ఉన్న గ్రామ రెవెన్యూ వ్యవస్థను 1989లో రద్దుచేశారు. పట్వారీల స్థానంలో వచ్చిన వీఆర్వోలకు గ్రామపాలనపై అవగాహనలేక.. రికార్డులు సరిచేయలేని పరిస్థితి నెలకొంది. జమాబందీ అమలులో ఉన్నప్పుడు 99 శాతం భూమిపై ఎవరు సాగు చేస్తున్నారో వారి పేరుతో వాస్తవ రికార్డులుండేవి. ఇప్పుడు అంతా తలకిందులై.. అస్తవ్యస్తంగా మారింది. హైదరాబాద్‌ను ఆనుకొని ఉన్న జిల్లాల్లో రికార్డులకు రికార్డులే మాయమయ్యాయి. కొన్ని మండల కార్యాలయాలు తగులబడ్డాయి. ఆ మంటల్లో ఎన్ని ఎకరాల భూములు గల్లంతయ్యాయో లెక్కించడం కూడా కష్టమేనన్న అభిప్రాయం ఆనాడు వ్యక్తమైంది.

గాడిన పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

అస్తవ్యస్తంగా ఉన్న రెవెన్యూ వ్యవస్థను గాడిన పెట్టి, వాస్తవ భూ యజమానుల పేరుతో భూమి రికార్డులు రూపొందించాలని తెలంగాణ సర్కారు దృఢమైన నిర్ణయం తీసుకున్నది. ఇందుకోసం రికార్డులను సరిచేసే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. రైతును రాజుగా చేయాలని, రైతు సగర్వంగా తలెత్తుకుని నిలబడాలని సంకల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్.. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే దశాబ్దాలుగా పీడిస్తున్న విద్యుత్ సమస్యను పరిష్కరించారు. రైతులకున్న లక్షలోపు వ్యవసాయ రుణాలను మాఫీచేశారు. వ్యవసాయంచేసే క్రమంలో రైతు అప్పులపాలుకావద్దని.. వచ్చే ఏడాదినుంచి ఎకరానికి ఎనిమిదివేల రూపాయలను పెట్టుబడిగా సమకూర్చాలని నిర్ణయించారు. దీని కింద మొత్తంగా ఏడాదికి దాదాపు రూ.11 వేల కోట్లు వెచ్చించనున్నారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు రైతు సమగ్ర సర్వే పేరుతో 'రైతు జమాబందీ' నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 55 లక్షల కమతాలుండగా, ఇందులో చాలామందికి భూమి యజమాన్య హక్కులు కల్పించే 1(బీ) రికార్డులు సరిగ్గా లేవు. ఈ సమయంలో రికార్డులను సరిచేయకుండా రూ.8 వేలు ఇస్తే అవి నిజమైన రైతులకు అందకుండా పోయే ప్రమాదం ఉంది. అందుకే రికార్డులను అప్‌గ్రేడ్ చేసే పని కొనసాగుతున్నది. ఈ ప్రక్రియ అనంతరం పటిష్ఠమైన భద్రతా అంశాలతో కూడిన పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రికార్డుల అప్‌గ్రేడేషన్‌కు ల్యాండెస్సా మార్గం

రాష్ట్రవ్యాప్తంగా 10,859 రెవెన్యూ గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లోని భూమి యజమానులు ఎదుర్కొంటున్న భూమి సమస్యను గుర్తించాలి. ముఖ్యంగా పహాణీలో, 1(బీ) రికార్డులో దేనిని సవరించాలో గుర్తించి, ఈ సమస్యలను పరిష్కరిస్తూ రికార్డులను సరి చేయాలి. దీంతో పాటుగా ప్రతి భూ యజమానికి ముఖ్యమైన భూమి రికార్డులు అందజేయాల్సి ఉంటుంది. ఈ మేరకు సర్కారు భూ యజమాన్య హక్కులతో కూడిన పట్టాదార్ పాస్‌పుస్తకం ఇవ్వబోతున్నది. ఇందులోనే పహాణీ, టిప్పన్ ఉండేలా చూస్తున్నారు. దీనికి 1(బీ) రికార్డును కూడా అందజేస్తే బాగుంటుందని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో భూమి సమస్యలపై పనిచేస్తున్న ల్యాండెస్సా సంస్థ ప్రతినిధి సునీల్ అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఒక్కో రైతుకు రూ.50 ఖర్చుచేస్తే పక్కాగా రికార్డులు రూపొందించి, యాజమాన్య హక్కులు కల్పించవచ్చునని అన్నారు. ప్రతి గ్రామం నుంచి ముగ్గురు లేదా నలుగురు ఆసక్తిగల యువకులకు కొంత వేతనం, కొద్దిపాటి శిక్షణ ఇచ్చి, వారు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించేలా చూస్తే భూముల సమస్యలు, తప్పుడు నమోదులు వంటివి గుర్తించవచ్చునని ఆయన చెప్పారు. వాటి ఆధారంగా గ్రామసభల ఆమోదంతో రికార్డులు సరిచేసుకుంటూపోతే రెండు నెలల్లో మొత్తం ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. దీన్ని ఇప్పటికే ఆచరణలో సాధించారు. జిల్లా కలెక్టర్ల సహకారంతో సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం లక్కవరం గ్రామంలో, చివ్వెంల మండలం తుల్జారావుపేట, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పుట్టల భూపతి గ్రామం, గూడూరు మండలంలోని కొంగరగిద్ద, తొర్రూరు మండలంలోని గోపాలగిరి, జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కన్నయ్యపల్లి గ్రామం, తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామం, కొడకండ్ల మండలం రంగాపురం గ్రామంలో రికార్డులను పూర్తిస్థాయిలో సరిచేసి రైతులకు భూ యాజమాన్య హక్కులు కల్పించే కిట్లను అందజేశామని సునీల్ తెలియజేశారు.

ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తెలంగాణ

రావిర్యాలలో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌కు గ్రీన్‌సిగ్నల్ ● కేంద్రం వాటా రూ.252 కోట్లు ● రాష్ట్ర నిధులు రూ.415 కోట్లు

ప్రత్యక్షంగా 35 వేలమందికి, పరోక్షంగా 2.10 లక్షల మందికి ఉపాధి ● కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఎలక్ట్రానిక్స్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో మరో కీలక ముందడుగు పడింది. గత నాలుగేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)కు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. హైదరాబాద్ నగర శివారులోని రావిర్యాలలో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌పై కేంద్ర ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ నిధుల విడుదలకు అంగీకారం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి అజయ్ కుమార్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారక రామారావు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తంమీద ఎలక్ట్రానిక్ రంగంలో రాష్ట్రాన్ని కీలకంగా మార్చేందుకు మంత్రి కేటీఆర్ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా మౌలిక సదుపాయాలు కల్పించడానికి పెండింగ్‌లో ఉన్న ఈ క్లస్టర్‌కు అనుమతించాలని గత కొంతకాలంగా మంత్రి కేటీఆర్ కేంద్రంతో సంప్రదింపులు జరుపడంతోపాటు వినతిపత్రాలు ఇస్తూ వచ్చారు. దీంతోపాటు రాష్ట్ర అధికారులను కేంద్ర అధికారులతో సంప్రదింపులు చేసేలా పురమాయించారు. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు చేయడంతో పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టులకు మోక్షం కలిగింది. మంత్రి కేటీఆర్ ఆదేశాలతో టీఎస్ఐఐసీ అధికారులు ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, నిమ్జ్ సీఈవో మధుసూదన్ కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడుతూ వారికి అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ వచ్చారు. ఈ విధంగా కేంద్రం నుంచి నిధులు సాధించడంలో విజయం సాధించారు. ఈ నిధులను రాబోయే మూడేండ్లలో ఖర్చు చేసి ఆయా కంపెనీలు, సంస్థలు ఏర్పాటు చేయడానికి అనువైన వాతావరణాన్ని దశలవారీగా కల్పించనున్నారు. అంతర్గత, ప్రధాన రోడ్లు, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ, కామన్ ఫెసిలిటీ సెంటర్, పరిపాలన భవనాలు, ల్యాబ్‌లు, గోడౌన్లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. కంపెనీలకు అవసరమయ్యే యూనివర్సల్ మొబైల్ టెస్టింగ్ సర్వీసెస్, ర్యాపిడ్ ప్రొటోటైపింగ్, ప్రొడక్ట్ డిజైన్ హౌజ్, టూల్ రూం, ప్లాస్టింగ్ మౌల్డింగ్ ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వీటితోపాటుగా ఉద్యోగులకు హాస్టల్, మెస్ సౌకర్యం, దవాఖాన, క్యాంటిన్, ఉద్యోగుల పిల్లలను చూసుకోవడానికి వీలుగా డే కేర్ సెంటర్ తరహాలో క్రెచ్ ఏర్పాటు చేస్తారు.



క్లస్టర్‌లో ఏర్పాటయ్యే కంపెనీలు

ఎస్ఎండీ కెపాసిటర్స్, రెసిస్టర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ తయారు చేసే సంస్థలకు భూములు కేటాయిస్తారు. వీటితోపాటుగా సాకెట్స్ తయారీ, కనెక్టర్స్, ఎక్స్‌టర్నల్ కేసింగ్, కీ ప్యాడ్స్ మెంబ్రైన్స్, చార్జర్స్ కూడా తయారు చేస్తారు. సిమ్ స్లాట్ కనెక్టర్స్, సెట్ టాప్ బాక్సులు, రిబ్బన్ కేబుల్స్ తయారు చేసే కంపెనీలు సైతం ఏర్పాటవుతాయి.

రావిర్యాల ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ వివరాలు:

- మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.667.52 కోట్లు
- కేంద్రం గ్రాంట్‌గా ఇచ్చే మొత్తం రూ.252.41 కోట్లు
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది రూ.415.11 కోట్లు
- మొత్తం విస్తీర్ణం 603 ఎకరాలు
- ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు 35వేల మందికి
- పరోక్ష ఉపాధి అవకాశాలు 2.10 లక్షల మందికి

డ్రగ్స్ వాడకంలో పెద్దవాళ్లున్నారు

కెరీర్ పోతుంది.. నన్నొదిలేయండి ● సిట్ అధికారులకు హీరో తనీశ్ మొర

నాకు సిగరెట్, మద్యం, గంజాయి అలవాటు ● సిట్ విచారణలో వెల్లడించిన యువహీరో

నేడు సిట్ ముందుకు హీరో నందు ● డ్రగ్స్ కేసులో త్వరలో చార్జిషీట్ ● హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

'ఇప్పుడిప్పుడే సినీ పరిశ్రమలో పైకి వస్తున్నా.. నా కెరీర్ పాడవుతుంది.. నన్ను వదిలేయండి' అంటూ యువ హీరో తనీశ్ సిట్ అధికారులకు కన్నీటితో మొరపెట్టుకున్నారు. మాదక ద్రవ్యాల కేసులో సిట్ విచారణకు తనీశ్ సోమవారం ఉదయం హాజరయ్యారు. ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం రెండున్నర వరకూ అతడిని సిట్ అధికారులు విచారించారు. సిగరెట్లు, మద్యం, గంజాయి అలవాటు ఉంది కానీ.. డ్రగ్స్ అలవాటు లేదని తనీశ్ చెప్పారని తెలిసింది. డ్రగ్స్ వాడకం, కొనుగోలు, ఇతరత్రా అంశాలపై విచారించిన అధికారులు.. పరిశ్రమలో డ్రగ్స్ వ్యవహారంపై మరింత సమాచారాన్ని రాబట్టినట్టు సమాచారం. మరోసారి విచారణకు పిలిస్తే రావాలని తనీశ్‌కు సూచించిన సిట్ అధికారులు.. అతడి నుంచి ఎటువంటి నమూనాలను సేకరించలేదు. తనీశ్‌తోపాటు వేర్వేరు రంగాలకు చెందిన మరో ఇద్దరు అఖిల్ చౌదరి, నిరుపమారెడ్డిలను సిట్ అధికారులు సుమారు మూడు గంటల పాటు విచారించారు. ఇదిలాఉంటే డ్రగ్స్ కేసులో త్వరలో చార్జిషీటు దాఖలు చేయనున్నట్టు రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి చెప్పారు.

తనీశ్ ఉక్కిరిబిక్కిరి!

డ్రగ్స్ రాకెట్‌తో ఎలాంటి సంబంధాలున్నాయి? సినిమారంగంలో ఎవరెవరు డ్రగ్స్ వాడుతారు? ఎక్కడినుంచి తెప్పించుకుంటారు? కెల్విన్, జీషాన్‌ల దగ్గర మీ ఫోన్ నంబర్లు ఎందుకున్నాయి? వారితో ఎందుకు ఫోన్లో మాట్లాడారు? సినీ హీరోలు నవదీప్, తరుణ్‌లతో కలిసి డ్రగ్స్ తీసుకునేవారా? అంటూ అధికారులు తనీశ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారని సమాచారం. వీటికి ఉక్కిరిబిక్కిరైన తనీశ్.. తన కెరీర్‌ను పాడుచేయవద్దని ఆవేదన వ్యక్తంచేసినట్టు తెలిసింది. 'పరిశ్రమలో డ్రగ్స్ వాడేవారు, గుడ్‌విల్ కింద పెద్దవాళ్లకు సరఫరా చేసే వాళ్లు కూడా ఉన్నారు. చిన్నవాళ్లం.. మమ్మల్ని వదిలేయండి సార్..' అని వేడుకున్నట్టు తెలిసింది. 'ఇప్పుడిప్పుడే పైకి వస్తున్నా. డ్రగ్స్‌తో ఎలాంటి సంబంధం లేదు. అసలు డ్రగ్స్ వాడను. పబ్బులు, క్లబ్బులకు వెళ్లను. ప్రస్తుతం సినిమాలు లేక ఇబ్బందులు పడుతున్నా. మంచి హిట్‌కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి ఎదురుకావడం భరించలేకున్నా' అంటూ తనీశ్ కంటతడి పెట్టుకున్నట్టు సమాచారం. సంతోషమో, దుఃఖమో కలిగినప్పుడు వాటిని స్నేహితులతో పంచుకునే సమయంలో సిగరెట్, మద్యం తాగేవాడినని, కొన్ని సందర్భాల్లో గంజాయిని కూడా సిగరెట్లలో కలిపి వాడేవాళ్లమని చెప్పినట్టు తెలిసింది.

అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానాలు చెప్పా: తనీశ్

సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని హీరో తనీశ్ తెలిపారు. సిట్ విచారణ అనంతరం ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రగ్స్ విషయంలో కథనాలు ప్రసారం చేసే ముందు వాటిని నిర్ధారణ చేసుకోవాలని మీడియాకు తనీశ్ విజ్ఞప్తిచేశారు. నిరాధార కథనాలతో తమ కుటుంబాలు క్షోభ అనుభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

నేడు విచారణకు సినీ నటుడు నందు



డ్రగ్స్ వ్యవహారంలో తొలి విడుత విచారణ చివరిదశకు వచ్చింది. నోటీసులందిన వారిలో 12వ వ్యక్తిగా సినీ నటుడు నందు మంగళవారం సిట్ విచారణకు హాజరుకానున్నారు. సినిమా రంగంలో నోటీసులందుకున్న వారి విచారణ మంగళవారంతో పూర్తికానుంది.

కీలక దశకు డ్రగ్స్ కేసు విచారణ

త్వరలో చార్జిషీట్ దాఖలుచేస్తాం

హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

శంషాబాద్: డ్రగ్స్ కేసులో విచారణ సజావుగా సాగుతూ, కీలకదశకు చేరుకుందని రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి చెప్పారు. త్వరలో చార్జిషీట్ దాఖలు చేస్తామని తెలిపారు. డ్రగ్స్ రాకెట్‌తో సంబంధం ఉన్న ఎవరినీ వదులబోమని స్పష్టంచేశారు. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నాయిని మీడియాతో మాట్లాడారు. డ్రగ్స్ ఎవరు వాడుతున్నారో, ఎవరు అమ్ముతున్నారో విచారించి, సంబంధం ఉన్నవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సినీ ప్రముఖులను ఎవరినీ టార్గెట్ చేయడం లేదని, పోలీసులకు ఉన్న సమాచారం మేరకే అందరినీ విచారిస్తున్నామని చెప్పారు. విద్యార్థులను డ్రగ్స్‌వైపు ప్రేరేపించిన విద్యాసంస్థలపై విచారణ ప్రారంభమైందని నాయిని తెలిపారు.



పరిశీలనలో ట్రాన్స్‌జెండర్ల రిజర్వేషన్

● వారి హక్కుల పరిరక్షణకు కేంద్రం కృషి

● కేంద్రమంత్రి శ్రీరామదాస్ అథవాలే వెల్లడి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతశాఖ సహాయ మంత్రి రామ్‌దాస్ అథవాలే చెప్పారు. ట్రాన్స్‌జెండర్లు గౌరవంగా జీవించేందుకు, హక్కుల రక్షణకు అన్ని నియమ నిబంధనలు ప్రతిపాదిత చట్టంలో ఉంటాయని తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్డీలో 'డెవలపింగ్ మాడ్యూల్స్ ఫర్ సెన్సిటైజింగ్ ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ అండ్ స్టేక్ హోల్డర్స్' అనే అంశంపై ఏర్పాటైన రెండ్రోజుల వర్క్‌షాపును ఆయన ప్రారంభించారు. ట్రాన్స్‌జెండర్ల విద్యాభ్యాసం కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జాతీయ గ్రామీణ పంచాయతీరాజ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ డబ్ల్యూ ఆర్ రెడ్డి, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య, రిపబ్లికన్ పార్టీ నేతలు నాగేశ్వర్‌రావు, ప్రభుదాస్, వెంకటస్వామి, డాక్టర్ ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో కేంద్రమంత్రి రామదాస్ అథవాలేతో హిజ్రాల సెల్ఫీ

స్త్రీ, పురుషులతో సమానంగా హక్కులు కల్పించాలి..

సమాజంలో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులకు గుర్తింపు ఉన్నప్పటికీ హిజ్రాలకు ఎక్కడా కనీస గుర్తింపు లేకుండా పోయిందని తెలంగాణ రాష్ట్ర హిజ్రాల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు లైలా, ఇతర ప్రతినిధులు రచన, రంజిత తదితరులు ఆవేదన వ్యక్తంచేశారు.

చైనాతో యుద్ధమంటూ వస్తే ఇండియా రెడీ

● కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: చైనాతో యుద్ధం చేయాల్సిన పరిస్థితులు వస్తే అందుకు భారతదేశం పూర్తి సంసిద్ధతతో ఉందని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతశాఖ మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. గతంలో పాకిస్థాన్ ఒక్కటే మనపై యుద్ధానికి కాలు దువ్వేదని జాబితాలోకి చైనా కూడా చేరిందని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో ఆయన మీడియాతో ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రాన్ నంబర్ లేకున్నా రిటైర్మెంట్ ప్రయోజనాలు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగులకు ఊరట

ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) పరిధిలో ఉన్న ఉద్యోగులు పర్మినెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్ (ప్రాన్)ను పొందకుండా పదవీవిరమణ పొందినా, చనిపోయినా, రాజీనామా చేసినా వారి రిటైర్మెంట్ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్డీఎల్) సంస్థ సకాలంలో ప్రాన్ నంబర్ జారీ చేయకపోవడం వల్ల వందల ఉద్యోగుల కుటుంబాలు పడుతున్న కష్టాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నది. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు సోమవారం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేశారు. ప్రాన్ ఖాతాలేని వారికి కొన్ని ప్రత్యామ్నాయాలు సూచించారు. వాస్తవానికి 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులందరికీ దేశవ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) వర్తింపజేస్తున్నారు. దీని ప్రకారం ఉద్యోగుల బేసిక్ వేతనం, డీఏ నుంచి 10 శాతం తీసుకుని, దానికి రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను కలుపుతాయి. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్డీఎల్) సంస్థ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిగా పెడుతుంది. దానిపై వచ్చే లాభాన్ని ఉద్యోగులు రిటైర్ అయిన తర్వాత చెల్లిస్తారు. ఒక్కోసారి నష్టం కూడా రావచ్చు. ఈ నిధికి సంబంధించి ఎన్ఎస్డీఎల్ ప్రాన్ నంబర్‌ను కేటాయిస్తున్నది. ఉద్యోగులు తమ ఖాతాలో జమైన నిధులను పదవీవిరమణ పొందినా లేదా రాజీనామా చేసినా ప్రాన్ నంబర్‌ను సమర్పించి తీసుకోవచ్చు. వివిధ కారణాల వల్ల చాలామంది ప్రాన్ నంబర్ పొందకుండానే పదవీ విరమణ పొందడం లేదా చనిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో కేంద్రం నుంచి ప్రాన్ నంబర్‌ను పొందడం చాలా కష్టంగా మారుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది.

ఏయే పత్రాలను సమర్పించాలి?

ప్రాన్ నంబర్ పొందని వారు ట్రెజరీశాఖ డిస్బర్స్‌మెంట్ ఆఫీసర్ (డీడీవో)కు కొన్ని పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. రిటైర్మెంట్ ఆర్డర్ లేదా మరణ ధ్రువీకరణ పత్రం, సర్వీస్ బుక్ ప్రకారం నామినీ వివరాలు, వారసత్వ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పూర్తి వివరాలు, టీఎస్ ఫైనాన్షియల్ కోడ్ ప్రకారం ఇండెమ్నిటీ బాండ్ సమర్పించాలి. ఉద్యోగుల వాటాకు మ్యాచింగ్ గ్రాంట్‌ను కలిపి, 8.5 శాతం వడ్డీతో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రాన్ నంబర్ లేకపోయినా పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ హర్షం వ్యక్తం చేశారు.

జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.

zindagi@ntdaily.news

www.ntzindagi.com

/nt.zindagi



వంటతో సాధించారు!

మమత, స్వప్న, కాంచనలది ఒకేరకమైన సమస్య. ఇంట్లో గొడవల కారణంగా బయటకు వచ్చేశారు. కానీ ఇప్పుడు సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా రాణిస్తున్నారు.

త్రిపురలోని అగర్తాలలో వీళ్లంతా పక్కపక్క ఇంటివారే. భర్త.. అత్తమామలు.. ఆడపడుచులతో గొడవల కారణంగా చాలాయేండ్ల క్రితం ఇల్లూవాకిలి వదిలేసి అరుణాచల్‌ప్రదేశ్ వెళ్లారు. ఓ రూమ్ కిరాయికి తీసుకున్నారు. ఇండ్లలో పాచీపని చేసుకుంటూ చాలాకాలం గడిపారు. ఇలా ఎన్నాళ్లు చేస్తామనే ఆలోచన వచ్చింది. రూ. పదివేలు కూడబెట్టి హోటల్ పెడుదామని నిర్ణయించుకున్నారు. వాళ్లుండే రూమ్ ప్రాంగణంలోనే హోటల్ స్టార్ట్‌చేశారు. ఇంటివంట రుచి.. చాలా తక్కువ ధరలు ఉండటంతో జనాలు రావడం మొదలుపెట్టారు. అలా ఆర్నెళ్లు తిరిగేలోపే వీళ్ల హోటల్ ఫేమస్ అయింది. కస్టమర్లే ఆ హోటల్‌కి 'మా హోటల్' అని పేరు పెట్టారు. చేతినిండా డబ్బు.. మరో పదిమందికి ఉపాధి కల్పిస్తూ హోటల్ అభివృద్ధి చేశారు. ఎవరైతే వీళ్లను హింసించి ఇండ్లలో నుంచి పంపేశారో.. వాళ్లే ఇప్పుడొచ్చి వీళ్ల చెంతన చేరారు.

బాలల రాయబారి..



మురికి కాల్వల పక్కన మగ్గుతున్న బాల్యాన్ని చూసి ఆ చిట్టి హృదయం తట్టుకోలేకపోయింది. తన వంతుగా వారి జీవితాల్లో వెలుగునింపేందుకు రంగంలోకి దిగింది. ఇంతకీ ఆ బాలిక ఏం చేసింది..?

మదనపల్లి నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండలం దివిటివారిపల్లి గ్రామానికి చెందిన రేవతి 8వ తరగతి చదువుతున్నది. పల్లెటూరి నుంచి మదనపల్లి వచ్చి అమ్మమ్మ, తాతయ్యల దగ్గర చదువుకుంటూ.. బాలల హక్కుల కోసం పోరాటం చేస్తున్నది. 'చైల్డ్ రైట్స్ అండ్ యు (క్రై)', పీపుల్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (పీఓఆర్‌డీ) వంటి సంస్థలతో కలిసి పనిచేస్తున్నది. ఇంటింటికీ తిరుగుతూ బాలల హక్కుల గురించి అవగాన కల్పిస్తున్నది. పై చదువుల కోసం పట్నమొచ్చిన రేవతి, ఆమె చెల్లి.. మురికివాడల్లో పిల్లల దుర్భర జీవితాలను చూసి చలించారు. పిల్లలను రక్షించడానికి వారి హక్కులను కాపాడడానికి స్వచ్ఛంద సంస్థలతో పని చేస్తూ.. వారితో కలిసిపోరాడుతున్నది. బాల్యవివాహాలు, బాల కార్మికులు, నిర్బంధ విద్యపై పిల్లల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా స్కిట్స్ రూపొందించి.. వాటిలో నటిస్తున్నది.



నైవేద్యం సమర్పయామి!

సృష్టికి మూలం భగవంతుడు..
ఆ దైవం గర్భగుడిలో ఉన్నా.. ఇంట్లో ఉన్నా..
పూజలో భాగంగా నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ..
పైగా ఇది శ్రావణ మాసం.. మగువలకు ప్రతిరోజూ పండుగే..
వరలక్ష్మీ వ్రతం కూడా దగ్గర్లోనే ఉంది.. మరి ఆ అమ్మలగన్న అమ్మకు..
అష్టోత్తర శతనామవళితో పాటు..
ఈ నైవేద్యాలు సమర్పించుకోండి..
అమ్మ కృపకు పాత్రులుకండి..



కొబ్బరి పొంగలి

కావాల్సినవి :

బియ్యం : అర కప్పు
కొబ్బరి చిప్ప : సగం
పెసరపప్పు : పావు కప్పు
పాలు : 3/4 కప్పు
నెయ్యి : 3 టేబుల్‌స్పూన్స్
యాలకుల పొడి : అర టీస్పూన్
జీడిపప్పు, కిస్‌మిస్ : తగినన్ని

తయారీ : కొబ్బరిని తురిమి పెట్టుకోవాలి. నెయ్యిలో జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. బియ్యం, పప్పులను కడిగి ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి కుక్కర్‌లో మూడు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ఆ తర్వాత మూత తీసి సన్నని మంట మీద ఉంచి కుక్కర్‌లో బెల్లం, కొబ్బరితురుము, పాలు వేసి ఉడకనివ్వాలి. ముందుగా వేయించి పెట్టుకున్న జీడిపప్పును ఇందులో వేసి కలిపి దించేయాలి. కొబ్బరి పొంగలి రెడీ!



మిరియాల పులిహోర

కావాల్సినవి :

బియ్యం : ఒక కప్పు, **చింతపండు :** నిమ్మకాయ సైజంతా, **పచ్చిమిర్చి :** 3, **ఎండుమిర్చి :** 4, **మిరియాలు :** 1 1/2 టీస్పూన్స్, **ఆవాలు :** ఒక టీస్పూన్, **శనగపప్పు :** ఒక టేబుల్‌స్పూన్, **మినపపప్పు :** ఒక టేబుల్‌స్పూన్, **పల్లీలు :** 3 టేబుల్‌స్పూన్స్, **బెల్లం :** చిన్న ముక్క, **పసుపు :** అర టీస్పూన్, **కరివేపాకు :** 2, రెమ్మలు, **నూనె :** 3 టేబుల్‌స్పూన్స్, **ఇంగువ :** చిటికెడు, **ఉప్పు :** తగినంత

తయారీ :

బియ్యాన్ని కడిగి రెండు కప్పుల నీళ్లు పోసి 3, 4 విజిల్స్ వచ్చేవరకు ఉంచాలి. ఈలోపు చింతపండులో కొన్ని నీళ్లు పోసి నానబెట్టుకోవాలి. చింతపండు రసం తీసి ఉంచుకోవాలి. ఆ తర్వాత కడాయిలో మిరియాలను వేయించి పొడి చేసుకోవాలి. అన్నం అయ్యాక ఒక ప్లేట్‌లో వేసి చల్లారనివ్వాలి. కడాయిలో నూనె పోసి ఆవాలు, మినపపప్పు, శనగపప్పు, పల్లీలు వేసి దోరగా వేయించాలి. దీంట్లోనే పచ్చిమిర్చి, ఎండుమిర్చి, ఇంగువ, కరివేపాకు వేసి నిమిషం తర్వాత చింతపండు పులుసు పోయాలి. ఇప్పుడు బెల్లం, పసుపు, మిరియాల పొడి వేసి బాగా కలుపాలి. చిక్కగా అయ్యేంత వరకు అలాగే ఉంచాలి. నూనె పైకి తేలాక దించేయాలి. ఈ పులుసుని అన్నంలో కలిపితే.. మిరియాల పులిహోర తయారైనట్లే!

సాబుదానా పాయసం



కావాల్సినవి :

సాబుదానా : అర కప్పు, **పాలు :** 2 కప్పులు, **చక్కెర :** 2 1/2 కప్పులు, **యాలకుల పొడి :** అర టీస్పూన్, **నెయ్యి:** 3 టీస్పూన్స్, **జీడిపప్పు, కిస్‌మిస్ :** తగినన్ని

తయారీ :

కడాయిలో ఒక టీస్పూన్ నెయ్యి వేసి సాబుదానా వేయించి పక్కన పెట్టాలి. అదే కడాయిలో మిగతా నెయ్యి వేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇదే కడాయిలో రెండున్నర కప్పుల నీళ్లు పోసి వేడి చేయాలి. నీళ్లు కాస్త మరిగాక వేయించిన సాబుదానా వేసి మూతపెట్టి కాసేపు ఉడికించాలి. ఆ తర్వాత చక్కెర, యాలకుల పొడి, పాలు పోసి చిక్కబడేంతవరకు ఉంచాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి దించేయాలి.

పూర్ణాలు




కావాల్సినవి :

బియ్యం : ఒక కప్పు
మినపపప్పు : అర కప్పు
శనగపప్పు : 1 1/2 కప్పులు
బెల్లం : 2 కప్పులు
కొబ్బరితురుము : అర కప్పు
యాలకుల పొడి : అర టీస్పూన్
ఉప్పు : చిటికెడు
నూనె : తగినంత

తయారీ : మినపపప్పు, బియ్యం కలిపి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే నీళ్లు ఒంపేసి దోశల పిండి మాదిరి రుబ్బుకోవాలి. దీంట్లో కొద్దిగా ఉప్పు వేసి పక్కన పెట్టాలి. ఆ తర్వాత శనగపప్పుని కుక్కర్‌లో వేసి ఉడికించాలి. నీళ్లు ఒంపేసి పూర్తిగా చల్లారాక గ్రైండర్‌లో వేసి మిక్సీ పట్టాలి. ఇప్పుడు కడాయిలో నీళ్లు పోసి బెల్లం వేసి పూర్తిగా కరిగేవరకు ఉడికించాలి. దీంట్లో శనగపిండి, యాలకుల పొడి, కొబ్బరితురుము వేసి బాగా కలుపాలి. చిక్కబడ్డాక దించేయాలి. చల్లారాక వీటిని చిన్న లడ్డుల్లా చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె పోసుకొని వేడి చేయాలి. లడ్డులను ఒక్కొక్కటిగా తీసుకొని మినపప్పు మిశ్రమంలో ముంచి నూనెలో వేసి వేయించాలి.

అలసందల గుగ్గిళ్లు



కావాల్సినవి : అలసందలు : అర కప్పు, **ఆవాలు :** అర టీస్పూన్, **జీలకర్ర:** అరటీస్పూన్, **మినపప్పు :** అర టీస్పూన్, **ఎండుమిర్చి :** 3, **ఇంగువ :** చిటికెడు, **నూనె :** ఒక టీస్పూన్, **ఉప్పు :** తగినంత

తయారీ : అలసందలను కడిగి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం ఆ నీళ్లను ఒంపేసి, మళ్లీ ఫ్రెష్‌గా కొన్ని నీళ్లు పోసి కుక్కర్‌లో మూడు నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ఆ తర్వాత నీళ్లను ఒంపేసి ఒక గిన్నెలో వేసుకోవాలి. ఇప్పుడు చిన్న కడాయి పెట్టి నూనె పోసి ఆవాలు, జీలకర్ర, మినపప్పు, ఎండుమిర్చి, ఇంగువ, ఉప్పు వేసి వేగనివ్వాలి. దీంట్లో ఉడికించిన అలసందలను వేసి సన్నని మంట మీద ఐదు నిమిషాలు ఉంచి దించేయాలి.

బిట్స్ కార్నర్

మందారంతో మరిన్ని..



మందారం పువ్వుతో తయారయ్యే నూనె జుట్టుకు ఎంతో మంచిదని అందరికీ తెలుసు. దీన్ని మరిన్ని కాంబినేషన్స్‌తో కలిపి తీసుకుంటే వెంట్రుకలకు పోషకాలు ఎక్కువగా అంది బలంగా తయారవుతాయంటున్నారు నిపుణులు.

- మందారం నూనెను కొబ్బరి నూనెతో కలిపి జుట్టుకు అప్లై చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- అరకిలో కొబ్బరి నూనెను సన్నని మంటమీద ఐదు నిమిషాలు వేడిచేసి అందులో పది, పదిహేను మందారపూలు వేసి, ఆ మిశ్రమం ముదురు పచ్చ రంగులోకి మారే వరకు కాగనివ్వాలి. రాత్రంతా చల్లారనిచ్చి, ఉదయాన్నే గ్లాస్ జార్‌లోకి వడబోసుకుని పెట్టుకోవాలి. తరుచూ జుట్టుకు అప్లై చేసి మసాజ్ చేసుకోవచ్చు.
- మందారం, కొబ్బరినూనె, ఆముదం నూనెల మిశ్రమం జుట్టు ఎదుగుదలకు అద్భుత ఔషధంగా పనిచేస్తుంది.
- పాన్‌లో ఐదు నిమిషాలు కొబ్బరి నూనెను వేడిచేసి, అందులోఎండిన మందార పువ్వులు వేయాలి. నూనె రంగు మారే సమయంలో ఒక టేబుల్ స్పూన్ మెంతులు వేసి మరో ఐదు నిమిషాలు వేడిచేయాలి. ఆ మిశ్రమాన్ని ఒక రాత్రంతా చల్లారబెట్టి, మరుసటి రోజు దాంట్లో రెండు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె కలుపాలి. ఈ మిశ్రమాన్ని రెగ్యులర్‌గా వాడితే జుట్టుకు మంచి పోషకాలు అందుతాయి.
- కలబంద, మందారం, వేపనూనెల మిశ్రమం వెంట్రుకలను బలంగా చేసేందుకు సహాయపడుతుంది.
- కలబంద జెల్, ఎండిన మందార పూలను మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని సన్నటి మంట మీద వేడి చేసి కొబ్బరినూనె, ఆముదం నూనె, కర్పూరం పొడి, మెంతులు వేసి రెండు గంటల పాటు మీడియం మంట మీద ఉడికించాలి. తర్వాత వేపాకులను, మందారపువ్వులను చిన్నముక్కలుగా చేసి కాగుతున్న నూనెలో వేయాలి. మరో రెండు గంటల పాటు ఉడికించి రాత్రంతా చల్లారనివ్వాలి. మరుసటి రోజు జార్‌లో వడబోసుకుని , రెగ్యులర్‌గా రాసుకుంటే జుట్టు బలంగా తయారవుతుంది.

యువతను ప్రోత్సహిస్తూ..

మన దేశ జనాభాలో ఎక్కువ భాగం యువతీయువకులే. వారిలో ఎంతో టాలెంట్ దాగున్నప్పటికీ సరైన ప్రోత్సాహం, అవకాశం లభించక వెనుకబడుతున్నారు. అలాంటి వారిని వెనకుండి నడిపిస్తున్నారు ఢిల్లీకి చెందిన వలంటీర్లు.



నలుగురు మిత్రులు అభినవ్, మృణాల్, ప్రియాంక, అదితి. అందరిదీ ప్రొఫెషనల్ బ్యాగ్రౌండే. సబ్జెక్ట్ నాలెడ్జ్ ఉన్నవాళ్లే. అందుకు తగ్గట్టే మంచి ఉద్యోగాలూ సంపాదించారు. కానీ తాము బాగుంటే సరిపోదు, అందరూ బాగుండాలనే తత్వం వాళ్లది. అందుకే ఎంతో టాలెంట్ కలిగి ఉండి ప్రోత్సాహం లేక వెనుకబడుతున్న యువతరానికి సహాయం చేయాలనుకున్నారు. అభ్యదయ పేరుతో ఒక ప్రాజెక్ మొదలుపెట్టారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగే ఎంపవర్ ప్రగతి కంపెనీతో కలిసి పనిచేస్తూ.. యువతలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. వారాంతాల్లో ప్రత్యేక్ష శిక్షణా తరగతుల్ని ఏర్పాటు చేసి సెల్ఫ్ కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణనిస్తున్నారు. ఈ నలుగురు స్నేహితులు చేస్తున్న మంచి పనికి మరికొందరు తోడయ్యారు. ప్రస్తుతం ఇరువై మంది వలంటీర్లు కలిసి వందల మంది నిరుద్యోగులకు భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్నారు. మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ వారిలో భయాన్ని పోగొడుతున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేలా తర్ఫీదునిస్తున్నారు. కఠినతరమైన పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తున్నారు. టీమ్‌వర్క్‌గా పనిచేస్తున్న అభ్యదయ వలంటీర్లు.. రానున్న రోజుల్లో మిగతా నగరాలకూ తమ సేవల్ని విస్తరించే ఏర్పాట్లు చేస్తున్నారు.

బ్యూటీ టిప్స్



- ఉల్లిలో పుష్కలంగా లభించే సల్ఫర్ కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరిచి జుట్టు పెరుగడంలో ఉపయోగపడుతుంది.
- ఎరుపురంగు ఉల్లిపాయల్ని లేదా సాంబారు ఉల్లిపాయల్ని చిన్న ముక్కలుగా తరిగి రసం తీయాలి. ఆ రసాన్ని మాడు మీద రాసుకుని పావుగంట తర్వాత కడిగేసుకోవాలి.
- ఉసిరికాయలో విటమిన్ సి అధికం. జుట్టు రంగు మారకుండా ఉండేందుకు, ఒత్తుగా పెరిగేందుకు ఇది సహాయపడుతుంది.
- రెండు చెంచాల ఉసిరి రసాన్ని నిమ్మరసంతో కలిపి తలకు పట్టించాలి. ఇరువై నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. తరుచూ ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- నిమ్మరసంలో విటమిన్ సి, బి కాంప్లెక్స్, ఫోలిక్ యాసిడ్, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. జుట్టు రాలడాన్ని అరికట్టడంతో పాటు తలలో వచ్చే ఇన్ఫెక్షన్స్‌ను తగ్గిస్తాయి.

పాలెప్పుడు మాన్పించవచ్చు?


అడుగండి చెబుతా



నేను నాలుగు నెలల బాలింతను. పాపకు సరిపడేంతగా పాలు నా దగ్గర బాగానే వస్తున్నాయి. నేను ఉద్యోగిని కాబట్టి అన్నప్రాసన తరువాత పాలు మాన్పించాలనుకుంటున్నాను. మా అత్తేమో కనీసం ఒకటిన్నర సంవత్సరం వరకు తల్లిపాలు ఇవ్వాలంటున్నది. మేమైతే మూడేళ్ల వరకూ ఇచ్చాం అంటోంది. తల్లిపాలు బలం కాబట్టి ఎంత ఎక్కువ కాలం ఇస్తే అంత మంచిదంటున్నారు. నాకేమీ పాలుపోవడం లేదు. అసలు పాలు ఎప్పటివరకు ఇవ్వాలి? పాపకు ఇవ్వాల్సిన ఆహారం ఏంటి? వివరించగలరు.

ఎం. నీరజ, హైదరాబాద్.

చాలామంది అమ్మాయిలు అనేక కారణాల వల్ల పాలు ఇవ్వడం లేదు. కానీ ఆరు నుంచి 8 నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. తల్లిపాల వల్ల ఇమ్యూనిటీ బాగా డెవలప్ అవుతుంది. అన్ని రకాలుగా బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుంది. చాలా మంది తల్లులు బిడ్డకు పాలు సరిపోవట్లేదేమో అని కంగారుపడుతుంటారు. అయితే బిడ్డ రోజులో 8 నుంచి 10 సార్లు మూత్రం పోస్తున్నా, ఒకట్రెండు సార్లు విరేచనం అవుతున్నా, ఒక రొమ్ముతో పాలు ఇస్తున్నప్పుడు మరో దానిలో పాల చుక్కలు పడుతున్నా కంగారుపడాల్సిన పనిలేదు. అయిదారు నెలల వయసు వచ్చిన తరువాత పాలతో పాటు సెరిలాక్ లాంటి ఘనాహారం అలవాటు చేయాలి. మెల్లమెల్లగా దాని పరిమాణం పెంచుతూ పోవాలి. అరటిపండు, యాపిల్ లాంటివి కూడా పరిచయం చేయవచ్చు. అన్నం, కందిపప్పు వేసి మెత్తగా ఉడికించి ఇవ్వొచ్చు. 9వ నెల తరువాత కోడిగుడ్డు, రాగిజావ లాంటివి ఇవ్వాలి. పచ్చళ్లు పెట్టకూడదు. సంవత్సరం వెళ్లేదాకా చక్కెర, ఉప్పు ఇవ్వకూడదు.



డాక్టర్ దుర్గాప్రసాద్
శిశువైద్య నిపుణులు
అపోలో హాస్పిటల్
హైదరాబాద్

మాకు రాయండి

మీకు ఆరోగ్యపరమైన సమస్యలు, సందేహాలున్నాయా? అయితే మాకు రాయండి. నిపుణులతో సలహాలు ఇప్పిస్తాం. మా అడ్రస్ : నమస్తే తెలంగాణ – అడుగండి చెబుతా(హెల్త్‌డెస్క్) #8-2-3\1\7\8\9, క్రిష్ణాపురం, రోడ్ నెం.10, బంజారాహిల్స్, హైదరాబాద్–500034. health@ntdaily.news

వాట్సప్!

ట్వీట్

కేటీఆర్
@KTRTRS



కేటీఆర్‌ను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

452,750



వినాయక చతుర్థికి జీహెచ్ఎమ్సీ, హెచ్ఎమ్డీఏ సంయుక్తంగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఒక లక్ష మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయనున్నాయి. పర్యావరణం కాపాడటం కోసం మనవంతుగా ప్రయత్నిద్దాం. మట్టి విగ్రహాలనే ప్రతిష్టిద్దాం.

సమ్‌థింగ్ స్పెషల్



గేమ్ ఆఫ్ ఫోన్స్!

కామన్‌మ్యాన్ వాయిస్

జిందగీ రామసక్కనిది
ఆడు పాడు
ఎగురు దునుకు
ఎట్లమంచిగనిపిస్తే అట్ల బతుకు
ఒగలు శెప్పింది ఇనద్దు
తప్పు శెయ్యద్దు తలకాయే వంచద్దు
ఎవలకు శెడు శెయ్యద్దు
పక్కింటోళ్ల ఇంట్ల
పదిశేర్ల బియ్యం ఉండాల్నని కోరుకో
మనకు తినెదానికి బువ్వలేనప్పుడు
రొండు శేర్ల బియ్యం బదలిస్తరు
ఇయ్యాల ఇంట్ల రేపు మంట్లే
కట్టుకపొయ్యేది ఏముంటది
పక్క పొంటోళ్లను పావురంగ
సూసుకో
నీకు పాణమిస్తరు

కందికొండ

షేరింగ్

రవి – రాజు ఇద్దరు మిత్రులుండేవారు. ఒకే గది షేర్ చేస్కొని ఉండేవారు. కొంత కాలానికి రాజుకు జాబ్ వచ్చి రూం వెకేట్ చేసాడు. ఏ జాబ్ వచ్చింది అని రవి అడిగినా చెప్పలేదు. రవి రాజుని వాళ్ల కంపెనీలో జాబ్ ఉంటే చూడమని చెప్పాడు. రాజు చెప్తానని చెప్పి వెళ్లిపోయాడు. రవికి రాజు వెళ్లిపోగానే మెరమెర స్టార్ట్ అయింది. తనకూ జాబ్ కావాలనే కుతూహలం ఎక్కువయింది. ప్రతిరోజూ పక్కనే ఉన్న జూకు వెళ్లి బాధపడి వచ్చేవాడు. అందులో ఉన్న చింపాంజీ అంటే రవికి ఇంట్రెస్ట్ ఏర్పడింది. ఒకరోజు రాత్రి హఠాత్తుగా చింపాంజీ చచ్చిపోయింది. ఈ విషయం బయటకు పొక్కనీయకుండా మ్యానేజ్ చేద్దామని జూ అధికారులు రవికి జాబ్ ఆఫర్ ఇచ్చారు. నెలకు 40 వేల జీతం అనేసరికి ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే ఒకే అనేశాడు. రాజుకన్నా తనకు పదివేల రూపాయలు ఎక్కువొస్తున్నానుకుని జాబ్‌లో జాయినయిపోయాడు. ఇంతకీ ఆ జాబ్ ఏంటనుకుంటున్నారు? చనిపోయిన చింపాంజీ ప్లేసులో తను ఆ గెటప్ వేస్కొని బోనులో గమ్మునుండాలన్నమాట! రవికి హ్యాప్పీగానే ఉంది. వెర్రి జనాలు తనను చూసి నిజమైన చింపాంజే అనుకుంటున్నారనుకుని లోలోపల చాలా నవ్వుకునేవాడు. ఒకరోజు తనున్న చింపాంజీ బోను నుంచి కాస్త దూరంలో కొందరు క్రికెట్ ఆడుతున్నారు. రవికి క్రికెట్ అంటే చాలా ఇష్టం. వాళ్లు తప్పుగా ఆడుతున్నారని ఇతను టెన్షన్‌గా ఫీలవుతున్నాడు. వాళ్ల రాంగ్ ప్లేను సరిదిద్దుదామని బోనులోంచి దూకబోతూ పక్కనున్న పులి బోనులోకి పడిపోయాడు. అంతే.. పులి ముందు చింపాంజీ.. విసిరితే అంతే పులి చింపాంజీని పీసులు పీసులు చేస్తుంది. రవి గుండె ధనధడలాడుతుంది. తప్పించుకుందామన్నా అవకాశం లేదక్కడ. పులి గాండ్రిస్తూ చింపాంజీని పరపరా నమిలి తినేద్దామన్నంత కసిగా ముందుకు వస్తుంది. చింపాంజీ లోపలున్న రవికి చల్లని చెమట్లు ధారపట్టాయి. ఇంతలో పులి ఆగిపోయింది. 'రవీ డోంట్ ఫియర్.. నీకేం భయం లేదు. నేను పులిని కాదు.. పులి వేషంలో ఉన్న నీ ఫ్రెండ్ రాజును. నాకు జాబొచ్చింది ఇక్కడే. చెప్తే నామోషీగా ఉంటుందని చెప్పలేదు అంతే. నువ్వు కూడా జూ జాబులోకే వస్తావని ఎక్స్‌పెక్ట్ చెయ్యలేదు' అనగానే షాకయ్యాడు రవి! గుండెల మీద చెయ్యేస్కొని చల్లబడ్డాడు.

(ఈ కథ ద్వారా రెండు మంచి ఉపోద్ఘాతాలు దొరుకుతాయి. బతుకడానికి ఊరికే ఆలోచించకుండా ఏదో ఒకటి చెయ్యాలి. చేసేది మంచిదైనప్పుడు భయపడాల్సిన అవసరం లేదు)

ఓ వాట్సప్ మెసేజ్

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
మంగళవారం 1 ఆగస్టు 2017
WWW.NTNEWS.COM

గ్రీన్ టీ తాగుతున్నారా?



- గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొవ్వు కరిగించడంలో తోడ్పడుతాయి.
- వయసును తగ్గించడంలో గ్రీన్ టీ చాలా కీలకంగా పనిచేస్తుంది.
- రుచికి చేదుగా ఉన్నా గ్రీన్ టీలో శరీరానికి అవసరమయ్యే కంటెంట్స్ చాలా ఉంటాయి.
- గ్రీన్ టీలో కూడా కెఫైన్ ఉంటుంది. కాబట్టి పరిగడుపున తాగొద్దు.
- టిఫిన్ తర్వాత గానీ, భోజనం చేసిన తర్వాత గానీ తాగడం బెటర్.
- సాయంత్రం సమయంలో గ్రీన్ టీ తాగితే ఆ ప్రభావం నిద్ర మీద ఉంటుంది. దీనికి తోడు ఒత్తిడి కూడా పెరుగుతుంది.
- గ్రీన్ టీ బ్యాగులు ఒకేసారి వాడాలి. రీయూజ్ చేయొద్దు.
- గ్రీన్ టీలో ఎక్కువ హాట్‌వాటర్ కలిపి తాగితే చాలా మంచిది.

కడుపు నొప్పి తగ్గాలంటే..

మనిషికి సాధారణంగా రక రకాల అనారోగ్యాలు రావడం సహజం.. ముఖ్యంగా కడుపు నొప్పి అనేది చిన్న పిల్లల దగ్గర నుంచి ముసలి వాళ్ల వరకు వస్తుంది.. అయితే దీనికి రక రకాల కారణాలు ఉంటాయి.. అధికంగా తినడం వల్లోనో.. పాయిజన్ ఫుడ్ తినడం వల్లనో, తిన్న తిండి సరైన సమయానికి జీర్ణం కాకపోవడం వల్లనో వస్తుంది. కడుపునొప్పి అంటే పొట్ట భాగంలో ఏదో ఒక చోట నొప్పి రావడంగా చెబుతారు. కడుపు నొప్పిని నయం చేసే కొన్ని చిట్కాలివి.



- వాము నేతిలో వేయించి ఉప్పు కలుపుకొని మొదటి రెండు ముద్దలు అన్నం తింటే నొప్పి తగ్గిపోతుంది.
- శొంఠి, ఉప్పు, మిరియాలు, వాము సమ భాగములుగా చేర్చి 5 గ్రాములు పరిగడుపున నమిలి తిని కొంచెం నీళ్ళు తాగితే కడుపు నొప్పి తగ్గుతుంది.
- శొంఠి చూర్ణం 5 గ్రాములు, తగుమాత్రం చక్కెర కలిపి వేడి నీళ్ళతో తీసుకుంటే అజీర్ణం వల్ల వచ్చే కడుపునొప్పి, కడుపు ఉబ్బరం తగ్గిపోతుంది.
- పాలు, పండ్ల వల్ల వచ్చే అజీర్తికి, మజ్జిగ తాగితే పోతుంది.
- పచ్చి పుదీనా ఆకులు ఏడు, ఏలక్కాయ ఒకటి ఈ రెండు పదార్థాలు ఒక తమలపాకులో పెట్టి కిళ్ళీలాగా చుట్టి నోట్లో పెట్టుకుని నమిలి మింగిన తరువాత కొద్ది కొద్దిగా మంచినీళ్ళు తాగితే, ఆ మరుక్షణమే కడుపు నొప్పి కనుమరుగైపోతుంది.

శిరోజాల సంరక్షణకు..

ఒత్తుగా ఉండే జుట్టు ఊడిపోతుందంటే ఆందోళన మొదలవుతుంది. ఎలాగైనా జుట్టు ఊడకుండా ఉండాలని తాపత్రయపడుతారు చాలామంది. ఏవేవో మందులు వాడడం కాదు, ఈ ఆసనాలు వేసి చూడండి..



పాద హస్తసనం

నిటారుగా నిలబడి చేతులను పైకి లేపి శ్వాస తీసుకోవాలి. ఇప్పుడు శ్వాస వదులుతూ ముందుకు వంగాలి. చేతి వేళ్లను కాలి మడిమల దగ్గర కలుపాలి. ఈ స్థితిలో నుదుటిని మోకాలికి ఆన్చే ప్రయత్నం చేయాలి. ఈ సమయంలో మోకాలు వంచరాదు. 30 సెకన్ల పాటు అలాగే ఉండి యథాస్థితికి రావాలి. ఇలా మూడుసార్లు చేయాల్సి ఉంటుంది.

ఉపయోగాలు :

- తలలో రక్తప్రసరణ మెరుగై జుట్టు రాలడం తగ్గి జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.
- ఒత్తిడి తగ్గుతుంది.
- నరాల సమస్యలు తగ్గుతాయి.
- ముఖ కాంతి పెరుగుతుంది.
- మొటిమలు తగ్గుతాయి.
- అంతర్గత అవయవాలు బలాన్ని పుంజుకుంటాయి.

జాగ్రత్త : మెడనొప్పి, నడుమునొప్పి అధిక రక్తపోటు ఉన్నవారు ఈ ఆసనం చేయరాదు.

యోగా

కపాలాభాతి ప్రాణాయామం

సుఖాసనంలో కానీ, పద్మాసనంలో కానీ కూర్చోవాలి. ముక్కుతో గాలిని నాభి వరకు పీల్చాలి. తర్వాత ఆ గాలిని బలంగా నిమిషం నుంచి, రెండు నిమిషాల వరకు బయటకు వదులాలి. ఈ క్రియలో గాలిని కేవలం బయటకు మాత్రమే వదులాలి. శ్వాస సహజంగా లోనికి వస్తుంది.

ఉపయోగాలు :

- తలలో రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు రాలడం తగ్గుతుంది.
- తెల్లజుట్టు రాదు, చుండ్రు సమస్య తగ్గుతుంది.
- రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
- పొట్ట తగ్గుతుంది.

జాగ్రత్త :
అధిక రక్తపోటు, హెర్నియా, గుండె సమస్యలు ఉన్నవారు ఈ ప్రాణాయామం చేయరాదు.




జె. దుర్గేష్ కుమార్
యోగా ట్రైనర్,
సంతూస్ స్టూడియో
ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్
9704229212



మైగ్రేన్‌కు మేలైన చికిత్స

సలహా



తలనొప్పులు చాలా రకాలు. 20 శాతం మంది ఏదో ఒక తలనొప్పితో బాధపడుతుంటారు. మెదడులో కణతులు, కురుపులు, మెదడు వాపు వల్ల తలనొప్పి రావచ్చు. 80 శాతం మందిలో ఇవేవీ లేకుండా కూడా తలనొప్పి రావచ్చు. వీటిలో పార్శ్వపు నొప్పి అనేది చాలామందిలో వస్తుంది. తరచూ వచ్చే ఒక రకమైన తలనొప్పిని మైగ్రేన్ అంటారు. పార్శ్వపు తలనొప్పి ఇతర తలనొప్పులకు భిన్నంగా ఉంటుంది. మైగ్రేన్ లక్షణాలు ఒక్కో వ్యక్తికి ఒక్కో రకంగా ఉంటాయి. ఇది నాడీ వ్యవస్థకు సంబంధించిన ఆరోగ్య సమస్య.

లక్షణాలు

మైగ్రేన్ లక్షణాలు సాధారణంగా ఉదయం నిద్ర మేల్కొనగానే కనిపిస్తుంటాయి. తేలికపాటి తలనొప్పితో ప్రారంభమై తీవ్రమైన తలనొప్పిగా మారుతుంది. కొందరిలో కడుపులో వికారంగా కూడా ఉంటుంది. మరికొందరిలో తలనొప్పితో పాటు వాంతులు కూడా అవుతాయి. అధిక వెలుతురును, శబ్దాలను భరించలేరు. కళ్ల ముందు మిణుగురుల వంటి మెరుపులు కనిపిస్తాయి. ఈ లక్షణాలు మొదలైన తర్వాత కొన్ని నిమిషాలకు ముఖంలో ఒక భాగం కానీ, ఒక చెయ్యి కానీ, ఒక కాలు కానీ తిమ్మిరి పట్టవచ్చు. సూదులతో గుచ్చిన భావన కలుగుతుంది. కళ్లు తిరుగడం, బలహీనత, మాట్లాడటానికి కాస్త ఇబ్బంది పడడం జరుగవచ్చు. ఈ లక్షణాలు తీవ్రమైన తర్వాత లేదా తగ్గుముఖం పట్టిన తర్వాత తలనొప్పి ప్రారంభం కావచ్చు. ఇది సుత్తితో బాదినట్టు ఉంటుంది.

ఆకలి మందగిస్తుంది.

స్త్రీలలో నెలసరి సమయంలో మైగ్రేన్ వచ్చేందుకు ఆస్కారం ఎక్కువ.

ఈ లక్షణాలు సాధారణంగా 6 నుంచి 8 గంటల వరకు ఉండవచ్చు.

కారణాలు

మానసిక ఒత్తిడి, అధిక శ్రమ, ప్రకాశవంతమైన వెలుతురు కళ్ల మీద పడడం, నెలసరుల్లో తేడాలు, కొందరిలో గర్భనిరోధక మాత్రలు కూడా మైగ్రేన్‌కు కారణం కావచ్చు.

ప్రేరేపకాలుగా పనిచేసే ఆహారపదార్థాలు

ఏదైనా ప్రాసెస్ చేసిన ఆహారం, పులిసిన ఆహారం, కాల్చిన పదార్థాలు, చాక్లెట్లు, పాల ఉత్పత్తులు, జున్ను వెన్న, చికెన్, మాసాలాలు, పల్లీలు, ఉల్లిపాయలు.

హోమియో వైద్యం

పార్శ్వపు నొప్పి తరుచుగా వచ్చి జీవితాన్ని దుర్భరం చేస్తుంది. దీనికి మూలకారణానికి చికిత్స అందించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు. అటువంటి చికిత్స హోమియోపతి మందులతో సాధ్యపడుతుంది. అంతేకాదు ఈ మందులతో ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. కాబట్టి, నిరభ్యంతరంగా వ్యాధి సమూలంగా తగ్గిపోయే వరకు ఎలాంటి అనుమానం లేకుండా వాడవచ్చు. ఈ సమస్యను శాశ్వతంగా తగ్గించుకోవచ్చు.

డాక్టర్ ఏ. ఎం. రెడ్డి
సీనియర్ వైద్యులు
పాజిటివ్ హోమియోపతి
హైదరాబాద్, నిజామాబాద్
హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం
903 056 1144
903 056 1177
www.drpositive.in



కీలు మార్పిడిలో రోబోటిక్స్



సలహా

కీలు మార్పిడిలో వివిధ రకాల ఇంప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయి. శస్త్రచికిత్సా విధానాలు కొత్త శాస్త్రపరిజ్ఞానాన్ని అనుసరించి చేసేవి ఎన్నో అందుబాటులోకి వచ్చాయి. ఎక్కువ కాలం మన్నే ఇంప్లాంట్లకు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్నది. ఇప్పుడు కీలు మార్పిడి సర్జరీల్లో ఒక కొత్త శకంగా చెప్పుకునే రోబోటిక్స్ సహాయంతో చేసే విధానం కూడా అందుబాటులోకి వచ్చింది.

చిన్న కోత వల్ల మృదు కణజాలాన్ని కచ్చితమైన విధంగా సమతుల్యపరచడం వల్ల పేషెంటుకు నొప్పి తక్కువగా ఉండడం, త్వరగా కోలుకోవడం వంటి సంప్రదాయ విధానంలో చేసే సర్జరీల్లో కొంచెం కష్టం.

రోబొటిక్స్‌లో ప్రయోజనాలు

- గాయం చిన్నగా ఉండడం వల్ల తక్కువ నొప్పి.
- సహజమైన కీలు మాదిరిగానే పనిచేస్తుంది.
- తక్కువ రక్తస్రావం.
- ఇంప్లాంట్ మన్నికలో పెరుగుదల
- హాస్పిటల్‌లో ఎక్కువ రోజులు ఉండే అవసరం లేకపోవడం వల్ల త్వరగా కోలుకునే అవకాశం.

ఎముకలో పాడయిపోయిన భాగాన్ని కచ్చితంగా గుర్తించి, అవసరమైన వరకే, కేవలం పాడయిన భాగాన్ని మాత్రమే తీయడంలో ఈ రోబోటిక్స్ సహాయపడుతుంది. ఇంప్లాంట్ పరిమాణం కచ్చితంగా బేరీజు వేసి కచ్చితమైన స్థానంలో అమర్చడం వల్ల ఈ రొబొటిక్స్ శస్త్రచికిత్సల వల్ల మెరుగైన ఫలితం సాధించవచ్చు. ఈ పద్ధతిలో అత్యంత ఆధునికమైన, అత్యంత విలువైన కీలు మార్పిడి సాధ్యపడుతుంది. సహజంగా మోకాలి కీలు పునర్నిర్మాణం జరిగిన విధంగా ఇంప్లాంట్ ఎక్కువ కాలం మన్నడం వల్ల జీవనశైలి మెరుగ్గా ఉంటుంది.

వైద్య విధానాల్లో ఉపయోగించే టెక్నాలజీ దినదిన ప్రవర్ధమానం చెందుతున్నాయి. రోబొటిక్స్ కూడా చాలా పురోగతి సాధించాం. క్యాన్సర్‌కు సంబంధించిన సర్జరీలు, న్యూరో సర్జరీలు, గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాలలో కూడా రోబోటిక్స్ మంచి ఫలితాలను సాధిస్తున్నారు.

వయసు పైబడిన వారిలో కీలు మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా, జీవితాన్ని మార్చే విధంగా ఉండడానికి రోబోటిక్ ఇంజనీర్లు, సర్జన్లు కలిసి పనిచేయడం 2010 నుంచి ప్రారంభించారు. 2012లో తొలిసారి ఎఫ్‌డీఏ అనుమతి లభించింది.

ఎముకలోని మృదులాస్థిని కత్తిరించడంలో రోబోటిక్స్ అత్యంత కీలక పాత్రను పోషిస్తుంది. కేవలం పాడయిపోయిన మృదులాస్థిని మాత్రమే తొలగించి ఆరోగ్యంగా ఉన్న మృదులాస్థికి కనీసం ఒక మిల్లీమీటర్ కూడా నష్టం లేకుండా ఎంత వరకు తీసేయ్యాలో అంత వరకు మాత్రమే కట్ చేయడానికి వీలవుతుంది. దీన్ని డాక్టర్ తన చేత్తో పట్టుకొని ఉపయోగించేందుకు వీలుగా ఉంటుంది. కాబట్టి కచ్చితత్వం చాలా ఎక్కువ.

డాక్టర్ కీర్తి పాలడుగు
కీలు మార్పిడి, ఆర్థోరోస్కోపి
శస్త్రచికిత్సా నిపుణులు
శ్రీకర హాస్పిటల్స్, హైదరాబాద్
040-47470000
9100 049 797



జీర్ణ సమస్యలతో మోకాళ్ల నొప్పులు?!

సలహా



జీవనశైలి సరిగ్గా లేకపోవడం ఎలాంటి అనారోగ్యానికైనా కారణం అవుతుంది. మానవ శరీరం పగలు పనిచేసి రాత్రి విశ్రాంతి తీసుకోవడానికి అనుగుణంగా ఉంటుంది. కానీ ఇప్పుడు మారిన జీవన స్థితిగతుల్లో చాలామంది రాత్రుళ్లు మేల్కొని ఉండాల్సి వస్తున్నది. కానీ రాత్రి పూట శరీరంలో జీవక్రియలన్నీ కూడా చాలా నెమ్మదిగా సాగుతాయి. అందువల్ల తీసుకునే ఆహారం త్వరగా జీర్ణం కాదు. ఫలితంగా విసర్జన క్రియ కూడా సరిగా ఉండదు. అందువల్ల శరీరంలో హానికరమైన ఆమ్లం ఉత్పన్నమవుతుంది. ఇది జీర్ణాశయంతో పాటు నాడీ వ్యవస్థనూ, కండరాలను, ఎముకలను, కీళ్లను కూడా ప్రభావితం చేస్తుంది. చివరకు మెడ, వెన్ను, కీళ్ల నొప్పులకు కారణమయ్యే సంధివాతానికి కూడా కారణమవుతుంది.

సంధి వాతం అంటే..

శరీరంలోని కదలికలకు అవసరమైన వాతం సహజంగానే అందరి శరీరాల్లోనూ ఉంటుంది. అయితే ఈ వాతం ప్రకోపితమైనపుడు అంటే సమస్థితిని కోల్పోయినపుడు సంధివాతం (ఆస్టియో ఆర్థరైటిస్) మొదలవుతుంది. దీన్నే వాతం దూషితం కావడం అంటారు. సహజంగా వాతం కఫాన్ని దూషితం చేసినప్పుడే సంధివాతం మొదలవుతుంది. ఈ సమయంలో దూషిత లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాల్లో ప్రధానంగా కీళ్లు బిగుసుకు పోవడం, కదిలినపుడు శబ్దాలు రావడం, ముట్టుకున్నపుడు ఆ భాగం వేడిగా అనిపించడం, ఎరుపుదనం కలిగి ఉండడం, నిలబడే, కూర్చునే సమయంలో నొప్పి అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంత మందిలో విశ్రాంతి తర్వాత వెంటనే లేచి నడువలేని స్థితి కనిపిస్తుంది. కొంత సమయం గడిచిన తర్వాత బిగుసుకున్న భాగాలు సడలి, నడకలో కొంత సౌకర్యం ఏర్పడుతుంది. సంధివాతంలో ఇది ఒక ముఖ్యలక్షణంగా ఉంటుంది.

చల, స్థిర సంధులు

కీళ్లు.. చల సంధులని, స్థిర సంధులనీ రెండు రకాలు. కదిలే కీళ్లను చల సంధులనీ, కదలని కీళ్లను స్థిర సంధులని అంటారు. చలసంధుల్లోనే కీళ్లవాతం వస్తుంది. చలసంధుల్లో శరీర భాగాలన్నింటినీ ఆవరించుకొని, కొన్ని మెంబ్రేన్‌లు దెబ్బతినడమే ఇందుకు కారణం. మొత్తంగా అష్టాధర కలలు అంటే ఎనిమిది పొరలు ఉంటాయి. వాటిలో శ్లేష్మధరా కల అనే పొర ఉంటుంది. ఈ పొరలోని ఫ్లూయిడ్ కీళ్లు కదులడానికి తోడ్పడుతుంది. కదిలే కీళ్లు సహజంగా శ్లేష్మం, సిరలు, కండారాలతో కూడుకొని ఉంటాయి. ఈ శ్లేష్మధరా కలలో వాత ప్రకోపం ధూషింపబడితే అది తన సహజ స్థితిని కోల్పోతుంది. దీనివల్ల శరీరంలో ఆమ్ల పదార్థాలు ఏర్పడుతాయి. ఫలితంగా కొన్ని సమస్యలు తలెత్తుతాయి. అందులో భాగంగా మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి.

ఆయుర్వేద చికిత్స

ఏ కారణంగా సంధివాతం అంటే కీళ్లనొప్పులు మొదలైనా, వాతహర చికిత్సలు చేయబడడం ద్వారా ఆ సమస్యను తొలగించవచ్చు. అరిగి పోయిన కార్టిలేజ్ తిరిగి వృద్ధి చేయడం ద్వారా మాత్రమే ఈ సమస్య శాశ్వతంగా తొలగిపోతుంది. అందుకు ఆయుర్వేదంలో కొన్ని ప్రత్యేకమైన ఔషధ యుక్త తైలాలతో చేసే జానువస్తి చికిత్స ఉంటుంది. దీనివల్ల మోకాళ్లలో అరిగిపోయిన భాగాలన్ని తిరిగి వృద్ధి చెందుతాయి. తైలాల ద్వారా కొన్ని రకాల మాత్రల ద్వారా అరిగి పోయిన కార్టిలేజ్‌ను పునరుద్ధరించే శక్తి ఆయుర్వేదం తైలాలకు మాత్రమే ఉంటుంది. జానువస్తి చికిత్సలు ఎవరైనా చేయవచ్చు. కానీ ఆ సమయంలో కీళ్లలోకి పంపించే తైలం పాత్రే ఇక్కడ కీలకం. ఆ తైలం ఎంతో ప్రత్యేకమైనది. ప్రత్యేక తైలాలు, ప్రత్యేకమైన ఔషధాలతో మోకాళ్ల నొప్పులు సమూలంగా తొలగిపోతాయి. ఆయుర్వేద వైద్యులు సూచించిన చికిత్సలన్నీ క్రమం తప్పకుండా తీసుకుంటే సమస్య సమూలంగా సమసి పోతుంది.

డా॥ టి.ఎల్. శ్రీనివాస్
సహజ ఆయుర్వేదిక్
హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్
9160 994 455
9160 994 456
హైదరాబాద్, హన్మకొండ,
రాజమండ్రి, నెల్లూరు, విజయవాడ,
అనంతపురం, జోగిపేట



సూపర్ కంప్యూటర్లలో 'సన్‌వే తైహులైట్' టాప్

- సూపర్ కంప్యూటర్లలో చైనా మళ్లీ అగ్రగామిగా నిలిచింది. అమెరికా, జర్మనీల పరిశోధకులు విడుదల చేసిన జాబితాలో చైనాకు చెందిన రెండు సూపర్ కంప్యూటర్లు ప్రపంచంలోనే మొదటి రెండు స్థానాలను దక్కించుకున్నాయి. టాప్ 500 పేరిట ఏడాదికి రెండు సార్లు ప్రపంచంలోనే అగ్ర శ్రేణి సూపర్ కంప్యూటర్ల జాబితాను విడుదల చేస్తుంటారు. ఈసారి చైనాకు చెందిన సన్‌వే తైహు లైట్, తియాన్హే-2 మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. మూడో స్థానంలో స్విస్ నేషనల్ సూపర్ కంప్యూటింగ్ సెంటర్‌కు చెందిన స్విస్ పిజ్ డయింట్, నాలుగో స్థానంలో అమెరికాకు చెందిన టైటాన్ నిలిచాయి. మొదటి స్థానంలో ఉన్న తైహులైట్ మిగితా సూపర్ కంప్యూటర్ల కంటే చాలా శక్తిమంతమైందని జాబితా పేర్కొంది. దీని ప్రకారం చైనా సూపర్ కంప్యూటర్లు గత 9 జాబితాల్లో పైచేయి సాధించినట్లయింది. తైహులైట్.. 93 పెటాఫ్లాప్‌లు. పూర్తిగా చైనాలో రూపొందించిన ప్రాసెసర్లతో ఇది తయారైంది. తియాన్హే-2 వేగం 33.9 పెటాఫ్లాప్‌లు. ఇంటెల్ సంస్థ నుంచి సేకరించిన చిప్‌లతో దీన్ని రూపొందించారు.

క్వాంటమ్ ఇంటర్నెట్

- హ్యాకింగ్‌కు ఆస్కారం లేని భద్రమైన ప్రపంచ వ్యాప్త క్వాంటమ్ ఇంటర్నెట్‌ను సాకారం చేసే దిశగా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. పరస్పరం బంధాన్ని ఏర్పర్చుకున్న ఫోటాన్ల(కాంతి రేణువులు)ను ఒక ఉపగ్రహం ద్వారా ఏకంగా 700 మైళ్లకుపైగా దూరంలో ఉన్న భూకేంద్రాలకు విజయవంతంగా చేరవేశారు. ఇప్పటి వరకు సాధించిన దూరం కంటే ఇది 10 రెట్లు ఎక్కువ కావడం విశేషం. చైనాలోని యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన జియాన్ వెయ్ పాన్ నేతృత్వంలోని శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. క్వాంటమ్ భౌతికశాస్త్రం చాలా విశిష్టమైంది. ఇందులో ఫోటాన్ల మధ్య బంధం (ఎంట్యాంగిల్‌మెంట్) ఏర్పడితే అది చెరిగిపోదు. వాటిని వేరు చేసి, పరస్పరం చాలా దూరం తీసుకెళ్లినా ఆ బంధం తెగదు. ఒకదానిలో మార్పు చేస్తే.. మరో రేణువులో ఆ మేరకు తేడా కనిపిస్తుంది. ఈ అద్భుత లక్షణాన్ని విఖ్యాత శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ తొలుత గుర్తించారు. కొత్తరకం ఇంటర్నెట్ కోసం ఈ విశిష్ఠ లక్షణాన్ని శాస్త్రవేత్తలు ఉపయోగించుకుంటున్నారు. ఈ విధానంలో రేణువులను పరస్పరం సంధానించడం ద్వారా ఎన్‌క్రిప్టెడ్ సమాచారాన్ని క్వాంటమ్ నెట్‌వర్క్ ద్వారా ఒక చోటు నుంచి మరో చోటుకు చేరవేయవచ్చు. ఈ సమాచారాన్ని రహస్యంగా మధ్యలో వినే అవకాశం లేదు. ప్రస్తుత ఇంటర్నెట్‌తో ఆ ముప్పు ఉంది.

ఏటీఎంకు - 50 ఏండ్లు

- ప్రపంచంలోనే తొలి ఏటీఎంకు 50 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ ఏటీఎం మిషన్ ఆవిర్భవించి అయిదు దశాబ్దాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రపంచంలో తొలి ఏటీఎం కేంద్రాన్ని బంగారు ఏటీఎంగా మార్చారు. 1967 జూన్ 27న




షెపర్డ్- బారన్ మొదటి ఏటీఎం(ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్) రూపొందించారు. అనంతరం ఉత్తర లండన్‌లోని బార్క్‌లే బ్యాంక్ తన మొదటి ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభించింది. బ్యాంకు ఆరంభించిన ఆరింటిలో ఇది మొదటిది. 2016 నాటికి బార్క్‌లే బ్యాంక్‌కు చెందిన సుమారు 30 లక్షల ఏటీఎంలు ప్రపంచవ్యాప్తంగా ఉండగా, ఒక్క బ్రిటన్‌లోనే 70 వేల ఏటీఎం సెంటర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నట్టు అంచనా. దాదాపు 175 బిలియన్ పౌండ్లను పంపిణీ చేసింది.

10 గ్రహాలను గుర్తించిన 'కెప్లర్'

- సౌరవ్యవస్థ వెలుపల రాతి ఉపరితలంతో భూమిని పోలి ఉన్న చిన్న గ్రహాలు మరో పదింటిని కెప్లర్ అంతరిక్ష టెలిస్కోప్ గుర్తించినట్లు నాసా తెలిపింది. భూమిని పోలి ఉన్న గ్రహాలు విశ్వంలో ఎక్కువగానే ఉన్నాయా అరుదా అని తెలుసుకోవడానికి కెప్లర్ టెలిస్కోప్‌ను నాసా 2009లో ప్రయోగించింది. తొలి నాలుగేండ్ల కార్యక్రమంలో సౌర వ్యవస్థ వెలుపల గుర్తించిన గ్రహాలను పోలిన 219 ఖగోళ వస్తువులపై అధ్యయనాన్ని నాసా విడుదల చేసింది. ఇవి నక్షత్రాల చుట్టూ పరిభ్రమిస్తున్న గ్రహాలే కావచ్చని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. 219 గ్రహాల్లో కనీసం 10 పరిమాణం, ఉష్ణోగ్రతలో భూమిని పోలి ఉన్నాయి. వీటిపై జీవానికి అనువైన పరిస్థితులు ఉండవచ్చునని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కెప్లర్ టెలిస్కోప్ సైనస్ రాశిలో తుది విడతగా 2 లక్షల నక్షత్రాలను పరిశీలించి ఈ గ్రహాలను గుర్తించింది. 10 గ్రహాలు రాతితో కూడుకుని ఉన్నాయని, భూమికి, సూర్యుడికి మధ్య ఉన్న దూరంలాగానే మాత్రు నక్షత్రాల నుంచి సరైన దూరంలో ఉన్నాయని, ఈ కారణంగా ద్రవరూపంలో నీటి ఉనికికి ఆస్కారం ఉందని శాస్త్రవేత్తలు విశ్లేషించారు.

అసెంబ్లీ స్థానాలు - ప్రత్యేకతలు



గ్రూప్స్ ప్రత్యేకం

- **అచ్చంపేట:** 1962లో ఏర్పడింది. తొలి ఎమ్మెల్యేగా కే నాగయ్య గెలిచారు. ఈ నియోజకవర్గంలో పుట్టపాగ మహేంద్రనాథ్ 4 సార్లు పోటీచేసి విజయం సాధించారు. ఆయన పీవీ, జలగం, ఎన్టీఆర్ క్యాబినెట్‌లలో మంత్రిగా పనిచేశారు. పీ రాములు చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు.
- **నాగర్‌కర్నూల్:** 1952లో ఏర్పడింది. 1952, 1957 ఎన్నికల్లో ఇది ద్విసభ్య నియోజక వర్గం. మహబూబ్‌నగర్ జిల్లాలో అందరికంటే ఎక్కువ సార్లు గెలిచిన ఘనత మహేంద్రనాథ్‌ది. తర్వాత నాగం జనార్దన్‌రెడ్డి 4 సార్లు, వీఎస్ గౌడ్ 3 సార్లు గెలిచారు. 1994, 99లలో చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు. తొలి ఎన్నికల్లో ద్విసభ్యులుగా బ్రహ్మారెడ్డి, రామస్వామి గెలుపొందారు.
- **కల్వకుర్తి:** 1952లో ద్విసభ్య నియోజకవర్గంగా ఏర్పడింది. ఎస్ జైపాల్‌రెడ్డి నాలుగు సార్లు ఇక్కడి నుంచే ఎన్నికయ్యారు. ప్రథమ ఎన్నికల్లో ద్విసభ్యులుగా ఎంఎస్ రావు, కేఆర్ వీరాస్వామి గెలిచారు. ఎన్టీఆర్ 1989లో సీఎం హోదాలో ఓడిపోయారు. జే చిత్తరంజన్‌దాస్ గెలిచి మర్రిచెన్నారెడ్డి మంత్రివర్గంలో పనిచేశారు.
- **షాద్‌నగర్:** 1952లో ఏర్పడింది. బూర్గుల రామకృష్ణారావు తొలి ఎమ్మెల్యే. పీ శంకర్‌రావు ఇక్కడి నుంచి నాలుగుసార్లు (1983, 89, 99, 2004) గెలిచారు. 1993లో కోట్ల మంత్రివర్గంలో పనిచేశారు.
- **జడ్చర్ల:** 1952లో ఏర్పడింది. 1996 ఉప ఎన్నికలతో సహా 11 సార్లు ఎన్నికలు (2008 వరకు) జరిగాయి. ప్రథమ ఎన్నికల్లో కేజే రెడ్డిపై కేశవులు గెలిచారు.
- **మహబూబ్‌నగర్:** 1952లో ఏర్పడింది. 2008 వరకు 13 సార్లు ఎన్నికలు జరిగాయి. 1952లో జరిగిన తొలి ఎన్నికల్లో ఎస్ రావుపై పీ హన్మంతరావు గెలిచారు. ఇక్కడి నుంచి ముగ్గురు మంత్రులుగా పనిచేశారు. ఇబ్రహీం అలీ అన్సారీ.. కాసు, పీవీ, జలగం మంత్రివర్గాల్లో పనిచేయగా.. పీ చంద్రశేఖర్ 1989లో ఎన్టీఆర్ మంత్రివర్గంలో, పులి వీరన్న 1993లో కోట్ల మంత్రివర్గంలో పనిచేశారు.
- **వనపర్తి:** 1952లో ఏర్పడింది. సురవరం ప్రతాపరెడ్డి తొలి ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. 1994లో గెలిచిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వ చీఫ్‌విప్‌గా పనిచేశారు.
- **కొల్లాపూర్:** 1952లో ఏర్పడింది. తొలి ఎన్నికల్లో శాంతాబాయిపై రామచంద్రారెడ్డి గెలుపొందారు. కొత్తా వెంకటేశ్వర్‌రావు మూడు సార్లు (1978, 83, 85), జూపల్లి కృష్ణారావు రెండు సార్లు (1999, 2004) గెలిచారు.
- **అలంపూర్:** 1952లో ద్విసభ్య నియోజకవర్గంగా ఏర్పడింది. తొలి ఎన్నికల్లో నాగన్న, పీపీ రెడ్డి గెలిచారు. ఇక్కడి నుంచి రావుల రవీంద్రనాథ్ రెడ్డి మూడు సార్లు (1985, 89, 99), టీ చంద్రశేఖర్ రెడ్డి రెండు సార్లు (1967, 72) గెలుపొందారు. 2004లో చల్లా వెంకట్రామిరెడ్డి (నీలం సంజీవరెడ్డి మనుమడు) గెలిచారు.
- **గద్వాల:** 1957లో ఏర్పడింది. డీకే సమరసింహారెడ్డి మూడు సార్లు (1980, 83, 89) గెలిచారు. ఈయన చెన్నారెడ్డి, నేదురుమల్లి, కోట్ల మంత్రివర్గాల్లో పనిచేశారు. 1957 ఎన్నికల్లో పీ పుల్లారెడ్డిపై డీకే సత్యారెడ్డి గెలుపొందారు.
- **అమరచింత:** 1967లో ఏర్పడింది. అంతకు ముందు ఆత్మకూరు నియోజవర్గంలో ఉండేది. 1967, 72లో ఎస్ భూపాల్ గెలిచారు.
- **మక్తల్:** 1952లో ఏర్పడింది. 1952, 57లో ద్విసభ్య నియోజకవర్గం. బసప్ప రెండు సార్లు (1952, 57), కళ్యాణి రామచంద్రరావు మూడు సార్లు (1962, 67, 72), జీ నర్సింహులు నాయుడు రెండు సార్లు (1978, 83), చిట్టెం నర్సిరెడ్డి (1985, 89, 2004), వై ఎల్లారెడ్డి రెండు సార్లు (1994, 99) గెలుపొందారు.
- **కొడంగల్:** 1952లో ద్విసభ్య నియోజకవర్గంగా ఏర్పడింది. కే గురునాథరెడ్డి ఐదు సార్లు (1978, 1983, 89, 99, 2004), ఎన్.వెంకటయ్య మూడు సార్లు (1972, 85, 94), కే అచ్యుతరెడ్డి రెండు సార్లు (1957, 67) గెలిచారు. తొలి ఎన్నికల్లో వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీ జాన్‌గోపాల్‌పై అనంతరెడ్డి గెలిచారు.
- **తాండూరు:** 1952లో ఏర్పడింది. తొలి ఎన్నికల్లో సిద్దప్పపై జేకే ప్రాణేచ్చారి గెలిచారు. ఎం మాణిక్యరావు నాలుగు సార్లు (1969, 1972, 78, 83), 1972లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మర్రి చెన్నారెడ్డి 1962, 67లో ఇక్కడ విజయం సాధించారు. ఎం చంద్రశేఖర్ రెండుసార్లు (1985, 89), పీ మహేందర్‌రెడ్డి రెండుసార్లు (1994, 99) గెలిచారు. చెన్నారెడ్డి నీలం, కాసు మంత్రివర్గాల్లో మంత్రిగానే కాకుండా, 1978లో, 1989లో సీఎంగా పనిచేశారు.
- **వికారాబాద్:** 1952లో ఏర్పడింది. 1952, 57లో ద్విసభ్య నియోజకవర్గం. మర్రి చెన్నారెడ్డి 1952, 57లలో ఇక్కడి నుంచే గెలుపొందారు. ఈ రెండు ఎన్నికల్లో మరో ఎమ్మెల్యేగా అరిగె రామస్వామి విజయం సాధించారు. అరిగె రామస్వామి కాసు మంత్రివర్గంలో పనిచేశారు. ఏ చంద్రశేఖర్ 5 సార్లు (1985, 89, 94, 99, 2004) గెలిచారు. చంద్రబాబు, వైఎస్సార్ క్యాబినెట్‌లలో పనిచేశారు.
- **పరిగి:** 1952లో ఏర్పడింది. ప్రథమ ఎన్నికల్లో ఎస్‌జే బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమతం రామిరెడ్డి మూడు సార్లు (1967, 72, 89), అహ్మద్ షరీఫ్ రెండు సార్లు (1978, 83), కే హరీశ్వర్‌రెడ్డి నాలుగు సార్లు (1985, 94, 99, 2004) గెలిచారు. అహ్మద్ షరీఫ్ 1978లో మర్రి, అంజయ్య మంత్రివర్గాల్లో, కమతం రామిరెడ్డి.. జలగం, నేదురుమల్లి, కోట్ల మంత్రివర్గాల్లో పనిచేశారు. హరీశ్వర్‌రెడ్డి 2001లో డిప్యూటీ స్పీకర్ అయ్యారు.
- **చేవెళ్ల:** 1962లో ఏర్పడింది. ఎస్సీ రిజర్వ్‌డ్. తొలి ఎన్నికల్లో వీ రామారావు గెలిచారు. పీ ఇంద్రారెడ్డి నాలుగు సార్లు (1985, 89, 94, 99) గెలుపొందారు. పీ ఇంద్రారెడ్డి 1999లో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో జరిగిన ఉపఎన్నికల్లో ఆయన భార్య సబిత విజయం సాధించారు. 2004లో కూడా ఆమె గెలిచారు. పీ ఇంద్రారెడ్డి 1985, 1994లో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో, సబిత 2004 నుంచి వైఎస్సార్ క్యాబినెట్‌లో పనిచేశారు.
- **ఇబ్రహీంపట్నం:** 1952లో ద్విసభ్య నియోజకవర్గంగా ఏర్పడింది. 1972 వరకు జనరల్ నియోజకవర్గం. 1978 నుంచి ఎస్సీ రిజర్వ్‌డ్ అయ్యింది. తొలి ఎన్నికల్లో కేకే మానేపై ఎంబీ గీతం, బీఎస్ రావుపై పాపిరెడ్డి గెలిచారు. ఎంఎస్ లక్ష్మీనర్సయ్య మూడు సార్లు (1957, 62, 1967), ఏజీ కృష్ణ రెండు సార్లు (1981, 83), కొండిగారి రాములు రెండు సార్లు (1989, 1994) గెలిచారు. ఇద్దరు మహిళలు సుమిత్రాదేవి 1978లో, కొండ్రు పుష్పలీల 1999లో గెలిచారు. పుష్పలీల చంద్రబాబు క్యాబినెట్‌లో, ఎంఎస్ లక్ష్మీనర్సయ్య.. నీలం, కాసు మంత్రివర్గాల్లో పనిచేశారు.
- **మేడ్చల్:** 1952లో ఏర్పడింది. 1957లో లేదు. మళ్లీ 1962 నుంచి కొనసాగింది. 1978లో ఇక్కడి నుంచి గెలిచిన మర్రి చెన్నారెడ్డి సీఎం అయ్యారు. 1967, 72లలో ఎస్సీ రిజర్వ్‌డ్ అయినప్పుడు సుమిత్రాదేవి గెలిచారు. ఆమె మొత్తం ఐదుసార్లు ఎమ్మెల్యే (జూబ్లీహిల్స్, హైదరాబాద్ ఈస్ట్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల నుంచి) అయ్యారు. టీ దేవేందర్‌గౌడ్ మూడు సార్లు (1994, 99, 2004) గెలిచారు.
- **సిద్దిపేట:** 1952లో ఏర్పడింది. ఇక్కడి నుంచి కేసీఆర్ ఆరుసార్లు (1985, 89, 94, 99, 2004) గెలిచారు. 1999లో చంద్రబాబు క్యాబినెట్‌లో, ఆ తర్వాత కొంతకాలం శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. ఈ నియోజకవర్గం నుంచి మొదటగా ఏ గురువారెడ్డి గెలిచారు. ఏ మదన్‌మోహన్ 'తెలంగాణ ప్రజా సమితి' తరపున ఇండిపెండెంట్ అభ్యర్థిగా మూడుసార్లు (1970, 72, 78) గెలిచారు. ఈయన పీవీ, చెన్నారెడ్డి, అంజయ్య, భవనం, కోట్ల మంత్రివర్గాల్లో పనిచేశారు. ప్రథమ ఎన్నికల్లో ఓడిన పీవీ రాజేశ్వరరావు 1957లో గెలిచారు. 2004లో ఉప ఎన్నికలు జరుగగా టీ హరీష్‌రావు గెలిచారు.
- **దొమ్మాట:** 1957లో ఏర్పడింది. అప్పుడు అనంతరెడ్డి గెలిచారు. ఇక్కడి నుంచి చెరుకు ముత్యంరెడ్డి మూడుసార్లు (1989, 94, 99) గెలిచారు. ఏ లింగయ్య రెండుసార్లు (1978, 83) గెలిచారు.
- **రాజగోపాల్ పేట:** 1952లో నియోజకవర్గంగా ఉండేది. కేవీ నారాయణరెడ్డి గెలిచారు. ఆ తర్వాత ఈయన కమలాపూర్ నుంచి గెలిచి కాసు బ్రహ్మానందారెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు.
- **గజ్వేల్:** 1952లో ఏర్పడింది. పీ వాసుదేవ గెలిచారు. జీ సైదయ్య నాలుగుసార్లు (1962, 67, 72, 78) గెలిచారు. ఆర్ నర్సింహారెడ్డి 1957, 58లలో, జే గీతారెడ్డి 1989, 2004లలో, బీ సంజీవరావు 1985, 89లలో గెలిచారు. జే గీతారెడ్డి మర్రి, కోట్ల, వైఎస్ మంత్రివర్గాల్లో పనిచేశారు.
- **నర్సాపూర్:** 1952లో ఏర్పడింది. సీహెచ్ విఠల్‌రెడ్డి ఇక్కడి నుంచి 11 సార్లు పోటీ చేసి ఐదుసార్లు (1962, 78, 85, 89, 94) గెలిచారు. సీ జగన్నాథరావు మూడుసార్లు (1967, 72, 83), సునీతా లక్ష్మారెడ్డి రెండుసార్లు (1999, 2004) గెలిచారు. సీ జగన్నాథం అంజయ్య, కోట్ల, భవనం మంత్రివర్గాల్లో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా, డిప్యూటీ సీఎంగా పనిచేశారు.
- **సంగారెడ్డి:** ఈ నియోజకవర్గం 1957లో ఏర్పడింది. ఇక్కడ పీ రామచంద్రారెడ్డి ఐదుసార్లు (1962, 1972, 83, 85, 89) గెలిచారు. నరసింహారెడ్డి 1967, 78ల్లో గెలిచారు. రామచంద్రారెడ్డి 1989 ఎన్నికల తర్వాత శాసనభ స్పీకర్‌గా, ఆ తర్వాత నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కేబినెట్‌లో పనిచేశారు.
- **జహీరాబాద్:** 1957లో ఏర్పడింది. ఎం బాగారెడ్డి ఐదుసార్లు వరుసగా 1957-85 వరకు ఈ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించారు. మర్రిచెన్నారెడ్డి, టీ అంజయ్య, భవనం వెంకట్రామ్, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గాల్లో మంత్రిగా పనిచేశారు. 1999, 2004ల్లో ఫరీదుద్దీన్ విజయం సాధించారు.
- **నారాయణఖేడ్:** ఇది 1952లో ఏర్పడింది. తొలి ఎన్నికల్లో అప్పారావు షెట్కర్ విజయం సాధించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన తర్వాత శివరామి షెట్కర్ మూడుసార్లు గెలిచారు. పీ కృష్ణారెడ్డి 1989, 99లలో విజయం సాధించారు.
- **మెదక్:** ఈ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. తొలి, రెండో ఎన్నికల్లో వెంకటేశ్వరరావు గెలుపొందారు. కరణం రామచంద్రారావు ఐదుసార్లు (1972, 83, 85, 94, 99) విజయం సాధించారు. ఎన్టీ రామారావు తొలి మంత్రివర్గంలో, 1999లో చంద్రబాబు కేబినెట్‌లో పనిచేశారు. 2002 ఉప ఎన్నికల్లో ఆయన భార్య ఉమాదేవి గెలిచారు.
- **రామాయంపేట:** 1952లో ఏర్పడింది. 1957లో ఈ నియోజకవర్గాన్ని రద్దు చేశారు. 1962లో తిరిగి ఏర్పడింది. రెడ్డిగారి రత్నమ్మ రెండుసార్లు (1962, 67), ఏ విఠల్‌రెడ్డి రెండుసార్లు (1989, 99) గెలుపొందారు. టంగుటూరి అంజయ్య 1980లో ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో పీవీ నరసింహారావు, జలగం వెంగళరావు మంత్రివర్గాల్లో పనిచేశారు.
- **ఆందోలు:** 1952లో ఏర్పడింది. ఇది ద్వి సభ్య నియోజకవర్గం. లక్ష్మణ కుమార్, వీఆర్ జోషిలు గెలుపొందారు. సీ రాజనరసింహ మూడుసార్లు (1967, 72, 78) విజయంసాధించారు. ఎం రాజయ్య 1985, 1994ల్లో, బాబూ మోహన్ మూడుసార్లు 1998, 1999, 2014లలో, సీ దామోదరం రాజనరసింహ (1989, 2004) రెండుసార్లు గెలుపొందారు. రాజనరసింహ కాసు బ్రహ్మానందారెడ్డి, పీవీ నరసింహారావు, అంజయ్య, చంద్రబాబు మంత్రివర్గాల్లో పనిచేశారు.
- **బాల్కొండ:** ఇది 1952లో ఏర్పడింది. మొదటి ఎన్నికల్లో అనంతరెడ్డి గెలుపొందారు. జీ రాజారామ్ నాలుగుసార్లు (1962, 67, 72, 78), జీ మధుసూదన్‌రెడ్డి 1983, 85లలో, కేఆర్ సురేష్ రెడ్డి నాలుగుసార్లు (1989-2004) విజయం సాధించారు. సురేష్‌రెడ్డి స్పీకర్‌గా పనిచేశారు.
- **ఆర్మూర్:** 1952లో ఏర్పడింది. తొలి ఎన్నికల్లో జీ రాజారామ్ విజయసాధించారు. తుమ్మల రంగారెడ్డి 1962, 67, 72 ఎన్నికల్లో విజయం సాధించారు. శనిగరం సంతోష్‌రెడ్డి నాలుగుసార్లు (1978, 83, 89, 2004), ఏ మహిపాల్‌రెడ్డి 1985లో గెలుపొందారు. 1991-94లో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి మంత్రివర్గంలో, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో సంతోష్‌రెడ్డి మంత్రిగా పనిచేశారు. మహిపాల్‌రెడ్డి ఎన్టీఆర్ కేబినెట్‌లో పనిచేశారు.
- **కామారెడ్డి:** 1952లో ఏర్పడింది. మొదటి రెండు ఎన్నికల్లో ఇది ద్విసభ్య నియోజకవర్గంగా ఉంది. 1952, 62లో వీ వెంకట్రామిరెడ్డి గెలుపొందారు. 1957లో టీఎస్ సదాలక్ష్మి గెలుపొంది నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాల్లో పనిచేశారు. 2004లో షబ్బీర్ అలీ గెలుపొందారు.
- **ఎల్లారెడ్డి:** 1962లో ఏర్పడింది. మొదటి ఎన్నికల్లో టీఎస్ సదాలక్ష్మి గెలుపొందారు. ప్రముఖ దళిత నాయకురాలు జే ఈశ్వరీబాయి 1967, 72లో గెలుపొందారు. 1978లో బాలా గౌడ్, 1984, 94, 99ల్లో నేరెళ్ల ఆంజనేయులు విజయంసాధించారు. ఆంజనేయులు ప్రభుత్వ విప్‌గా, చంద్రబాబు మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు.
- **జుక్కల్:** ఈ నియోజకవర్గం 1957లో ఏర్పడింది. తొలి ఎన్నికల్లో మాధవరావు, 1967, 72 ఎన్నికల్లో ఎస్.విఠల్‌రెడ్డి గెలుపొందారు. 1978, 83, 89, 2004లో జరిగిన ఎన్నికల్లో గంగారామ్ గెలుపొందారు.
- **బాన్సువాడ:** 1952లో ఏర్పడింది. మొదటి ఎన్నికల్లో లక్ష్మీబాయి, 1957లో సీతాకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1994, 99లో పోచారం శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందారు. చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు.
- **బోధన్:** 1952లో ఏర్పడింది. ఈ ఎన్నికల్లో ఎస్ఎల్ శాస్త్రి గెలుపొందారు. 1957లో శ్రీనివాసరావు, 1989, 94లో బషీరుద్దీన్ బాబూఖాన్, 1999, 2004లో సుదర్శన్‌రెడ్డి విజయం సాధించారు.
- **నిజామాబాద్:** 1952లో ఏర్పడగా ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఎండీ హుస్సేన్ (1957లో కూడా) విజయం సాధించారు. 1983, 85లో డీ సత్యనారాయణ విజయం సాధించారు. 1989, 99, 2004ల్లో డీ శ్రీనివాస్ గెలుపొందారు. ఆయన మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గాల్లో పనిచేశారు.
- **డిచ్‌పల్లి:** 1952లో ఏర్పడింది. మొదటి ఎమ్మెల్యే శ్రీనివాసరావు. మండవ వెంకటేశ్వరరావు 1985, 89, 94, 99లో గెలుపొందారు.
- **ముథోల్:** 1957లో ఏర్పడింది. మొదటి, రెండో ఎన్నికల్లో గోపిడి గంగారెడ్డి విజయం సాధించారు. జీ గడ్డెన్న ఆరు సార్లు (1967, 72, 78, 83, 89, 99) గెలుపొందారు. 1972లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1994, 2004 ఎన్నికల్లో నారాయణ రావు పటేల్ విజయం సాధించారు.
- **నిర్మల్:** ఈ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. ఇది ద్విసభ్య నియోజకవర్గం. 1962 నుంచి మూడు సార్లు పీ నర్సారెడ్డి (1962, 67, 72) విజయం సాధించారు. ఆయన పీవీ నరసింహారావు, జలగం వెంగళరావు మంత్రివర్గంలో పనిచేశారు. 1983లో గెలుపొందిన భీం రెడ్డి ఉపసభాపతిగా పనిచేశారు. 1985, 89, 94లో ఎస్.వేణుగోపాలాచారి విజయం సాధించారు. ఆయన 1995లో చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు.

- **ముషీరాబాద్:** 1952లో ఏర్పడింది. కూలీగా జీవితం ప్రారంభించిన మాజీ సీఎం టంగుటూరి అంజయ్య మూడు సార్లు (1962, 67, 72) ఇక్కడి నుంచే గెలిచారు. నాయిని నరసింహారెడ్డి మూడు సార్లు (1978, 1985, 2004), ఎం కోదండరెడ్డి రెండు సార్లు (1989, 94) గెలిచారు. టీ అంజయ్య ముఖ్యమంత్రి కాకముందు పీవీ, జలగం మంత్రివర్గాల్లో పనిచేశారు.
- **హిమాయత్‌నగర్:** 1978లో ఏర్పడింది. అంతకుముందు గగన్‌మహల్ నియోజకవర్గంలో ఉండేది. ఈ నియోజకవర్గం నుంచి ఏ నరేంద్ర మూడుసార్లు గెలిచారు. 1989లో గెలిచిన వీ హన్మంతరావు చెన్నారెడ్డి కేబినెట్‌లో పనిచేశారు. 1994, 99లలో గెలిచిన పీ కృష్ణయాదవ్ చంద్రబాబు కేబినెట్‌లో పనిచేశారు. 2003లో స్టాంపుల కుంభకోణం కేసులో అరెస్టయ్యారు.
- **సనత్‌నగర్:** 1978లో ఏర్పడింది. మర్రి చెన్నారెడ్డి రెండుసార్లు సీఎం అయ్యింది ఈ నియోజకవర్గం నుంచే. ఆయన కుమారుడు మర్రి శశిధర్ రెడ్డి మూడు సార్లు (1989, 94, 2004), శ్రీపతి రాజేశ్వర్ రెండు సార్లు (1985, 99) గెలిచారు. 1952, 57లలో ఇది ద్విసభ్య నియోజకవర్గంగా ఉంది. మర్రి శశిధర్‌రెడ్డి 1993లో కోట్ల మంత్రివర్గం, శ్రీపతి రాజేశ్వర్ 1985-89లో ఎన్టీఆర్ కేబినెట్‌లో పనిచేశారు. 1978లో నియోజకవర్గం ఏర్పడినప్పుడు ఎస్ రాందాస్ ఎన్వీ భాస్కర్‌రావుపై గెలిచారు.
- **సికింద్రాబాద్:** 1952లో ఏర్పడింది. ఇది ద్విసభ్య నియోజకవర్గం. జేబీ ముత్యాలరావు, వీబీ రాజు గెలిచారు. కే సత్యనారాయణ మూడుసార్లు (1957, 62, 67), ఎల్ నారాయణ రెండుసార్లు (1972, 78), శ్రీనివాసయాదవ్ రెండుసార్లు (1994, 99) గెలిచారు. ద్విసభ్య నియోజకవర్గంగా ఉన్నప్పుడు 1952లో వల్లూరి బసవరాజు గెలిచి కొంతకాలం తర్వాత రాజ్యసభ సభ్యులయ్యారు. ఆయన నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందారెడ్డి క్యాబినెట్‌లలో పనిచేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ 1995, 2001లలో చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు.
- **ఖైరతాబాద్:** 1967లో ఏర్పడింది. ఉమ్మడి రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గాల్లో ఇది ఒకటి. బీవీ గురుమూర్తి నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందారెడ్డి క్యాబినెట్‌లలో, పీ జనార్దన్‌రెడ్డి, అంజయ్య, భవనం, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నేదుమల్లి జనార్దన్‌రెడ్డి క్యాబినెట్‌లలో పనిచేశారు. ఎం రామచంద్రరావు ఎన్టీఆర్, నాదెండ్ల కేబినెట్‌లలో, కే విజయరామారావు చంద్రబాబు మంత్రివర్గంలో పనిచేశారు.
- **సికింద్రాబాద్:** 1957లో ఏర్పడింది. బీవీ గురుమూర్తి రెండుసార్లు (1957, 62), వీ అంకమ్మ రెండుసార్లు (1969, 72), జీ శాయన్న మూడు సార్లు (1994, 99, 2004) గెలిచారు. గురుమూర్తి నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందారెడ్డి క్యాబినెట్‌లలో, ఎన్ఏ కృష్ణ 1984లో ఎన్టీఆర్ మంత్రివర్గంలో, డీ నర్సింగరావు 1993లో కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రివర్గంలో పనిచేశారు.
- **మలక్‌పేట:** 1952లో ఏర్పడింది. ఇంద్రసేనారెడ్డి మూడుసార్లు (1983, 89, 99), మీర్ అహ్మద్ అలీఖాన్ రెండుసార్లు (1957, 62), బీ సరోజినీ పుల్లారెడ్డి రెండుసార్లు (1967, 72), మల్‌రెడ్డి రంగారెడ్డి రెండుసార్లు (1994, 2004), సరోజినీ పుల్లారెడ్డి మర్రిచెన్నారెడ్డి, టంగుటూరి అంజయ్య, భవనం, కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రివర్గాల్లో పనిచేశారు. 1989లో గెలిచిన సుధీర్‌కుమార్ శివశంకర్ కుమారుడు (కేంద్రమంత్రి).
- **ఆసిఫ్‌నగర్:** 1957లో ఏర్పడింది. ఎంఎం హాషీం రెండుసార్లు (1962, 67) గెలిచారు. యూబీ రాజు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందారెడ్డి క్యాబినెట్‌లలో పనిచేశారు. హాషీం 1978, 81లలో మర్రి చెన్నారెడ్డి, టీ అంజయ్య మంత్రివర్గాల్లో పనిచేశారు.
- **మహరాజ్‌గంజ్:** చిన్న నియోజకవర్గమైన ఇది 1967లో ఏర్పడింది. పీ రామస్వామి నాదెండ్ల మంత్రివర్గంలో పనిచేశారు.
- **కార్వాన్:** 1952లో ఏర్పడింది. 1978 వరకు ఆ పేరు లేదు. 1978లో తిరిగి ఏర్పడింది. ప్రథమ ఎన్నికల్లో నరేంద్ర ఎంఏ ఖాన్‌పై గెలిచారు. బద్దం బాల్‌రెడ్డి మూడుసార్లు (1985, 89, 94) గెలిచారు. 1967, 72లలో సీతారాంబాగ్ నియోజకవర్గంలో ఉన్నది.
- **యాకుత్‌పుర:** 1957లో ఏర్పడింది. 1989 వరకు ఎంఐఎం ఒకే పార్టీగా ఉండేది. 1994 నాటికి చీలిక వచ్చి మహ్మద్ అమానుల్లాఖాన్ నాయకత్వంలో మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ) ఏర్పడింది. ఇబ్రహీంఖాన్ అబ్దుల్లా మస్కతి రెండుసార్లు (1985, 89) గెలిచారు. సలాఉద్దీన్ ఓవైసీ 1984 నుంచి 1999 వరకు 6 సార్లు హైదరాబాద్ నియోజకవర్గం నుంచి గెలిచారు. మొదట షాబుద్దీన్ అహ్మద్‌ఖాన్ కే హసన్‌పై గెలిచారు. ముంతాజ్ అహ్మద్‌ఖాన్ మూడు సార్లు (1994, 99, 2004) గెలిచారు.
- **చాంద్రాయణగుట్ట:** 1978లో ఏర్పడింది. 1978 నుంచి 1994 వరకు అమానుల్లాఖాన్ 5 సార్లు గెలిచారు. అక్బరుద్దీన్ ఓవైసీ రెండుసార్లు (1999, 2004) గెలిచారు.
- **చార్మినార్:** 1967లో ఏర్పడింది. 1967, 78, 83లలో సలాఉద్దీన్ ఓవైసీ గెలిచారు. అసదొద్దీన్ ఓవైసీ రెండుసార్లు (94, 99) గెలిచారు.
- **బేగంబజార్:** 1952లో కాశీనాథరావు వైద్య, 1957లో జేవీ నర్సింగరావు, 1962లో కే సీతయ్యగుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జేవీ నర్సింగరావు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందారెడ్డి క్యాబినెట్‌లలో పనిచేశారు. 1969లో కాసు మంత్రివర్గంలో జేవీ నర్సింగరావు ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు.
- **హైకోర్టు నియోజకవర్గం:** 1957, 62లలో ఉండేది. 1957లో గోపాలరావు ఎక్బోటే, 1962లో బీ రాందేవ్ గెలిచారు.
- **సుల్తాన్‌బజార్:** 1957, 62లలో నియోజకవర్గంగా ఉండేది. 1957, 62లో వాసుదేవ కృష్ణాజీ గెలిచారు.
- **చాదర్‌ఘాట్:** 1952లో మాత్రమే ఉంది. గోపాలరావు ఎక్బోటే భన్వర్‌లాల్‌పై గెలిచారు.
- **పత్తర్‌ఘట్టి:** 1957, 62లలో నియోజకవర్గంగా ఉండేది. 1957లో మాసుమాబేగం, 62లో ఎస్ సలాఉద్దీన్ ఓవైసీ గెలిచారు.
- **శాలిబండ:** 1952లో మాసుమాబేగం గెలిచారు.
- **హైదరాబాద్:** 1962లో సుమిత్రాదేవి ఆర్ చందర్‌పై గెలిచారు.
- **హైదరాబాద్ సిటీ:** 1952లో సయ్యద్ హసన్ మీర్ మహ్మద్ అలీ ఖాన్‌పై గెలిచారు.
- **జూబ్లీహిల్స్:** 1957, 60, 62లలో నియోజకవర్గంగా ఉంది. 1957లో ద్విసభ్య నియోజకవర్గంగా ఉన్న ఇక్కడి నుంచి సుమిత్రాదేవి, ఎస్ మోహిద్ నవాబ్ జంగ్ గెలిచారు. 1960లో ఉప ఎన్నికలో, 62లో జరిగిన ఎన్నికల్లో రోడా హెచ్‌పీ మిస్త్రీ గెలిచారు.
- **సోమాజిగూడ:** 1952లో కేవీ రంగారెడ్డి గెలిచారు. 1957లో (ద్విసభ్య) కేవీ రంగారెడ్డి, వీ రామారావు గెలిచారు. కేవీ రంగారెడ్డి నీలం సంజీవరెడ్డి క్యాబినెట్‌లో, 69లో దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో డిప్యూటీ సీఎంగా పనిచేశారు.

సిలివేరు లింగమూర్తి
సబ్జెక్టు నిపుణులు
హైదరాబాద్
9951061289



ప్రతిభకు పరీక్ష

1. దేశంలో మొదటి పబ్లిక్ సైకిల్ షేరింగ్ సిస్టం పథకం 'ట్రిన్ ట్రిన్'ను జూన్ 4 ప్రారంభించారు. మొత్తం 450 సైకిళ్లను ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. పర్యావరణ రక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా పలు పట్టణాల్లో పీబీఎస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. దేశంలో ఈ పథకాన్ని మొదట ఏ నగరంలో ప్రారంభించారు?
   1) మైసూర్ 2) బెంగళూరు
   3) పుణె 4) నాగపూర్
2. రాష్ట్రంలో ఒంటరి మహిళా పెన్షన్ పథకాన్ని ఏ రోజున ప్రారంభించారు?
   1) జూన్ 2 2) జూన్ 4
   3) జూన్ 3 4) జూలై 5
3. 'మేడ్ ఇన్ ఇండియా' పుస్తక రచయిత?
   1) త్రిపాఠి లహరి 2) అనుజా చౌహాన్
   3) ఆకాశ్ చోప్రా 4) అరుంధతీరాయ్
4. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కొత్త చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) సంజీవ్ సింగ్ 2) అరుణ్‌రాయ్
   3) బి. అశోక్ 4) సంజయ్ సింగ్
5. జూన్ 23న కేంద్రం విడుదల చేసిన స్మార్ట్ సిటీస్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న పట్టణం?
   1) తిరువనంతపురం 2) కరీంనగర్
   3) రాయ్‌పూర్ 4) మైసూర్
6. జూన్ 5న నాటోలో సభ్యత్వం తీసుకున్న దేశం (29వ)?
   1) మాంటినిగ్రో 2) రష్యా
   3) యుగోస్లోవియా 4) దక్షిణ సూడాన్

సమాధానాలు గురువారం నిపుణలో...

1-1, 2-2, 3-4, 4-1, 5-1, 6-1

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
మంగళవారం 1 ఆగస్టు 2017
WWW. NTNEWS.COM

చైతూ డైరెక్షన్?



నాగచైతన్య

'ప్రేమమ్' 'రారండోయ్ వేడుక చూద్దాం' చిత్రాలతో వరుస విజయాల్ని సొంతం చేసుకున్నారు నాగచైతన్య. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'యుద్ధం శరణం' త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తర్వాత చందు మొండేటి దర్శకత్వంలో నాగచైతన్య ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. 'ప్రేమమ్' చిత్రం ద్వారా భారీ సక్సెస్ సాధించిన ఈ ద్వయం కలయికలో రూపొందనున్న ఈ చిత్రం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఇదిలా వుండగా ఈ సినిమాలో నాగచైతన్య చిత్ర దర్శకుడి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. 'ఏ మాయ చేశావే' చిత్రంలో చైతూ ఫిల్మ్ డైరెక్టర్ కార్తీక్ పాత్రలో మెప్పించారు. మరోమారు ఆయన డైరెక్టర్ పాత్రలో కనిపించనుండటం ఆసక్తిగా మారింది. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమాలో నాగచైతన్య సరికొత్త పంథాలో దర్శనమిస్తారని చెబుతున్నారు. ఈ నెలలోనే చిత్రాన్ని సెట్స్‌మీదుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



అబ్బాయితో బాబాయ్



వెంకటేష్

వెంకటేష్, రానా కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కనున్నట్లు చాలా కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి సినిమా కోసం అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం వెంకటేష్, రానా కలిసి ఓ తమిళ రీమేక్‌లో నటించనున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే...మాధవన్, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'విక్రమ్‌వేదా' చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు చక్కటి వసూళ్లను సాధిస్తున్నది. ఓ ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుకు, గ్యాంగ్‌స్టర్‌కు మధ్య వైరం నేపథ్యంలో క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీస్టారర్‌లో వెంకటేష్, రానా కథానాయకులుగా నటించనున్నట్లు తెలిసింది. వారిద్దరితో దర్శకనిర్మాతలు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మాతృక నిర్మాత, వెంకటేష్‌తో 'గురు' చిత్రాన్ని తెరకెక్కించిన శశికాంత్ తెలుగు రీమేక్‌ను రూపొందించనున్నట్లు సమాచారం.



చిత్ర పరిశ్రమ మంచి, చెడుల పట్ల పూర్తి అవగాహన కలిగిన నిర్మాత పి.కిరణ్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌కు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని అన్నారు ప్రముఖ నటుడు చిరంజీవి. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పి.కిరణ్‌కు చిరంజీవి అభినందనలు తెలియజేశారు. కిరణ్ ఎన్నిక చిత్ర పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.



అశోక్

'సినిమా బ్యాక్‌డ్రాప్‌లో సాగే అందమైన ప్రేమకథ ఇది. ఓ దర్శకుడికి, ఫ్యాషన్‌డిజైనర్ మధ్య మొదలైన ప్రేమ చివరకు ఏ మజిలీకి చేరుకుందనేది చిత్ర ఇతివృత్తం' అని అన్నారు అశోక్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'దర్శకుడు'. సుకుమార్ రైటింగ్స్ పతాకంపై బీఎన్‌సీఎస్‌పీ విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తిలతో కలిసి సుకుమార్ నిర్మిస్తున్నారు. హరి ప్రసాద్ జక్కా దర్శకుడు. ఈ నెల 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో అశోక్ పాత్రికేయులతో పంచుకున్న ముచ్చట్లివి....

సలహా జీవితాన్ని మార్చింది!

ప్రముఖ దర్శకుడు సుకుమార్, హరి ప్రసాద్ జక్కా మంచి మిత్రులు. హరిప్రసాద్ సిద్ధం చేసిన కథ నచ్చడంతో ఆయన్నే ఈ సినిమాకు దర్శకత్వం వహించమని సుకుమార్ సలహా ఇచ్చారు. ఆ సలహా నా జీవితాన్ని మలుపుతిప్పింది. ఈ సినిమాతో నన్ను హీరోను చేయాలని హరి ప్రసాద్ నిర్ణయించుకున్నారు. ఆయన మాటలు వినగానే సుకుమార్ షాకయ్యారు. సుకుమార్ మా బాబాయి కాబట్టి చిన్నప్పటి నుంచి నేనేంటో ఆయనకు బాగా తెలుసు. 'నలుగురి ముందు మాట్లాడాలంటేనే భయపడే అశోక్ హీరోగా వద్దు. కొత్తవాళ్లతో చేద్దాం' అని సుకుమార్ అన్నారు. కానీ హరిప్రసాద్ మాత్రం పట్టుబట్టి నాతోనే ఈ సినిమా చేయాలని నిశ్చయించుకున్నారు. దర్శకత్వం, నటన రెండింటికి మంచి సంబంధం ఉంటుంది కాబట్టి వచ్చిన అవకాశాన్ని వదులుకోవడం మంచిది కాదనే ఆలోచనతో ఈ సినిమాను అంగీకరించాను.

వారిద్దరి నిర్ణయంపైనే..

దర్శకుడు సుకుమార్‌తో పాటు హరిప్రసాద్ నిర్ణయంపైనే నా భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అవకాశాలు వస్తే నటించడానికి సిద్ధమే. దాంతో పాటు ఎప్పటికైనా ఓ సినిమాకు దర్శకత్వం వహిస్తాను. ఏదైనా ఈ సినిమా ఫలితాన్ని బట్టే వుంటుంది.

వారివల్లే ప్రేక్షకులకు చేరువైంది...

నటుడిగా నాకు ఈ సినిమా మంచి గుర్తింపును తెచ్చిపెడుతుందనే నమ్మకముంది. ఎన్టీఆర్,రామ్ చరణ్, అల్లు అర్జున్ లాంటి అగ్రనటులు ప్రచార కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం మా సినిమాకు ఉపకరించింది. మేము నమ్ముకున్న కథను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి వారు తోడ్పడ్డారు. సాయికార్తీక్ చక్కటి బాణీలనిచ్చారు. 'నీ మనసింతేనా' పాటంటే నాకు చాలా ఇష్టం.

సుకుమార్ ప్రభావం ఉంది...

'వన్ నేనొక్కడినే' సినిమాకు సుకుమార్ వద్ద దర్శకత్వ విభాగంలో నేను పనిచేశాను. అందులో ఓ సన్నివేశానికి సంబంధించి నేను రాసిన వెర్షన్ ఆయనకు నచ్చింది. ఆ సమయంలో సుకుమార్ సెట్స్‌లో ఎలా ఉంటారు? సన్నివేశాలు బాగా రావడం కోసం ఆయన పడే తపన, కాస్ట్యూమ్స్, దర్శకత్వ టీమ్ సరిగా లేకపోతే ఆయన ఎలా ప్రతిస్పందిస్తారో ప్రత్యక్షంగా చూశాను. ఆయన ప్రభావం నాపై తప్పకుండా ఉంటుంది. 'దర్శకుడు' సినిమాలో కొంత ఆయన బాడీలాంగ్వేజ్‌ను అనుకరించే ప్రయత్నం చేశాను. చిత్ర దర్శకుడు హరిప్రసాద్‌కు పదేళ్లుగా సుకుమార్‌తో అనుబంధం ఉంది. కొన్ని సన్నివేశాల్ని సుకుమార్ జీవితం నుంచే స్ఫూర్తి పొంది తెరకెక్కించారు. ఓ సందర్భంలో కోపంతో కుర్చీని విసిరే సీన్ సరిగా రాకపోవడంతో సుకుమార్‌ను తలచుకో అదే బాగా వస్తుందని హరి ప్రసాద్ చెప్పారు. ఆయన చెప్పినట్లే చేశాను.

బాబాయ్ సంతోషంగా ఉన్నారు..

బాబాయ్ సుకుమార్ ఈ సినిమా చూసి హ్యాపీగా ఫీలయ్యారు. బాగా నటించానని మెచ్చుకున్నారు. వాయిస్ బాగుందని ఆయన కాంప్లిమెంట్ ఇవ్వడం ఆనందంగా ఉంది.

మై లిటిల్ ఏంజెల్...

తమ చిన్నారుల మోములో విరిసే చిరునవ్వులే అమ్మానాన్నల గుండెల్లో కోటి వెలుగుల్ని నింపుతాయి. జిలిబిలి పలుకులు, చిట్టిపొట్టి మాటలతో ఇల్లంతా నడయాడుతు వారు చేసే చిలిపి చేష్టలతో తల్లిదండ్రులు పరమానందభరితులవుతారు. పై ఫొటోను చూస్తే అల్లు అర్జున్ అదే ఆనందానుభూతికి లోనవుతున్నట్లు కనిపిస్తున్నది. తన ముద్దుల తనయ అర్హా ఫొటోను సోమవారం ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు అల్లు అర్జున్. 'నేను, నా చిన్నారి దేవత అల్లు అర్హా' అంటూ ఫొటోకు అందమైన వ్యాఖ్యానాన్ని జత చేశారు. ఈ ఫొటో సోషల్‌మీడియాలో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నది.

ఒక్క ఫైట్...20కోట్లు!



మహేష్‌బాబు

మహేష్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న 'స్పైడర్' చిత్రంలోని ఓ కీలక పోరాటఘట్టం కోసం దాదాపు 20కోట్లు వెచ్చించారనే వార్త దక్షిణాది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలో మహేష్‌బాబు పోలీస్ గూఢచారి పాత్రలో కనిపిస్తారని చెబుతున్నారు. సస్పెన్స్, థ్రిల్లర్ అంశాల మేళవింపుతో దర్శకుడు మురుగదాస్ ఈ చిత్రాన్ని స్టైలిష్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే మహేష్‌బాబు, ప్రతినాయకుడు ఎస్.జె.సూర్య మధ్య ఓ పోరాట ఘట్టాల్ని తెరకెక్కించారు. ఎనిమిది నిమిషాల పాటు సాగే ఈ ఎపిసోడ్ సినిమాకు ప్రధానాకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం చెబుతున్నది. కథాగమనంలో కూడా ఈ ఫైట్ సీక్వెన్స్ కీలక మలుపుగా వుంటుందని తెలిసింది. ఎనిమిది నిమిషాల సన్నివేశం కోసం దాదాపు ఇరవై కోట్ల భారీ వ్యయాన్ని చేశారని సమాచారం. గ్రాఫిక్స్ హంగులతో ఈ పోరాట ఘట్టాల్ని తీర్చిదిద్దారని తెలిసింది. తమిళ, తెలుగు భాషల్లో రూపొందుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నెల 2న 'బూమ్ బూమ్' అనే గీతాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ నెల 9న మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక టీజర్‌ను విడుదల చేయనున్నారు. రకుల్‌ప్రీత్‌సింగ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దసరా కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: సంతోష్‌శివన్, సంగీతం: హేరిస్‌జైరాజ్, ఎడిటింగ్: శ్రీకరప్రసాద్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాత: ఎన్.వి.ప్రసాద్.



త్రిష

కనిపెడితే బహుమతి!

మూడుపదుల వయసు దాటినా వన్నె తరగని సౌందర్యంతో అలరారుతున్నది చెన్నై సొగసరి త్రిష. ప్రస్తుతం ఈ అమ్మడు కథానాయిక ప్రధాన చిత్రాలపై దృష్టిపెడుతూ కెరీర్‌లో దూసుకుపోతున్నది. ఇదిలా వుండగా ఈ సుందరి ట్విట్టర్ వేదికగా అభిమానులకు ఓ బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. వివరాల్లోకి వెళితే...స్వతహాగా త్రిష జంతుప్రేమికురాలన్న విషయం తెలిసిందే. 'పెటా' సంస్థకు త్రిష ప్రచారకర్తగా కూడా పనిచేసింది. ముఖ్యంగా కుక్కలంటే ఈ వయ్యారికి వల్లమాలిన ప్రేమ. ఈ మధ్య కనిపించకుండా పోయిన ఓ కుక్క గురించి త్రిష ట్విట్టర్‌లో ఇచ్చిన ప్రకటన నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నది. సదరు ప్రకటనలో కుక్క ఫొటోను పెట్టిన త్రిష దాని పేరు లుక్ అని తెలిపింది. ఈ కుక్కను పట్టించిన వారిని 30వేల రూపాయల నగదు బహుమతి అందిస్తానని ప్రకటించింది. అయితే తప్పిపోయిన సదరు శునకం ఎవరిదనే విషయంలో త్రిష క్లారిటీ ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ వయ్యారి మోహినీ, గర్జన్ చిత్రాల్లో నటిస్తున్నది.




ప్రణీత

ఎడారి కష్టాలు...

విదేశాల్లో చిత్రీకరణ అనేది స్టార్స్ సినిమాల విషయంలో పరిపాటిగా మారింది. భారీతనం, ప్రత్యేకతతో పాటు విదేశీ అందాలు తమ సినిమాకు అదనపు హంగులుగా ఉపయోగపడుతాయనే నమ్మకంతో విదేశాలకు వెళుతుంటారు. అయితే ఈ విదేశీ పర్యటనలు కొన్ని సందర్భాల్లో తారలను చిక్కుల్లో పడేస్తుంటాయి. కన్నడ సినిమా షూటింగ్ కోసం ఖతార్ దేశానికి వెళ్లిన ప్రణీత దారి తప్పి ఇబ్బందులు పడినట్లు తెలిపింది. శివరాజ్‌కుమార్, ప్రణీత జంటగా కన్నడ భాషలో ఓ సినిమా తెరకెక్కుతున్నది. ప్రస్తుతం ఖతార్‌తోపాటు ఎడారి దేశాల్లో పాటల్ని చిత్రీకరిస్తున్నారు. ఓ రోజు షూటింగ్‌కు ప్యాకప్ చెప్పిన తర్వాత తిరిగి హోటల్‌కు చేరుకునే క్రమంలో చిత్రబృందాన్ని అనుసరిస్తూ ప్రణీత ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ తప్పిదం కారణంగా దారి మళ్లిందట. కొత్త ప్రాంతం కావడంతో ప్రణీత చాలా టెన్షన్ పడినట్లు తెలిసింది. దారి తెలియకపోవడంతో రెండు గంటల పాటు కారులోనే నిరీక్షించాల్సివచ్చిందట. జీపీఎస్ సాంకేతిక పరిజ్ఞానంతోపాటు స్థానికుల సహాయంతో చివరకు తాము బస చేసిన హోటల్ మార్గం తెలుసుకొని చిత్రబృందాన్ని కలుసుకున్నట్లు ప్రణీత తెలిసింది. తన జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకమిదని ఆమె తెలిపింది.

నో బ్రేక్...నో సాంగ్స్



శింబు

తమిళ నటుడు శింబు హిట్ అనే మాట విని చాలా కాలమైంది. గత కొన్నేళ్లుగా ఆయన నటించిన సినిమాలు పరాజయం పొందాయి. తనకు పూర్వవైభవాన్ని తెచ్చిపెట్టడంతో పాటు విజయాల బాట పట్టిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్న తాజా చిత్రం 'ఏఏఏ' అతడికి నిరాశనే మిగిల్చింది. దాంతో శింబు సినీ కెరీర్ ముగిసిపోయిందని, అతడు నటనకు గుడ్‌బై చెప్పబోతున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే ఈ పుకార్లకు ఫుల్‌స్టాప్ పెడుతూ తాజాగా మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు శింబు. తాను కథానాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో ఓ సినిమాను మొదలుపెట్టబోతున్నట్లు సోమవారం శింబు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఈ సినిమాలో పాటలు, విశ్రాంతి ఉండవని తెలిపారు. ఇప్పటివరకూ వెండితెరపై చూడని వింతలను ఈ సినిమాలో చూడనున్నారని ఆయన పేర్కొన్నారు. శింబు తండ్రి టి.రాజేందర్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.



హరిత స్ఫూర్తి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తితో కొనసాగుతున్నది. సోమవారం పర్యాటక శాఖ, పర్యాటక అభివృద్ధి సంస్థ, స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మొక్కలు నాటారు. భారత మహిళా క్రికెట్ టీం కెప్టెన్ మిథాలీరాజ్ ఎల్‌బీస్టేడియంలో మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్‌టీడీసీ చైర్మన్ పేర్వారం రాములు, సాట్స్ చైర్మన్ ఆల వెకంటేశ్వర్‌రెడ్డి, పర్యాటకశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, టీఎస్‌టీడీసీ ఎండీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, సాట్స్ ఎండీ దినకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

చిన్నోడి గుండెకు సీఎం సాయం

గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి సీఎం కేసీఆర్ అండ
ఆపరేషన్ చేయించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఆదేశం

చేర్యాల: గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న ఏడేండ్ల బాలుడికి సీఎం కే చంద్రశేఖర్ రావు అండగా నిలిచారు. బాలుడు పడుతున్న ఇబ్బందిపై గతనెల 29న 'నమస్తే తెలంగాణ' సిద్దిపేట జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురితమైన 'చిన్నోడి గుండెకు పెద్ద కష్టం' కథనానికి సీఎం స్పందించారు. బాధితుడికి వెంటనే గుండె మార్పిడి చేయించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డిని ఆదేశించారు. కలెక్టర్ స్పందించి డీఎంహెచ్‌వో, తహసీల్దార్‌ను బాధితుడి ఇంటికి పంపించి పూర్తి వివరాలు సేకరించారు. చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన బోకూరి లావణ్య, బాల్‌రెడ్డి దంపతుల కుమారుడు లిఖిత్ రెడ్డి(7) శ్వాస, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కేర్ దవాఖానలో పరీక్షలు నిర్వహించగా బాలుడి గుండెకు 4 రంధ్రాలు ఉన్నాయని గుర్తించారు. చిన్న వయసు కావడంతో ఆపరేషన్ చేయడం కుదురదని చెప్పారు. రెండేండ్లు మందులు వాడినా ఫలితం లేకపోవడంతో యశోద దవాఖానకు తీసుకెళ్లారు. వారు నిపుణులతో సంప్రదించిన తర్వాత ఆపరేషన్ చేసేందుకు ముందుకొచ్చారు. ఇందుకు రూ.60 లక్షలు ఖర్చవుతుందని చెప్పారు. అంత స్థోమత లేకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురై ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయాన్ని మూడు రోజుల కిందట 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తీసుకొచ్చింది. బాలుడి పరిస్థితిని చూసి సీఎం కేసీఆర్ చలించిపోయారు. బాలుడికి వైద్య సేవలు అందించాల్సిన బాధ్యతను సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డికి అప్పగించారు. దీంతో యశోద, కేర్ దవాఖానల వైద్య నిపుణులతో, వైద్యారోగ్యశాఖ సమన్వయంతో బాలుడికి గుండె మార్పిడి, ఇతరత్రా శస్త్రచికిత్సలు, వైద్య పరీక్షలు చేయించాలని కలెక్టర్ సోమవారం డీఎంహెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలతో డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రవీణ్‌చందర్, చేర్యాల తహసీల్దార్ విజయసాగర్, ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ కలిసి లిఖిత్‌రెడ్డి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించారు. బాలుడికి వైద్య పరీక్షల అనంతరం నిపుణుల సూచన మేరకు గుండె ఆపరేషన్ కోసం ప్రభుత్వం తరపున సాయం చేయనున్నట్టు వెల్లడించారు. డీహెచ్‌ఎంవో, తహసీల్దార్ మంగళవారం లిఖిత్‌రెడ్డిని వైద్యపరీక్షల కోసం హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తీసుకెళ్లనున్నారు.



బాలుడి పరిస్థితిని వివరిస్తూ జూలై 29న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనం



తల్లిదండ్రులు లావణ్య, బాల్‌రెడ్డితో లిఖిత్‌రెడ్డి

తీరనున్న కుత్బుల్లాపూర్ దాహార్తి

నియోజకవర్గంలో రూ.220 కోట్లతో ఐదు రిజర్వాయర్లు.. షాపూర్‌నగర్‌లో నిర్మాణం పూర్తి

పేట్‌బషీరాబాద్: ఇంటింటికీ నల్లా ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల దాహార్తి తీరనున్నది. నియోజకవర్గంలో రూ.220 కోట్లతో చేపట్టిన రిజర్వాయర్ల నిర్మాణం ఈ ఏడాది చివరికల్లా పూర్తి కానున్నది. ఇప్పటికే షాపూర్‌నగర్‌లో రిజర్వాయర్ నిర్మాణం పూర్తవగా మిగతా ప్రాంతాలైన జగద్గిరిగుట్ట, గాజులరామారం, పేట్‌బషీరాబాద్, సూరారంలో పనులు జరుగుతున్నాయి. డిసెంబర్ కల్లా పనులు పూర్తయ్యే అవకాశమున్నది.

- గాజులరామారం దేవేందర్‌నగర్ సమీపంలో మూడు మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం జరుగుతున్నది. ప్రధాన రహదారుల వెంట పైప్‌లైన్ పనులు పూర్తవగా అంతర్గత కాలనీల్లో పనులు జరుగాల్సి ఉన్నది. ఈ రిజర్వాయర్ పూర్తయితే ఖైసర్‌నగర్, శివసాయిహిల్స్, మల్లారెడ్డినగర్, మహదేవపురం, ప్రొఫెసర్ జయశంకర్‌నగర్, గాజులరామారం, బాలయ్యనగర్, ప్రకాశం పంతులు నగర్ ప్రాంతాల్లో నీటి సమస్యకు చెక్ పడనున్నది.
- షాపూర్‌నగర్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద ఆరు మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. త్వరలో ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ రిజర్వాయర్ వల్ల సంజయ్‌గాంధీనగర్, హెచ్‌ఎంటీ సొసైటీ, షాపూర్‌నగర్, వివేకానందనగర్, ఖాజాపాన్‌షాప్, కళావతినగర్, శ్రీనివాస్‌నగర్ ప్రాంతాల్లో మూడు వేల వరకు కనెక్షన్లు ఇవ్వొచ్చు.
- పేట్‌బషీరాబాద్ ప్రాంతానికి అల్వాల్ సమీపంలో రిజర్వాయర్ నిర్మాణం జరుగుతున్నది. ఇక్కడ ఒక మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ ప్రజలకు అందుబాటులోకి రానున్నది. బీహెచ్‌ఈఎల్ ఆర్ అండ్‌డీ కాలనీ, గంగా ఎన్‌క్లేవ్, పైప్‌లైన్ రోడ్, బాలాజీ వైద్యశాల, ఎన్‌సీఎల్ సౌత్, అంగడిపేట, పేట్‌బషీరాబాద్ తదితర ప్రాంతాల్లో నీటి సమస్య తీరనున్నది.
- జగద్గిరిగుట్టలో ఏడు మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీని నుంచి ఇంద్రానగర్, రొడామేస్త్రినగర్, చంద్రగిరినగర్, ప్రకాశంపంతులునగర్, శ్రీనివాసనగర్, జగద్గిరిగుట్టలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా జరుగనున్నది.
- సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప సమీపంలో 7.5 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయి. ఈ రిజర్వాయర్‌తో సూరారం గ్రామం, షిర్డీ సాయిబాబానగర్, సూరారంకాలనీ, పాండుబస్తీ, సుభాశ్‌నగర్ తదితర ప్రాంతాలకు తాగునీరు సరఫరా కానున్నది.



షాపూర్‌నగర్‌లో నిర్మించిన రిజర్వాయర్

డిసెంబర్‌కల్లా నీటి సరఫరా..



ఇప్పటికే ప్రధానమైన పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయి. అంతర్గత పైప్‌లైన్ పనులు జరుగుతుండగా, అవసరమైన ప్రాంతాల్లో సర్వే చేసి అక్కడ సైతం పైప్‌లైన్ వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. తాగునీరు కలుషితమవుతున్న ప్రాంతాలను గుర్తించాం. అన్ని ప్రాంతాల ప్రజలకు తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నాం.

- నరేందర్, షాపూర్‌నగర్ డీజీఎం

12 దాటితే వేటే

- ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా
- నేటి నుంచి పాయింట్ల పద్ధతి అమలు
- 12 పాయింట్లు నిండితే లైసెన్స్ రద్దు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడేవారు ఇకపై ఒకటికి రెండుసార్లు చూసుకొని వాహనం నడుపాల్సిందే. దొరికితే చలాన్లు కట్టేద్దాంలే అని నిర్లక్ష్యంగా ఉంటే ఏకంగా జైలు శిక్ష పడే అవకాశం ఉన్నది. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ ఉల్లంఘనులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు మంగళవారం నుంచి 'పెనాల్టీ పాయింట్ల' విధానాన్ని అమల్లోకి తీసుకొస్తున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా పెనాల్టీ పాయింట్ల విధానాన్ని ప్రవేశ పెట్టింది. లైసెన్స్ నంబర్ మీదుగా ఈ పాయింట్ల విధానం కొనసాగనున్నది. పది రోజులుగా ఈ విధానంపై ట్రాఫిక్, ఆర్టీఏ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. నిబంధనలు పాటించని వారిపై ఒక పక్క ఈ-చలాన్‌లు జారీ చేస్తూనే మరో పక్క వాటికి సమాంతరం గా పాయింట్లు జత చేయనున్నారు. నేరాన్ని బట్టి పాయింట్లు కేటాయిస్తారు. వివరాలను ఎప్పటికప్పుడు ఆర్టీఏ డేటా బేస్‌లో నమోదు చేస్తారు. వాహనదారుడికి రెండేండ్లలోపు 12 పాయింట్లు జత అయితే అతడి లైసెన్స్ వెంటనే రద్దవుతుంది. లర్నింగ్ లైసెన్స్‌తో వాహనాలు నడిపేవారికి 5 పాయింట్లనే గడువుగా నిర్ధారించారు. 5 పాయింట్లు నిండగానే లర్నింగ్ లైసెన్స్ రద్దవుతుంది. దీంతో ఆ వ్యక్తి మళ్లీ కొత్త లర్నింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసి ప్రాథమిక పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది. రద్దయిన సమయంలో వాహనం నడిపితే లైసెన్స్ లేనట్టే పరిగణిస్తూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేస్తారు. దీంతో న్యాయస్థానం మూడు నెలలు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.



నేరం	జరిమానాల పాయింట్లు
సీట్ బెల్ట్, హెల్మెట్ లేనివారికి:	1
రాంగ్‌రూట్ డ్రైవింగ్:	2
సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ క్రాసింగ్:	2
ప్రమాదకర డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్:	2
నిర్ధారిత వేగాన్ని మించి 40 కి.మీ వేగంతో వెళ్తే:	2
నిర్ధారిత వేగాన్ని మించి 40 కి.మీ పైగా వేగంతో వెళ్తే:	3
ఆటోలో కెపాసిటీకి మించి ప్రయాణికులు ఉంటే:	1
గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే:	2
టూవీలర్ డ్రంకెన్ డ్రైవ్:	3
ఫోర్ వీలర్ డ్రైవర్ డ్రంకెన్‌డ్రైవ్:	4
బస్సులు, క్యాబ్స్, ఆటో డ్రైవర్లు డ్రంకెన్ డ్రైవ్:	5
రేసింగ్, ట్రయల్ స్పీడ్ డ్రైవింగ్:	3
హైవేపై అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపడం:	2
రోడ్డు భద్రత ఉల్లంఘన:	2
ఇన్సూరెన్స్ లేకుండా పట్టుబడితే:	2
ప్రమాదకరమైన వస్తువులు రవాణా చేస్తున్న వాహనాలకు పబ్లిక్ లయబులిటీ సర్టిఫికెట్ లేకుంటే	2
కాగ్నిజబుల్ నేరాలు ఉంటే..	
ఐపీసీ 279/336/337/338 సెక్షన్లకు:	2
ఐపీసీ 304(ఎ)/304(2) సెక్షన్లకు:	5
దోపిడీలు, గొలుసు దొంగతనాలు వంటి నేరాలకు:	5

బతుకమ్మ పండుగను స్వయంగా తిలకిస్తా

- పర్యాటకశాఖ కార్యదర్శికి ప్రతిపాదించిన జమైకా సెనెట్ ఉపాధ్యక్షుడు
- తెలంగాణ, జమైకా బంధాన్ని బలోపేతం చేద్దామని సూచన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే బతుకమ్మ పండుగను స్వయంగా తిలకించేందుకు తాను ఆసక్తితో ఉన్నానని జమైకా సెనెట్ ఉపాధ్యక్షుడు ఐబైన్ హిల్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ కార్యదర్శి తెలంగాణలో ఉన్న చారిత్రక కట్టడాలను, వరంగల్ పట్టణ విశేషాలను, రామప్ప దేవాలయం, లక్నవరం ఐలాండ్ విశేషాలను జమైకా సెనెట్ ఉపాధ్యక్షుడికి వివరించారు. తెలంగాణ పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉన్నాయని ఐబైన్ హిల్ ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే బతుకమ్మ పండుగకు తాను స్వయంగా హాజరవుతానన్నారు. జమైకాతోపాటు కరేబియన్ దీవుల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు భారతదేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు తెలంగాణకు కూడా వస్తున్నారన్నారు. తెలంగాణ-జమైకా మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు క్రియాశీలంగా ముందుకు సాగుదామని ప్రతిపాదించారు. పరిశ్రమల పరంగా, వ్యవసాయంలో తెలంగాణ ప్రగతి ఆకర్షణీయంగా ఉన్నదని అభినందించారు. టూరిజం ప్రదేశాల గురించి జమైకా వాసులకు అవగాహన కల్పించేందుకు త్వరలో విస్తృతస్థాయి చర్చ జరిపి అనంతరం పర్యాటక రోడ్‌షోలు నిర్వహిద్దామని ప్రతిపాదించారు. సమావేశంలో జమైకాలో భారత రాయబారి సేవ్లానాయక్, డాక్టర్ మూర్తి దేవరబొట్ల తదితరులు పాల్గొన్నారు.



మునగనూర్‌లో నందిని సీడ్స్ కంపెనీని సీజ్ చేస్తున్న అధికారులు

రెండు నకిలీ విత్తన గోదాములు సీజ్

హయత్‌నగర్: నకిలీ విత్తనాలు తయారు చేస్తున్న గోదాములను పోలీసులతో కలిసి రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్ గ్రామంలోని 'సృష్టి' విత్తనాల తయారీ కేంద్రం, మునగనూర్ గ్రామంలోని 'నందిని' విత్తనాల కంపెనీలో నకిలీ విత్తనాలు తయారు చేస్తున్నట్టు సమాచారం అందుకున్న వ్యవసాయశాఖ, రెవెన్యూ అధికారులు ఈ మధ్య తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా విత్తనాల నమూనాలను ల్యాబ్‌కు తరలించి పరీక్షించగా అవి నకిలీగా తేలింది. దీంతో తహసీల్దార్ విజయ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, పోలీసులతో కలిసి సోమవారం తొర్రూర్, మునగనూర్ గ్రామాల్లోని సృష్టి, నందిని విత్తన తయారీ గోదాములను సీజ్ చేశారు.

గంజాయి అమ్ముతున్న బాలుడి అరెస్ట్

అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ: గంజాయి అమ్ముతున్న ఓ బాలుడిని సనత్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు డీసీపీ సాయిశేఖర్ తెలిపారు. సనత్‌నగర్ ఎస్ఆర్‌టీ 1267 వద్ద గంజాయి ప్యాకెట్లతో సంచరిస్తున్న బాలుడి(12)ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడి తల్లి రాజేశ్వరి అని, సవతి తండ్రి ఉస్మాన్ అలియాస్ జహంగీర్ పూల వ్యాపారం చేస్తారని తెలిసింది. అదనపు ఆర్జన కోసం జహంగీర్ పాతబస్తీ నుంచి గంజాయి తీసుకువస్తే రాజేశ్వరి వాటిని చిన్న ప్యాకెట్లలో నింపి తన ద్వారా కస్టమర్లకు అందిస్తుందని బాలుడు చెప్పాడు. పోలీసులు ఫతేనగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లగా అప్పటికే రాజేశ్వరి, ఉస్మాన్ పరారయ్యారు. ఇంట్లో నుంచి 3.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నామని, బాలుడిని అబ్జర్వేషన్ హోంకు తరలించామని డీసీపీ తెలిపారు. సమావేశంలో బాలానగర్ ఏసీపీ గోవర్ధన్, సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరంచేస్తే దొరికిపోతారు

- హైదరాబాద్ క్లూస్ టీమ్ వద్ద అత్యాధునిక పరికరాలు
- చిటికెలో ఫలితం అందిస్తూ నేరస్తులను గుర్తించడంలో సాయం
- అత్యాధునిక టెక్నాలజీలో దేశంలోనే బెస్ట్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: డ్రగ్స్.. కాల్పులు.. హత్య.. బాంబు పేలుళ్లు.. దోపిడీలు.. దొంగతనాలు.. ఇలా ఎలాంటి నేరం జరిగినా నేరస్తులు తప్పించుకోకుండా పక్కా ఆధారాలను సేకరించడంలో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ క్లూస్ టీమ్ ముందుంటున్నది. సేకరించిన ఆధారాలను పరీక్షించేందుకు అత్యాధునిక నానో టెక్నాలజీతో తయారు చేసిన పరికరాలు వాడుతూ దేశంలోనే బెస్ట్ టీమ్‌గా గుర్తింపు సాధించింది. అభివృద్ధి చెందిన అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఇజ్రాయెల్ వంటి దేశాలకే పరిమితమైన అత్యాధునిక పరికరాలు మన హైదరాబాద్ కమిషనరేట్ బృందం వద్ద ఉన్నాయి. హైదరాబాద్ విశ్వనగరంగా రూపాంతరం చెందుతున్న క్రమంలో నేర రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నది. ఇందులో భాగంగా నేరాలను నివారించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. మరోవైపు నేరస్తులు తప్పించుకోకుండా, అమాయకులు అనవసరంగా కేసుల్లో ఇరుక్కోకుండా ఉండేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నది. ఇటీవల ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్న డ్రగ్స్ విక్రేతల వద్ద లభ్యమైన వివిధ రకాల డ్రగ్స్‌ను నిమిషాల వ్యవధిలోనే విశ్లేషించి నివేదిక ఇచ్చారు. హైదరాబాద్ క్లూస్ టీమ్‌లోని ఫోరెన్సిక్ విభాగంలో నిష్ణాతులైన 50 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఇంత మంది సిబ్బందిని కలిగి ఉన్న క్లూస్ టీమ్ దేశంలో మరెక్కడా లేకపోవడం విశేషం. ఈ సిబ్బంది అంతా అత్యాధునిక టెక్నాలజీని వాడడంతో నైపుణ్యం కలిగినవారే. కమిషనరేట్‌లోని ఐదు జోన్లకు విడిగా క్లూస్‌టీమ్స్ పనిచేయడం కూడా మన నగరమే దేశంలోని ఇతర మహా నగరాలకు ఆదర్శం.



ఎక్స్ క్యాట్



రాష్ట్రంలో బయటపడుతున్న డ్రగ్స్ దందాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. నిందితుడి వద్ద లభించింది ఏ రకమైన డ్రగ్ అనేది వెంటనే నిర్ధారించడానికి 'ఎక్స్ క్యాట్' అనే పరికరాన్ని వాడుతున్నారు. దర్యాప్తు అధికారులు పంపించిన పదార్థాన్ని ఎక్స్ క్యాట్‌లో ఉండే క్యాడ్రేజీల్లో వేసి పరీక్షించి అది ఏ రకమైన డ్రగ్ అనేది తేలుస్తారు. నానో టెక్నాలజీతో పనిచేసే ఈ యంత్రం ఆప్టికల్స్ రీడర్స్ సాయంతో శాంపిల్‌ను విశ్లేషించి నిమిషం వ్యవధిలోనే ఫలితాన్ని వెల్లడిస్తుంది. పేలుళ్లు జరిగినప్పుడు ఘటనాస్థలంలో లభ్యమైన అవశేషాలను ఈ పరికరం సాయంతో విశ్లేషించి పేలుళ్లకు వాడిన పదార్థాలను నిర్ధారిస్తారు. రెండు నెలల కిందట ఇబ్రహీంపట్నంలో కెమికల్స్ డబ్బాల వల్ల పేలుళ్లు జరిగాయి. ఆ పేలుడు ఎందుకు సంభవించిందో పాత యంత్రాలు గుర్తించలేకపోయాయి. హైదరాబాద్ క్లూస్ టీమ్ వద్ద ఉన్న ఎక్స్ క్యాట్‌తో ఏయే రసాయనాల వల్ల పేలుడు జరిగిందో విశ్లేషించగలిగారు.

బుల్లెట్ హోల్ టెస్టింగ్ కిట్



వ్యక్తికి బుల్లెట్ గాయాలైనప్పుడు 'బుల్లెట్ హోల్ టెస్టింగ్ కిట్'ను వినియోగిస్తారు. ఈ పరికరంతో ఒక వ్యక్తి శరీరంలోకి బుల్లెట్ దూసుకుపోయిన కోణం, బుల్లెట్ బయటకు వచ్చిన తీరును గుర్తిస్తారు. శరీరంపై ఉండే పేలుడుకు సంబంధించిన అవశేషాలను ఈ పరికరంలోని ఫిల్టర్ పేపర్లతో సేకరిస్తారు. ఈ సమయంలో శరీరంపై ఉండే అతి సూక్ష్మమైన కణాలను సైతం సేకరించే వీలుంటుంది. సేకరించిన క్లూస్‌తో ఎక్స్‌క్యాట్ యంత్రంతో ఒక నిర్ధారణకు వస్తారు.

3డీ స్కానర్‌తో సీన్ రీ కన్‌స్ట్రక్షన్

3డీ స్కానర్‌ను ఉపయోగించి సంఘటనాస్థలాన్ని స్కాన్ చేస్తారు. ఈ యంత్రం ఘటనాస్థలాన్ని భిన్న కోణాల్లో స్కానింగ్ చేస్తుంది. నేరం జరిగిన తీరుపై అధికారులు ఒక నిర్ధారణకు రావడంలో సాయం చేస్తుంది. ఉదాహరణకు కాల్పులు జరిగితే ఎంత దూరం నుంచి కాల్చితే వ్యక్తికి ఎలాంటి ప్రమాదం జరుగుతుంది అనే సమాచారాన్ని స్కానర్ అందిస్తుంది. దీంతో నేరం జరిగిన సీన్‌ను రీ కన్‌స్ట్రక్షన్ చేసి సుక్ష్మమైన ఆధారాలను సేకరిస్తారు.

నకిలీ కరెన్సీ, పాస్‌పోర్ట్‌లకు చెక్

క్లూస్‌టీమ్ వద్ద ఉన్న స్కానర్లతో నకిలీ కరెన్సీని, నకిలీ పాస్‌పోర్ట్‌లను ఇట్టే పట్టేయవచ్చు. మన దేశ కరెన్సీతోపాటు, ప్రపంచంలోని ఇతర దేశాలకు చెందిన కరెన్సీని సైతం స్కాన్ చేసే అవకాశం ఉన్నది. మన దేశానికి చెందిన నకిలీ కరెన్సీని వెంటనే గుర్తించే స్కానర్లు, డేటాబేస్‌లు క్లూస్‌టీమ్ వద్ద ఉన్నాయి. వీటి సాయంతో పాస్‌పోర్ట్‌లను, బార్ కోడ్, హాలోగ్రామ్‌లను తనిఖీ చేయవచ్చు.

నార్కొటిక్ స్ప్రే అండ్ టెస్ట్ కిట్



అధికారులకు పట్టుబడిన డ్రగ్‌పై నార్కొటిక్ స్ప్రే కిట్‌తో స్ప్రే చేసి అందులో ఎలాంటి డ్రగ్ ఉందో కనిపెడుతారు. స్ప్రే చేసినప్పుడు డ్రగ్ రంగు మారే విధానాన్ని బట్టి అది ఏ రకమైన మాదకద్రవ్యమో గుర్తిస్తారు. ఇది ఎన్‌సీబీ (నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో) వద్ద మాత్రమే ఉన్నది.

నేరస్తులు పక్కాగా దొరికిపోతారు



హైదరాబాద్ క్లూస్ టీమ్ వద్ద ఉన్న టెక్నాలజీతో నేరానికి సంబంధించి పక్కా ఆధారాలు సేకరిస్తున్నాం. వాటిని శాస్త్రీయ కోణంలో విశ్లేషించి నివేదిక ఇస్తున్నాం. దీంతో నేరస్తులు తప్పకుండా దొరుకడంతోపాటు, తగిన శిక్ష పడే అవకాశం ఉన్నది. హైదరాబాద్‌ను నేరరహిత నగరంగా మార్చేందుకు ప్రభుత్వం వసతులు సమకూర్చుతున్నది.

- వెంకన్న, సైంటిస్ట్, హైదరాబాద్ క్లూస్ టీమ్ హెడ్

విక్రమ్‌గౌడ్‌పై కాల్పుల ఘటనలో పురోగతి

- పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు
- మూడో వ్యక్తి కోసం గాలింపు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: కాంగ్రెస్ నాయకుడు విక్రమ్‌గౌడ్ ఇంట్లో కాల్పుల ఘటన కేసులో పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. పక్కా ప్లాన్ ప్రకారమే ఈ ఘటన జరిగినట్టు ఆధారాలు లభించాయి. కాల్పులతో ఏపీలోని అనంతపురానికి ఉన్న లింకులపై ఆరా తీసి, ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించడంతో మరో వ్యక్తి పాత్ర వెలుగులోకి వచ్చింది. పరారీలో ఉన్న వ్యక్తి కోసం ఏపీ, కర్ణాటకలో పోలీసుబృందాలు గాలిస్తున్నాయి. కాల్పులకు ముందు ఈ ముఠా విక్రమ్‌గౌడ్ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించినట్టు పోలీసుల అదుపులో ఉన్నవారు తెలిపారు. మరోవైపు బంజారాహిల్స్ పోలీసులు విక్రమ్‌గౌడ్ ఇంట్లో నుంచి సేకరించిన దుస్తులు, ఇతర వస్తువులను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు.

అనంతపురం టు కర్ణాటక లింక్!

విక్రమ్‌గౌడ్‌పై కాల్పుల ఘటనలో ఉన్న అనుమానాలపై పోలీసులు శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో విక్రమ్‌గౌడే కాల్పులకు పాల్పడినట్టు కొన్ని ఆధారాలు లభించాయి. తనపై ఇద్దరు ఆగంతకులు వచ్చి కాల్పులు జరిపి పరారయ్యారని విక్రమ్‌గౌడ్ వెల్లడించడంతో వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు, కాల్‌డేటా ఆధారంగా ఆగంతకుల కోసం గాలింపు చేపట్టడంతో రాయలసీమకు చెందిన ఇద్దరు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. వీరు వాడిన బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదుపులో ఉన్న ఇద్దరు మూడో వ్యక్తి గురించి కీలకమైన సమాచారాన్నిచ్చారు. దీంతో మూడో వ్యక్తి కోసం ఏపీ, కర్ణాటకలో గాలింపు చేపట్టారు. పరారీలో ఉన్న ఈ మూడో వ్యక్తికే విక్రమ్‌గౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలిసి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మూడో వ్యక్తి పోలీసులకు చిక్కితే కాల్పుల ఘటనలో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. గన్‌తో వచ్చిన ఆ ఆగంతకుల కోసం పథకంలో భాగంగా విక్రమ్‌గౌడ్ గేట్ తెరిచిపెట్టాడా? అనంతపురం ముఠాకు విక్రమ్‌గౌడ్‌కు సంబంధమేమిటీ? వచ్చిన వారి నుంచి గన్ తీసుకొని తానంతట తాను కాల్చుకున్నాడా? ప్రణాళిక ప్రకారం వచ్చిన వ్యక్తులతోనే కాల్పించుకున్నాడా? వాస్తవంగా ఆగంతకులే కాల్చి వెళ్లారా? అలా కాల్చితే చేతులపైనే ఎందుకు కాల్చారు? అనే సందేహాలపై మూడో వ్యక్తి నుంచే స్పష్టత వస్తుందని పోలీసులు భావిస్తున్నారు. దవాఖానలో చికిత్స పొందుతున్న విక్రమ్‌గౌడ్ పోలీసులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఉన్నతాధికారులు చెప్తున్నారు. ఈ కేసులో పోలీసులు పురోగతి సాధించడంతో మంగళవారం స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం ఉన్నది.

ఏపీఎన్జీవో భవనంపై హైకోర్టు ఉత్తర్వులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ గన్‌ఫౌండ్రీ వద్ద ఉన్న ఏపీఎన్జీవో భవనంపై ఏపీఎన్జీవోకు, భాగ్యనగర్ టీఎన్జీవో సభ్యులకు సోమవారం ఉమ్మడి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. మిగతా సభ్యుల మాదిరిగానే భాగ్యనగర్ టీఎన్జీవో సభ్యులకు సౌకర్యాలు కల్పించాలని ఏపీఎన్జీవోకు హైకోర్టు స్పష్టంచేసింది. ఈ విషయంలో భాగ్యనగర్ టీఎన్జీవో సభ్యులకు కూడా సూచనలు చేసింది. ప్రత్యేక గదులు ఉపయోగించడానికి వీల్లేదని, బోర్డులు తొలిగించాలని స్పష్టంచేసింది. ఏపీఎన్జీవో భవనం కేటాయింపుల వ్యవహారంపై దాఖలైన అప్పీల్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది.

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరు, రంగారెడ్డి జిల్లా

ఫారం-సి
(సెక్షన్ 11 క్రింద 10వ నిబంధనను అనుసరించి)

ఫైల్ నెం. G1/3271/17, తేది: 28-07-2017
గెజిట్ నెం. 22. తేది: 28-07-2017

ప్రాథమిక ప్రకటన

హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ కొరకు మేడిపల్లి గ్రామము, యాచారం మండలము, రంగారెడ్డి జిల్లాలో 2088-03¼ ఎకరముల భూమి అవసరమైనదిగా కలెక్టరు, రంగారెడ్డి జిల్లావారు భావించుచున్నారు. కావున రంగారెడ్డి జిల్లా, యాచారం మండలము, మేడిపల్లి గ్రామములోని పైన పేర్కొన్న పనుల ప్రాతిపదిక కొరకు దిగువ వివరించబడిన విధంగా గుర్తించిన ప్రామాణిక కొలతలు ఎ 245.36 గుంటలు ఎక్కువ లేదా తక్కువ విస్తీర్ణం భూమి యొక్కభాగము భూసేకరణ క్రింద కలదని ప్రకటించడమైనది.

షెడ్యూలు

జిల్లా రంగారెడ్డి మండలము యాచారం గ్రామము మేడిపల్లి

క్రమసంఖ్య	సర్వే నెంబర్	భూమి వ్యవహారం (పట్టా)	భూమి వ్యవహారం (రకం)	సేకరణ విస్తీర్ణం ఎ.గు.	ఆసక్తి గల వ్యక్తుల పేర్లు చిరునామా	సరిహద్దులు సర్వే నెంబర్ ప్రకారం: ఉ	ద	తూ	ప	చెట్లు రకం/సంఖ్య	నిర్మాణములు రకం/విస్తీర్ణం	
1	2	3		4	5	6				7	8	
1.	124/అ	పట్టా	మెట్ట	10.00	వెలిమోని జంగయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	288 297	125 131	122 123	126	-	-	-
2.	124/అ	పట్టా	మెట్ట	1.01	సిందం లావణ్య భర్త గుండాలు, కమిమోని స్వప్న భర్త గణేష్, బయ్యన్నగారి లక్ష్మి భర్త పాండు, గ్రా॥ మేడిపల్లి	288 297	125 131	122 123	126	మామిడి-33 కొబ్బరి-20	1 బోర్‌వెల్	
3.	124/అ-1	పట్టా	మెట్ట	0.20	కమిమోని గణేష్ తండ్రి రాములు గ్రా॥ మేడిపల్లి	288 297	125 131	122 123	126	మామిడి తోట	-	-
4.	124/అ-2	పట్టా	మెట్ట	0.15	కంబోజి భారతమ్మ భర్త ఎల్లేశం గ్రా॥ మేడిపల్లి	288 297	125 131	122 123	126	-	-	-
5.	125/ఆ	పట్టా	మెట్ట	1.09	కంబోజి సద్గుణారెడ్డి తండ్రి యాదయ్య గ్రా॥ మేడిపల్లి	288 297	125 131	122 123	126	కొబ్బరి-8 వేప-2	2 బోర్‌వెల్	
6.	125/ఆ	పట్టా	మెట్ట	3.18	కంబోజి భారతమ్మ భర్త ఎల్లేశం గ్రా॥ మేడిపల్లి	126 124	131	123 105	126	-	-	-
7.	125/ఇ	పట్టా	మెట్ట	0.15	కంబోజి సద్గుణారెడ్డి తండ్రి యాదయ్య గ్రా॥ మేడిపల్లి	126 124	131	123 105	126	-	-	-
8.	125/ఈ	పట్టా	మెట్ట	3.13	కమిమోని గణేష్ తండ్రి రాములు గ్రా॥ మేడిపల్లి	126 124	131	123 105	126	మామిడి-230 చింత-2 టేకు-100 కొబ్బరి-7	2 బోర్‌వెల్ పి.పి. [illegible]	60 చ.గ.
9.	125/ఉ	పట్టా	మెట్ట	0.20	కంబోజి సద్గుణారెడ్డి తండ్రి యాదయ్య గ్రా॥ మేడిపల్లి	126 124	131	123 105	126	-	1 బోర్‌వెల్	-
10.	125/ఊ	పట్టా	మెట్ట	1.29	కంబోజి సద్గుణారెడ్డి తండ్రి యాదయ్య గ్రా॥ మేడిపల్లి	126 124	131	123 105	126	కొబ్బరి-8	-	-
11.	129/అ	పట్టా	మెట్ట	2.00	ఆలిపల్లి పోచయ్య తండ్రి రామచంద్రయ్య జి. అశోక్ గౌడ్ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
12.	129/అ	పట్టా	మెట్ట	0.27	ఆలిపల్లి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	1 బోర్‌వెల్	-
13.	129/అ/2	పట్టా	మెట్ట	0.27	ఆలిపల్లి కిష్టమ్మ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
14.	129/అ/3	పట్టా	మెట్ట	0.26	ఆలిపల్లి నర్సింహ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
15.	129/అ	పట్టా	మెట్ట	1.10	ఆలిపల్లి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
16.	129/ఆ/1	పట్టా	మెట్ట	1.10	ఆలిపల్లి కిష్టమ్మ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
17.	129/ఆ/2	పట్టా	మెట్ట	1.10	ఆలిపల్లి నర్సింహ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
18.	129/ఈ	పట్టా	మెట్ట	3.27	వెంకటరంగ రావు, జి. అశోక్ గౌడ్ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
19.	129/ఈ/1	పట్టా	మెట్ట	1.24	ఆలిపల్లి యాదయ్య తండ్రి రామచంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
20.	129/ఉ	పట్టా	మెట్ట	2.00	ఆలిపల్లి మల్లయ్య తండ్రి రామచంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
21.	129/ఊ	పట్టా	మెట్ట	0.27	ఆలిపల్లి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
22.	129/ఋ	పట్టా	మెట్ట	0.27	ఆలిపల్లి కృష్ణ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
23.	129/ౠ	పట్టా	మెట్ట	0.26	ఆలిపల్లి నర్సింహ గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
24.	129/ఎ	పట్టా	మెట్ట	2.00	ఆలిపల్లి యాదయ్య గ్రా॥ మేడిపల్లి	128	130	126	280	-	-	-
25.	130	పట్టా	మెట్ట	8.24	బాలమోని రాములు తండ్రి లక్ష్మయ్య, జి. అశోక్ గౌడ్ గ్రా॥ మేడిపల్లి	129	131 133	131	131	-	-	-
26.	254/అ	పట్టా	మెట్ట	1.10	బుక్క వెంకయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	చింత-2	-	-
27.	254/ఆ	పట్టా	మెట్ట	1.10	బుక్క కృష్ణయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
28	254/ఇ	పట్టా	మెట్ట	1.10	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
29	254/ఈ	పట్టా	మెట్ట	1.10	బుక్క మల్లయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
30	254/ఉ	పట్టా	మెట్ట	1.33	జోగు చెంద్రయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
31	254/ఊ	పట్టా	మెట్ట	1.33	జోగు బలరాం తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
32	254/ఋ	పట్టా	మెట్ట	0.34	జోగు వెంకయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
33	254/ౠ	పట్టా	మెట్ట	1.10	జోగు పెద్ద చెంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	మామిడి-3	1 బోర్‌వెల్	-
34	254/ఎ	పట్టా	మెట్ట	1.10	జోగు అంజమ్మ తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
35	254/ఏ	పట్టా	మెట్ట	0.33	జోగు బాలయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	మామిడి-1	-	-
36	254/ఐ	పట్టా	మెట్ట	0.33	జోగు వెంకయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
37	254/ఒ	పట్టా	మెట్ట	0.34	జోగు యాదయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
38	254/ఓ	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
39	254/ఔ	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
40	254/అం	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
41	254/అః	పట్టా	మెట్ట	2.20	కల్లం లక్ష్మి గ్రా॥ మేడిపల్లి	261	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	టేకు-82	1 బోర్‌వెల్	-
42	254	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా॥ మేడిపల్లి	262	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
43	255/అ	పట్టా	మెట్ట	0.34	బుక్క వెంకయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	262	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
44	255/ఆ	పట్టా	మెట్ట	0.34	బుక్క కృష్ణయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	263	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
45	255/ఇ	పట్టా	మెట్ట	0.34	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా॥ మేడిపల్లి	264	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
46	255/ఈ	పట్టా	మెట్ట	0.33	బుక్క మల్లయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	265	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
47	255/ఉ	పట్టా	మెట్ట	0.22	బొగ్గు చెంద్రయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	266	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
48	255/ఊ	పట్టా	మెట్ట	0.22	బొగ్గు బలరాం తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	267	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
49	255/ఋ	పట్టా	మెట్ట	0.23	బొగ్గు వెంకయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	268	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
50	255/ౠ	పట్టా	మెట్ట	0.33	బొగ్గు పెద్ద చెంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	269	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
51	255/ఎ	పట్టా	మెట్ట	0.34	బొగ్గు అంజమ్మ తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	270	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
52	255/ఏ	పట్టా	మెట్ట	0.22	బొగ్గు బాలయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	271	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
53	255/ఐ	పట్టా	మెట్ట	0.23	బొగ్గు వెంకయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	272	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
54	255/ఒ	పట్టా	మెట్ట	0.23	బొగ్గు యాదయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	273	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
55	255/ఓ	పట్టా	మెట్ట	1.09	బొగ్గు రాములు తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	274	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
56	255/ఔ	పట్టా	మెట్ట	1.10	బొగ్గు జంగయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	275	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
57	255/అం	పట్టా	మెట్ట	1.10	బొగ్గు యాదయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	276	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
58	255/అః	పట్టా	మెట్ట	1.10	బొగ్గు వెంకయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
59	256/అ	పట్టా	మెట్ట	0.28	బుక్క వెంకయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
60	256/ఆ	పట్టా	మెట్ట	0.28	బుక్క కృష్ణయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
61	256/ఇ	పట్టా	మెట్ట	0.28	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
62	256/ఈ	పట్టా	మెట్ట	0.28	బుక్క మల్లయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
63	256/ఉ	పట్టా	మెట్ట	0.18	జోగు చంద్రయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
64	256/ఊ	పట్టా	మెట్ట	0.19	జోగు బలరాం తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
65	256/ఋ	పట్టా	మెట్ట	0.19	జోగు వెంకయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
66	256/ౠ	పట్టా	మెట్ట	0.28	జోగు పెద్ద చంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
67	256/ఎ	పట్టా	మెట్ట	0.28	జోగు అంజమ్మ భర్త పోచయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
68	256/ఏ	పట్టా	మెట్ట	0.19	జోగు బాలయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
69	256/ఐ	పట్టా	మెట్ట	0.19	జోగు వెంకయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
70	256/ఒ	పట్టా	మెట్ట	0.19	జోగు యాదయ్య తండ్రి దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
71	256/ఓ	పట్టా	మెట్ట	1.03	జోగు రాములు తండ్రి జోగయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
72	256/ఔ	పట్టా	మెట్ట	1.02	జోగు జంగయ్య తండ్రి జోగయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
73	256/అం	పట్టా	మెట్ట	1.02	జోగు జంగయ్య తండ్రి జోగయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
74	256/అః	పట్టా	మెట్ట	1.03	జోగు పెద్దయ్య తండ్రి జోగయ్య గ్రా॥ మేడిపల్లి	277	236 [illegible]	[illegible]	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
75	258/అ	పట్టా	మెట్ట	1.08	బుర్కిడి నారాయణరెడ్డి తండ్రి [illegible] గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	-	-
76	258/ఆ	పట్టా	మెట్ట	2.16	బుర్కిడి శ్రీనివాస్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	-	-
77	258/ఇ	పట్టా	మెట్ట	1.08	కుడారి సువర్ణ గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	-	-
78	258/ఈ	పట్టా	మెట్ట	1.08	బుర్కిడి రాఘవరెడ్డి గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	-	-
79	258/ఉ	పట్టా	మెట్ట	2.16	బొగ్గుల [illegible] గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	-	-
80	258/ఊ	పట్టా	మెట్ట	2.20	బుర్కిడి [illegible] గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	1 బోర్‌వెల్	-
81	258/ఋ	పట్టా	మెట్ట	3.38	బుర్కిడి [illegible] గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	-	-
82	258/ౠ	పట్టా	మెట్ట	1.08	బుర్కిడి [illegible] గ్రా॥ మేడిపల్లి	239 [illegible]	257 [illegible]	430 [illegible]	[illegible]	-	-	-
83	259/అ 1/2	పట్టా	మెట్ట	0.34	వెంటి [illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	నిమ్మ-2	1 బోర్‌వెల్	-
84	259/అ-1 1/2	పట్టా	మెట్ట	0.34	వెంటి తిరుపతిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	నిమ్మ-2	1 బోర్‌వెల్	-
85	259/అ-2	పట్టా	మెట్ట	0.34	వెంటి వెంకట్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	కొబ్బరి-2	1 బోర్‌వెల్	-
86	259/ఆ	పట్టా	మెట్ట	1.22	వెంటి [illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
87	259/ఇ	పట్టా	మెట్ట	1.21	వెంటి తిరుపతిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
88	259/ఇ-1	పట్టా	మెట్ట	2.04	కాశి పెద్దయ్య గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	కొబ్బరి-8 తుమ్మ-2	2 బోర్‌వెల్ [illegible]	45
89	259/ఈ	పట్టా	మెట్ట	2.23	వెంటి వెంకట్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	వేప-20	1 బోర్‌వెల్ ఎ.సి.సి.	100
90	260/అ	పట్టా	మెట్ట	0.37	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
91	260/ఆ-1	పట్టా	మెట్ట	0.37	వెంటి తిరుపతిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
92	260/ఆ-2	పట్టా	మెట్ట	0.36	వెంటి వెంకట్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
93	260/ఇ	పట్టా	మెట్ట	1.27	వెంటి [illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
94	260/ఈ	పట్టా	మెట్ట	1.28	వెంటి తిరుపతిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
95	260/ఉ	పట్టా	మెట్ట	2.04	కాశి పెద్దయ్య గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
96	260/ఊ	పట్టా	మెట్ట	2.30	వెంటి వెంకట్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-	-	-
97	261/అ	పట్టా	మెట్ట	1.34	జోగు జోగయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
98	261/ఆ	పట్టా	మెట్ట	1.33	జోగు దుర్గయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
99	261/ఇ	పట్టా	మెట్ట	1.34	జోగు ఎల్లయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
100	261/ఈ	పట్టా	మెట్ట	1.33	జోగు వెంకటయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
101	261/ఉ	పట్టా	మెట్ట	0.25	జోగు చంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	చింత-1	-	-
102	261/ఊ	పట్టా	మెట్ట	0.25	జోగు రాములు గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
103	261/ఋ	పట్టా	మెట్ట	0.25	జోగు [illegible] గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
104	261/ౠ	పట్టా	మెట్ట	0.37	బుక్క వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
105	261/ఎ	పట్టా	మెట్ట	0.37	బుక్క కిష్టయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
106	261/ఏ	పట్టా	మెట్ట	0.37	జోగు చెంద్రయ్య తండ్రి వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	మామిడి20	1 బోర్‌వెల్	-
107	261/ఐ	పట్టా	మెట్ట	0.36	జోగు బాలయ్య తండ్రి వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
108	261/ఒ	పట్టా	మెట్ట	0.36	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
109	261/ఓ	పట్టా	మెట్ట	0.37	బుక్క మల్లయ్య తండ్రి పోచయ్య గ్రా॥ మేడిపల్లి	261, 31	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
110	262/అ	పట్టా	మెట్ట	0.35	జోగు జోగయ్య తండ్రి రామయ్య గ్రా॥ మేడిపల్లి	263 జోగు [illegible]	254 జోగు [illegible]	260 [illegible]	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
111	262/ఆ	పట్టా	మెట్ట	0.35	జోగు యాదయ్య తండ్రి రామయ్య గ్రా॥ మేడిపల్లి	263 జోగు [illegible]	254 జోగు [illegible]	260 [illegible]	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
112	262/ఇ	పట్టా	మెట్ట	0.35	జోగు ఎల్లయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
113	262/ఈ	పట్టా	మెట్ట	0.35	జోగు వెంకటయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
114	262/ఉ	పట్టా	మెట్ట	0.12	జోగు చంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
115	262/ఊ	పట్టా	మెట్ట	0.12	జోగు బలరాం గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
116	262/ఋ	పట్టా	మెట్ట	0.12	జోగు వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
117	262/ౠ	పట్టా	మెట్ట	0.18	బుక్క వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
118	262/ఎ	పట్టా	మెట్ట	0.18	బుక్క కృష్ణయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
119	262/ఏ	పట్టా	మెట్ట	0.18	జోగు చంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
120	262/ఐ	పట్టా	మెట్ట	0.18	బుక్క బాలయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
121	262/ఒ	పట్టా	మెట్ట	0.18	బుక్క పుష్పమ్మ గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
122	262/ఓ	పట్టా	మెట్ట	0.37	బుక్క మల్లయ్య గ్రా॥ మేడిపల్లి	263	254	260	రోడ్ మేడిపల్లి నుండి [illegible]	-	-	-
123	272/అ	పట్టా	మెట్ట	1.31	[illegible] గ్రా॥ మేడిపల్లి	273 [illegible]	[illegible]	263 [illegible]	[illegible]	-	-	-
124	272/ఆ	పట్టా	మెట్ట	4.00	బొగ్గుల పాపిరెడ్డి [illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	273 [illegible]	[illegible]	263 [illegible]	కొబ్బరి-1 జామ-2 మామిడి-20	2 బోర్‌వెల్	
125	272/ఇ	పట్టా	మెట్ట	4.00	బొగ్గుల [illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	273 [illegible]	[illegible]	263 [illegible]	కొబ్బరి-1 జామ-2 మామిడి-20	2 బోర్‌వెల్	
126	273/అ	పట్టా	మెట్ట	2.10	ముత్యాల కృష్ణారెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	జంగారెడ్డి	రోడ్	263 [illegible]	మామిడి తోట	1 బోర్‌వెల్	
127	273/ఆ	పట్టా	మెట్ట	2.10	ముత్యాల [illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	జంగారెడ్డి	రోడ్	263 [illegible]	మామిడి తోట	1 బోర్‌వెల్	
128	273/ఇ	పట్టా	మెట్ట	6.32	ముత్యాల జంగారెడ్డి గ్రా॥ మేడిపల్లి	[illegible]	జంగారెడ్డి	రోడ్	263 [illegible]	మామిడి తోట	1 బోర్‌వెల్	
129	273/ఈ	పట్టా	మెట్ట	2.11	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	జంగారెడ్డి	రోడ్	263 [illegible]	మామిడి తోట	1 బోర్‌వెల్	
130	274/అ	పట్టా	మెట్ట	4.07	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	రోడ్	[illegible]	తాటిచెట్లు-20	2 బోర్‌వెల్	
131	274/ఆ	పట్టా	మెట్ట	7.21	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	రోడ్	[illegible]	నిమ్మచెట్లు-4	2 బోర్‌వెల్	
132	274/ఇ	పట్టా	మెట్ట	2.20	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	[illegible]	రోడ్	[illegible]	-	2 బోర్‌వెల్	
133	274/ఈ	పట్టా	మెట్ట	2.20	[illegible] గ్రా॥ మేడిపల్లి	273	[illegible]	రోడ్	[illegible]	-	ఎ.సి.సి రేకుల షెడ్	160 చ.గ.
134	280	పట్టా	మెట్ట	3.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	284, 281	131, 278	129	279	-	-	-
135	280	పట్టా	మెట్ట	6.20	[illegible] గ్రా॥ మేడిపల్లి	284, 281	131, 278	129	279	మామిడి-200 చింత-2	2 బోర్‌వెల్	
136	280	పట్టా	మెట్ట	6.20	[illegible] గ్రా॥ మేడిపల్లి	284, 281	131, 278	129	279	-	-	-
137	280	పట్టా	మెట్ట	3.10	వెంకటరంగా రావు గ్రా॥ మేడిపల్లి	284, 281	131, 278	129	279	-	-	-
138	284/అ	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
139	284/ఆ-1	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
140	284/ఆ	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	మామిడి-2	-	-
141	284/ఇ	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	తాటి-10	-	-
142	284/ఈ	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
143	284/ఉ	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
144	284/ఊ	పట్టా	మెట్ట	0.02	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
145	284/ఋ	పట్టా	మెట్ట	1.20	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
146	284/ౠ	పట్టా	మెట్ట	2.30	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	జామచెట్టు-8	1 బోర్‌వెల్	-
147	284/ఎ	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
148	284/ఏ	పట్టా	మెట్ట	2.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
149	288/అ	పట్టా	మెట్ట	0.09	[illegible] గ్రా॥ మేడిపల్లి	293, 291	126, 127	297, 124	287	-	-	-
150	288/ఆ	పట్టా	మెట్ట	1.12	[illegible] గ్రా॥ మేడిపల్లి	293, 291	126, 127	297, 124	287	-	-	-
151	288/ఆ-1	పట్టా	మెట్ట	0.26	[illegible] గ్రా॥ మేడిపల్లి	293, 291	126, 127	297, 124	287	-	-	-
152	297	పట్టా	మెట్ట	1.22	[illegible] గ్రా॥ మేడిపల్లి	280	124	310	288	-	-	-
153	310/అ	పట్టా	మెట్ట	6.35	[illegible] గ్రా॥ మేడిపల్లి	313	124, 121	121, 119	[illegible]	-	-	-
154	310/అ/1	పట్టా	మెట్ట	1.12	[illegible] గ్రా॥ మేడిపల్లి	313	124, 121	121, 119	[illegible]	-	పైప్ లైన్	1-12
155	310/ఆ	పట్టా	మెట్ట	0.08	[illegible] గ్రా॥ మేడిపల్లి	313	124, 121	121, 119	[illegible]	-	పైప్ లైన్	0-08
156	310/ఇ	పట్టా	మెట్ట	0.20	[illegible] గ్రా॥ మేడిపల్లి	313	124, 121	121, 119	[illegible]	-	పైప్ లైన్	0-20
157	408/అ	పట్టా	మెట్ట	0.21	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	428, 429	428	430	కొబ్బరి-1	1 బోర్‌వెల్	
158	408/ఆ	పట్టా	మెట్ట	2.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	428, 429	428	430	కొబ్బరి-2	1 బోర్‌వెల్	
159	408/ఇ	పట్టా	మెట్ట	1.00	[illegible] గ్రా॥ మేడిపల్లి	[illegible]	428, 429	428	430	కొబ్బరి-1	1 బోర్‌వెల్	
160	428/అ	పట్టా	మెట్ట	1.01	[illegible] గ్రా॥ మేడిపల్లి	408	283	427, 286	429	-	-	-
161	428/అ-1	పట్టా	మెట్ట	3.20	[illegible] గ్రా॥ మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-
162	428/ఆ	పట్టా	మెట్ట	1.21	[illegible] గ్రా॥ మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-
163	428/ఇ	పట్టా	మెట్ట	1.20	[illegible] తండ్రి మల్లయ్య గ్రా॥ మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-
164	428/ఈ	పట్టా	మెట్ట	1.20	[illegible] తండ్రి మల్లయ్య గ్రా॥ మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-

మొత్తం 245.36

భూసేకరణలో పారదర్శకత న్యాయబద్ధమైన నష్టపరిహారం పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 (కేంద్రప్రభుత్వ చట్టం 30/2013)లోని సెక్షన్ 11(1) క్రింద మరియు సవరించిన న్యాయబద్ధమైన నష్టపరిహారం మరియు భూసేకరణలో పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) ప్రకారం ఆసక్తి గల వ్యక్తులందరికీ తెలియజేయడమైనది.

సేకరణ భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయములో అందుబాటులో ఉండును. [illegible] తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్, రంగారెడ్డి జిల్లావారు చట్టంలో సెక్షన్ 12 ప్రకారం కల్పించిన మరియు పేర్కొన్నట్లుగా [illegible] భూమి సర్వే భూమి పరిశీలన కొరకు [illegible] భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా గారిని నియమించినారు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద కలెక్టరు గారి ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు స్థలములో ఏ వ్యక్తి కూడా భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు/లేదా ఏదేని తాకట్టు రుణభారాలను చేయరాదు.

భూసేకరణ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా ముందు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద పేర్కొన్నట్లుగా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 (అరవై రోజులు)లోపు ఆసక్తిగల వ్యక్తులు దాఖలు చేసుకోవచ్చును.

తహసీల్దారు, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా.	భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి	జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి	జిల్లా కలెక్టర్ రంగారెడ్డి

మూడేండ్ల లా చేసినవారు అర్హులే

లా క్లర్క్ పోస్టులపై రిజిస్ట్రార్ జనరల్‌కు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉమ్మడి హైకోర్టులో కాంట్రాక్ట్ పద్ధతిలో లా క్లర్కు నియామకాలకు అర్హతలను సవరించాలని రిజిస్ట్రార్ జనరల్‌ను ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. ఇంటర్మీడియట్ అర్హతతో ఐదేండ్ల లా చేసినవారితోపాటు మూడేండ్ల లా చేసిన అభ్యర్థులను పరిగణనలోనికి తీసుకోవాలని స్పష్టంచేసింది. లా క్లర్క్ పోస్టులకు ఐదేండ్ల లా కోర్సు చేసిన వారినే అర్హులుగా పేర్కొంటూ రిజిస్ట్రార్ జనరల్ జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాల్‌చేస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన న్యాయస్థానం మూడేండ్ల ఎల్‌ఎల్‌బీ లేదా బీఎల్ చేసిన అభ్యర్థులను అర్హులుగా పేర్కొంటూ నోటిఫికేషన్ సవరించడంతోపాటు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని రిజిస్ట్రార్ జనరల్‌కు స్పష్టంచేసింది.

పోలీసుశాఖకు కొత్త వాహనాలు!

హైదరాబాద్: అవసరమైన వాహనాల కొనుగోలుపై పోలీసుశాఖ దృష్టిసారించింది. పోలీసు శాఖలో అన్ని విభాగాల అవసరాలకు అనుగుణంగా పలు కంపెనీల వాహనాలను సోమవారం పోలీసు ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్‌తో కలిసి డీజీపీ అనురాగ్‌శర్మ పరిశీలించారు. అన్ని విభాగాల అధిపతులతో మాట్లాడిన డీజీపీ.. ఆయా విభాగాలకు అవసరమయ్యే వాహనాలు, వాటి డిజైన్లపై చర్చించారు. ఆయా విభాగాల అవసరాలకు అనుగుణంగా పలు మోటారు కంపెనీల వాహనాలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని పోలీసు అధికారులు చెప్తున్నారు.

రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాకు చెక్

సీఐడీ పర్యవేక్షణలో ప్రత్యేక టీమ్‌లు: ఐజీ సౌమ్యమిశ్రా

హైదరాబాద్: రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను నిరోధించేందుకు పోలీసులు పక్కా వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. ఈ విషయంపై ఐజీ (సంక్షేమం) సౌమ్యమిశ్రా సోమవారం జిల్లా పోలీసులతో సమీక్ష నిర్వహించారు. మానవ అక్రమ రవాణాపై హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, చేపట్టాల్సిన చర్యలను వారికి వివరించారు. సీఐడీ పర్యవేక్షణలో అన్ని జిల్లాల్లో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో పనిచేసే ఈ టీమ్‌లో ఇన్‌స్పెక్టర్, ఎస్సై, సిబ్బంది ఉంటారని ఆమె తెలిపారు. టీమ్‌లో ఇద్దరు మహిళా పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ టీమ్‌లు మానవ అక్రమ రవాణాను, బాల్య వివాహాలను అడ్డుకుంటాయని వివరించారు.

**Office of The Recovery Officer
Debts Recovery Tribunal -2
Triveni Complex, 1st Floor,
Abids, Hyderabad**

**RP NO. 739/17
Old RP NO.258/2014
IN
OA NO. 29/2008**

BETWEEN: Bank Of India, Vasavinagar Branch, Vasavinagar, Secunderabad
.......Applicant/Certificate Holder

To, AND
1). Shri Y Srinivas Kumar, S/o Late Y Krishnaiah, Aged major, Q. No. 2032/A, BHEL Township, R.C.Puram, Hyderabad. Also at: Plot No.63, BK Enclave, Bollarum Road, Miyapur, Hyderabad
2). Shri C. Surya Kumar, S/o C. Ramaswamy, H No. 10-1-497, Chintalbasti, **Hyderabad.**
3). Shri S. Raja Kumar, S/o S. Lakshmaiah, H. No. 11-2-459/5, Mailaragadda, Namalguda, Secunderabad.
.......Defendants

NOTICE OF DEMAND TO DEFENDANTS/ CERTIFICATE DEBTORS

Take notice that RP No.258/14 IN OA NO. 29/2008 has been forwarded by the Hon'ble Presiding Officer, DRT, Hyderabad for recovery of an amount of Rs. 23,09,235/- (Rupees Twenty Three Lakhs Nine Thousand Two Hundred and Thirty Five Only) plus interest and costs from you and renumbered as R.P.No. 739/17. You, the defendants are hereby required to pay the amount of this notice by way of Demand Draft to be drawn in favour of **Recovery Officer Debts Recovery Tribunal, Hyderabad** within 15 days from the date of publication of this notice In case of default, steps will be taken under Rule 4 and 5 of the second schedule of Income tax Act, 1961 and sections 25 to 29 of Debts Due to Banks & Financial Institutions Act, 1993.

**(P.C.THOMAS)
Recovery Officer-1
Debts Recovery Tribunal-2,
Hyderabad**

Date: 01.08.2017 Place: Hyderabad

సెన్సెక్స్	నిఫ్టీ
32,515	10,077
↗ 205	↗ 63

బంగారం ధరలు

ముంబై

24 క్యారెట్లు	28,690
22 క్యారెట్లు	28,540
వెండి (కిలో)	38,355

ముడి చమురు (బ్రెంట్)

↘ 52.32

మార్కెట్లోకి ఫియట్ కంపాస్

ధర రూ.14.95 లక్షలు



ముంబై, జూలై 31: ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫియట్ క్రిస్లర్ ఆటోమొబైల్(ఎఫ్‌సీఏ).. తొలిసారిగా దేశీయంగా తయారైన జీప్ కంపాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. స్పోర్ట్స్ యుటిలిటీ విభాగంలో విడుదల చేసిన ఈ కారు ధరను రూ.14.95 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంకు సంబంధించినవి. నేడు విడుదల చేసినప్పటికీ వచ్చే నెల 6 నుంచి కొనుగోలుదారులకు ఈ కారు అందుబాటులో ఉండనున్నదని కంపెనీ వర్గాలు తెలిపాయి. జీప్ కంపాస్‌కు ప్రజల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది..ముందస్తు బుకింగ్స్, ధర విషయాలను ముందుగా తెలియపరుచగానే కొనుగోలుదారులు అధికంగా బుకింగ్‌లు చేశారని ఎఫ్‌సీఏ ఇండియా అధ్యక్షుడు, ఎండీ కెవిన్ ఫ్లెయన్ తెలిపారు. ప్రస్తుతానికి డీజిల్ ఇంజిన్ కలిగిన కారును మాత్రమే విడుదల చేయగా, దీపావళి నాటికి పెట్రోల్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ రకాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరినాటికి డీలర్ల సంఖ్యను 60కి పెంచాలనుకుంటున్నట్లు తెలిపారు. 2014లో దేశీయ మార్కెట్లోకి వచ్చే ఐదేండ్లలో 12 నూతన మోడళ్లను విడుదల చేయాలని ప్రకటించిన సంస్థ ఆ తర్వాత తన ప్రణాళికను మార్చుకున్నది. పుణెలోని రంజన్‌గావ్ వద్ద ఉన్న తయారీ కేంద్రంలో సంస్థ జీప్ కంపాస్‌లను తయారు చేస్తున్నది. ఈ యూనిట్‌లో టాటామోటార్స్‌కు, ఎఫ్‌సీఏకు సగభాగం వాటా ఉంది.

విదేశీ మారకం

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	46.51	53.81
ఆస్ట్రేలియా డాలర్	46.11	53.37
బహ్రెయిన్ దినార్	158.10	181.08
యూరో	68.46	79.41
జపాన్ యెన్/100	5'.78	61.21
కువైట్ దినార్	175.51	218.63
ఒమన్ రియాల్	154.70	177.04
ఖతార్ రియాల్	16.95	19.47
సౌదీ రియాల్	15.51	18.39
సింగపూర్ డాలర్	42.96	50.90
స్టెర్లింగ్ పౌండ్	76.57	88.83
యూఏఈ దిర్హామ్	15.88	18.56

కోడిగుడ్ల ధరలు

	నెక్	హెచ్‌ఎల్‌ఎఫ్‌ఏ
హైదరాబాద్	310-00	310-00
రంగారెడ్డి	310-00	310-00
మెదక్	310-00	310-00
కరీంనగర్	312-00	---
వరంగల్	312-00	---
రిటైల్ ప్రైస్	3-70	3-70

చికెన్ ధరలు

ఫారం ధర	65.00
రిటైల్ లైవ్	79.00
డ్రెస్డ్	111.00
స్కిన్‌లెస్	130.00

19 నెలల కనిష్ఠానికి కీలక రంగాలు

జూన్‌లో 0.4 శాతంగా నమోదు



న్యూఢిల్లీ, జూలై 31: కీలక రంగాల్లో మళ్లీ నిస్తేజం నెలకొంది. గడిచిన నెలకుగాను విడుదలైన ఎనిమిది కీలక రంగాల పనితీరు 19 నెలల కనిష్ఠ స్థాయి 0.4 శాతానికి జారుకుంది. బొగ్గు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, సిమెంట్ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో వృద్ధి సింగిల్ డిజిట్ కంటే తక్కువగా నమోదైంది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో వృద్ధి 7 శాతంగా ఉంది. నవంబర్ 2015లో కీలక రంగాల్లో వృద్ధి 1.3 శాతంగా ఉంది. జూన్ నెలలో బొగ్గు ఉత్పత్తి 6.7 శాతం క్షీణించింది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో 12.1 శాతంగా ఉంది. రిఫైనరీ ఉత్పత్తుల్లో వృద్ధి 0.2 శాతం క్షీణించగా, అదే ఎరువుల విషయానికి వస్తే 3.6 శాతం పతనం చెందాయి. అలాగే సిమెంట్ రంగం 5.8 శాతం పతనం చెందినట్లు కేంద్ర గణాంక శాఖ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రూడాయిల్ ప్రొడక్షన్ 0.6 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. 2016 జూన్ నెలకుగాను ఇది –4.3 శాతంగా ఉంది. నివేదిక ప్రకారం సహజ వాయువు ఉత్పత్తిలో వృద్ధి 6.4 శాతంగా నమోదైంది. స్టీల్ 5.8 శాతంగాను, విద్యుత్ ఉత్పత్తి 0.7 శాతానికి పరిమితమయ్యాయి. పారిశ్రామిక వృద్ధి రేటులో 41 శాతం వాటా కలిగిన కీలక రంగాల్లో నిస్తేజం కారణంగా పరిశ్రమ రంగం కూడా నిరాశాజనక పనితీరు కనబరుచనున్నదని అంచనా. మేలో కీలక రంగాల్లో వృద్ధి 4.1 శాతంగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కీలక రంగాల్లో వృద్ధి 2.4 శాతానికి పడిపోయింది.

స్టాక్ సూచీల సరికొత్త ఆల్‌టైం రికార్డు

32,500 ఎగువ స్థాయికి సెన్సెక్స్



ముంబై, జూలై 31: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త జీవనకాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 205.06 పాయింట్లు పెరిగి 32,514.94 వద్దకు ఎగబాకింది. దాంతో ఈనెల 27న 32,383.30 వద్ద నమోదైన గత ఆల్‌టైం రికార్డు బ్రేక్ అయింది. ఇక నిఫ్టీ విషయానికొస్తే.. తాజా ట్రేడింగ్‌లో 62.60 పాయింట్లు బలపడి 10,077.10 వద్ద స్థిరపడింది. ఫలితంగా ఈనెల 26న 10,020 వద్ద నమోదైన గత ఆల్‌టైం రికార్డు బద్దలైంది. కార్పొరేట్ సంస్థల తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా ఉండటంతోపాటు ఈసారి ద్రవ్యపరపతి సమీక్షలో ఆర్బీఐ వడ్డీరేట్లు తగ్గించనుందన్న అంచనాలతో మార్కెట్ వర్గాలు దూకుడు పెంచారు. ప్రధాన స్టాకులతోపాటు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్లలోనూ కొనుగోళ్లు పెంచారు.

ఎస్‌బీఐ షేర్లు జూమ్ : సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీల్లో ఎస్‌బీఐ షేర్లు టాప్‌గెయినర్‌గా నిలిచాయి. బ్యాంక్ సేవింగ్ అకౌంట్ డిపాజిట్ రేట్లను అరశాతం తగ్గించిన నేపథ్యంలో ఎస్‌బీఐ షేర్ల ధర 4.5 శాతం ఎగబాకి రూ.312.55 వద్దకు చేరుకుంది. దాంతో కంపెనీ మార్కెట్ విలువ మరో రూ.11,524.74 కోట్లు పెరిగి రూ.2.70 లక్షల కోట్ల స్థాయికి చేరుకుంది. సెన్సెక్స్‌లోని మిగతా కంపెనీల షేర్లలో పవర్‌గ్రిడ్ కూడా 4 శాతంపైగా పెరిగింది. టాటాస్టీల్, ఎల్ అండ్ టీ, ఓఎన్‌జీసీ, ఐసీఐసీఐ బ్యాంక్ రెండు శాతంపైగా పుంజుకున్నాయి. సన్‌ఫార్మా మాత్రం అత్యధికంగా 3.47 శాతం క్షీణించగా.. రెడ్డీస్ స్టాకుల ధర 3.11 శాతం తగ్గింది. ఐటీసీ, లుపిన్ షేర్లు రెండు శాతంపైగా నష్టపోయాయి.

ఆగస్టు 31వరకు గడువు

పాన్‌తో ఆధార్ అనుసంధానానికి మరింత సమయం



న్యూఢిల్లీ, జూలై 31: శాశ్వత ఖాతా నంబర్‌తో (పాన్) ఆధార్ అనుసంధానానికి గడువును ఆగస్టు 31వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పాన్‌తో ఆధార్ నంబర్ అనుసంధాన ప్రక్రియ ముగిశాకే ఆదాయం పన్ను రిటర్నుల ప్రాసెసింగ్ మొదలు పెట్టనున్నట్లు ఐటీ శాఖ సర్వోన్నత నిర్ణయాధికార మండలి సీబీడీటీ (ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు) తెలిపింది. ఎలక్ట్రానిక్ మార్గంలో రిటర్నులు దాఖలు (ఈ–ఫైలింగ్) చేసే పన్ను చెల్లింపుదారులు తమ ఆధార్ నంబర్ లేదా ఆధార్ కోసం దరఖాస్తు చేసుకొన్నట్లుగా ధ్రువీకరించే రసీదు (అక్నాలెడ్జ్‌మెంట్) నంబర్‌ను పొందుపర్చినా సరిపోతుందని కేంద్ర ఆర్థిక శాఖ ద్వారా వెల్లడించింది. అయితే, పాన్‌తో ఆధార్ నంబర్ అనుసంధానం ప్రక్రియను ఆగస్టు చివరిలోగా పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఐటీ చట్టంలో సెక్షన్ 139ఏఏ ప్రకారం.. ఈ ఏడాది జూలై 1న లేదా ఆ తర్వాత ఐటీ రిటర్నులు ఫైల్ చేసే పన్ను చెల్లింపుదారులు తమ ఆధార్ నంబర్ లేదా ఆధార్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లుగా ధ్రువీకరించే రసీదు పత్రం నంబర్ పొందుపర్చాల్సి ఉంటుంది. పాన్–ఆధార్ అనుసంధానానికి సంబంధించి జూన్ 9న సుప్రీంకోర్టు ఈ నిబంధనకు మద్దతు తెలిపింది. బోగస్ పాన్ కార్డులను, ఒకే వ్యక్తి పలు పాన్ కార్డులను కలిగి ఉండకుండా అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను చేపట్టింది.

పన్ను చెల్లింపుదారులకు ఊరట!

ఐటీ రిటర్నుల దాఖలుకు ఆగస్టు 5 వరకు గడువు



న్యూఢిల్లీ, జూలై 31: పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ స్వల్ప ఊరట కల్పించింది. రిటర్నుల ఫైలింగ్‌కు మరో ఐదు రోజుల సమయమిచ్చింది. గడిచిన ఆర్థిక సంవత్సరానికి (2016–17) ఆదాయం పన్ను (ఐటీ) రిటర్నుల దాఖలు గడువును ఆగస్టు 5 వరకు పొడిగిస్తున్నట్లు ఐటీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రిటర్నుల ఫైలింగ్‌లో పన్ను చెల్లింపుదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గడువును పొడిగించినట్లు ట్విట్టర్ ద్వారా ఐటీ శాఖ వెల్లడించింది. అసలుకైతే రిటర్నుల ఫైలింగ్‌కు సమయం సోమవారంతో ముగియాల్సింది. ఆదివారం వరకు గడువు పొడిగించరనే అన్నారు. దాంతో చివరి రోజని భావించి పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేసేందుకు పెద్ద సంఖ్యలో రావడం, ఈ–ఫైలింగ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యేవారి సంఖ్య అనూహ్యంగా పెరిగింది. దాంతో చాలామంది ఈ ఫైలింగ్ పోర్టల్ లాగిన్ అయ్యేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతేకాదు, పాన్‌ను ఆధార్‌తో అనుసంధానం చేసుకోలేకపోయామంటూ పన్ను చెల్లింపుదారుల నుంచి ఫిర్యాదులందాయి. దాంతో ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు(సీబీడీటీ), రెవెన్యూ శాఖ సమావేశమై గడువును పొడిగించాలని చివరి నిమిషంలో నిర్ణయం తీసుకున్నాయి. జూలై 1 నుంచి రిటర్నులు దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులు తమ పాన్ కార్డును ఆధార్ నంబర్‌తో అనుసంధానం చేసుకోవడం తప్పనిసరి. అంతేకాదు, పెద్ద నోట్ల రద్దు తర్వాత (గత ఏడాది నవంబర్ 9 నుంచి డిసెంబర్ 30వరకు) బ్యాంక్‌లో రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాల్లో నగదు డిపాజిట్ చేసిన వివరాలను సైతం ఈ సారి రిటర్నులలో వెల్లడించాలని ఐటీ డిపార్ట్‌మెంట్ ఆదేశించింది.

ఎస్‌బీఐ డిపాజిట్లపై అరశాతం కోత

4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గిన వడ్డీ రేటు.. 90 శాతం ఖాతాదారులపై ప్రభావం

న్యూఢిల్లీ, జూలై 31: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) మరో కీలక నిర్ణయం తీసుకున్నది. రూ. కోటి లోపు సేవింగ్స్ అకౌంట్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేటును అర శాతం తగ్గించినట్లు ప్రకటించింది. ఫలితంగా వార్షిక వడ్డీరేటు 4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గింది. గడిచిన ఆరేండ్లలో ఇదే కనిష్ఠ స్థాయి. 2003 మార్చి నుంచి మే 2011 వరకు పొదుపు ఖాతాల్లోని సొమ్ముపై బ్యాంకు 3.5 శాతం వడ్డీ చెల్లించింది. ఎస్‌బీఐ తీసుకున్న తాజా నిర్ణయం 90 శాతం మంది కస్టమర్లపై ప్రభావం చూపనున్నది. రూ.కోటి కంటే అధిక డిపాజిట్లపై మాత్రం వడ్డీని యథాతథంగా (4 శాతం) కొనసాగించనున్నట్లు బ్యాంక్ తెలిపింది. తగ్గించిన వడ్డీరేట్లు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. రెండు రోజుల్లో ఆర్బీఐ పరపతి సమీక్ష నిర్ణయాలు ప్రకటించనున్న నేపథ్యంలో బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ప్రస్తుతం ఎస్‌బీఐ వద్ద కస్టమర్ల డిపాజిట్లు రూ.9 లక్షల కోట్ల స్థాయికి చేరుకున్నాయి. పెద్ద నోట్ల రద్దు తర్వాత బ్యాంకు వద్ద డిపాజిట్లు రికార్డు స్థాయికి చేరిన నేపథ్యంలో వడ్డీరేట్లను తగ్గించినట్లు తెలుస్తున్నది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, గరిష్ఠ స్థాయిలో వడ్డీ చెల్లించాల్సి వస్తుండటం, ఇంకా ఇతరత్రా కారణాల వల్ల రేట్లను తగ్గించాల్సి వచ్చిందని బ్యాంక్ పేర్కొంది. వడ్డీరేట్ల తగ్గింపు ప్రకటన అనంతరం ఎస్‌బీఐ ఎండీ రజనీశ్ కుమార్ కాన్ఫరెన్స్ కాల్‌లో మాట్లాడుతూ.. '2011 నుంచి ఇప్పటి వరకు నాలుగు శాతం వడ్డీని చెల్లించాం. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో డిపాజిట్లపై చెల్లించే వడ్డీని తగ్గించాలని బ్యాంక్ నిర్ణయించింది' అని పేర్కొన్నారు. అలాగే టర్మ్ డిపాజిట వడ్డీరేట్లను కూడా తగ్గించాలనుకుంటున్నట్లు, సరైన సమయం కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్‌ఆర్) పెంచాలి లేదా పొదుపు ఖాతాలపై వడ్డీ రేటునైనా తగ్గించాలి. దాంతో డిపాజిట్ రేట్లలో కోత విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంసీఎల్‌ఆర్‌ను పెంచడానికి సాహసించలేకపోయామని.. దాంతో వ్యవసాయం, ఎస్‌ఎంఈ, రిటైల్ హౌజింగ్, చౌక గృహ రుణాల వడ్డీరేట్లు, నెలవారీ చెల్లింపుల (ఈఎంఐ) భారం పెరిగేవన్నారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత ఖాతాదారులు బ్యాంక్ వద్ద భారీ స్థాయిలో నగదు జమ చేశారన్నారు. ప్రజలను ఫిక్స్‌డ్ డిపాజిట్ల వైపు మళ్లించడానికి బ్యాంక్ కృషి చేస్తున్నదని, ముఖ్యంగా బ్యాంక్‌కు చెందిన శాఖలు, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పరిధిలో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. ఎంసీఎల్‌ఆర్‌ను ప్రస్తుత స్థాయిలో కొనసాగించడం చాలా కష్టమని పేర్కొన్నారు. బ్యాంక్‌కు 42 కోట్ల మంది ఖాతాదారులుండగా, అందులో 2 కోట్ల మంది మొబైల్ బ్యాంకింగ్, 3.27 కోట్ల మంది ఇంటర్నెట్ బ్యాంకింగ్, 1.03 కోట్ల మంది ఎస్‌బీఐ బడ్డీ, 34.5 కోట్ల మంది డెబిట్ కార్డు సేవలను ఉపయోగించుకుంటున్నారు. ఒకవేళ ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గిస్తే డిపాజిట్లు, రుణాలపై వడ్డీరేట్లను మరోసారి తగ్గిస్తారా అన్న ప్రశ్నకు రజనీశ్ కుమార్ స్పందిస్తూ..పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ఆగస్టు చివరివారంలో బ్యాంక్ ఆస్తి–అప్పుల కమిటీ సమావేశంకాబోతున్నది.



ఫ్లిప్‌కార్ట్‌తో స్నాప్ 'నో' డీల్!

విలీన ప్రతిపాదనకు రాం రాం



న్యూఢిల్లీ, జూలై 31: దేశీయ ఈ–కామర్స్ రంగానికి చెందిన రెండు అతిపెద్ద సంస్థల విలీన ప్రతిపాదనకు తెరపడింది. టేకోవర్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఆఫర్ చేసిన 95 కోట్ల డాలర్లను (రూ.6 వేల కోట్ల పైమాటే) స్నాప్‌డీల్ తిరస్కరించింది. విలువ లెక్కింపు, ఫ్లిప్‌కార్ట్ షరతుల విషయంలో నెలకొన్న భిన్నాభిప్రాయాలే ఇందుకు కారణమని తెలుస్తున్నది. ఈ డీల్ గనుక కుదిరి ఉంటే దేశీయ ఈ–కామర్స్ రంగంలోనే ఇప్పటివరకు అతిపెద్ద కొనుగోలు ఒప్పందం అయి ఉండేది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌తో పోటీలో నిలబడలేక స్నాప్‌డీల్ సంక్షోభంలో జారుకుంది. గత ఏడాది ఫిబ్రవరిలో 650 కోట్ల డాలర్లుగా ఉన్న స్నాప్‌డీల్ మార్కెట్ విలువ.. విలీన ఒప్పందంలోభాగంగా ఫ్లిప్‌కార్ట్‌తో జరిగిన చివరి రౌండు చర్చల సందర్భంగా 100 కోట్ల డాలర్లకు పడిపోయింది. ఒకవైపు మార్కెట్ విలువ తగ్గుతుండటం, లాభాల్లోకి మళ్లే అవకాశాలు సన్నగిల్లుతున్న నేపథ్యంలో సంస్థను విక్రయించాలని స్నాప్‌డీల్‌లో పెట్టుబడులు పెట్టిన సాఫ్ట్‌బ్యాంక్ బోర్డుపై ఒత్తిడి తీసుకొచ్చింది. సాఫ్ట్‌బ్యాంక్ చొరవతో ఫ్లిప్‌కార్ట్‌లో స్నాప్‌డీల్ ప్రతిపాదన మార్చిలో తెరపైకి వచ్చింది. ఇరు సంస్థల మధ్య పలు దఫాల్లో చర్చలు జరిగినప్పటికీ విజయవంతంగా ఒప్పందం మాత్రం చేసుకోలేకపోయాయి. 'గడిచిన కొన్ని నెలలుగా స్నాప్‌డీల్ వ్యూహాత్మక భాగస్వామ్య అవకాశాల కోసం అన్వేషిస్తూవచ్చింది. కానీ తాజాగా సంస్థ ఒంటరిగానే ముందుకుసాగాలని నిశ్చయించుకుంది. కాబట్టి వ్యూహాత్మక చర్చలను నిలిపివేసింది' అని సోమవారం స్నాప్‌డీల్ ప్రతినిధి తెలిపారు. ఇకపై సంస్థ 'స్నాప్‌డీల్ 2.0' వ్యూహాన్ని అనుసరించనుందని, ఆర్థికంగా స్వయం నిలకడ సాధించేందుకు ఈ వ్యూహం దోహదపడగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒంటరిగానే ముందుకెళ్లాలన్న సంస్థ నిర్ణయానికి మద్దతివ్వనున్నట్లు స్నాప్‌డీల్‌లో 35 శాతం వాటా కలిగిన సాఫ్ట్‌బ్యాంక్ తెలిపింది. మున్ముందు కూడా దేశీయ ఈ–కామర్స్ రంగంలో పెట్టుబడులు కొనసాగిస్తామని సాఫ్ట్‌బ్యాంక్ ప్రతినిధి ఒకరు తెలిపారు. విలీన ప్రతిపాదనలో భాగంగా కంపెనీపై ఫ్లిప్‌కార్ట్ పలు అంశాల్లో షరతులు విధించడమే డీల్ కుదరకపోవడానికి ప్రధాన కారణమని స్నాప్‌డీల్ వర్గాల ద్వారా తెలిసింది. ఫ్లిప్‌కార్ట్ షరతులు స్నాప్‌డీల్ వ్యవస్థాపకులకు నచ్చలేదని సమాచారం. స్నాప్‌డీల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలు అజీమ్ ప్రేమ్‌జీ, రతన్ టాటా కూడా మైనారిటీ వాటాలు కలిగి ఉన్నారు. ఈమధ్య ప్రేమ్‌జీ డీల్‌పై కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశారు కూడా.

స్నాప్‌డీల్‌లో 80% ఉద్యోగులకు ఉద్వాసన!?

వ్యాపారంలో ఒంటరిగానే ముందుకు సాగాలని నిర్ణయించుకున్న స్నాప్‌డీల్.. వ్యయాలను తగ్గించుకునేందుకు భారీ సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలుకనున్నట్లు తెలుస్తున్నది. సిబ్బందిని 80 శాతం మేర తగ్గించుకోవాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నదని సమాచారం. ప్రస్తుతం సంస్థలో 1200 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అంటే, వెయ్యి మంది ఉద్యోగాలు కోల్పోవచ్చు. తొలిగించాల్సిన ఉద్యోగుల జాబితాను సిద్ధం చేయాలని ఆయా విభాగాల అధినేతలకు సంస్థ మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లుగా తెలిసింది. గత ఏడాది జూలైలో 9వేలుగా ఉన్న స్నాప్‌డీల్ సిబ్బంది సంఖ్య ఏడాదికాలంలో పన్నెండు వందలకు తగ్గింది.

టెక్ మహీంద్రా లాభం 798 కోట్లు



న్యూఢిల్లీ, జూలై 31: దేశంలో ఐదో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా ఆశాజనక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30తో ముగిసిన మూడు నెలల్లో కంపెనీ రూ.798.60 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.749.30 కోట్ల లాభంతో పోలిస్తే 6.5 శాతం వృద్ధి కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 6 శాతం పెరిగి రూ.7,336.1 కోట్లకు చేరుకుంది. డాలర్ రూపంలో కంపెనీ నికర లాభం 11.2 శాతం పెరిగి 123.7 మిలియన్ డాలర్లకు చేరుకోగా, ఆదాయం 10.3 శాతం పెరిగి 113 కోట్ల డాలర్లుగా నమోదైంది. కంపెనీ సరైన దిశలో వెళ్లుతున్నదనడానికి జూన్ త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు సంకేతాలిచ్చాయని టెక్ మహీంద్రా వైస్ చైర్మన్ వినీత్ నయ్యర్ తెలిపారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సంస్థ దిశను మార్చుకున్నదని చెప్పారు. డిజిటల్ వ్యాపారం అంచనావేసిన దానికంటే అధికంగా వృద్ధిని నమోదు చేసుకున్నదని కంపెనీ సీఈవో, ఎండీ సీపీ గుర్నానీ తెలిపారు. ఇతర మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం 72.6 శాతం పెరిగి రూ.410.7 కోట్లకు చేరుకుంది. సమీక్ష కాలంలో సంస్థ 21 క్లయింట్లను ఆకట్టుకున్నది. వీటిలో 20 మిలియన్ డాలర్లకు చెందినవి ఐదు కాగా, మూడు 10 మిలియన్ డాలర్లకు చెందినవి, ఐదు 5 మిలియన్ డాలర్లు, పది లక్షల డాలర్లకు సంబంధించినవి 23 ఉన్నాయని పేర్కొంది. సంస్థలో వలసలు 17 శాతంగా నమోదయ్యాయి. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర 1.35 శాతం పెరిగి రూ.385.25 వద్ద స్థిరపడింది.

ఇండిగో ప్రభంజనం

క్యూ1లో 37 శాతం పెరిగిన లాభం

ముంబై, జూలై 31: దేశంలో అతిపెద్ద ప్రైవేట్ విమానయాన సంస్థ ఇండిగో ఆర్థిక ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను రూ.811 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన లాభంతో పోలిస్తే 37.1 వాతం వృద్ధిని కనబరిచింది. సంస్థ విమానయాన సేవలు ప్రారంభించిన నాటి నుంచి ఒక త్రైమాసికంలో ఇంతటి స్థాయిలో లాభాలను ఆర్జించడం ఇదే తొలిసారి. ఢిల్లీ కేంద్రస్థానంగా విమాన సేవలు అందిస్తున్న ఇండిగో ప్రస్తుతం 40 శాతం మార్కెట్ వాటా కలిగివున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం 25.6 శాతం ఎగబాకి రూ.5,955 కోట్లుగా నమోదైంది. ప్రయాణికుల నుంచి సమకూరిన ఆదాయం 5.5 శాతం పెరుగడం ఇందుకు దోహదపడినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర రూ.1,290.75గా నమోదైంది.

గోద్రేజ్ లాభాల్లో నిస్తేజం

క్యూ1లో 9 శాతం తగ్గిన ప్రాఫిట్

న్యూఢిల్లీ, జూలై 31: దేశంలో అతిపెద్ద ఎఫ్‌ఎంసీజీ రంగ సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్(జీసీపీఎల్) నిరాశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30తో ముగిసిన మూడు నెలల్లో కంపెనీ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 8.70 శాతం క్షీణించి రూ.225.17 కోట్లకు జారుకుంది. నిర్వహణ ఖర్చులు పెరుగడం, జీఎస్టీతో అమ్మకాల్లో నిస్తేజం నెలకొనడం మొత్తం పనితీరుపై ప్రభావం చూపిందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో లాభం రూ.246.65 కోట్లుగా ఉంది. ఏప్రిల్–జూన్ మధ్యకాలంలో కంపెనీ విక్రయాలు 3.42 శాతం పెరిగి రూ.2,266.69 కోట్లుగా నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. సమీక్షకాలంలో వ్యాపారాన్ని నిర్వహించడానికి రూ.1,998.88 కోట్ల స్థాయిలో ఖర్చు చేసింది. దేశీయంగా వ్యాపారం నిర్వహించడం ద్వారా సంస్థకు రూ.1,196.16 కోట్ల ఆదాయం సమకూరింది. ఏప్రిల్, మే నెలల్లో అమ్మకాలు పుంజుకోగా, అదే జూన్ విషయానికి వస్తే నిస్తేజం నెలకొందని, ముఖ్యంగా జీఎస్టీ అమలులోకి రానుండటంతో సేల్స్‌పై ప్రభావం చూపాయని గోద్రేజ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ నిసబా గోద్రేజ్ తెలిపారు. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర 1.87 శాతం లాభపడి రూ.1,036.40 వద్ద స్థిరపడింది.

బీఎస్ఈలో తెలంగాణ షేర్లు

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు, వాణిజ్య పరిణామం వరుసగా..

A P Paper 321.0(316.3)19174
Ace Software Exp21.35(22.45)226
Aci Infocom 6.97(7.12)132
Aditya Spin 9.03(9.0)840
Agro Tech Foods 512.0(522.75)477
Aishwarya Telcom Ltd 4.51(4.7)900
Alphageo 854.35(851.8)4490
Alufluoride 59.95(58.85)3631
Alumeco 2.95(3.1)549
Amara Raja 834.5(839.0)12913
Andhra Bank 57.0(56.7)150549
Andhra Cements 9.91(9.86)27815
Andhra Petroch 26.8(26.6)48618
Andhra Sugars 342.15(354.2)14536
Anjani Portl 223.15(221.75)3239
Astra Micro 134.2(138.25)105108
Aurobindo 719.4(724.05)240908
Avantel 241.35(247.0)3105
Avanti Feeds 1638.6(1601.3)4746
Avon Organics 5.91(6.11)1550
B N Rathi Securities 36.9(36.9)2978
Balaji Amines 330.2(331.5)2898
Bambino Agro 199.0(193.85)4832
Bartronics India 15.46(15.42)7604
Bgr Energy Sys 149.9(147.8)12859
Bhagiradha 187.2(182.75)35394
Bhagyaind 24.8(25.05)7170
Bhagyanagar W. 27.95(28.75)6
Bnr Udyog 38.25(42.3)1379
Brilliant Securities 8.14(8.48)86266
Cambridge Tech77.4(78.95)1727
Cat Tech 0.59(0.57)2065
Ccl Products 283.0(282.3)1278
Celestial Labs 24.8(23.15)42707
Cil Securities 39.6(37.85)3485
Color Chips 51.55(51.6)28435
Coromandel Fert 448.7(437.0)36036
Country Club 14.86(14.74)22316
Cubex Tubings 18.5(19.0)1949
Cybermate Inf. 3.41(3.36)92579
Danlaw Tech. 54.75(49.1)10470
Deccan Cem1159.95(1169.9)622
Denisons Hyd 1261.95(1279.9)225
Diamond Power Infra26.85(27.4)24135
Divi's Lab 671.9(673.0)80966
Divyashakti Gr 104.0(107.5)8009
Dolphin Med 1.38(1.39)6251
Dr Reddy`s 2385.5(2462.05)90443
Empee Sugars 5.66(5.81)27357
Everest Org 100.0(99.5)286
Facor Alloys 4.08(4.17)153321
Firstobj 16.3(16.6)4299
Fortune Info 110.75(112.15)16587
Four Soft 110.95(112.4)28029
Gati 120.9(121.45)58992
Gayatri 10.24(10.34)141640
Gayatri Proj12.35(13.0)1150
Gennex 4.46(4.42)112708
Gmr Infra 18.75(18.85)2190307
Godavari Drugs 40.15(40.45)4405
Goldinfra 70.15(70.85)18127
Goldstone Tech 8.2(7.85)9795
Granules Ind 136.1(138.4)68888
Gss America Info 20.75(20.9)3439
Gulf Oil Corp 440.0(414.8)13656
Gvk Pwr 12.83(12.45)7119104
Hbl Power 47.7(48.95)33578
Heritage Food 1239.0(1229.1)1024
Hind Fluro 15.39(15.39)1367
Hindustan Bio Sci 1.02(1.02)1000
Hyderabad Ind 1165.1(1148.6)5318
I V R Cons 6.77(7.23)990139
I.c.s.a. 3.3(2.75)34839
Ikf Technologies 0.68(0.65)186647
Incap 42.85(44.7)1175
Infotech Ent 525.0(524.0)1003
Invinex Lab 131.05(131.05)100
Ivrcl Infrastruc 6.77(7.23)990139
K C P 103.65(104.5)17855
Kakatiya Cem384.9(385.15)4608
Kallam Spinning 28.0(27.95)17536
Karan Woosin 1.09(1.14)100
Kaveri Seed 691.95(683.25)75844
Kernex Mic. 36.15(36.9)11839
Knr Constr211.25(208.75)2077
Krebsbio 101.0(100.0)3150
L N Polyesters 2.19(2.19)110
Lanco Ind 375.45(382.1)23724
Lanco Infratech 1.21(1.16)19788826
Laser Dot 8.27(8.7)1
Livewell Home Fin 80.05(79.7)1855
Lokesh Mach 81.05(81.15)4628
Madhucon Proj32.05(32.95)29554
Maytas Infra 47.25(45.2)108777
Medinova Diagno 25.1(26.4)250
Mhril 405.2(406.75)4540
Mic Electronics 8.66(8.71)35430
Moldtek 49.8(50.3)501
Moschip Semi 46.55(47.5)47042
Msr India Ltd 25.75(26.95)109554
N C L Ind 196.25(204.95)14306
Nagarjuna Agri 38.4(38.0)45642
Nagarjuna Con 88.85(89.9)286082
Natco Pharma 973.55(977.75)27540
National Min 126.75(122.7)591465
Nbventure 137.1(141.7)43767
Neha International 6.09(6.41)37978
Neha Int 6.09(6.41)37978
Neocure Thera 3.63(3.8)6275
Nettlinx 92.85(93.05)14709
Neuland Lab 1446.4(1453.5)837
Niharinf 17.6(17.5)4462
Nile 623.1(640.65)11763
Oil Country 46.85(46.05)2761
Padmalaya Tel 9.04(8.61)30359
Pankaj Polymers 7.49(7.14)12414
Panyam Cem 66.6(64.9)5009
Pennar Ind 54.75(54.75)55885
Pflinfotc 5.77(5.77)3550
Phyto Chem 59.9(58.25)1584
Pitti Lamin 54.95(53.1)18519
Pokarna 1294.65(1326.75)1079
Prajay Eng 9.33(9.47)13465
Premier Expl 487.15(503.0)4325
Prism Cement 119.75(120.05)28418
Raasi Refract 5.67(5.96)19
Ragsan Petrochem 60.2(60.1)100
Rain 129.9(130.0)181391
Raj Packaging 57.85(59.95)22038
Rajvir Industries 43.0(41.45)1
Ram Informatics 48.3(47.7)75
Regency Ceramic 5.9(5.8)4508
Restile Ceramics 5.5(5.69)12247
Roopa Industries 13.06(13.32)400
Rubra Medicaments 3.53(3.53)500
Saamya Biotech India 1.8(1.79)824
Sagar Cements 839.3(825.0)754
Samkrg Pistons 296.45(293.65)7543
Sampre Nutritions 46.5(44.3)13047
Sanghi Ind 89.5(92.2)63852
Sanjeevni Indus30.55(30.35)43363
Sark Sys 79.75(78.1)30999
Sathavahana Ispat 42.05(42.8)14792
Saven Tech22.8(22.85)11810
Secunderabad Health 0.96(0.97)15
Sibar Auto 12.6(13.25)60
Sks Microfin845.9(845.95)166391
Sms Pharma77.55(79.3)5049
Southern Online Bio 3.86(3.83)39965
Sowbhagya Exp3.43(3.61)11800
Sr Ray Alkalies 32.9(30.85)1128751
Sree Rayalaseema 134.6(137.55)3073
Srinivasa Shipp 66.5(62.9)7921
Steel Exchange 94.1(89.0)190252
Sujana 1.29(1.28)71879
Sujana Towers 4.96(4.95)25801
Sujanametal 2.13(1.9)296167
Surana Telecom 5.15(5.32)7760
Suryaamba 58.0(59.0)40
Suryachakra Power 1.68(1.69)88765
Suryalak Cott 110.4(108.55)1082
Suryalata Spin 143.65(142.75)303
Suryavanshi Spin 9.28(8.84)350
Suvarna Cem 167.5(168.05)643
Suven 166.4(168.3)66511
Taj Gvk 163.45(159.55)9744
Tanla Solutions 39.05(38.7)250238
Tci Fin 23.5(23.55)2081
Tirumala Seu 1.51(1.52)200
Transcorp Int19.1(18.25)7706
Transgene Biotek 2.76(2.9)35659
Transport Co 313.7(311.7)2787
Trendy Knitwear 0.21(0.21)10080
Tyche 63.25(64.05)3940
Unisocks 3.91(3.98)1300
Usher 8.07(8.07)14398
V B C Ferro 42.0(43.0)721
V S T Ind 3097.65(3139.25)228
Vamshi Rubber 73.15(68.65)9551
Viceroy Hotels 19.25(19.45)28183
Vijay Textiles 60.0(63.15)43893
Vimta Labs 150.1(146.45)13517
Virat Crane 36.5(36.15)1888
Virnichiq 88.4(87.25)31933
Visaka Ind 473.9(482.45)7596
Vista Pharma 32.1(32.95)25814
Vivmed Labs 124.85(125.0)224161
Vivo Bio Tech 76.8(73.9)263
Vmf Softech 102.0(99.65)16905
Waterbase 106.3(106.1)42251
Xl Energy Ltd 1.95(1.96)2360
Ybrant Digital 7.3(7.3)179107
Zen Tech 57.1(56.6)4358
Zenotech 54.8(52.2)10934

వేగంగా కల్వకుర్తి ఎత్తిపోతల పనులు

- ఈనెల 15 నాటికి అక్విడెక్ట్ పూర్తి
- కల్వకుర్తికి పరుగులు తీయనున్న కృష్ణమ్మ
- సాగులోకి రానున్న బీడు భూములు

వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి: పదేండ్ల నుంచి సాగు నీళ్లు లేక పొలాలు బీడుగా మారాయి. ఇక్కడి రైతులు కండ్లు కాయలు కాసేలా ఆశగా నీళ్లకోసం ఎదురుచూస్తున్నారు. పను లు జరిగినట్టు అనిపించేది కానీ.. సాగునీరు వస్తుందన్న నమ్మకం లేకుండె. సమైక్య రాష్ట్రంలో పట్టించుకునే వారు లేక పనులు సాగలే. పుణ్యకాలమంతా దాటిపోయినా.. దుం దుభి నదిలో ఏళ్లతరబడి పెండింగ్ పడ్డ అక్విడెక్ట్ పనులకు మోక్షం రాలే. కానీ, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో సాగునీరు అందుతుందన్న భరోసా రైతన్నలకు కలిగింది. ఇంతకాలం ఎదురుచూసిన రైతుల కల స్వరాష్ట్రంలో సాకారం కాబోతున్నది. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ.. ప్రాజెక్టులు, కాలువల పనుల్లో వేగం పెంచారు. ప్రస్తుతం అక్విడెక్ట్ పనులు చివరిదశకు చేరుకు న్నాయి. ఈ ఏడాదిలో కల్వకుర్తి గడ్డపై కృష్ణమ్మ పరుగులు తీసి బీడు భూములను సస్యశ్యామలం చేయనున్నది.

కాలువల ద్వారా నీళ్లు..

కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించేలా రూపొందించారు. ఈ పథకం ద్వారా మూడు దశల్లో నీటిని ఎత్తిపోయాల్సి ఉంటుంది. గత ఏడాది అవ కాశం ఉన్న ప్రాంతాలకు కాలువలు, చెరువులు, కుంటలను నింపి లక్షా 40వేల ఎకరాలకు సాగునీటిని అందించారు. కొన్నిచోట్ల కాలువలు, వంతెనలు, ఇతర పనులు పెండింగ్‌లో ఉన్నా కృష్ణా జలాలను వాడుకునేలా నీటిని తరలించి కరు వుతో అల్లాడుతున్న రైతులకు ఉపశమనం కలిగించారు.

మరో పక్షం రోజుల్లో..

29వ ప్యాకేజీలోని దుందుభి నదిపై అక్విడెక్ట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయించేందుకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందు కోసం పలుమార్లు పర్యటించారు. ఆకస్మిక తనిఖీలు కూడా చేశారు. ఒక రాత్రంతా దుందుభి నది అక్విడెక్ట్ నిర్మాణ పనుల సమీపంలోనే బస చేశారు. పనులను ఈ నెల 15 వరకు పూర్తిచేస్తామని అధికారులు చెబుతున్నారు. దుందుభి వద్ద నిర్మాణంలో ఉన్న అక్విడెక్ట్‌లో 22 పిల్లర్ల నిర్మాణం పూర్తయ్యింది. కాగా 23 స్లాబ్‌లకు గాను 22 పూర్తి కాగా మిగతాది కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయనున్నారు. సైడ్‌వాల్స్ పనులు కూడా ముగింపు దశలో ఉండడంతో కల్వకుర్తి ప్రాంతంలోని 76 వేల ఎక రాలకు సాగునీరు అందుతుందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా దుందుభి నదిపై చురుగ్గా సాగుతున్న అక్విడెక్ట్ పనులు, (ఇన్‌సెట్)అక్విడెక్ట్ పనులను పరిశీలించి మిడ్జిల్ మండలం రెడ్డిగూడ వద్ద రాత్రిబస చేసిన మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి (ఫైల్)



కల్వకుర్తిలోని 29వ ప్యాకేజీ పనులపై ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నిరంతర పర్యవేక్షణతోనే పనులు

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ: కాల్వల గట్లపై తరచూ తిరిగి, ప్రాజెక్టుల వద్ద పలు మార్లు నిద్ర చేయడంతోపాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన కారణంగానే నిర్మా ణంలో జోరందుకున్నదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని 29వ ప్యాకేజీ వెంట మంత్రి సోమవారం పర్యటించారు. పనులు ముగింపుదశకు చేరుకోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంలో గత ప్రభుత్వాలు కాలయాపన చేశాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో భారీ నీటిపారుదల శాఖ మంత్రులు, సీఎంలు ఏనాడూ ప్రాజెక్టులను సందర్శించలేద న్నారు. పాలమూరు వల్ల కల్వకుర్తి ప్రాంతంలో మొత్తం 1.90 లక్షల ఎకరాలకు సాగునీరందుతుందని మంత్రి వివరించారు.



శ్రావణ సోమవారం కావడంతో వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిక్కి రిసిపోయింది. వివిధ ఆర్జితసేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.17 లక్షల ఆదాయం సమకూరినట్టు, దాదాపు 35 వేల మందికిపైగా భక్తులు దర్శించుకు న్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. -వేములవాడ కల్చరల్



కరీంనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సభ్యత్వ రసీదు అందజేస్తున్న ఎంపీ వినోద్‌కుమార్

విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి

కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్, కలెక్టరేట్: స్వచ్ఛమైన సమాజం కోసం విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. సోమ వారం కరీంనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (సైన్స్‌వింగ్)లో టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత విద్యార్థుల సంక్షేమానికి సీఎం కేసీ ఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. సమాజం గొప్పగా రూపు దిద్దుకునేందుకు విద్యార్థులు రాజకీయాలపై ఆసక్తి చూపాలన్నారు. అంతకు ముందు స్థానిక విట్స్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎస్టీ గురుకుల కళాశాల భవనాన్ని ఎంపీ వినోద్‌కుమార్, జెడ్పీ అధ్య క్షురాలు తుల ఉమ పరిశీలించారు.

35.76 లక్షల రద్దయిన నోట్ల పట్టివేత

ఫెర్టిలైజర్‌సిటీ: రద్దయిన పెద్ద నోట్ల చెలామణికి వచ్చిన ఆరుగురిని గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.35.76 లక్షల విలు వైన రద్దయిన నోట్లను స్వాధీనం చేసుకున్నారు. 'ఖని' వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం సీపీ విక్రమ్ జిత్ దుగ్గల్ వివరాలు వెల్లడించారు. రామగుండం సీఐ వాసుదేవరావు ఎన్టీపీసీ శివారులో తనిఖీలు చేపడుతుండగా మేడిపల్లి వద్ద బొలెరో వాహనంలో ఆరు గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా, రూ.35.76లక్షల విలువైన రద్దయిన నోట్లు లభించాయి. గోల్కొండ ప్రాంతం లో దుస్తుల షాపు నిర్వహించే కే ప్రశాంత్ ప్రకాశ్, గోల్కొండలో పాల వ్యాపారం చేసే మహంకాళి సందీప్, ఏపీలోని చిత్తూరు జిల్లా మదనపల్లిలో వైన్‌షాపు నిర్వ హించే చింతల హర్షవర్ధన్‌లు రద్దయిన పెద్ద నోట్లను మార్పిడి చేసేందుకు పెద్ద పల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్‌రావుపేటకు చెందిన జీ రాజేశ్వర్‌రెడ్డి, జగి త్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆత్మకూరుకు చెందిన మాదాసు రవీందర్, కరీం నగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్‌కు చెందిన చిట్టి ఉదయ్‌కుమార్‌తో కలిసి బ్యాంకర్లను కలిసేందుకు బోలెరో వాహనంలో గోదావరిఖనికి వచ్చి అనూ హ్యంగా పోలీసులకు చిక్కారు. కేసు నమోదు చేసి సదరు ఆరుగురిని అరెస్టు చేశా మని, రద్దయిన నోట్లను స్వాధీనం చేసుకున్నట్టు సీపీ దుగ్గల్ వెల్లడించారు.



వరంగల్ రూరల్ జిల్లా గీసుకొండ మండలం ఎలుకుర్తిలో రైతు సహకార సంఘం ఆవరణలో మొక్క నాటుతున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్



మేడ్చల్ జిల్లా శామీర్‌పేట లేక్ పార్కులో మొక్కనాటి నీళ్లు పోస్తున్న టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేర్వారం రాములు, ఎండీ క్రిస్టినా తదితరులు



మేడ్చల్ జిల్లా పోచంపల్లిలోని అపెరల్ పార్కులో మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద మొక్క నాటి నీళ్లు పోస్తున్న నేషనల్ హైవేస్ అథారిటీ సీజీఎం విజయ్‌వాత్సవ్

మొక్కలే ఆధారం

నమస్తే తెలంగాణ, న్యూస్ నెట్‌వర్క్: మానవ మనుగడకు మొక్కలే ఆధారమని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా గీసుగొండ మండలం ఎలుకుర్తిలో రైతు సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కనూ సంర క్షించాలని కోరారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేర్వారం రాములు మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని లేక్‌పార్క్‌లో మొక్కలు నాటారు. మేడ్చల్ మండలం పోచంపల్లి అపెరల్‌పార్కు, మైసమ్మగూడలో ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు.లక్డీకాపూ ల్‌లో ఉన్న డీజీపీ కార్యాలయ ఆవరణలో డీజీపీ (శాంతి భద్రతలు) అంజనీకుమార్ హరితహారంలో పాల్గొన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద నాయ్ సీజీఎం విజయ్‌వాత్సవ్ మొక్క నాటారు.



హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లోని పోలీసు క్వార్టర్స్‌లో మొక్క నాటుతున్న డీజీపీ (శాంతి భద్రతలు) అంజనీకుమార్

రక్తమోడిన రహదారులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముగ్గురి దుర్మరణం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 52 మందికి గాయాలు

బోయినపల్లి/పిట్లం/శక్కర్‌నగర్/మానవపాడు/భూపాలపల్లి టౌన్: రహదారులు రక్తమోడాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. పలుచోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 52 మంది గాయపడ్డారు. ఈ ఘటనలు సోమవారం రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, జోగుళాంబ గద్వాల, భూపాలపల్లి జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదు రుపాక-జగ్గారావుపల్లి గ్రామాల మధ్య సోమవారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో వేములవాడకు చెందిన పుప్పాల నరేశ్ (20), వేములవాడ మండలం శభాష్‌పల్లికి చెందిన సాయి, మరో వాహనదారు డైన బూర శ్రీనివాస్ (29) అక్కడికక్కడే మృతిచెందారు.

నిజామాబాద్ జిల్లాలో 32మందికి గాయాలు

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూర క్యాంపు వద్ద ఆర్టీసీ బస్సు, ఎదు రుగా వస్తున్న ఇసుక లారీ ఢీకొన్నాయి. బస్సులో ముంబై, పుణే, లాతూర్‌కు వెళ్తున్న 32మందికి గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ శ్రీనివాస్‌రావు కుడికాలు, ఎడమ చేయి విరిగిపోయాయి. లారీ డ్రైవర్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ వారిని నిజామాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

కామారెడ్డి జిల్లాలో రెండు ఆటోలు ఢీ..

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్న కొడప్‌గల్ జాతీయ రహదారిపై రెండు ఆటోలు ఢీకొనడంతో 13మంది గాయపడ్డారు. పిట్లం మండలం కారేగాం నుంచి పిట్లం వైపు వెళ్తున్న ఆటో, పిట్లం నుంచి చిన్నకొడప్‌గల్ వైపు ఎదురెదురుగా వస్తున్న ఆటోలు ఢీకొట్టాయి. రెండు ఆటోల్లో ప్రయాణిస్తున్న 13మందికి గాయా లయ్యాయి. వీరిని పిట్లంలోని పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు.

బస్సు, లారీ ఢీ: ఐదుగురికి గాయాలు

జోగుళాంబ గద్వాల జిల్లా 44వ జాతీయ రహదారి మానవపాడు స్టేజీ వద్ద లారీ, బస్సు ఢీకొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. గాయపడిన డ్రైవర్ రియాజ్ ఖాన్, ప్రయాణికులు నాగవేణి, హరిబాబు, సిద్దమ్మ, వెంకటరమణను చికిత్స నిమిత్తం కర్నూల్ దవాఖానకు తరలించారు.

ఎమ్మెల్యే మధు సతీమణికి గాయాలు..

పెద్దపల్లి జిల్లా మంథని ఎమ్మెల్యే పుట్ట మధు సతీమణి, సర్పంచ్ శైలజ ప్రయాణి స్తున్న కారును ఆదివారం రాత్రి భూపాలపల్లి శివారులో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శైలజతోపాటు కారు డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు.



నిజామాబాద్ జిల్లా సాలూర వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బస్సు

ఇద్దరు విద్యార్థినుల బలవన్మరణం

ఖమ్మం జిల్లాలో మేనమామతో పెండ్లి ఇష్టం లేక ఆత్మహత్య

వికారాబాద్ జిల్లాలో ఉరి వేసుకున్న కేజీబీవీ విద్యార్థిని

కొణిజర్ల/మర్పల్లి/దమ్మపేట: వేర్వేరు ప్రాంతాల్లో సోమ వారం ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోగా మరోచోట ఓ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించింది. ఇష్టం లేని వ్యక్తితో పెండ్లి నిశ్చయం చేసినందుకు ఖమ్మం జిల్లాలో పాలిటెక్నిక్ విద్యార్థిని, వికారాబాద్ జిల్లా మర్పల్లి కేజీబీవీలో మనస్తాపంతో మరో విద్యా ర్థిని ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇది లావుండగా తండ్రి డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ విద్యార్థిని ఆత్మహ త్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా..

ఇష్టంలేని వ్యక్తితో పెళ్లి కుదిర్చినందుకు..

కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన నరసింహా రావు కూతురు బూడిగ భవానీ(18) ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం సింగరాయపాలెంలోని అమ్మ మ్మ ఇంట్లో ఉంటూ, తనికెళ్లలోని ఓ ప్రైవేటు కళాశా లలో పాలిటెక్నిక్ ఫైనలియర్ చదువుతుంది. మేన మామతో వివాహం జరిపించేందుకు ఇరుకుటుం బాల వారు ఇటీవల నిశ్చయించారు. మనస్తాపానికి గురైన భవానీ అప్పటినుంచి తన తల్లిదండ్రులతో సరిగా మాట్లాడటం లేదు. ఈ క్రమంలో సోమవారం సింగరాయపాలెంలోని అమ్మమ్మ ఇంట్లో చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది.

మర్పల్లి కేజీబీవీలో..

వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం కొత్తపల్లికి చెందిన కేరెళి రాజిరెడ్డి కూతురు హారిక.. తల్లి మృతి చెందడంతో అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుం టున్నది. మూడేండ్ల క్రితం హారికను మర్పల్లిలోని కేజీబీవీలో చేర్పించారు. ఆదివారం ఉదయం ఎని మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని తన డబ్బులు పోయాయని అందరిని అడిగింది. అందులో భాగం గా హారికను కూడా ఆరాతీసింది. సాయంత్రం హారిక తన స్నేహితులతో కలిసి భోజనం చేసింది. అంతా కలిసి నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో మరో విద్యార్థినికి చెవిపోటు రావడంతో మందులు వేసుకో వడానికి నిద్రలేచింది. పక్కన బెడ్‌లో హారిక లేకపో వడంతో ఉదయాన్నే ఏఎస్‌ఎంకు సమాచారం ఇచ్చింది. ఉపాధ్యాయులు, విద్యార్థినులు గాలించగా పాఠశాల వెనుక బాదం చెట్టుకు ఉరేసుకొని విగత జీ విగా కనిపించింది. అయితే ఆత్మహత్యకు గల కార ణాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యులు కేజీబీవీకి వచ్చి సిబ్బంది తీరుపై ఆందోళనకు దిగారు. ప్రత్యేకా ధికారిణి నిర్లక్ష్యంతో హారిక ఆత్మహత్య చేసుకుందని ఆమెను సస్పెండ్ చేయాలని ధర్నా చేశారు. ప్రత్యేకా ధికారిణి ప్రభావతిని సస్పెండ్ చేశామని, విద్యార్థిని కుటుంబానికి రూ.3లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామన్న ఎమ్మెల్యే హామీ మేరకు వారు శాంతించారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పూనెం చందన దమ్మపేట మండలం అంకంపాలెం గిరిజన పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుంది. సోమ వారం ఉదయం తండ్రికి ఫోన్ చేసి డబ్బులు కావా లని అడిగింది. తండ్రి మందలించడంతో మన స్తాపానికి గురై మరుగుదొడ్లు శుభ్రపరిచే యాసిడ్ తాగింది. ఆమె ఖమ్మం దవాఖానలో చికిత్స పొందుతున్నది.



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం సింగరాయపాలెంలో భవానీ మృతదేహం

పంచలోహ విగ్రహాలు విక్రయిస్తున్న వారి అరెస్ట్

రూ.40 లక్షల విలువ చేసే రెండు బుద్ధ విగ్రహాలు స్వాధీనం

ఫెర్టిలైజర్‌సిటీ: పురాతన పంచలోహ విగ్రహాలను సరఫరా చేస్తున్న ముగ్గురు పోలీసులకు చిక్కారు. వారి వద్ద నుంచి రూ.40 లక్షల విలువ చేసే బుద్ధుడి పంచలోహ విగ్రహాలు రెండింటిని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం పెద్ద పల్లి జిల్లా గోదావరిఖనిలో సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రామగుండం నగరానికి చెందిన నీలం తిరుపతి, కరీం నగర్ జిల్లా వీణవంక గ్రామానికి చెందిన దాసరి రామస్వామి స్నేహితులు. హైద రాబాద్ చింతల్ ప్రాంతానికి చెందిన విజయ్‌కుమార్ వద్ద రెండు పురాతన విగ్ర హాలున్నాయని, వాటిని విక్రయిస్తే లక్షల రూపాయల కమీషన్ వస్తుందని రామ స్వామి తిరుపతికి చెప్పాడు. ఈ మేరకు రామస్వామి ఓ విగ్రహాన్ని గోదావరిఖ నికి తీసుకొని వచ్చి తిరుపతికి అప్పగించాడు. దీన్ని విక్రయించేందుకు తిరుపతి బస్టాండ్ కాలనీలోని తన ఇంట్లో సిద్ధంగా ఉండగా ఖని వన్ టౌన్ పోలీసులు, టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడి చేశారు. విగ్రహాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు తిరుపతి, రామస్వామిని అదుపులోకి తీసుకున్నారు. వీరిచ్చిన సమా చారం మేరకు హైదరాబాద్‌లోని విజయ్‌కుమార్‌ను కూడా అరెస్టు చేసి అతని వద్ద గల మరో పంచలోహ విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

చోరీ కేసుల్లో ముగ్గురు నిందితుల రిమాండ్

60 తులాల బంగారం, 150 తులాల వెండి అభరణాలు స్వాధీనం

సిద్దిపేట టౌన్: ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను, అతనికి సహకరిస్తున్న ఇద్దరిని సిద్దిపేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద నుంచి 60 తులాల బంగారం, 150 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొన్నారు. సిద్దిపేట సీపీ శివకుమార్ సోమవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలం ధర్మాజీపేటకు చెందిన వెంగలి భిక్షపతి జల్సాలకు అలవాటు పడి డబ్బు కోసం చోరీలు చేస్తు న్నాడు. ఈ క్రమంలోనే సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో తొమ్మిది దొంగ తనాలు, మెదక్ జిల్లాలో ఒకటి, కామారెడ్డి జిల్లాలో నాలుగు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు దొంగతనాలకు పాల్పడ్డాడు. కొండపాక మండలం తిప్పారం గ్రామానికి చెందిన బుర్ర రాజు, గజ్వేల్‌కు చెందిన గజ్జె గోపాల్ సహకారంతో చోరీ సొత్తును విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలోనే వీరిని దుబ్బాక బస్టాండ్‌లో అనుమానాస్పదంగా కనిపించగా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని..

బైక్‌తో ఢీకొట్టి చంపిన భర్త.. మరోచోట కరెంట్ స్తంభం ఎక్కి..

ములుగు, నమస్తే తెలంగాణ : భార్య కాపురానికి రావడం లేదని బైక్‌తో ఢీకొట్టి కడ తేర్చిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన బొంతు యాదగిరికి ములుగుకు చెందిన సుమలత(28)కు కొన్నేండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆరు నెలలుగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సుమలత పిల్ల లతో తల్లిగారింటికి వెళ్లిపోయింది. దీంతో అక్కసు పెంచుకున్న యాదగిరి సోమ వారం మధ్యాహ్నం భార్య సుమలతకు ఫోన్ చేసి పురుగుల మందు తాగానని తనను కాపాడాలని వేడుకున్నాడు. కంగారు పడ్డ సుమలత తన సమీప బంధు వులైన పద్మ, సరోజనలతో కలిసి ములుగు పోలీస్ స్టేషన్ నుంచి శివాలయం రోడ్డులో గల యాదగిరి అద్దెకు ఉంటున్న ఇంటికి వస్తుండగా అతడు బైక్‌పై స్పీడ్‌గా వచ్చి ముగ్గురు మహిళలను ఢీ కొట్టి పారిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుమలత చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్సై వెంక టేశ్ తెలిపారు. గాయపడిన పద్మ, సరోజనలు చికిత్స పొందుతున్నారు.

కరెంట్ స్తంభం ఎక్కి ఆత్మహత్యాయత్నం

మరిపెడ(మహబూబాబాద్), నమస్తే తెలంగాణ: భార్యను కాపురానికి పంపడం లేదని ఓ యువకుడు కరెంట్ స్తంభం ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన సంఘ టన సోమవారం ఎల్లంపేట శివారు మంచ్యాతండాలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కురవి మండలంలోని తేజావత్ తండాకు చెందిన భాస్కర్ తన భార్యను కాపురానికి తీసుకెళ్లడానికి ఆదివారం మంచ్యాతండాకు వచ్చాడు. సోమవారం పొద్దున్నే భార్య మౌనికను కాపురానికి పంపాలని అత్తామామలను కోరాడు. అందుకు వారు నిరాకరించడంతో మనస్తాపానికి గురైన భాస్కర్ కరెంట్ స్తంభం ఎక్కి ఆత్మహత్యకు యత్నించాడు. గాయపడిన అతడిని ఏరియా దవాఖానకు తరలించారు.

నాలో మరో కోణాన్ని చూస్తావ్.. జాగ్రత్త!



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ గుత్తా జ్వాల ఉగ్రరూపం దాల్చింది. తనను పదేపదే టార్గెట్ చేస్తున్న నెటిజన్లపై మండిపడింది. 'మరోసారి ఇలాంటి కామెంట్ పెట్టావో.. నాలో మరో కోణాన్ని చూస్తావ్ జాగ్రత్త' అంటూ సోషల్ మీడియాలో ఓ నెటిజన్‌ను ఘాటుగా హెచ్చరించింది. వివరాల్లోకెళితే.. ఇటీవల తల్లి, సోదరితో కలిసి ఉన్న ఓ వీడియోను జ్వాల సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనిపై ఓ అభిమాని స్పందిస్తూ, 'మీ తల్లి చైనా దేశస్థురాలైనందుకేనా, నీవు పదేపదే ప్రధాని నరేంద్ర మోదీని వ్యతిరేకిస్తున్నావ్?' అని పోస్ట్ చేశాడు. కొన్నిరోజులుగా సిక్కింలోని డొక్లామ్‌లో భారత్, చైనా సైన్యాల మధ్య ప్రతిష్ఠంభన నెలకొన్న సంగతి తెలిసిందేగా! దీన్ని ప్రస్తావిస్తూ ఆ నెటిజన్ పైవిధంగా పోస్ట్‌చేశాడు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జ్వాల.. 'ఏదైనా మాట్లాడేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకో. ఏదైనా అడగాలనుకుంటే నేరుగా నన్ను అడుగు. అంతే కానీ, ఈ సంభాషణలోకి అనవసరంగా మా అమ్మానాన్నలను లాగుతున్నావెందుకు? మరోసారి ఇలాగే చేస్తే, నాలో మరో కోణాన్ని చూడాల్సి వస్తుంది. గుర్తుంచుకో' అని ఆ నెటిజన్ పోస్ట్‌కు దీటుగా బదులిచ్చింది. మరొకతను, అజరుద్దీన్ అంశాన్ని ప్రస్తావిస్తూ, 'అజర్ వల్లే మీ వైవాహిక జీవితంలో విభేదాలొచ్చాయంట కదా' అని పోస్ట్ చేశాడు. 'నా ముందు కొచ్చి ఇలాంటివి మాట్లాడు, అప్పుడు చెప్తా' అని జ్వాల ఘాటుగా స్పందించింది. జ్వాల తల్లి చైనా దేశస్థురాలు. తల్లితో కలిసి ఉన్న వీడియోను పోస్ట్ చేసినప్పటి నుంచి జ్వాలపై 'యాంటీ మోదీ, యాంటీ నేషనల్' అంటూ సోషల్‌మీడియాలో చాలామంది నెటిజన్లు వ్యాఖ్యలు చేస్తున్నారు.

లాస్‌ఏంజెల్స్‌కు 2028 పారిస్‌కు 2024 విశ్వక్రీడలు

లాస్ ఏంజెల్స్ (యూఎస్ఏ): 2028 ఒలింపిక్స్‌కు అమెరికాలోని లాస్ ఏంజెల్స్ నగరం ఆతిథ్యమివ్వనుంది. ఈ మేరకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లు లాస్ ఏంజెల్స్ టైమ్ డైలీ తెలిపింది. 2024 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులను ఫ్రాన్స్‌లోని పారిస్ నగరానికి కట్టబెట్టినట్లు సమాచారం. ఈ విషయాన్ని మంగళవారం అధికారికంగా ప్రకటించనున్నారు. వాస్తవానికి గతానికి భిన్నంగా ఈసారి వరుస రెండు ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులకు బిడ్డింగ్ ఒకేసారి జరుపాలని ఐవోసీ నిర్ణయించింది. అందులో భాగంగానే ఈ ఏడాది జూన్‌లో 2024, 2028 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం పారిస్, లాస్ ఏంజెల్స్ నగరాలు బిడ్డింగ్ దాఖలు చేశాయి. దీంతో 2024కు పారిస్, 2028 ఒలింపిక్స్‌కు లాస్ ఏంజెల్స్ నగరాలను ఖరారు చేశారు. లాస్ ఏంజెల్స్ నగరం విశ్వక్రీడలకు ఆతిథ్యమివ్వడం ఇది మూడోసారి కానుంది. గతంలో 1932, 1984 ఒలింపిక్స్ ఇక్కడ జరిగాయి.

అంతర్జాతీయ కరాటేలో సయ్యదాకు స్వర్ణం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మన రాష్ట్ర కరాటే క్రీడాకారిణి సయ్యదా ఫాలక్ మరోసారి అంతర్జాతీయ వేదికపై సత్తాచాటింది. హైదరాబాద్‌లోని పాతబస్తీకి చెందిన సయ్యదా కోల్‌కతాలో జరిగిన మూడో అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించింది. సీనియర్ మహిళల కుమిటీ ఈవెంట్ 65కిలోల కేటగిరీలో సయ్యదా చాంపియన్‌గా నిలిచి పసిడి పతకాన్ని అందుకుంది. ఆతిథ్య భారత్‌తో పాటు ఇరాన్, బంగ్లాదేశ్, మలేసియా, శ్రీలంక, నేపాల్, భూటాన్ దేశాల నుంచి దాదాపు 3,600కుపైగా కరాటే ప్లేయర్లు ఈ టోర్నీలో పోటీపడ్డారు. అంతర్జాతీయస్థాయిలో పతకం నెగ్గడం సయ్యదాకు ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఎన్నోసార్లు విదేశీ వేదికలపై సత్తాచాటిన సయ్యదా తన కెరీర్‌లో ఇప్పటిదాకా 30కిపైగా అంతర్జాతీయ పతకాలు కొల్లగొట్టడం విశేషం.



చైనా వస్తువుల సంగతేంటో తెలుసుగా

జుల్ఫికర్‌ను చిత్తుచేస్తానంటున్న విజేందర్



న్యూఢిల్లీ: భారత ప్రొఫెషనల్ స్టార్ బాక్సర్ విజేందర్ సింగ్..మరో నాకౌట్‌పై గురిపెట్టాడు. ఇప్పటికే బరిలోకి దిగిన ఎనిమిది బౌట్లలో ఏడు నాకౌట్ విజయాలు సొంతం చేసుకున్న విజ్జూ..తన అద్వితీయమైన రికార్డును కొనసాగించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో శనివారం డబ్ల్యూబీవో ఓరియంటల్ సూపర్‌మిడిల్ వెయిట్ చాంపియన్, చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమితాలీతో విజేందర్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. ఈ బౌట్‌లో గెలిచినోళ్లకు ప్రత్యర్థి టైటిల్ కూడా దక్కుతుంది. సోమవారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న విజేందర్ తన బౌట్ గురించి మీడియాతో మాట్లాడాడు. 'నా కోసం ప్రార్థించండి. ప్రత్యర్థిని నాకౌట్ చేసేందుకు వంద శాతం ప్రయత్నిస్తా. జుల్ఫికర్ గురించి అంతగా తెలియదు. వికీపీడియాలో వెతికినా సరైన సమాచారం దొరుకలేదు. అతను చైనా బాక్సర్. అయినా, చైనా వస్తువుల గురించి మనందరికి తెలిసిన విషయమేగా, అవి ఎక్కువ రోజులు మన్నలేవు. జుల్ఫికర్ కూడా నా దృష్టిలో అంతే. అతన్ని చిత్తుచిత్తుగా ఓడిస్తా. ప్రపంచ చాంపియన్‌షిప్ గురించి ఇప్పుడే ఏం ఆలోచించడం లేదు. దానికి ఇంకా సమయముంది. కెరీర్ సాఫీగా సాగడంపై సంతోషంగా ఉంది' అని విజేందర్ అన్నాడు.

ఒలింపిక్స్‌లో క్రికెట్!

మోకాలడ్డుతున్న బీసీసీఐ

ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టాలన్నది ఐసీసీ కల. అన్నీ అనుకూలిస్తే 2024 పారిస్‌లో జరిగే గేమ్స్‌లో దీన్ని అమలు చేయాలని ముమ్మరంగా ప్రయత్నిస్తున్నది. టీ20 ఫార్మాట్ కావడంతో భారత్‌కు కూడా పతకం గెలిచే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మరి ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టకుండా అడ్డుకుంటున్నది ఎవరు? అంటే.. ఠక్కున అందరూ బీసీసీఐ వైపు వేలు చూపెడుతున్నారు. ప్రపంచ క్రికెట్‌లో పెద్దన్న పాత్ర పోషిస్తున్న బీసీసీఐ దీన్ని ఎందుకు అడ్డుకుంటున్నది? అసలు కథ ఏంటీ?



చెన్నై: మొట్ట మొదటిసారిగా 1900 పారిస్ గేమ్స్‌లో క్రికెట్‌ను ఆడారు. ఆ తర్వాత రకరకాల కారణాలతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) దీన్ని పక్కనబెట్టింది. అనాటి నుంచి ఈనాటి వరకు మళ్లీ ఒలింపిక్స్‌లో క్రికెట్‌లో గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ టీ20 ఫార్మాట్‌కు పెరుగుతున్న క్రేజ్ దృష్ట్యా ప్రపంచంలోని మిగతా దేశాలకు క్రికెట్‌ను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఐసీసీ విశ్వ క్రీడల వైపు మొగ్గు చూపింది. దీనికి ఐసీసీలోని మిగతా సభ్య దేశాలు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చాయి. కానీ వీళ్లిచ్చే మద్దతు కంటే బీసీసీఐ ఈ ప్రతిపాదనకు ఒప్పుకోవడం అంతర్జాతీయ బోర్డుకు అత్యవసరం. ఎందుకంటే ప్రపంచ క్రికెట్‌లో ఏదీ చేయాలన్నా భారత్ ఉంటేనే సాధ్యమవుతుంది. రెవెన్యూ పరంగా క్రికెట్‌కు భారత్ అతిపెద్ద మార్కెట్. ఏ టోర్నీకైనా కళ రావాలంటే టీమ్‌ఇండియా ఉండాల్సిందే. దీనికి తోడు నాణ్యమైన జట్లు ఉండటం అదనపు బలం. ఇన్నీ అనుకూలతల మధ్య ఐసీసీ పెద్దన్నను ఒప్పించేందుకు శతధా ప్రయత్నిస్తున్నది. కానీ బీసీసీఐ మాత్రం ససేమిరా అంటున్నది.

ఒలింపిక్ క్రీడ కాదు..

ఐసీసీ ప్రతిపాదనకు నో చెప్పడానికి బీసీసీఐ కూడా పలు కారణాలు చూపెడుతున్నది. ముందుగా క్రికెట్ ఒలింపిక్ క్రీడ కాదని మన బోర్డులోని మెజారిటీ సభ్యుల అభిప్రాయం. అందుకే ఈ ప్రతిపాదనను అంగీకరించేందుకు వాళ్లెవరూ సిద్ధంగా లేరని బోర్డు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. 'బీసీసీఐ స్వతంత్రంగా పని చేసే సంస్థ. ఒకవేళ ఐసీసీ ప్రతిపాదనకు అంగీకరిస్తే మేం భారత ఒలింపిక్ కమిటీ చెప్పినట్లుగా వినాలి. వాళ్లు చెప్పినట్లే నడువాలి. మా అధికారాలు పని చేయనప్పుడు మేమెందుకు ఒప్పుకోవాలి. మా స్వతంత్రతను ఎందుకు వదులుకోవాలి. ఇది మాకు ఎట్టి పరిస్థితుల్లో ఆమోదయోగ్యం కాదు. దీనికితోడు ఇటీవల బీసీసీఐ పట్ల ఐసీసీ ప్రవర్తన సరిగ్గా లేదు. కొత్తగా తీసుకొచ్చిన డబ్బుల పంపిణీ విధానంలో మాకు చాలా అన్యాయం చేశారు. ఇప్పుడు సొంత ప్రయోజనాల కోసం ఐసీసీ పాకులాడుతున్నది. ఇలాంటప్పుడు మేమెందుకు ఆమోదించాలి. ఇంత పెద్ద నిర్ణయం తీసుకుంటున్నప్పుడు ఆర్థిక లావాదేవీల గురించి కూడా చర్చించాలి కదా. ఈ విషయాన్ని పట్టించుకోవడమే లేదు' అని సదరు అధికారి వివరించారు. ఒలింపిక్స్‌లో ఆడే సమయంలో ఓ ద్వైపాక్షిక సిరీస్ ఆడితే అంతకంటే ఎక్కువ డబ్బు వస్తుందని కొంత మంది వాదన. మరోవైపు ఈ నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించలేదని, బలవంతంగా తమ మీద రుద్దొద్దని, అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని మరికొందరు చెబుతున్నారు.





రాయ్ జోక్యం

కొన్ని నెలలుగా తమను ఒప్పించేందుకు ఐసీసీ ప్రయత్నిస్తున్నా బీసీసీఐ వైఖరి మాత్రం మారడం లేదు. కానీ పరిపాలన కమిటీ (సీవోఏ) చీఫ్ వినోద్ రాయ్ రాకతో పరిస్థితిలో కొంత మార్పు వచ్చినట్లు కనిపిస్తున్నది. ఇటీవల ఇదే అంశంపై చర్చించిన రాయ్.. సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని బోర్డు సీఈవో రాహుల్ జోహ్రీని ఆదేశించారు. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం మళ్లీ బీసీసీఐకే వదిలేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు పారిస్ గేమ్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టాలంటే సెప్టెంబర్‌లో ఐవోసీకి ఐసీసీ తమ అంగీకారాన్ని తెలియజేయాలి. దీనికి తోడు ఐవోసీ కూడా ఓ మెలిక పెట్టింది. టాప్ జట్టు, టాప్ ఆటగాళ్లు టోర్నీలో ఆడుతామని గట్టి హామీ ఇస్తేనే తాము ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను పరిశీలిస్తామని ఐసీసీకి చాలా స్పష్టంగా చెప్పింది. దీంతో బీసీసీఐ అంగీకారం లేకుండా ఈ ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసేందుకు అంతర్జాతీయ క్రికెట్ బోర్డు సాహసించడం లేదు. ఓవరాల్‌గా ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చూడాలంటే.. పెద్దన్న శాసించాలి. మరి దీనిపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో.. వేచి చూడాల్సిందే..!

కొత్త కొత్తగా..

కోచింగ్ శైలి మార్చిన రవిశాస్త్రి.. తక్షణ ప్రభావంతో ఆటగాళ్లు సంతృప్తి



కొలంబో: ఎన్నో వివాదాలు.. మరెన్నో విమర్శల తర్వాత రెండోసారి భారత క్రికెట్ జట్టు చీఫ్ కోచ్‌గా పగ్గాలు చేపట్టిన రవిశాస్త్రి.. కోచింగ్‌లోనూ కొత్త పద్ధతులను ప్రవేశపెట్టాడు. ఆటగాళ్లు మ్యాచ్‌కు సన్నద్ధమయ్యే తీరును పూర్తిగా మార్చేశాడు. తుది జట్టు ఎంపికలోనూ పాత పద్ధతులకు మంగళం పాడబోతున్నాడు. బాధ్యతలు స్వీకరించి కొన్ని రోజులే అయినా.. కొత్త మార్పులతో తక్షణ ప్రభావం కనిపిస్తుండటంతో ఆటగాళ్లు కూడా శాస్త్రి శైలిపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఆటగాళ్లకు మరింత స్వేచ్ఛ ఇస్తానని చెబుతూనే వాళ్ల కర్తవ్యాలను, లక్ష్యాలను స్పష్టంగా చూపెడుతున్నాడు. మరి ముున్ముందు మరెన్ని కొత్త పద్ధతులు తీసుకొస్తాడో చూడాలి మరి..!

ప్రాక్టీస్ చేస్తూనే క్రీజులోకి:

కోచింగ్‌లో భాగంగా శాస్త్రి.. గాలె టెస్టులో ఓ విన్నూత్నమైన మార్పును తీసుకొచ్చాడు. మామూలుగా అయితే ఆటగాళ్లు తమ సమయం వచ్చినప్పుడు నేరుగా మైదానంలోకి వెళ్లి బ్యాటింగ్‌కు దిగుతారు. కానీ రవి కాస్త కొత్తగా ఆలోచించాడు. క్రీజులోకి వెళ్లడం కంటే ముందు నెట్స్‌లో ప్రాక్టీస్ చేయించాడు. దీంతో ఆటగాళ్లు పూర్తిస్థాయిలో వామప్ అవుతారని అతని భావన. తొలి టెస్టులో ఇది మంచి ఫలితాన్నిచ్చింది కూడా. ఎలాగంటే.. గాలె మ్యాచ్ కోసం భారత్ జట్టు కంటే ముందే ధవన్-ముకుంద్ స్టేడియానికి చేరుకొని నెట్స్‌లో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. చాలాసేపటి తర్వాత మిగతా సభ్యులు వచ్చినా నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. కానీ వీళ్లిద్దరు మాత్రం వామప్‌ను ఆపలేదు. కోహ్లీ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోవడంతో ఈ జంట నేరుగా క్రీజులోకి వెళ్లి బ్యాటింగ్‌కు దిగింది. అప్పటికే మంచి వామప్ కావడంతో ధవన్.. లంక బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఓపెనర్లు అలా వెళ్లారో లేదో పుజారా నెట్స్‌లోకి వచ్చి ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. దీని ఫలితం ఓ శతకం. కొద్దిసేపటి తర్వాత కోహ్లీ.. ఇలా వరుసగా రావడం ఇక్కడ వామప్ కావడం, బ్యాటింగ్‌కు వెళ్లడం. ఇన్నింగ్స్ ముగిసే వరకు ఇదే తంతు. గతంలో టీమ్‌ఇండియా ఎప్పుడూ ఇలా ప్రాక్టీస్ చేయలేదు. కొత్త తరహాలో ఉండటం, ఫలితం కూడా వెంటనే కనిపిస్తుండటంతో ఆటగాళ్లు కూడా దీన్ని ఆమోదించారు. నంబర్‌వన్ హోదా ఉన్న జట్టు మైదానంలోనూ అదే స్థాయిలో ఆడాలన్నది కోచ్ ఆకాంక్ష. ఈ కోరికను మైదానంలో జట్టు సభ్యులు సమర్థంగా తీరుస్తున్నారు.

ఆలోచనల్లోనూ మార్పు..

రవి టీమ్ సభ్యులతో గడిపింది కొద్ది కాలమే అయినా ఆటగాళ్ల దృక్పథంలో గణనీయమైన మార్పు కనిపిస్తున్నది. క్రికెటర్లతో తొలి ముఖాముఖి భేటీలో శాస్త్రి ఒకటే ఒక్క విషయాన్ని వివరించాడు. అదేమిటంటే.. 'మనం ఏదైనా చేయాలని అనుకున్నప్పుడు, దాని కంటే ముందు ఆటను ఆస్వాదించడం మొదలుపెట్టాలి. దీంతో పాటు మీరు క్రికెట్‌ను ఎందుకు ఆడుతున్నారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. ఆటపై మీకు ఉన్న అభిరుచిని మైదానంలో చూపెట్టండి' అని కర్తవ్య బోధన చేశాడు. దీన్ని బాగా అర్థం చేసుకున్న ఆటగాళ్లు మైదానంలో తమ నైపుణ్యాన్ని చూపెడుతున్నారు.

ఆటగాళ్లకు స్వేచ్ఛ..

శాస్త్రి కోచ్‌గా పగ్గాలు చేపట్టిన తొలినాళ్లలో తీసుకున్న ఓ నిర్ణయం ఆటగాళ్లలో నమ్మకాన్ని బాగా పెంచింది. అనారోగ్యం లేదా గాయంతో జట్టుకు దూరమైన ఆటగాడు ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటే నేరుగా తుది జట్టులో అవకాశం కల్పించేవారు. ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్.. గాయపడిన రహానే ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. రహానే స్థానంలో వచ్చిన కరుణ్ నాయర్ ట్రిపుల్ సెంచరీ కొట్టాడు. వీళ్లిద్దరిలో ఎవర్ని తీసుకోవాలనే మీమాంస ఎదురైనప్పుడు రహానేకు అవకాశమిచ్చారు. ఎందుకంటే ఓ నిబంధన ఉన్నప్పుడు దానికి కట్టుబడాలన్నది శాస్త్రి సిద్ధాంతం. ఇదే విషయాన్ని కోహ్లీ మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశంలో వెల్లడించాడు. గత రెండేండ్లలో దీనికి మరింత ప్రాధాన్యం పెరిగింది. అనారోగ్యం నుంచి కోలుకున్న రాహుల్ పూర్తి ఫిట్‌నెస్‌తో జట్టుతో కలిశాడు. ఆదివారం జట్టు సభ్యులతో కలిసి రిసార్ట్‌లో ఎంజాయ్ కూడా చేశాడు. అతని ఫిట్‌నెస్‌పై అధికారికంగా మేనేజ్‌మెంట్ ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. కానీ అతను మాత్రం రెండో టెస్టుకు తుది జట్టులో చోటు ఉంటుందనే నమ్ముతున్నాడు. అంటే తన స్థానంలో వచ్చిన ప్లేయర్ బాగా ఆడినా తన చోటుకు ఎలాంటి ఢోకా ఉండదని క్రికెటర్‌కు ఓ రకమైన భరోసా కల్పించాడు. దీని వల్ల కొన్ని సమస్యలు వచ్చినా అవి తాత్కాలికమేనన్నది కోచ్ అభిప్రాయం.

ప్యారీ డబుల్

సాకర్‌లో భారత్ ఘన విజయం



కౌలాలంపూర్: ప్యారీ వరుసగా రెండుగోల్స్ నమోదు చేయడంతో భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు 2-0 తేడాతో మలేసియా జట్టుపై ఘన విజయం సాధించింది. చివరి పావుగంట సమయంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి దిగిన ప్యారీ ఆట రెండో అర్ధభాగం 79, 86 నిమిషాల్లో గోల్స్ కొట్టింది. దీంతో సోమవారం మలేసియాతో జరిగిన స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత అమ్మాయిలు గెలుపు సాధించారు. ఆట ప్రారంభం నుంచే భారత అమ్మాయిలు ఎదురుదాడి వ్యూహంతో మలేసియా గోల్‌పోస్టుపై దాడులు చేయగా.. ప్రత్యర్థులు కేవలం డిఫెన్స్‌కే పరిమితమయ్యారు. గోల్స్ నిలువరించడమే లక్ష్యంగా మలేసియా అమ్మాయిలు ఆడడంతో ఎలాంటి గోల్స్ నమోదు కాలేదు. చివరకు మరో పావుగంటలో ఆట ముగుస్తుందనగా.. ప్యారీ రెండు గోల్స్‌తో భారత జట్టు విజయాన్నందుకుంది.

ఆరు సిక్స్‌ల ఫీట్ అందుకుంటానేమో!



గాలె: అనతికాలంలోనే భారత జట్టులో కీలక ఆటగానిగా ఎదిగిన యువ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా.. శ్రీలంకతో గాలె టెస్ట్ ద్వారా అరంగేట్రం చేశాడు. దూకుడుకు మారుపేరైన పాండ్యా తన తొలి ఇన్నింగ్స్‌లోనే అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. లంకకు భారీ లక్ష్యం నిర్దేశించడంలో భాగమైన పాండ్యా టెస్ట్‌ను కూడా వన్డే తరహాలోనే ఫీలయ్యానని చెప్పుకొచ్చాడు. టెస్ట్‌లకు ఎలా సిద్ధమయ్యావు అన్న దానికి పాండ్యా స్పందిస్తూ.. 'బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వన్డే తరహాలోనే ఆలోచించా. అది నాకు బాగా కుదిరింది. ఓ అంతర్జాతీయ క్రికెటర్ తన సన్నాహకాల్లో స్మార్ట్‌గా వ్యవహరించాలి. ఫార్మాట్‌లు మారినా దానికి తగ్గట్లు మైండ్‌సెట్ మార్చుకోవాలి' అని పాండ్యా అన్నాడు. మరోవైపు బీసీసీఐ టీవీ కోసం పుజార, పాండ్యా కలిసి సరదాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. పుజార అడిగిన ప్రశ్నలకు పాండ్యా తనదైన శైలిలో సమాధానమిచ్చాడు. ఆరు బంతుల్లో ఆరు సిక్స్‌లు కొట్టే సత్తా యువీ తర్వాత నీదే అన్న పుజార ప్రశంసకు స్పందిస్తూ..'ఒక ఓవర్లో ఆరు సిక్స్‌ల గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. మూడు బంతుల్లో మూడు సిక్స్‌లు కొట్టగల్గుతానేమో కానీ నాలుగో బంతిని సిక్స్‌గా మలుచడం కష్టమే. కానీ ఏదో ఒకరోజు పరిస్థితులు సహకరిస్తే కచ్చితంగా ఆ ఫీట్ సాధిస్తానేమో!' అని పాండ్యా అన్నాడు.

అలీ హ్యాట్రిక్

దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ ఘనవిజయం



లండన్: ఇంగ్లండ్ ఆఫ్‌స్పిన్నర్ మొయిన్ అలీ హ్యాట్రిక్ ఫీట్‌తో రికార్డుల్లోకెక్కాడు. వందో టెస్ట్‌కు ఆతిథ్యమిచ్చిన ఓవల్ మైదానంలో ఇది మొదటి హ్యాట్రిక్ ఫీట్ కాగా, గత 79 ఏండ్లలో ఈ ప్రదర్శన నమోదు చేసిన తొలి ఇంగ్లండ్ ఆఫ్‌స్పిన్నర్‌గా అలీ నిలిచాడు. చారిత్రక ఓవల్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్ 239 పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. 492 పరుగుల భారీ లక్ష్యఛేదనలో భాగంగా 117/4 ఓవర్‌నైట్ స్కోరుతో ఐదోరోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన దక్షిణాఫ్రికా..అలీ(4/45) ధాటికి 252 పరుగులకు ఆలౌటైంది. ఎల్గర్(136) సెంచరీతో పోరాటం చేసినా లాభం లేకపోయింది. రోలాండ్ జోన్స్(3/72), స్టోక్స్(2/51) రాణించారు. ఆల్‌రౌండ్‌షోతో ఆకట్టుకున్న స్టోక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ మాంచెస్టర్‌లో శుక్రవారం మొదలవుతుంది.

మెక్సికోకు భారత యువ సాకర్ జట్టు

న్యూఢిల్లీ: సొంతగడ్డపై అక్టోబర్‌లో జరుగనున్న అండర్-17 సాకర్ ప్రపంచ కప్‌లో సత్తాచాటేందుకు భారత యువ జట్టు కసరత్తులు మొదలుపెట్టింది. విదేశీ జట్లతో పోటీపడి ఫామ్‌ను చాటుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా మెక్సికో సిటీలో ఈనెల 3 నుంచి జరిగే నాలుగు దేశాల సాకర్ టోర్నమెంట్‌లో భారత జట్టు తలపడనుంది. ఈ టోర్నీలో ఆతిథ్య మెక్సికోతో పాటు భారత్, కొలంబియా, చిలీ జట్లు పోటీపడుతున్నాయి. ఈనెల 3న మెక్సికోతో, 4న కొలంబియాతో, 6న చిలీ జట్లతో భారత్ ఆడనుంది.



హైదరాబాద్‌లోని మలక్‌పేటలో సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో గెలుపొందిన ట్రోఫీలతో క్రీడాకారులు

అంతర్జాతీయ వేదికలుగా తిరువనంతపురం, బార్సపర

న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చేందుకు కొత్తగా మరో రెండు వేదికలు సిద్ధమయ్యా యి. రానున్న సీజన్‌లో తిరువనంతపురం(కేరళ), బార్సపర(అసోం) అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికయ్యే అవకాశమున్నది. మంగళవారం కోల్‌కతాలో జరిగే బీసీసీఐ పర్యటన, ప్రణాళిక కమిటీ ఈ వేదికలపై నిర్ణయం తీసుకునే చాన్స్ కనిపిస్తున్నది. శ్రీలంకతో సిరీస్ ముగిసిన వెంటనే సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో పరిమిత ఓవర్ల సిరీస్ ఉంది. ఇందులో భారత్ ఐదు వన్డేలతో పాటు మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. మొత్తమ్మీద డిసెంబర్ లోపు టీమ్‌ఇండియా 23 మ్యాచ్‌ల్లో బరిలోకి దిగుతున్నది.



హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ప్రో కబడ్డీ లీగ్ ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా తెలుగు టైటాన్స్ ఆటగాళ్లతో సినీనటులు హెబ్బా పటేల్, నాగ అన్వేష్



ఈ ఏడాది 'తెలంగాణ గురుబ్రహ్మ' అవార్డును అందుకున్న రెజ్లింగ్ కోచ్ కట్టా శ్రీనివాస్. బోధన, సామాజిక సేవలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు మదర్ థెరిసా వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఈ అవార్డును బహూకరించింది.

'ఐదు'కు పడిపోయాడు



పారిస్: గత కొన్నాళ్లుగా ఫామ్ లేమితో సతమతమవుతున్న సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జొకోవిచ్ ఇప్పుడు ర్యాంకింగ్స్‌లోనూ వెనుకబడుతున్నాడు. సోమవారం ప్రకటించిన తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో మాజీ నంబర్‌వన్ జొకోవిచ్ పురుషుల సింగిల్స్‌లో ఓ స్థానం కోల్పోయి 5వ ర్యాంకులో నిలిచాడు. మోచేయి గాయం కారణంగా ఈ ఏడాది మిగతా సీజన్‌కు తాను దూరమవుతున్నట్లు జొకోవిచ్ ఇప్పటికే ప్రకటించడంతో.. ఈ ఏడాది చివరినాటికి అతని ర్యాంక్ మరింత పడిపోయే అవకాశముంది. ఇక, స్విట్జర్లాండ్‌కు చెందిన స్టానిస్లాస్ వారింకా ఓ స్థానం మెరుగుపరుచుకొని 4వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. బ్రిటన్ హీరో ఆండీ ముర్రే టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకోగా.. నాదల్, ఫెదరర్‌లు వరుసగా 2, 3 ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. మహిళల సింగిల్స్‌లో కరోలినా ప్లిస్కోవా టాప్‌ర్యాంకులో నిలువగా.. హాలెప్, కెర్బర్, ముగురుజా, స్విటోలినా వరుసగా 2, 3, 4, 5 ర్యాంకుల్లో ఉన్నారు.



భోపాల్ నగరం వెలుపల ఉల్లిగడ్డలను తెచ్చి పారబోస్తున్న ఓ ట్రక్కు. భవిష్యత్ అవసరాల కోసం నిలువ ఉంచిన ఉల్లిగడ్డలు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో భారీ స్థాయిలో కుళ్లిపోయాయి. వాటిని గోదాంల నుంచి తొలిగించి ఇలా పెంటపాలు చేశారు.


కలాం విగ్రహం వద్ద మతగ్రంథాలు

పెరుగుతున్న వివాదం

రామేశ్వరం: భారత మాజీ రాష్ట్రపతి, అణు శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం వద్ద బైబిల్, ఖురాన్ ప్రతులను ఉంచడం వివాదాస్పదమైంది. కలాం విగ్రహం వద్ద ఆయన కుటుంబసభ్యులు ఖురాన్, బైబిల్ ఉంచారని హిందూ మక్కల్ కట్చి అనే సంస్థ ఆరోపించింది. ఇందుకువారు అధికారుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఆ సంస్థ నేత కే ప్రభాకరన్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 'అన్ని మత గ్రంథాలను గౌరవిస్తాం, కానీ అనుమతిలేకుండా కలాం విగ్రహం వద్ద ఖురాన్, బైబిల్ పెట్టడం మాత్రం తప్పు' అని పేర్కొన్నారు. మళ్లీ ఇలాంటి ఘటన పునరావృతం కాకూడదని అన్నారు. కలాం రెండో వర్ధంతి సందర్భంగా జూలై 27న తమిళనాడులోని పేకరంబులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కలాం విగ్రహన్ని ఆవిష్కరించి జాతికి అంకితం చేశారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో)లో అబ్దుల్ కలాం సుదీర్ఘ కాలం అందించిన సేవలకు గుర్తింపుగా ఆ సంస్థ ఆయన విగ్రహాన్ని రూ.15 కోట్ల వ్యయంతో తయారు చేయించి పేకరంబులో ఏర్పాటు చేసింది. ఈ విగ్రహం వద్ద చెక్కతో తయారుచేసిన భగవద్గీతను కూడా పెట్టడం వివాదాస్పదమైంది. అనంతరం కలాం కుటుంబసభ్యులు విగ్రహం వద్ద ఖురాన్‌ను, బైబిల్‌ను కూడా పెట్టటంతో వివాదం మరింత పెరిగింది. అయితే దీనిపై కొందరు కావాలని అనవసర వివాదం చేస్తున్నారని కలాం బంధువులు షేక్ దావూద్, సలీం పీటీఐతో చెప్పారు. అక్కడ భగవద్గీత ఉండగా.. ఇప్పుడు బైబిల్, ఖురాన్‌ను అందులో చేర్చినట్లు వెల్లడించారు. త్వరలో తమిళుల ప్రాచీనగ్రంథం తిరుక్కురల్‌ను కూడా పెడుతామని వారు తెలిపారు.

కలాం ముస్లిమే కాదు

కలాం విగ్రహం వద్ద ఖురాన్, బైబిల్ ప్రతులు పెట్టడంపై వివాదం నెలకొనగా ఆయన అసలు ముస్లిమే కాదని తమిళనాడు తౌహిద్ జమాత్ నేత జైముల్లాబుదీన్ అన్నారు. కలాం పేరుకు మాత్రమే ముస్లిం అని, ఆయన విగ్రహాలను ఆరాధించేవారని, సాధువులను గౌరవించేవారని పేర్కొన్నారు. కలాం రాష్ట్రపతి కాక ముందు ఎవరికీ తెలియదని, ఒక శాస్త్రవేత్తగా మాత్రం గుర్తింపు పొందారని తెలిపారు. కలాం విగ్రహాలను ఆరాధించడం.. శంకరాచార్య నుంచి ఆశీర్వాదం తీసుకోవడం చూసి రాష్ట్రపతి అభ్యర్థిగా బీజేపీ, ఆరెస్సెస్ ఆయనను బరిలోకి దింపాయని ఆరోపించారు.



కలాం విగ్రహం వద్ద ఉంచిన మతగ్రంథాలు

'గో రక్షకుల' దాడులపై
మాజీ సైనికుల ఆందోళన
ప్రధాని నరేంద్రమోదీకి లేఖ

న్యూఢిల్లీ: దేశంలోని ముస్లింలు, దళితులను లక్ష్యంగా చేసుకుని 'నిర్దయతో కూడిన రక్షణ' పేరిట విభజన వాదంతో సమాజాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి జరుగుతున్న ప్రయత్నాలపై 114 మంది మాజీ సైనికాధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. దళితులు, ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ మేరకు వారు ఆదివారం ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. ఇటీవల జరిగిన పరిణామాలను సైనిక బలగాలు, రాజ్యాంగంపై దాడిగానే భావిస్తున్నట్లు తెలిపారు. 'నాట్ ఇన్ మై నేమ్' పేరుతో ప్రారంభమైన ఉద్యమానికి మద్దతునిస్తున్నట్లు పేర్కొన్నారు. అసమ్మతి తెలుపడం దేశద్రోహం కాదని, ప్రజాస్వామ్య సౌరభానికి నిదర్శనమని తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నామని, ఎవరికీ అనుబంధం కాదని స్పష్టంచేశారు.



సోమవారం జరిగిన శాంతి సమావేశంలో పాల్గొన్న ఆర్ఎస్సెస్, సీపీఎం నాయకులు

కొట్టాయంలో కొనసాగుతున్న అల్లర్లు

- సంఘ్ ఆఫీసుపై పెట్రోల్‌బాంబు
- సీఐటీయూ కార్యాలయంపై రాళ్లదాడి
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులతో సీఎం శాంతి సమావేశం
- ఆగస్టు 6న అఖిలపక్ష భేటీకి నిర్ణయం

తిరువనంతపురం/కొట్టాయం, జూలై 31:

కేరళలో అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిరోజులుగా సీపీఎం దాని అనుబంధ విభాగాలకు, ఆర్ఎస్ఎస్-బీజేపీ కార్యకర్తలకు మధ్య తిరువనంతపురం కేంద్రంగా సాగుతున్న అల్లర్లు రెండురోజుల క్రితం ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేశ్ దారుణహత్యతో కొట్టాయంకు విస్తరించాయి. కొట్టాయం జిల్లాలో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉందని సమాచారం. తాజాగా సోమవారం తెల్లవారుజామున స్థానిక సీపీఎం అనుబంధ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యాలయంపై రాళ్లదాడి జరిగింది. ఆఫీసు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఆర్ఎస్ఎస్-బీజేపీ కార్యకర్తలు ఈ ఘటనకు పాల్పడ్డారని సీపీఎం జిల్లా కార్యదర్శి వీఎన్ వాసవన్ ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి 8మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. మరోవైపు తిరునక్కర లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్‌బాంబు విసిరేశారు. ఈ ఘటనలో కార్యాలయం తీవ్రంగా దెబ్బతిన్నది. సీపీఎం, సీఐటీయూ, ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యాలయాల వద్ద బందోబస్తును పెంచుతామని జిల్లా ఎస్పీ ఎన్ రామచంద్రన్ తెలిపారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న అల్లర్ల నేపథ్యంలో సీఎం విజయన్ సోమవారం తిరువనంతపురంలో ప్రత్యేకశాంతి సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మనమ్ రాజశేఖరన్, మాజీ కేంద్రమంత్రి, ఓ రాజగోపాల్, ఆర్ఎస్ఎస్ నేత పీ గోపాలన్‌కుట్టీ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కొడియేరి బాలకృష్ణన్ శాంతిచర్చల్లో పాల్గొన్నారు. అన్ని పక్షాలూ సంయమనం పాటించాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఆగస్టు 6న అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది.

గెటవుట్.. మీడియాపై సీఎం ఆగ్రహం

కేరళ సీఎం పినరాయి విజయన్ 'గెటవుట్' అంటూ మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం తిరువనంతపురంలో జరిగిన ప్రత్యేక శాంతి సమావేశం వద్దకు వచ్చిన సీఎం విజయన్ మీడియా ప్రతినిధులను చూసి గెటవుట్ (బయటకు నడువండి) అని ఆగ్రహంతో అంటూ లోనికి వెళ్లిపోయారు. అనంతరం సీఎంవో అధికారి ఒకరు వచ్చి ఈ సమావేశానికి మీడియాకు అనుమతి లేదని తెలుపగా, అలాంటప్పుడు రావాలని తమకు ఎందుకు సమాచారం ఇచ్చారని విలేకరులు ప్రశ్నించారు.

జన్యుమార్పిడి ఆవాల సాగుపై త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 31: జన్యు మార్పిడి ఆవాల సాగుపై 45 రోజుల్లో విధాన నిర్ణయం తీసుకుంటామని సుప్రీం కోర్టుకు కేంద్రం తెలిపింది. వాణిజ్య పంటగా జన్యు మార్పిడి ఆవాల పంట సాగుకు అనుమతినిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంటుందా? లేదా తెలియజేయాలని అదనపు సొలిసిటర్ జనరల్ పీఎస్ నరసింహాతో చీఫ్ జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్ డీవీ చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఒకవేళ కేంద్రం విధాన నిర్ణయం తీసుకుంటే పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తామని తెలిపింది. జన్యు మార్పిడి ఆవాల సాగుపై ప్రజాభిప్రాయాన్ని కూడా తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

వేటాడే మృత్యుక్రీడ!



- హిప్నాటిక్ గేమ్.. బ్లూవేల్ ఛాలెంజ్
- సూసైడ్‌తో ముగిసే 50రోజుల ఆట
- రష్యాలో 130మందికి పైగా టీనేజర్లు బలి
- తాజాగా ముంబై బాలుడి మృతి
- యూజర్లలో చైతన్యానికి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ హెల్ప్‌లైన్లు

ముంబై, జూలై 31:

అదో సోషల్ మీడియా గేమ్. ఇంకా చెప్పాలంటే హిప్నాటిక్ గేమ్. డౌన్‌లోడ్ చేసుకొని ఆడడం మొదలు పెడితే... దాని ఫైనల్ టాస్క్.. మనకు ముగింపు పలికేస్తుంది. మొదట చిన్న చిన్న సవాళ్లను విసిరే ఈ గేమ్ చివరకు ఆత్మహత్యకు ప్రేరేపిస్తుంది. ఆ ఆట పేరు బ్లూవేల్ ఛాలెంజ్. చూడటానికి 'జస్ట్..ఎ మొబైల్ గేమ్' అనిపిస్తుంది కానీ, 10 నుంచి 14 ఏండ్ల పిల్లలే లక్ష్యంగా రూపొందించిన ఈ ఆట వేటాడేస్తుంది. భావోద్వేగాలతో పసి హృదయాలను మృత్యుముఖంలోకి తోసేస్తుంది. రష్యాలో ఇప్పటికే 130మందికి పైగా టీనేజర్లను పొట్టనబెట్టుకున్న గేమ్ ఇండియాలో తొలిసారి ఓ ముంబై పిల్లాడిని 'చంపేసింది'. ఈ ప్రాణాంతక క్రీడను రూపొందించిన సైకో డెవలపర్ ఫిలిప్ బుడేకిన్‌ను రష్యా పోలీసులు అరెస్టుచేసినా, ఆ ఆట అంతర్జాలంలో అలా వివిధ దేశాలకు విస్తరిస్తూనే ఉన్నది.

మృత్యుక్రీడ మొదలవుతుందిలా..!

బ్లూవేల్.. ఓ సైకో గేమ్. 50రోజులపాటు రోజుకో టాస్క్‌తో టీనేజర్ల భావోద్వేగాలతో ఆడుకుంటుంది. రిజిస్ట్రేషన్ చేసుకుని ఆడడం ప్రారంభించాక, మొదట చిన్న చిన్న టాస్క్‌లు ఇస్తుంది. వాటిని పూర్తి చేసి, వాటి తాలూకు ఫొటోలను షేర్ చేయాలి. అలా ఒకటీ రెండు రోజులు అలవాటయ్యాక, గేమ్ స్థానంలో 'మెంటర్' ఎంటర్ అవుతాడు. అప్పటినుంచి 'మృత్యు క్రీడ' మొదలవుతుంది. టాస్క్‌ల్లో భాగంగా.. భయం గొలిపే హర్రర్ సినిమాను తెల్లవారుజామున నాలుగు గంటలకు చూడమంటాడు. అలా చూస్తూ దాని ఫొటోలను అప్‌లోడ్ చేయాలి. అర్ధరాత్రి లేచి చీకటి గదిలో ఒంటరిగా కూర్చోవాలనో, లేక ఇంటినుంచి బయటకు వెళ్లాలనో మరో టాస్క్ ముందుంచుతాడు. చర్మంపై కత్తి కానీ, ఇతర పదునైన వస్తువులతో కానీ బొమ్మలను, ఆకారాలను గీయమంటాడు. దానికి సంబంధించిన ఆధారాలు కోరుతాడు. ఫొటోలు, వీడియోలు అప్‌లోడ్ చేయమంటాడు. చేస్తూ పోతున్న కొద్దీ అడ్మినిస్ట్రేటర్ టాస్క్‌లు ఇస్తూ వెళ్తాడు. టాస్క్ పెరుగుతున్నకొద్దీ వాటి తీవ్రత పెరుగుతుంది. సరదాగా నగ్న చిత్రాలను షేర్ చేయమంటాడు. బాయ్‌ఫ్రెండ్ లేదా గర్ల్‌ఫ్రెండ్‌తో డేటింగ్ చేయమని ప్రేరేపిస్తాడు. తప్పులపై తప్పులు చేయిస్తున్నా, టీనేజర్లు ఇదంతా ఆటలో భాగమేనని భ్రమల్లోనే ఉంటారు తప్ప, వెనుక ఉన్న మెంటర్(అడ్మినిస్ట్రేటర్) దీన్ని చేయిస్తున్నాడని తెలుసుకోలేరు. ఇలా రోజుకో టాస్క్‌తో 50రోజుల్లో కథ ముగిసిపోతుంది. 50వరోజున చివరి టాస్క్‌గా భవనంపై నుంచి దూకమంటాడు. 'సెల్ఫ్ డెస్ట్రాయింగ్'ను వీడియో తీయడం మర్చిపోవద్దనీ సూచిస్తాడు. ఈ టాస్క్‌తో గేమ్ విజయవంతంగా ముగుస్తుందని చెప్తాడు.

'బ్లూవేల్'కు చిక్కి రష్యాలో 130మంది మృతి

ఈ గేమ్ టీనేజర్లను పూర్తిగా హిప్నటైజ్ చేస్తుంది. ఏది నిజమో, ఏది కలో కూడా అర్థంకాని స్థితికి వారిని తీసుకెళ్తుంది. మానసిక ప్రోద్బలంలో తమను తాము చంపుకునే వరకూ వారిని ప్రేరేపిస్తుంది. ఇటీవల రష్యాలో 14 ఏండ్ల బాలికలు ఓ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మరో బాలుడూ ఇలాగే ప్రాణం తీసుకున్నాడు. 'గేమ్ ఎండ్' అని రాసుకుని మరీ చనిపోయాడు. వీరి ఆత్మహత్యలపై దర్యాప్తు చేసిన పోలీసులు బ్లూవేల్ గేమ్ కారణమని తేల్చారు. ఒకరో ఇద్దరో కాదు, ఏకంగా 130మందికిపైగా రష్యన్ టీనేజర్లు ఈ గేమ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు గుర్తించారు. ఈ గేమ్‌ను రూపొందించిన 22 ఏండ్ల ఫిలిప్ బుడేకిన్‌ను అరెస్టు చేశారు.ఆయన ఓ సైకో అని తేలడంతో, మానసిక చికిత్సాకేంద్రంలో చేర్చారు. బ్లూవేల్ ఛాలెంజ్ ఆన్‌లైన్ గేమ్ వెనుక ఏదైనా గ్రూప్ ఒకటి పనిచేస్తూ ఉండవచ్చని భావిస్తున్న పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆటలో ఒకవేళ ఫైనల్ టాస్క్ చేయకపోతే ఏమవుతుంది? మిగతా 49రోజులుగా పలు తప్పులు చేసి, అప్‌లోడ్ చేసిన ఫొటోలు, వీడియోలు చూపించి టీనేజర్లను అడ్మినిస్ట్రేటర్ బెదిరిస్తాడని చెబుతారు. ఆ భయంతో ఎంతోకొంత పరిణతి కలిగిన పిల్లలు కూడా ఫైనల్ టాస్క్ పూర్తిచేసేందుకు సిద్ధమవుతున్నారని నిపుణులు భావిస్తున్నారు. మొదట రష్యాలో, తర్వాత దుబాయ్‌లో తన అరాచకాన్ని కొనసాగించిన ఆట తర్వాత బ్రిటన్, ఫ్రాన్స్, చిలీ దేశాల్లోకి ప్రవేశించింది. అయితే, ముంబైలో 9వ తరగతి విద్యార్థి ఆత్మహత్య తర్వాత అది భారత్‌లోకీ ప్రవేశించిందని గుర్తించారు.

మీ పిల్లల్ని కాపాడుకోండి..



బ్లూవేల్ చాలెంజ్ లాంటి ప్రాణాంతక ఆటల బారిన పడకుండా పిల్లల్ని కాపాడుకోవాలన్ని పలు సంస్థలు పిలుపునిస్తాయి. అంతర్జాతీయంగా చైతన్య కార్యక్రమాలూ కొనసాగుతున్నాయి. ఈ గేమ్ జోలికి పిల్లల్ని వెళ్లకుండా చూడాలని తల్లిదండుల్ని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌నెట్‌వర్కింగ్ సైట్లు కూడా తమ యూజర్లను ఈ గేమ్ బారిన పడకుండా అప్రమత్తం చేస్తున్నాయి. ఈ రెండు సంస్థలు హెల్ప్‌లైన్లనూ ఏర్పాటు చేశాయి. ఫేస్‌బుక్‌లో టీనేజ్ యూజర్ ఎవరైనా బ్లూవేల్ ఛాలెంజ్ అనే హ్యాష్‌టాగ్‌తో సెర్చ్‌చేస్తే, వెనువెంటనే 'మీరు ఓకే కదా? మీకేమైనా సహాయం కావాలా?' అనే ప్రశ్న స్క్రీన్‌మీద ప్రత్యక్షమవుతుంది. ఇక ఇన్‌స్టాగ్రామ్‌లోనూ అంతే. టంబ్లర్‌లో బ్లూవేల్ చాలెంజ్ అని టైప్ చేయగానే, ఓ నీలిరంగు పేజీ ప్రత్యక్షమై 'అంతా ఓకేనా?' అని అడుగుతుంది.

కలకలం రేపిన ముంబై టీనేజర్ ఆత్మహత్య

ఇటీవల దేశ వాణిజ్య రాజధాని ముంబైలో ఓ 14ఏండ్ల అబ్బాయి సూసైడ్ చేసుకోవడం వెనుక బ్లూవేల్ చాలెంజ్ కారణమని భావిస్తున్నారు. అంధేరీ ఈస్ట్‌లో ఉండే తొమ్మిదో తరగతి విద్యార్థి మన్‌ప్రీత్ సహన్ బిల్డింగ్ పైనుంచి దూకేశాడు. సోషల్ మీడియాలో ఈ గేమ్ గురించి తెలుసుకుని ఆడిన మన్‌ప్రీత్, ఎలాగైనా గేమ్ గెలవాలని భావించే ఐదో అంతస్తు నుంచి కిందకు దూకాడని పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకూ బ్లూవేల్ చాలెంజ్ గేమ్‌కు సంబంధాలున్నట్లు దర్యాప్తులో తేలింది. తాను సోమవారం స్కూల్‌కు రావడం లేదని శుక్రవారంనాడే తన స్నేహితులకు చెప్పిన సహన్ అన్నంత పనీ చేశాడు. ఫైనల్‌డే రోజున భవనంపై కూర్చుని 20 నిమిషాలపాటు వాట్సాప్ గ్రూప్‌లోమిత్రులకు మెసేజ్ కూడా పెట్టాడు. తాను బిల్డింగ్ పైనుంచి దూకబోతున్నానంటూ ఆయన పెట్టిన మెసేజ్‌ను ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. రెండురోజుల ముందే ఆయన గూగుల్ సెర్చ్ సైట్‌లో 'భవనం పైనుంచి దూకడం ఎలా?' అని వెతికాడని పోలీసులు వెల్లడించారు. భారత్‌లో ఇలా సోషల్ నెట్‌వర్కింగ్ గేమ్‌లో భాగంగా ఆత్మహత్యకు పాల్పడిన మొదటి ఘటన ఇదే.

వరదలతో గుజరాత్, రాజస్థాన్ అస్తవ్యస్తం

- ఐదు రోజులు బనస్కాంతలోనే బసచేసిన గుజరాత్ సీఎం విజయ్ రూపానీ
- ఆస్తినష్టం నివేదికలు రూపొందించాలి
- అధికారులకు రాజస్థాన్ సీఎం ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ/ అహ్మదాబాద్/ జైపూర్, జూలై 31: గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పోటెత్తిన వరదలు తగ్గుముఖం పట్టాయి. అయితే గుజరాత్‌లోని బనస్కాంత, పటాన్ జిల్లాల్లో పరిస్థితి విషమంగా ఉంది. మరోవైపు రాజస్థాన్, అసోం రాష్ట్రాల్లో వరదల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం చెల్లించనున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ సోమవారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేల సాయం అందజేస్తామని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) తెలిపింది. మంగళవారం అసోంలోని వరద బాధిత ప్రాంతాల్లో ప్రధాని మోదీ పర్యటిస్తారని తెలిపింది. కాగా, వరదలతో గుజరాత్‌లో మరణించిన వారి సంఖ్య 218 మందికి చేరుకున్నది. వరద సహాయ చర్యల పర్యవేక్షణకు ఐదు రోజుల పాటు బనస్కాంత జిల్లాలోనే బస చేయనున్నట్లు గుజరాత్ సీఎం విజయ్ రూపానీ ప్రకటించారు. జూలై 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా 53 వేల మందికిపైగా సురక్షిత ప్రదేశానికి తరలించారు. రాజస్థాన్‌లోని జూలోర్ జిల్లా పరిధిలో వరదల పరిస్థితిపై సీఎం వసుంధర రాజె ఏరియల్ సర్వే ద్వారా సమీక్షించారు. వరదల్లో ఆస్తినష్టంపై నివేదికలు తయారుచేయాలని అధికారులను రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే ఆదేశించారు. తక్షణం నివేదికలు తయారుచేస్తే తాత్కాలిక సాయం కోసం కేంద్రాన్ని కోరనున్నట్లు చెప్పారు. జోధ్‌పూర్ – అహ్మదాబాద్ రైల్వే ట్రాక్‌పై నీరు చేరడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సాంచోర్‌లో ఆర్మీ ఇద్దరు గర్భిణులను రక్షించింది. పడవలు, హెలికాప్టర్ల ద్వారా ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు. కాగా, ఒడిశాలోని జైపూర్, కేంద్రపారా జిల్లాల్లో పరిస్థితి విషమంగానే ఉన్నది.



పశ్చిమ బెంగాల్‌లోని హౌరా జిల్లా కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఆహార పదార్థాలను వరద నీటిలోనే తమ ఇండ్ల వద్దకు తీసుకెళ్తున్న ప్రజలు

వరద సహాయ చర్యల్లో కేంద్రం విఫలం : కాంగ్రెస్ పార్టీ

రెండు నెలలుగా వరదలతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న దేశ ప్రజలకు చేయూతనివ్వడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు జడత్వం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ ఆరోపించారు. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు, ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాల్లో 'ఫిరాయింపులు' ప్రోత్సహించేందుకు పరుగులు తీసే కేంద్రమంత్రులు వరద బాధిత ప్రాంతాల సందర్శనకు కూడా వెళ్లడం లేదని సోమవారం మీడియాతో అన్నారు. 'గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాష్ట్రంలో ఉండకుండా బెంగళూరుకు ఎందుకు వెళ్లారని వారు ప్రశ్నిస్తున్నారు. ఆ రాష్ట్ర సీఎం ఏం చేస్తున్నారు. ప్రజలు బనాస్కాంత జిల్లాలో అత్యధికంగా నీట మునిగిపోతున్నా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు' అని అన్నారు.

13 గంటల జల దిగ్బంధం తర్వాత వృద్ధురాలి తరలింపు

పశ్చిమబెంగాల్‌లోని తూర్పు బర్ద్వాన్ జిల్లా కాళీ బజార్ వాసి తపతి చౌదరి (62) 13 గంటల పాటు జల దిగ్బంధంలో ఉన్న తర్వాత ఆమెను మత్స్యకారులు రక్షించారు. అంగన్‌వాడీ కార్యకర్త అయిన తపతి చౌదరి శనివారం సాయంత్రం దామోదర్ నది వరదను వీక్షించాలని వెళ్లి అనూహ్యంగా పెరిగిన వరదలో చిక్కుకున్నారు. ఆదివారం ఉదయం 7.30 గంటల సమయంలో కొంత మంది మత్స్యకారులు ఆమెను చూసి రక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దామోదర్ నది ప్రవాహంలో 80 కిమీ కొట్టుకొచ్చానన్నారు. ముందేశ్వరీ నదిలోని మార్కుందా ఘాట్‌కు రావడమే తనకు తెలుసునని మృత్యుముఖం నుంచి ఎలా బయట పడ్డానో తెలియదన్నారు.

ఒడిశాలో పిడుగుపాటుతో 16 మంది మృతి

భువనేశ్వర్: ఒడిశా రాష్ట్రంలో సోమవారం పిడుగుపాటు వల్ల మరో 16 మంది మృతి చెందారు. దీంతో ఆదివారం నుంచి మరణించిన వారి సంఖ్య 34కు చేరుకున్నది. కటక్ జిల్లాలో నలుగురు, సంబల్‌పూర్, ఖుర్దా జిల్లాల్లో ముగ్గురు చొప్పున, పూరి, మయూర్‌భంజ్, డియోగఢ్, అంగుల్, ధెంకనాల్, బారగఢ్ జిల్లాల్లో ఒక్కొక్కరు మృతి చెందారు.

నేడు పాక్ ఆపద్ధర్మ ప్రధాని ఎన్నిక

- రేసులో ఆరుగురు అభ్యర్థులు
- పీఎంఎల్(ఎన్) అభ్యర్థిపై అభియోగాలు

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిని జాతీయ అసెంబ్లీ నేడు ఎన్నుకోనుంది. ఆరుగురు అభ్యర్థులు ఈ రేసులో ఉన్నారు. అధికార పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ తన అభ్యర్థిగా షాహిద్ ఖాకన్ అబ్బాసీని ప్రకటించింది. ఈమేరకు ఆయన తన నామినేషన్‌ను జాతీయ అసెంబ్లీ కార్యదర్శికి సోమవారం అందజేశారు. ఇక ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని తెహ్రీకే ఇన్సాఫ్ పార్టీ తన అభ్యర్థిగా షేక్ రషీద్ పేరును ప్రతిపాదించింది. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ తరపున ఇద్దరు నేతలు ఖుర్షీద్‌షా, నవీద్ కమర్ నామినేషన్లు సమర్పించారు. ముత్తాహిదా ఖ్వామీ మూవ్‌మెంట్ తరపున కిశ్వర్ జెహ్రా, జమాతే ఇస్లామీ తరపున తారిఖుల్లా నామినేషన్ వేశారు. మరోవైపు లిక్విడ్ గ్యాస్ సరఫరాకు సంబంధించిన 2.2లక్షల కోట్ల రూపాయల కుంభకోణంలో పీఎంఎల్(ఎన్) అభ్యర్థి షాహిద్ ఖాకన్ అబ్బాసీ అభియోగాలను ఎదుర్కొంటున్నారు.

పేలుళ్లతో దద్దరిల్లిన కాబూల్

ఇరాక్ ఎంబసీపై ఐఎస్ ఆత్మాహుతి దాడి

కాబూల్, జూలై 31: ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. ఇరాక్ దౌత్య కార్యాలయంపై ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ సోమవారం ఆత్మాహుతి దాడి చేసింది. ఒక ఆత్మాహుతి బాంబర్ ఎంబసీ గేట్ ఎదుట తననుతాను పేల్చేసుకోగా, మరి కొందరు ఉగ్రవాదులు లోపలికి ప్రవేశించారు. తక్షణమే స్పందించిన భద్రతా బలగాలు ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. బాంబుపేలుళ్లు, తుపాకీ మోతలతో ఆ ప్రాంతమంతా భయోత్పాతం నెలకొన్నది. స్థానిక పౌరులు, మహిళలు, చిన్నారులు భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. సుమారు నాలుగు గంటల అనంతరం పరిస్థితి అదుపులోకి వచ్చింది. 'దౌత్యకార్యాలయం సిబ్బంది అంతా క్షేమంగా ఉన్నారు. ఒక పోలీసు స్వల్పంగా గాయపడ్డారు' అని ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ దాడిలో మొత్తం నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నారని ఒకరు గేటు బయట ఆత్మాహుతి చేసుకోగా, ముగ్గురిని భద్రతా దళాలు మట్టుబెట్టాయని పేర్కొంది. పరిస్థితి అదుపులోకి వచ్చిందని వెల్లడించింది. కాగా, ఇరాక్ దౌత్యకార్యాలయం ఎదుట దాడి జరిపింది తామేనని ఎస్ఐ ప్రకటించింది.



పేలుళ్లతో దెబ్బ తిన్న ఇరాక్ ఎంబసీ కార్యాలయం

టైటాన్‌పై జీవం!

న్యూయార్క్: శనిగ్రహం ప్రధాన ఉపగ్రహమైన టైటాన్‌పై జీవులు మనగలిగే వాతావరణం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆక్సిజన్ అనేదే లేని ఈ గ్రహంపై పుష్కలంగా మీథేన్ సముద్రాలున్నాయి. తాజాగా గ్రహాంతర జీవుల మనుగడకు అవకాశం కల్పించే అక్రిలోనైట్రైల్ (వినైల్ సైనైడ్) అణువులు టైటాన్‌పై ఉన్నాయని శాస్త్రవేత్తలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ద్రవరూప మీథేన్‌లోనూ మనగలిగే స్థిరమైన, మృదువైన 'ప్రొటో కణం' సృష్టికి ఆక్రిలోనైట్రేలే కారణమని అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు గుర్తించారు. 'శనిగ్రహానికి మరో ఉపగ్రహం అయిన ఎన్సెలాడస్‌పై భూమిపైనున్నట్లే నీటితో ముడిపడిన జీవం ఉండే అవకాశం ఉంది. కానీ టైటాన్ వేరు. అక్కడ నీరు లేదు కాబట్టి మనుషుల్లాంటి ప్రాణికి అవకాశం లేదు. అక్కడున్న మీథేన్ వాతావరణానికి అనుగుణమైన ఇతరత్ర గ్రహాంతర జీవరాశులేవైనా ఏర్పడి ఉండొచ్చు' అని ఖగోళ శాస్త్రవేత్త జోనాథన్ ల్యూనైన్ తెలిపారు. గ్రహాంతర జీవులపై భవిష్యత్ అధ్యయనాలకు ఈ పరిశోధన కీలకం కానున్నదని కార్నెల్ యూనివర్సిటీకి చెందిన పౌలెట్ క్లాన్సీ అభిప్రాయపడ్డారు.

